కర్నాటక ప్రభుత్వం

# సమాజ విజ్ఞానం

## SOCIAL SCIENCE

## PART - 2

## భాగం – 2

# 10

## పదవ తరగతి

©KTBS
NOT TO BE REPUBLISHED

కర్నాటక పాఠ్య పుస్తక సంఘం (రి)
6వ క్రాస్, మల్లేశ్వరం,
బెంగళూరు – 560 003.

## విషయసూచిక

S3J3W3


| అధ్యాయం సంఖ్య | అధ్యాయాలు | పుట సంఖ్య |
|---|---|---|
| | **చరిత్ర** | |
| 17. | భారతదేశ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం (1857) | 1 |
| 18. | స్వాతంత్ర్యోద్యమం | 6 |
| 19. | స్వాతంత్ర్యానంతరం భారతదేశం | 29 |
| 20. | ప్రపంచ యుద్ధాలు మరియు భారతదేశ పాత్ర | 34 |
| | **రాజనీతి శాస్త్రం** | |
| 21. | భారతదేశ విదేశాంగ విధానం మరియు ప్రపంచ సవాళ్ళు | 44 |
| 22. | ప్రపంచ సంస్థలు | 55 |
| | **సమాజ శాస్త్రం** | |
| 23. | సామూహిక ప్రవర్తన మరియు నిరసనలు | 68 |
| 24. | సామాజిక సవాళ్ళు | 75 |
| | **భూగోళ శాస్త్రం** | |
| 25. | భారతదేశ భూవినియోగం మరియు వ్యవసాయం | 86 |
| 26. | భారతదేశ ఖనిజ మరియు శక్తి వనరులు | 97 |
| 27. | భారతదేశ రవాణా మరియు సంపర్కం | 106 |
| 28. | భారతదేశ ప్రముఖ పరిశ్రమలు | 116 |
| 29. | భారతదేశ ప్రకృతి వైపరీత్యాలు | 124 |
| | **ఆర్థిక శాస్త్రం** | |
| 30. | గ్రామీణాభివృద్ధి | 132 |
| 31. | సర్వజన ద్రవ్యం మరియు బడ్జెట్ | 140 |
| | **వాణిజ్య అధ్యయనం** | |
| 32. | వ్యవస్థాపకత | 151 |
| 33. | వినియోగదారుని విద్య మరియు రక్షణ | 159 |


©KTBS NOT TO BE REPUBLISHED

# చరిత్ర

N9L2P4

## అధ్యాయం – 17

# భారత దేశ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం (1857)

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి కారణాలు.
- తిరుగుబాట్లకు తక్షణ కారణాలు.
- తిరుగుబాటు విస్తరణ మరియు స్వరూపం.
- తిరుగుబాటు వైఫల్యం మరియు పరిణామాలు.

©KTBS NOT TO BE REPUBLISHED

భారతదేశంలో తమ అధికారాన్ని విస్తరించు ఉద్దేశంతో ఆంగ్లేయులు సైన్య సహకార పద్ధతి మరియు దత్తు పిల్లలకు హక్కు లేదు అను చట్టాలను అమల్లోకి తెచ్చారు. ఈ పద్ధతుల వలన చాలా సంస్థానాలు ఆంగ్లేయుల వశమయ్యాయి. దానివలన భారతీయులు అసంతృప్తి చెందారు. వారి పాలన గురించి కూడా ప్రజల్లో అసంతృప్తిగా (కలత) ఉండేది. ఈ కలత 1857లో గొప్ప ప్రతిఘటన రూపంలో పేలింది. దానిని కొంతమంది భారతీయ చరిత్రకారులు భారతదేశ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం అని పిలువగా, బ్రిటిష్ చరిత్రకారులు అదొక ' సిపాయిల తిరుగుబాటు' మాత్రమే అన్నారు.

**మీకిది తెలిసుండనీ :**
**ఇనాం కమిషన్ :** రికార్డులలోని ఇనాం భుమిని వశపరచుకున్నారు.

### ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి కారణాలు:

**రాజకీయ కారణాలు:** ఆంగ్లేయులు అమల్లోకి తెచ్చిన ''దత్తు పిల్లలకు హక్కు లేదు'' అను పద్ధతి వలన చాలా దేశీయ సంస్థానాలు తమ ఉనికిని పోగొట్టుకోవాల్సి వచ్చింది. ఈ పద్ధతి వలన సతార, జైట్పూర్, ఝాన్సి, ఉదయపూర్ మొదలగు సంస్థానాలు ఆంగ్లేయుల వశమయ్యాయి. డల్‌హౌసి, తంజావూరు మరియు కర్నాటిక్ నవాబుగిరిగల రాజు పదవులను రద్దు చేశాడు. మొఘల్ చక్రవర్తి ఔద్ నవాబు మొదలగు రాజులను ఆంగ్లేయులు అధికారం నుండి పదవీచ్యుతి చేశాడు. పరిణామంగా వారిమీద ఆధారపడిన లక్షలాది మంది సైనికులు నిరుద్యోగులయ్యారు. అది ఆంగ్లేయులకు వ్యతిరేకంగా 1857లో తిరుగుబాటుకు ప్రేరణ నిచ్చింది.

**ఆర్థిక కారణాలు:** ఇంగ్లాండులో జరిగిన, పారిశ్రామిక విప్లవం పరిణామంగా హస్తకళలు మరియు దేశీయ పరిశ్రమలు క్షీణించాయి. ఇంగ్లాండు వ్యాపార దేశమేగాక పరిశ్రమల కార్యా గారమయింది. భారత దేశంలోగల హస్తకళల వారు (చేతివృత్తుల వారు) నిరుద్యోగులైనారు. విశేషంగా బట్టలు

మరియు ఉన్ని పరిశ్రమలు పతనం చెంది, చేనేత వృత్తులవారు ఉద్యోగాలు పోగొట్టుకున్నారు. కుటీర పరిశ్రమలు దీని గురించి తీవ్ర ఆర్థిక నష్టాలు అనుభవించి శిథిలమైనాయి. భారతీయ వస్తువులను ఇంగ్లాండులో అమ్మడానికి ఆంగ్లేయులు విపరీతమైన సుంకాలు(పన్నులు) విధించారు. జమీన్దారి పద్ధతివలన ప్రభుత్వం మరియు రైతుల మధ్యగల మధ్యవర్తి, జమీన్దారులు రైతులను శోషించేవారు. శిస్తు వసూలు చేయడానికి తాలూకాదారులకు ఇచ్చిన హక్కులను వాపసు పొందడమైనది. ఇనాం కమిషన్‌ను నియమించి ఇనాం భూములను వాపసు పొందారు. దానివలన వ్యవసాయదారులు తీవ్రంగా అవమానాలు మరియు ఆర్థిక సంకష్టాలు అనుభవించారు' అది కూడా రైతుల గొప్ప తిరుగుబాటుకు కారణమైంది.

**పరిపాలనాత్మక కారణాలు:** ఆంగ్లేయులు నూతన పౌర మరియు నేర చట్టాలను అమల్లోకి తెచ్చారు. చట్టంలో పక్షపాతం మరియు భారతీయులకు ప్రత్యేక నియమాలు అన్వయించబడేవి. ఆంగ్లబాష న్యాయాలయ భాష అయింది. ఆంగ్ల న్యాయమూర్తులు చాలావరకు ఆంగ్లేయుల పరంగా తీర్పు చెప్పేవారు. నూతన చట్టం యొక్క ఆశయాలు ప్రజలకు అవగాహన కాలేదు.

**సైనిక కారణాలు:** ఆంగ్లేయుల సైన్యంలో భారతీయ సిపాయిల స్థితి గంభీరంగా ఉండేది. ఆంగ్ల సైనికులకు ఉన్న హోదా, వేతనం, ప్రమోషన్ అవకాశాలు భారతీయ సిపాయిలకు ఉండేవికావు. భారతీయ సైనికుల సముద్రాలు దాటి (విదేశాలు) సేవచేయడానికి ఒత్తిడి చేయడం ధార్మికంగా సైనికులను ప్రేరేపించింది.

**తిరుగుబాటు మరియు వ్యాప్తి విస్ఫోటనం:**

ఆంగ్ల సైన్యంలోగల పెద్ద మొత్తంలోగల భారతీయ సిపాయిలు తామంతా ఒకటిగా పోరాడినచో ఆంగ్లేయులను భారతదేశంనుండి తరిమి కొట్టవచ్చు అను ఆత్మవిశ్వాసం కలిగియుండేవారు. ఆ సందర్భంలో సైనికులకు 'రాయల్ ఎన్ ఫీల్డ్' అను వినూత్న తుపాకీ గుండ్లు ఇచ్చేవారు, గుండ్లకు ఉపయోగిస్తున్న తుపాకీలకు పంది మరియు ఆవు క్రొవ్వును ఉపయోగిస్తున్నారనే వదంతి వ్యాపించింది హిందువులకు ఆవు పవిత్రం కాగా, ముస్లింలకు పంది నిషిద్ధం. దానివలన ఈ ఘటన తిరుగుబాటుకు తక్షణ కారణమైంది.

బ్యారక్ పూర్‌లోని సైనిక దళంలో వ్యాపించిన ఈ వదంతి తీవ్ర అసంతృప్తికి కారణమైంది. సైనికులకు తుపాకులను పంటితో కొరికి తీయునట్లు ఆంగ్లేయులు ఆదేశించినప్పుడు, దానిని నిరాకరించి, పై అధికారులకు వ్యతిరేకంగా బ్యారకపూర్ సైనికులు తిరుగుబాటు చేశారు. అదే సమయంలో మంగల పాండే అను సైనికుడు ఒక బ్రిటిష్ అధికారిని చంపాడు. దాని పరిణామంగా మంగల పాండేను బంధించి, విచారణకు లోబరచి ఉరిశిక్ష తీసారు.

NOT TO BE REPUBLISHED @KTBS

మీరట్ ఆంగ్లేయుల బలమైన సైనిక స్థావరంగా ఉండేది. అక్కడ కూడా ఆంగ్లేయులు భారతీయ సైనికులను తుపాకులు ఉపయోగించమని ఆదేశించినప్పుడు భారతీయ సైనికులు దానిని నిరాకరించారు. అప్పుడు సిపాయిలను బంధించారు. దానివలన మీరట్‌లో తిరుగుబాటు ఏర్పడింది పరిణామంగా సైనికులు జైల్లోకి చొరబడి అప్పటికే బంధీలైన భారతీయ సిపాయిలను విడుదల చేశారు. అది స్వాతంత్ర్య సంగ్రామానికి విత్తనం నాటడానికి (అంకురార్పణ) నాంది అయింది తరువాత సైనికుల గుంపు మీరట్ నుండి ఢిల్లీకి చేరింది వారు ఎర్రకోటను ముట్టడించి, మొఘల్ చక్రవర్తి రెండవ బహదూర్ షాను భారత దేశ చక్రవర్తిగా ప్రకటించారు. చాలా ప్రాంతాలనుండి ఆందోళన చెందిన సిపాయిలు ఢిల్లీకి చేరారు. దానివలన ఉద్యమం తీవ్ర స్వరూపం దాల్చింది కాల్గజ్జెలాగా తిరుగుబాటు ఢిల్లీ, కాన్పూర్ మరియు ఝాన్సీలకు వ్యాపించింది.


తాంత్యాటోపే

కాన్పూర్‌లో నానాసాహెబ్ తిరగబడ్డాడు. అతనికి తాంత్యాటోపె అనుసహాయకుడు. ఉండేవాడు. ఝాన్సీలో రాణి లక్ష్మీబాయి నాయకత్వంలో తిరుగుబాటు ఏర్పడింది. కాన్పూర్ ఆంగ్లేయుల వశమైన తరువాత తాంత్యాటోపె ఝాన్సీ రాణి సహాయానికొచ్చాడు.


ఝాన్సీరాణి లక్ష్మీబాయి

తిరుగుబాటు కేక లక్నోలో కూడా ఏర్పడింది. అక్కడ చివరిగా లక్నో ఆంగ్లేయుల వశమయింది. సంగ్రామం యమునా నదికి దక్షిణవైపు వ్యాపించింది. దానివలన ఝాన్సీ రాణి లక్ష్మీబాయి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా యుద్ధానికి దిగింది. యుద్ధంలో దత్తపుత్రున్ని వీపుకు కట్టుకొని పోరాడి, గ్వాలియర్‌ను వశపరచుకుంది. మరొకసారి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో శౌర్యంగా పోరాడిన రాణి అసువులు బాపింది. నేటికి కూడా రాణి లక్ష్మీబాయి స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో గర్వించదగ్గ స్థానం పొందింది.

©KTBS NOT TO BE REPUBLISHED

### తిరుగుబాటు వైఫల్యానికి కారణాలు:

1857లో జరిగిన ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం చాలా రకాల కారణాల వలన విఫలమైంది. అది భారతదేశ మొత్తం వ్యాపించిన తిరుగుబాటు కాలేదు. అది దేశం విడుదల కొరకు జరగడం కంటే, వారి హితాసక్తులు మరియు హక్కుల కొరకు జరిగింది. అది ప్రణాళికాబద్ధమైన తిరుగుబాటు కాకుండా అనిరీక్షిత కారణాలతో ప్రేరేపించబడింది. బ్రిటిష్ సైనికులలో ఐకమత్యం మరియు భారతీయ సైనికులలోగల భిన్నత్వం తిరుగుబాటు వైఫల్యానికి కారణమైంది. తిరుగుబాటుకు సరైన మార్గదర్శనం, క్రమబద్ధమైన పొందికల కొరత ఉండేది' అదేవిధంగా యుద్ధ తంత్రాలు,

సైనికుల పరిణతి, సరైన సేనా నాయకత్వం మరియు క్రమశిక్షణ లోపాలు పోరాట వీరులలో నిశ్చిత గురి ఉండలేదు. చాలా రకాల దేశీయ సంస్థానాల రాజులు ఆంగ్లేయులకు చూపిన విధేయత కారణంగా సిపాయిలకు మద్ధతు ఇవ్వలేదు. సిపాయిలు చేసినటువంటి లూటీలు, దోపిడీలు మొదలైన తీవ్ర తప్పుల వలన ప్రజల విశ్వాసం పోగొట్టుకున్నారు.

**తిరుగుబాటు పరిణామాలు:**

భారత దేశంలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెని పాలన అంతమై, భారత దేశం బ్రిటన్ రాణికి (సామ్రాజ్ఞి) పాలన బదిలీ చెందింది. భారతదేశ వ్యవహారాలను బ్రిటిష్ పార్లమెంటుకు చెందిన భారతీయ వ్యవహారాల కార్యదర్శికి ఒప్పించబడింది, 1858లో బ్రిటన్ రాణి ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనను 'భారతీయ మ్యాగ్నా కార్టా అని పిలువబడింది. అందులో ఈ కింది అంశాలు ప్రస్తావించడమైనది.

- కంపెని దేశీయ రాజులతో చేసుకున్న ఒప్పందాలను అంగీకరించబడ్డాయి.
- ప్రాంతీయ విస్తరణ యొక్క అపేక్షను వదిలి పెట్టడం.
- భారతీయులకు భద్రమైన ప్రభుత్వాన్నివ్వడం చట్టం ముందు సమానత్వం.
- ధార్మిక సహనంతోబాటు, ధార్మిక విషయాలలో తలదూర్చరాదు.

భారతీయుల ప్రేమ, సహకారం, విశ్వాసం లేనట్లయితే మనం ప్రశాంతంగా పరిపాలించడానికి సాధ్యం కాదని ఆంగ్లేయులు తెలుసుకున్నారు. అది భారతీయుల స్వాతంత్ర్య పోరాటానికి నూతన దిక్సూచినిచ్చింది. భారతీయులు తర్వాత పర్యాయ పోరాట మార్గాలు వెతుక్కొనెడి అనివార్యతను కనుగొన్నారు.

NOT TO BE REPUBLISHED ©KTBS

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. 1857నాటి తిరుగుబాటును బ్రిటిష్ చరిత్రకారులు __________ అని పిలిచారు.
2. డల్‌హౌసి అమల్లోకి తెచ్చిన పద్ధతి (చట్టం) __________.
3. 1857 నాటి పోరాట సమయంలో బ్రిటిష్ అధికారిని చంపినవారు __________.
4. ఝాన్సీరాణి ఆంగ్లేయులకు వ్యతిరేక యుద్ధంలో __________ ను వశపరచుకుంది.

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి:**

5. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా 1857 ప్రతిఘటనకి రాజకీయ అంశాలు ఏవిధంగా ప్రేరణ అయినాయి?
6. 1857 నాటి తిరుగుబాటు యొక్క ఆర్థిక మార్పులు ఎలా కారణమయ్యాయి? వివరించండి.
7. 1857 నాటి తిరుగుబాటులో సైనికుల ధార్మిక మనోభావాలను ప్రేరేపించిన అంశాలేవి ?
8. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి తక్షణ కారణాలేవి?
9. 1857 లో ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామా వైఫల్యానికి కారణాలు పట్టీ చేయండి.
10. 1858 లో బ్రిటన్ రాణి ప్రకటనలోగల అంశాలేవి?

**III. కార్యాచరణాలు :**

1. భారతదేశ భూపటంలో దత్తుపిల్లలకు హక్కులేదు అను పద్ధతివలన ఆంగ్లేయులకు వశమైన సంస్థానాలను గుర్తించండి.
2. 1857 నాటి తిరుగుబాటు భారతీయులకు 'ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం' – ఈ విషయం గురించి నిపుణులతో ఉపన్యాసం ఏర్పాటు చేయండి.

©KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 18

# స్వాతంత్ర్యోద్యమం

R8R9V3

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- భారత జాతీయ కాంగ్రెస్.
- మితవాదులు, అతివాదులు మరియు విప్లవకారులు.
- స్వాతంత్ర్య పోరాటం–గాంధీయుగం.
- రైతులు మరియు కార్మికుల నిరసనలు.
- స్వాతంత్ర్య పోరాట నాయకులు.
- భారత దేశ విభజన.

**జాతీయవాదం పుట్టుక :**

స్వాతంత్ర్యోద్యమం భారతదేశ చరిత్రలోచాలా ముఖ్యమైనది మరియు కదిలే అధ్యాయం. వివిధ రకాల సంకష్టాలకు లోనైన భారతీయులు సా.శ. 1857 నాటి సందర్భంలో ఆంగ్లీయులకు వ్యతిరేకంగా నిర్ణయాత్మక పద్ధతిలోనే తమ వ్యతిరేకతను చూపి ప్రథమ భారతీయ సంగ్రామానికి కారణమైనారు. దాని పరిణామంగా 1858లో బ్రిటన్ ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసి, బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెని పాలనను ముగించి, నేరుగా భారత దేశంలోని బ్రిటిష్ ప్రభుత్వ పరిపాలన ను బ్రిటన్ రాణి పేరుతో 1861 నాటి చట్టం ద్వారా ప్రారంభించారు. వీటిన్నింటి పరిణామంగా ఆంగ్లం నేర్చుకున్న నూతన విద్యావంత వర్గం జాతీయతా పరికల్పనను చేసినందున జాతీయత ఒక ఆశయంగా స్పష్టమైన రూపం పొందింది. దాని కొనసాగిన సంస్థాగత రూపమే భారతీయ జాతీయ కాంగ్రెస్.

భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్య స్థాపనను వ్యతిరేకించిన సందర్భాలు చాలా ఉన్నాయి. చాలా రాజ ప్రభుత్వాలు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడటం వారి స్వహితాసక్తిగా ఉండేది. 1857 నాటి ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం అనంతరం చాలారకాల మార్పులు మరియు పరిణామకర సంస్కరణలు జరిగాయి. రవాణా మరియు సంపర్కం, పత్రికోద్యమం (జర్నలిజం) సంస్థల స్థాపన, పాలనా సంస్కరణలలో మార్పులు జరిగాయి. ప్రజలు అక్కడక్కడ వ్యవస్థీకృతులై తమ హితాసక్తులను కాపాడుకోవడానికి సంస్థలను అనేక, ప్రాంతాలలో స్థాపించారు. లార్డ్ లిట్టన్ జర్నలిజంలో ప్రజలను నియంత్రించడానికి 1878లో 'దేశీయ పత్రికల నియంత్రణా చట్టం'. ఒకవైపు అమలు పరచగా, మరొక వైపు లార్డ్ రిప్పన్ ఇల్బర్ట్ చట్టాన్ని అమల్లోకి తెచ్చి, ఏకరూప చట్ట వ్యవస్థకు దారి కల్పించాడు. ఈ చట్టాన్ని వ్యతిరేకించి భారతదేశంలోని ఆంగ్లేయులు నిర్వహణా ప్రయత్నం చేసి విజేతలైనారు.

© KTBS NOT TO BE REPUBLISHED

దేశమంతటా చాలారకాల ఉద్యమాల ఫలితంగా స్వాతంత్ర్య పోరాటం ఒక స్వరూపం పొందడానికి సాధ్యమైంది ఇకముందు సశస్త్ర (సాయుధ) పోరాటాలు ఉద్భవం కాకూడదని ఆంగ్లేయుల కార్యతంత్రాలు రూపించారు. దాని పరిణామంగా 1858లో రాణి మహా విన్నపాన్ని బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించి, భారతీయులను బ్రిటన్ ప్రజలుగా పరిగణించించి. ఆవిధంగా భారతీయులకు అనేకరకాల సౌకర్యాలు ఇవ్వడానికి బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించింది. ఆ తరువాత అభివృద్ధిలో భారతీయ సమాజ ఉన్నత వర్గం ఆంగ్ల విధ్యాభ్యాసం నేర్చుకున్న క్రొత్త తరం భారతీయులు రాజ్యాంగ పరంగా తమ హక్కుల కొరకు పోరాటం చేయడం ప్రారంభించారు. మొత్తానికి వారి ప్రయత్నాల ఫలితమే. భారతీయ జాతీయ కాంగ్రెస్ స్థాపనకు నాంది అయింది.

**భారతీయ జాతీయ కాంగ్రెస్:** రాజారామ్ మోహన్‌రాయ్ కాలం నుండి కూడా మధ్యమ వర్గ భారతీయుల మనస్సు క్రొత్త – క్రొత్త సందర్భాలలో క్రొత్త సవాళ్ళను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండేది. ఈ దిశలో దేశమంతటా చాలా సంఘ సంస్థలు పుట్టుకొచ్చాయి. ఆవిధంగా స్థాపించబడిన వ్యవస్థలలో 'దిహిందూ మేళ', 'ది ఈస్ట్ ఇండియా అసోసియేషన్', పూనా సర్వజన సభ' మరియు ది ఇండియన్ అసోసియేషన్ ముఖ్యమైనవి. అవి పరిమిత సరిహద్దులు మరియు హితసక్తులను కూడియుండేవి. కాలాంతరంలో దేశ జాతీయ స్థాయిలో ఐక్యం కావడానికి ఆత్రంగా కాస్తుండేవారు. ఇలాంటి ఒక అఖిల భారతీయ స్థాయి వ్యవస్థ స్థాపించవలసిన సమయం వచ్చింది. అది 1885లో ఎ.ఓ. హ్యూమ్ అను నివృత్త బ్రిటిష్ అధికారి ద్వారా భారతీయ జాతీయ కాంగ్రెస్ భారతీయులలో రాజకీయ ప్రజ్ఞ మరియు జాతీయ మనోభావాలు వృద్ధి చేయడానికి శ్రమించింది.

భారతీయ జాతీయు కాంగ్రెస్ భారతీయులలో ఉన్న చాలారకాల వైవిధ్యతల మధ్యకూడా జాతీయ ప్రజ్ఞను చైతన్య పరచడానికి ప్రయత్నించింది. దేశీయ భాషలలో పత్రికలను ప్రచురించి, వాటి ద్వారా రాజకీయ సమస్యల చర్చ ప్రారంభించింది. దానివలన రాజకీయ సమస్యలు మరియు ఆలోచనలు ప్రజల మనస్సుతట్టాయి. కాంగ్రెస్ బలవర్ధనను గమనించిన ఆంగ్లేయులు తమ విభజించు పాలించు చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. హిందు ముస్లింలను వేరు చేశారు. అయినా కూడా భారతీయ జాతీయ కాంగ్రెస్ జాతీయ ఆలోచనలకు సంబంధించి నిర్మాణాత్మకమైన కార్యతంత్రాలు రూపించింది.

19వ శతాబ్దం చివరి భాగంలో భారతీయ జాతీయ కాంగ్రెస్‌లో భిన్నస్వరాలు ఏర్పడ్డాయి. కార్యతంత్రాలు, నమ్మకాలు మరియు ఉద్యమ నమూనాల వలన వారిని మితవాదులు మరియు అతివాదులుగా గుర్తించారు.

© KTBS NOT TO BE REPUBLISHED

**మొదటి దశ: మితవాదులు (1885–1905):**

సాంప్రదాయకంగా భారతీయ జాతీయ కాంగ్రెస్ ప్రారంభపు ఇరవై సంవత్సరాలను 'మితవాద యుగం' అంటారు. మితవాదులలో యం.జి రానడె, సురేంద్ర నాథ్ బెనర్జి, దాదాబాయి నౌరోజి, గోపాల కృష్ణ గోఖలె మొదలగు వారిని ముఖ్యంగా గుర్తించవచ్చు. మిత వాదులు బ్రిటిష్ పాలన మరియు చట్టబద్ధతలో నమ్మకం పెట్టుకున్నారు. రాజ్యాంగ పరిధిలోపల ప్రార్థన మరియు వినతుల ద్వారా తమ డిమ్యాండ్లను ప్రభుత్వం ముందు ఉంచేవారు. మితవాదులు ప్రజలకు రాజకీయ విద్య నిచ్చే ప్రయత్నం చేశారు. వారు సమస్యల గురించి సభలు నిర్వహించి, చర్చించి, ప్రభుత్వానికి వినతులు సమర్పించారు, దేశ పారిశ్రామికాభివృద్ధి సైనిక ఖర్చులు తక్కువ చేయడం, ఉత్తమ విద్యనివ్వడం, పేదరికం గురించి అధ్యయనం చేయడానికి బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయడం మొదలగు డిమ్యాండ్ల (కోరికలు) ను ప్రభుత్వం ముందుంచారు.



దాదాబాయి నౌరోజి



గోపాల కృష్ణ గోఖలె

**కార్యాచరణం:**
మితవాదుల చిత్రాలు సేకరించండి మరియు వారి జీవిత చరిత్ర పుస్తకాలు చదివి ఎక్కువ వివరాలు తెలుసుకోండి.

NOT TO BE REPUBLISHED @KTBS

భారతదేశంలో బ్రిటిష్ పాలన వలన దుష్పరిణామాలను మొట్టమొదటిసారి మితవాదులు కూలంకషంగా అవలోకించెడి ప్రయత్నం చేశారు. భారతీయ సంపద ఏ విధంగా ఇంగ్లాండుకు తరలిపోతున్నదో కూలంకషంగా లెక్కలతోపాటు వివరించారు. దాదాబాయి నౌరోజి ఇంగ్లాండుకు తరలిపోతున్న సంపద గురించి విశ్లేషించారు. వారు దానిని 'సంపద ప్రవాహ సిద్ధాంతం' (Drain Theory) అని పిలిచారు. దిగుమతులను పెంచి, ఎగుమతులను తక్కువ చేయడం వలన ప్రతికూల జమలు ఏర్పడి దేశ సంపద ఇంగ్లాండుకు తరలి పోవడానికి కారణమైందని వారు ప్రతిపాదించారు. బ్రిటిష్ అధికారులకు ఇస్తున్న వేతనాలు, నివృత్తివేతనాలు మరియు పరిపాలనాత్మక ఖర్చులను భారతదేశమే భరించాల్సిన నేపథ్యంలో అపారమైన సంపద బ్రిటన్‌కు తరలి పోతుందనేది వారు వివరంగా ప్రజలముందు ఉంచారు. మితవాదుల కాలాన్ని ఉదార జాతీయవాదుల కాలమని చెప్పబడింది

**రెండవ దశ: అతివాదులు (1905–1920):** మితవాదుల మృధు ధోరణులవలన కాంగ్రెస్ వారిలోనే అసంతృప్తివాదులు మరొక గుంపు వీరిని 'రాజకీయ భిక్షువులు'గా పిలిచారు. మితవాదుల మృధు ధోరణులను ఎత్తి చూపుతూ తీవ్రమైన స్థితులను ప్రతిపాదిస్తూ వచ్చిన

గుంపును అతివాదులుగా గుర్తించడమైనది. అరబిందో ఘోష్, బిపిన్ చంద్ర పాల్, లాలా లజపత రాయ్ మరియు బాలగంగాధర తిలక్ మొదలగువారు ఈ గుంపులో ముఖ్యులు.


అరబిందో ఘోష్


బాలగంగాధర తిలక్


లాలా లజపతి రాయ్


బిపిన్ చంద్రపాల్

**బెంగాల్ విభజన:**, బెంగాల్ బ్రిటిష్ వ్యతిరేక భావనలు మరియు కార్యాచరణాలకు కేంద్రంగా ఉండేది. దీనిని అణిచివేయడానికి వైస్రాయ్ లార్డ్ కర్జన్ పాలనాత్మక నెపాలను ముందుంచుకొని బెంగాల్ విభజనకు ప్రణాళిక రూపించాడు. తూర్పు మరియు పశ్చిమ బెంగాల్‌ను హిందూ మరియు ముస్లిం బహు సంఖ్యాత ప్రదేశాలుగా విభజించారు. ఈ విధంగా సముదాయం మధ్య అంతరాన్ని ఏర్పరచి స్వాతంత్ర్య పోరాట తీవ్రతను తగ్గించే ప్రయత్నం చేశారు.

ఆంగ్లేయుల విభజించి పాలించు పద్ధతికి ప్రతీకమైన 1905 నాటి బెంగాల్ విభజనను భారతీయ జాతీయ కాంగ్రెస్ వ్యతిరేకించింది. అయితే, 1906లో స్థాపించినబడిన ముస్లిం లీగ్ బెంగాల్ విభజనను సమర్థించింది. బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా దేశమంతటా ప్రతిరోధకాలు వ్యక్తమయ్యాయి. ప్రతిరోధకాలు ఒక రకంగా స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభించడమైనది. దానిని దేశమంతటా స్వదేశీ ఉద్యమాన్ని ప్రార బించడమైనది. దానిని దేశమంతటా అతివాదులు తీసుకెళ్ళారు. విదేశీ వస్తువులు మరియు వాటిని ప్రోత్సహించెడి సంస్థలను బహిష్కరించడానికి స్వదేశీ ఆందోళనకు పిలుపు నిచ్చింది. స్వదేశీ వస్తువులను ఉపయోగించునట్లు వారు భారతీయులను ప్రేరేపించారు. భారతీయుల తీవ్ర నిరసనల నేపథ్యంలో బెంగాల్ విభజనను 1911లో బ్రిటిష్ ప్రభుత్వం వాపసు తీసుకుంది.

©KTBS NOT TO BE REPUBLISHED

అతివాదులు ఉత్తమ పాలన ఎప్పటికీ స్వయం పరిపాలనకు ప్రత్యామ్నాయం కాదని ప్రతిపాదించారు. తిలక్ 'స్వరాజ్యం నాజన్మహక్కు దానిని పొంది తీరుతాం. అని ప్రకటించారు. సంపూర్ణ స్వరాజ్యం పొందడం అతి వాదుల లక్ష్యంగా ఉండేవి. వారు స్వాతంత్ర్య పోరాటానికి సామాన్య ప్రజలను కలిపే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో ధార్మిక ఆచరణల ద్వారా ప్రజలను బ్రిటిష్ వ్యతిరేక పోరాటానికి సిద్ధం చేశారు. వినాయక చవితి, శివాజీ, దుర్గాపూజ మొదలగు ఉత్సవాల ద్వారా ప్రజలను జాతీయతవైపు ప్రేరేపించారు. తిలక్ మరాఠి భాషలో 'కేసరి మరియు

ఆంగ్లభాషలో' మరాఠా పత్రికలను ఆంగ్లేయులకు వ్యతిరేక పోరాటానికి ఉపయోగించుకున్నారు. ఆ పత్రికలద్వారా సామాన్య ప్రజలను జాతీయ పోరాటానికి ప్రేరేపించారు. వారి విప్లవాత్మక రచన లు ప్రజల ఉత్తేజనకు కారణమయింది అను నేపథ్యంలో బ్రిటిష్ ప్రభుత్వం తిలక్‌ను బంధించి, విచారణకులోబరచింది వారు గీతా రహస్యాన్ని జైలులో ఉన్నప్పుడు రాశారు.

**మీకిది తెలుసుండనీ:**
అరవింద్ ఘోష్ వర్తమాన రణనీతి అనుపుస్తకం ప్రచురించి, దానిలో సైన్య శిక్షణ మరియు యుద్ధ నైపుణ్యాలను ప్రస్తావించారు. బారిందర్ కుమార్ ఘోష్ యుగాంతరం అను పత్రికను ఇదే భావన లతో ప్రచురించేవారు.

**స్వాతంత్ర్య పోరాటంలో విప్లవకారుల పాత్ర:** విప్లవకారులు సంపూర్ణ స్వాతంత్ర్య కలగన్నారు. భారతీయుల మీద అణచివేతను హింసాత్మక మార్గంనుండి మాత్రమే భారతదేశం నుండి తరిమికొట్టవచ్చునని వారు బలంగా నమ్మారు వారు రహస్య సంస్థల ద్వారా భారతదేశం మరియు విదేశాలలో తమ శాఖలను స్థాపించి, డబ్బు (ఆర్థిక) శస్త్రాస్త్రాలను సేకరించు కార్యంతోపాటు విప్లవకారులకు శిక్షణ నివ్వడంలో నిమగ్నమయ్యారు. 'అన ఎశీలనా సమితి' మరియు అభినవ భారత ఇలాంటివి రహస్య సంస్థలలో ముఖ్యమైనవి. వారు తవ ు లక్ష్య సాధనకొరకు బాంబులు మరియు తుపాకులు ప్రయోగించారు. ప్రభుత్వం వారిని అణచిచేయడానికి విశ్వ ప్రయత్నం చేసింది విప్లవ కారులను హత్యా పథకం ఆరోపణ మీద బంధించి, వారిని దోషులు (నేరస్తులు)గా గుర్తించి, జీవిత ఖైదు విధించింది. ఆ సందర్భంలో చాలామందిని ఉరి తీయడమైంది. వి.డి. సావర్కర్, అరబిందో ఘోష్, శ్యామాజి కృష్ణవర్మ, మేడమ్ కామా, ఖుదిరామ్ బోస్, రామ్ ప్రసాద్ బిస్మిల్, భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ మొదలుగు వారు విప్లవ కారులలో ప్రముఖులు.


భగత్ సింగ్


చంద్రశేఖర ఆజాద్


వి.డి. సావర్కర్

భారతదేశ ఈశాన్య భాగంలో జాదోనాంగ్ ఆనే వ్యక్తి నాగ తెగల ఒక యువకుల దళాన్ని గాడియన్ లూ అనే వ్యక్తి ఒక యువతిదళాన్ని నిర్మాణంచేసి ఆంగ్లీయులకు వ్యతిరేకంగా పోరాడారు. ఆంగ్ల ప్రభుత్వం జాదోనాంగ్ మీద దేశద్రోహం నిందవేసి జైలుపాలు చేసింది. గెరిల్లా

©KTBS NOT TO BE REPUBLISHED

పోరాటం జరిపిన గాయిడన్ లూ 1932లో బంధించబడి స్వాతంత్ర్యం వచ్చేవరకూ జైలులోనే ఉండిపోయారు.

**గాంధీయుగం (1920–1947) :** మహాత్మా గాంధీ ఇంగ్లాండులో బారిస్టర్ పదవి (డిగ్రీ) పొంది, దక్షిణాఫ్రికాలో వకీలు వృత్తిని ప్రారంభించారు. దక్షిణాఫ్రికాను పరిపాలిస్తున్న ఆంగ్లేయులు వర్ణబేధ నీతిని అనుసరిస్తూ, ముఖ్యంగా భారతీయులు మరియు ఆఫ్రికన్లను చాలా హీనంగా చూసేవారు. కూలిపనులు చేస్తున్న చాలామంది ఇలాంటి ప్రజలు శ్వేత జాతీయులతో కలిసి రైళ్ళలో ప్రయాణించకూడదు సహపంక్తి చేయరాదు. శ్వేత జాతీయులు కూలి ప్రజలతో హింసాత్మకంగా నడుచుకునేవారు మహాత్మాగాంధి అలాంటి వారిని కలిపి, వారి సుఖ దుఃఖాలలో పాల్గొని ఆంగ్లేయులు వ్యతిరేకంగా శాంతియుతమైన ఉద్యమాలు, నిరసనలు చేపట్టారు. దక్షిణా ఫ్రికాలో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా చేసిన ఉద్యమ స్ఫూర్తి తరువాత భారతీయులను ఆంగ్లేయులనుండి విముక్తి చేయడానికి సహాయపడింది. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో 1920 నుండి 1947నాటి కాలాన్ని గాంధీయుగంగా కొంతమంది గుర్తించారు భారతదేశం స్వాతంత్ర్యం పొందేవరకూ జరిగిన ఘటనలలో మహాత్మాగాంధీ ప్రధాన భూమికలో ఉన్నారు.

మహాత్మాగాంధీ ప్రవేశం వలన స్వాతంత్ర్యోద్యమం నూతనోత్సాహం పొందింది. గాంధీజీ తమ పోరాటంలో 'పరోక్ష-ప్రతిఘటన' 'అహింస' మరియు 'సత్యాగ్రహాల'ను ముఖ్య తంత్రాలుగా ఉపయోగించుకున్నారు. వారు తమ సిద్ధాంతాలను యంగ్ ఇండియా పత్రికలో వ్యక్తపరచేవారు. సత్యాగ్రహం వారి ఉద్యమపు ప్రధాన అస్త్రం.


దక్షిణాఫ్రికాలో ఉన్నప్పుడు మహాత్మా గాంధీ

భారత దేశంలో తీవ్రరూపం దాల్చిన విప్లవకారుల కార్యాచరణాల నేపథ్యంలో దానిని అణచివేయు ఉద్దేశంతో అనేక చట్టాలు తేవడమైంది. వాటిలో ఫిబ్రవరి 1919లో అమల్లోకి తెచ్చిన రౌలత్ చట్టం ముఖ్యమైన ది. అది వలం నిరసనల ఆధారంగా ప్రజలను బంధించి విచారించెడి అధికారాన్ని న్యాయ మూర్తులకు ఇచ్చింది. గాంధీజీ ఈ అమానవీయ చట్టానికి వ్యతిరేకంగా తమ పోరాటపు సాత్విక అస్త్రమైన సత్యాగ్రహాన్ని ఉపయోగించారు. దేశమంతటా దానికి విస్తారమైన మద్ధతు లభించింది. వేలాదిమంది భారతీయులు దీనిద్వారా ఆంగ్లేయుకులకు వ్యతిరేకంగా పోరాటంలో పాల్గొన్నారు.

**మీకిది తెలిసుండనీ:** మహాత్మా గాంధీ ప్రవేశం వలన నూతన కాంగ్రెస్ తన సభ్యత్వాలను అందరికీ రద్దు చేసి, సామాన్య ప్రజల వ్యవస్థగా మారింది. వ్యవస్థ (సంస్థ) తీసుకొను నిర్ణయాలను ఒత్తిడి చేయడానికి సహాయ నిరాకరణ మరియు శాలనోల్లంఘనోద్యమం కార్యతంత్రం రూపించింది. అది సామాజిక ఉన్నతి కొరకు నిర్మాణాత్మక కార్యక్రమాలను సూచించింది. తమ కార్యాచరణాలను నెరవేర్చడానికి ఒక కోటి రూపాయల పెట్టుబడి 'తిలక్ స్వరాజ్య ఫండ్'ను ప్రారంభించింది. ఆవిధంగా మహాత్మాగాంధీ ప్రవేశంతో కాంగ్రెస్‌లో సంపూర్ణమార్పులు చూడవచ్చు. ఈ కారణాలన్నింటి వలన ఈ కాలాన్ని గాంధీయుగంగా గుర్తించబడింది.

©KTBS NOT TO BE REPUBLISHED

**మీకిది తెలిసుండనీ:**

**సత్యాగ్రహం:** వర్ణభేద నీతికి వ్యతిరేఖ పోరాటంలో మహాత్మా గాంధీ దానిని ఆఫ్రికాలో ఉపయోగించి, విజయం సాధించారు. అదే అస్త్రాన్ని భారతదేశ స్వాతంత్ర్యోద్యంలో ఉపయోగించారు. సత్యాగ్రహం అనునది శారీరక ఒత్తిడికాదు. అది ఆత్మాభిమాన పోరాటం.

**జలియన్ వాలాబాగ్ హత్యాకాండ:** రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా పంజాబ్‌లో ఉద్యమం విస్తారంగా వ్యాపించింది అక్కడక్కడ అది హింసాత్మక స్వరూపంలోనికి తిరిగిన నేపథ్యంలో ప్రభుత్వం అమృత్‌సర్ నగరాన్ని జనరల్ డయర్ అను సైన్యాధికారి పర్యవేక్షణకు ఇచ్చింది. జనరల్ డయర్ నగరాన్ని సైన్య పరిపాలనకు లోబరిచి, చట్ట వ్యతిరేక సభలను నిషేధించాడు. జలియన్ వాలాబాగ్‌లో ఉద్యమకారులు సభ చేరాలని ముందుగానే నిర్ణయించుకున్నారు. వారికి నిషేదం గురించి పూర్తి అవగాహన లేదు. సుమారు 20వేల మంది రౌలత్ చట్టానికి వ్యతిరేకం గా నిరసన సభలో కలిశారు (చేరారు) చుట్టూ ఎత్తైన గోడలతో, ఇరుకైన ప్రదేశంతో కూడిన జలియన్ వాలా బాగ్‌లో సభ శాంతియుతంగా జరుగుతుండేది. తన సైన్యంతోవచ్చిన జనరల్ డయర్ ఎటువంటి ముందు సూచన ఇవ్వకుండా శాంతియుతంగా నిరసన సభ జరుగుతున్న ప్రజలపైన అమానుషంగా తుపాకీ గుండ్ల వర్షం కురిపించారు. ఈ హత్యాకాండలో 379 మంది నిరసనకారులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. వేలాదిమంది గాయపడ్డారు. ఆ ఘటనను జలియన్ వాలాబాగ్ హత్యాకాండ (దురంతం) అని అంటారు.

ప్రభుత్వం జలియన్ వాలాబాగ్ దురంత విచారణ కొరకు హంటర్ కమిషన్ నియమించింది. దానివలన ఎటువంటి ప్రయోజనం కలుగలేదు. భారతీయుల మీద దౌర్జన్యాలు మళ్ళీ కొనసాగాయి.

**మీకిది తెలిసుండనీ:**

*జలియన్ వాలాబాగ్ హత్యాకాండ అమానుష ఘటన నేపథ్యంలో రవీంద్రనాథ్ టాగూర్ వ్రైసాయ్‌కి లేఖరాసి, తనకు ఇచ్చిన నైట్ హుడ్ గౌరవాన్ని వదులుకున్నారు. ముగ్ధ భారతీయ ఉద్యమ కారులను హత్య చేసిన జనరల్ డయర్‌ను భారతీయ నిరసన కారుడు ఉదయ్‌సింగ్ హత్యచేశాడు.*



**జలియన్ వాలా బాగ్ స్మారకం**

**ఖిలాఫత్ ఉద్యమం:** టర్కి సుల్తానులు ముస్లింల ధార్మిక ప్రముఖులైవుండి, ఖలీఫులుగా పిలువబడేవారు. మొదటి ప్రపంచ యుద్ధ సందర్భంలో ఖలీఫులమీద జరుగుతున్న ఆంగ్లేయుల దౌర్జన్యాలను ఖండించి, ముస్లింలు ప్రపంచమంతటా నిరసన వ్యక్తంచేశారు. అదేవిధంగా మహమ్మద్ ఆలి మరియు శౌకత్ ఆలి సోదరులు భారతీయులలో టర్కుల పరమైన ఖిలాఫత్

NOT TO BE REPUBLISHED @KTBS

ఉద్యమం ప్రారంభించారు. ఆ ఉద్యమం హిందూ-ముస్లింలు ఒకటై జరిపిన దేశవ్యాప్త ఆందోళన అయింది. అనేకమంది జాతీయ నాయకులు మరియు కాంగ్రెస్ సంస్థ ఖిలాఫత్ ఉద్యమానికి మద్ధతుగా నిలబడింది.

**సహాయ నిరాకరణోద్యమం:**


సహాయనిరాకరణోద్యమం

మహాత్మాగాంధీ ఆంగ్లీయులకు వ్యతిరేకంగా 1920లో సహాయ నిరాకరణోద్యమానికి పిలుపునిచ్చారు. వారి పిలుపుకు మద్ధతిచ్చి విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలు బహిష్కరించారు. వకీలులు (లాయర్లు) న్యాయాలయాలను బహిష్కరించారు. భారతీయ పెద్దలు ఆంగ్లేయులు ఇచ్చిన పురస్కారాలను వాపసు చేశారు. ఆ ఉద్యమానికి మద్ధతునిచ్చి మోతిలాల్ నెహ్రూ, సి.ఆర దాస్ తమ వకీలు వృత్తిని వదులుకున్నారు. ఈ అవధిలో బ్రిటన్ రాజకుమారుడి భారతదేశ పర్యటనను వ్యతిరేకించారు. రాజకుమారుడి పర్యటనకు వ్యతిరేకంగా దేశమంతటా ఆందోళనలు జరిగాయి.

సహాయ నిరాకరణోద్యమ స్వరూపాన్ని తెలుసుకున్న బ్రిటిష్ ప్రభుత్వంలో ఆందోళనా వాతావరణం ఏర్పడింది. ఇలాంటి సందర్భంలో ఉత్తర ప్రదేశ్‌లోని చౌరి చౌర అనుచోట వేలాదిమందిస్వాతంత్ర్యసమరయోధులుఉద్యమంలోనికిదుమికారు.1922లోశాంతియుతంగా ఉద్యమిస్తున్న నిరసకారుల మీద పోలీసులు దాడిచేశారు. దానివలన కోపోద్రికులైన ప్రజలు పోలీస్ స్టేషన్ ముట్టడించడానికి ప్రయత్నించినప్పుడు పోలీసలు గోలీబార్ (కాల్పులు) జరిపారు పోలీసుల దగ్గరనున్న శస్త్రాలు ఖాళీకావడంతో పోలీసులు స్టేషన్‌లోపలికి పరుగెత్తారు. కోపోద్రికులైన నిరసనకారులుపోలీస్‌స్టేషన్‌కునిప్పు అంటించారు. దానివలన 22మంది పోలీసులు సజీవదహనం అయ్యారు. ఆ ఘటనను చరిత్రలో చౌరిచౌర ఘటన అంటారు. ఈ ఘటన మహాత్మాగాంధీని కన్నెర్ర చేసింది. అదేవిధంగా ఉద్యమ కారుల హింసాత్మక వర్తనను గాంధీగారు విషాదం వ్యక్తపరచి, ఉద్యమాన్ని వాపసు తీసుకున్నారు. బ్రిటిష్ ప్రభుత్వం ఈ హింసాత్మాక ఘటనకు గాంధీగారిని బాధ్యున్ని చేసింది. గాంధీగారికి ప్రభుత్వం ఆరుసంవత్సరాలు జైలుశిక్ష విధించింది అయితే, 1924లో అనారోగ్యం కారణంగా మహాత్మగాంధీని విడుదల చేసింది.

@KTBS NOT TO BE REPUBLISHED



మోతిలాల్ నెహ్రూ

1919నాటి చట్టం భారతీయులకు ఎన్నికలలో పాల్గొను అవకాశం కల్పించింది. అయితే, ఆ చట్టం దురుద్దేశంతో కూడియుండుట వలన కొంతమంది కాంగ్రెస్ వాదులు దానిని బహిష్కరించారు. 1919నాటి చట్టం ప్రకారం రాబోయే ఎన్నికలలో పాల్గొనే ఉద్దేశంతో సి.ఆర్. దాస్, మోతిలాల్ నెహ్రూ మరియు ఇంకాకొంతమంది కాంగ్రెస్ వాదులు 1923లో స్వరాజ్ పక్షాన్ని స్థాపించారు. ఆ విధంగా స్థాపించబడిన స్వరాజ్ పక్షం శాసన సభలో ప్రవేశించిలోపలనుండే ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించి దాని పనులకు అడ్డంకులు కల్గించు అభిలాషను కల్గి యుండేది. 1924లో జరిగిన బెళగావి సమావేశంలో శాసన సభలో ప్రవేశించెడి స్వరాజ్ పక్షం కార్యతంత్రాలను మహాత్మాగాంధీ భారతీయ జాతీయ కాంగ్రెస్ కార్యక్రమంగా ఒప్పుకున్నారు. ఆ విధంగా స్వరాజ్ పక్షం కాంగ్రెస్‌లో కలిసిపోయింది.

**మీకిది తెలుసుండనీ:**

*1924లో కల్కత్తాలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికలలో స్వరాజ్ పక్షం మెజారిటి సాధించింది. సి.ఆర్. దాస్ మేయర్‌గా, ఎన్నుకోబడ్డాడు. వారిని 'దేశబంధు' అని అంటారు.*

1919లో భారత ప్రభుత్వ చట్టం ప్రకారం ఈ చట్టం అమల్లోకి వచ్చిన పది సంవత్సరాల చివరిలో ఒక కమిషన్ నియమించు ప్రస్తావన ముందుసూచనను వ్యక్తపరచింది. 1919లో చట్టం కార్యవైఖరిని తెలుసుకుని, అవసరాల కనుగుణంగా సరైన మార్పుల నివేదికను అది ప్రభుత్వానికి సమర్పించాల్సి వచ్చింది. దాని ప్రకారం 1927లో జాన్ సైమన్ నేతృత్వంలో ఒక కమిషన్ నియమించబడింది. అది బ్రిటిష్ ప్రభుత్వ పార్లమెంటు కమిషన్ అను నెపం వలన ఒక భారతీయుడు కూడా లేడు. దానివలన అది భారతీయులకు చేసిన అవమానంగా భారతీయ జాతీయ కాంగ్రెస్ భావించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించింది. సైమన్ భారతదేశానికి వచ్చినప్పుడు నిరసనలు, ప్రదర్శనలు జరిగాయి. 'సైమన్ వాపసు వెళ్ళు' అన్నారు. సైమన్ కమిషన్ వెళ్ళిన చోట్లంతా నిరసనలు, ఆందోళనలు, ప్రదర్శనలు జరిగాయి. ఆ సమయంలో ఊరేగింపుకు నాయకత్వం వహించిన లాలాలజపతిరాయ్ బ్రిటిష్ సిపాయిల లాఠి దెబ్బలకు మరణించారు. దానివలన భారతీయుల పోరాటం మరింత తీవ్రమైంది.

ప్రభుత్వానికి వ్యతిరేక ధ్వనిని వెలుగులోకి తెచ్చే ఉద్దేశంవలన సైమన్ కమిషన్ కార్యం అంతమయ్యేసరికి భారతీయ ప్రతినిధుల ఒక సమావేశాన్ని పిలవాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఆ సమావేశంలో తరువాత రాజ్యాంగపరమైన అభివృద్ధి స్వరూపాన్ని రూపించడానికి భారతీయులకు అవకాశం కల్పించడమైంది. దాని ఫలితమే రౌండ్ టేబుల్ పరిషత్ సమావేశాలు.

©KTBS NOT TO BE REPUBLISHED

1929లో జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షన లాహోర్‌లో కాంగ్రెస్ సమావేశం జరిగింది. ఆ సమావేశంలో సంపూర్ణ స్వరాజ్యం మన లక్ష్యం అని భారతీయ జాతీయ కాంగ్రెస్ ప్రకటించింది. జనవరి 26 1930న మొత్తం దేశం స్వాతంత్ర్య దినోత్సవం ఆచరించి, లాహోర్ ప్రకటనకు మద్దతు సూచించింది. సంపూర్ణ స్వరాజ్య లక్ష్య సాధనకొరకు ఆ సమావేశం ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పెట్టుకున్న శాసనోల్లంఘనోద్యమానికి పూర్తి బాధ్యతను మహాత్మాగాంధికి వహించింది.

**మీకిది తెలిసుండనీ:**
జనవరి 1, 1930లన జవహర్‌లాల్ నెహ్రూ రావి నది ఒడ్డున స్వాతంత్ర్య త్రివర్ణ పతాకన్ని ఎగురవేశాడు.

**మీకిది తెలుసుండనీ:**

- సబర్మతి నుండి దండివరకు జరిగిన కాలి నడకతో పాదయాత్ర గుంపులో కర్నాటకకు చెందిన 18 సంవత్సరాల యువకుడు మైలార మహదేవప్ప కూడా పాల్గొనడం దాని విశేషం.
- కర్నాటక కాంగ్రెస్ కూడా ఆర్. ఆర్. దివాకర్, కౌజలగి హనుమంత రాయలు, గంగాధర దేశపాండె, MP నాడకర్ణి, హెర్డేకర్ మంజప్ప మరియు కార్నాడు సదాశివరాయలతో కూడిన సత్యాగ్రహ సమితిని నిర్మించి, ఉత్తర కన్నడ జిల్లా అంకోలా తాలూకాలో ఉప్పు సత్యాగ్రహం ప్రారంభించింది.

©KTBS NOT TO BE REPUBLISHED

**శాసనోల్లంఘనోద్యమం:**



**ఉప్పు సత్యాగ్రహం**

శాసనోల్లంఘనోద్యమానికి నేతృత్వం వహించుకున్న మహాత్మాగాంధీ వైస్రాయ్ ఇర్విన్ ముందు ఉప్పుమీద గల పన్నులు రద్దుతోపాటు పదకొండు డిమ్యాండ్లు (కోరికలు) సమర్పించాడు. ఆ డిమ్యాండ్లు నెరవేరనిచో శాసనోల్లం ఘనోద్యమం ప్రారంభించాలని మహాత్మాగాంధీ ప్రకటించారు. అయితే ఇర్విన్ వారి డిమ్యాండ్లను పరిగణించలేదు. మహాత్మాగాంధీ 1930లో సబర్మతి ఆశ్రమం నుండి సూరత్ సమీపపు సముద్ర తీరంలోని దండి వరకు తమ అనుచరులతో పాదయాత్రగా బయలుదేరి దండి సముద్ర తీరంలో తామే ఉప్పు. తయారు చేసి, శాలనోల్లంఘ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఆ ఘటనను చరిత్రలో 'దండి సత్యాగ్రహం' అని అంటారు.

శాసనోల్లంఘనోద్యమంలో గాంధీగారితోపాటు పాల్గొన్న విజయక్ష్మి పండిట్, కమలా నెహ్రూ, వల్లభాయ్ పటేల్, రాజగోపాలాచారి, బాబు రాజేంద్ర ప్రసాద్ మొదలగు వేలాదిమంది ప్రజలను ఆంగ్లేయులు బంధించారు. ఆ ఉద్యమం దేశంలోని చాలాభాగాలలో వ్యాపించింది.

దాని మధ్యలో ఇంతకు ముందు ప్రస్తావించినట్లుగా భారతీయ ప్రజాప్రతి నిధుల సమావేశాన్ని 1930లో పిలువబడింది. అది మొదటి రౌండ్ టేబుల్ పరిషత్ సమావేశం. దానివలన భారతీయులను మినహాయించి ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడానికి సాధ్యంకాదనేది వ్యక్తమయింది ఆ సమావేశంలో మొట్టమొదటిసారి అంటరానివారిని ప్రత్యేకంగా ప్రాతినిధ్యం వహించెడి అవకాశం కల్పించింది. ఆ సందర్భంలో బంధించబడిన మహాత్మాగాంధీ ఈ సమావేశంలో పాల్గొనడానికి నిరాకరించారు. ఈ సమావేశంలో దేశీయ సంస్థాన ప్రతినిధులు, వివిధ సముదాయ ప్రముఖులైన డా.బి.ఆర్. అంబేడ్కర్, యం.ఆర్. జయకర్, తేజ బహదూర్ సప్రు మహమ్మద్ ఆలిజిన్నా శ్రీనివాస శాస్త్రి మొదలగువారు పాల్గొన్నారు. డొమినియన్ స్టేటస్ బాధ్యతాయుత ప్రభుత్వం మరియు మతపరమైన ప్రాతినిధ్యాలను గురించి ఈ సమావేశంలో ఆమోదించడమైంది. అయితే, భారతీయ జాతీయ కాంగ్రెస్ మొదటి రౌండ్ టేబుల్ సమావేశ ఉద్దేశాన్ని విజయవంతం చేయాలని గాంధీజి మరియు వైస్రాయ్ ఇర్విన్ మధ్య ఒక ఒప్పందం మార్చి 1931లో జరిగింది. దానిని గాంధీ–ఇర్విన్ ఒప్పందం అని అంటారు. పరిణామంగా కాంగ్రెస్ పక్షం శాసనోల్లంఘ ఉద్యమాన్ని నిలిపివేసి, రెండవ రౌండ్ టేబుల్ పరిషత్సమావేశంలో పాల్గొనాలని నిర్ణయించింది. మహమ్మద్ ఆలి జిన్నా మరియు డా.బి.ఆర్. అంబేడ్కర్ ఈ సభలో పాల్గొన్నారు.

రెండవ రౌండ్ టేబుల్ సమావేశంలో అంబేడ్కర్ అంటరానివారికి ప్రత్యేక నియోజకవర్గాలు ఇచ్చెడి ప్రస్తావన ముందుంచారు. ప్రస్తావనను గాంధీజీ ఒప్పుకోలేదు. దానివలన గాంధీజీ మరియు అంబేడ్కర్ మధ్య తాత్విక భిన్నాభి ప్రాయం ఏర్పడింది. అందువలన రెండవ రౌండ్ టేబుల్ పరిషత్ సమావేశం కూడా ఎటువంటి తీర్మానాలు లేకుండా ముగిసింది. అయితే, బ్రిటిష్ ప్రభుత్వం అంటరానివారిని ప్రత్యేక నియోజకవర్గంగా పరిగణిస్తునట్లు ప్రకటించింది. దానిని వ్యతిరేకించిన మహాత్మాగాంధీ ఆమరణ ఉపవాస సత్యాగ్రహం (దీక్ష) ప్రారంభించారు. ఆ సమయంలో అంబేడ్కర్ వారిని ఒప్పించే ప్రయత్నాలు జరిగాయి. దాని ఫలితంగా పూనా ఒప్పందం జరిగింది. దాని ప్రకారం ప్రత్యేక నియోజక వర్గాలను అంటరానివారికి కేటాయించబడినవి అలాంటి చోట్ల అస్పృశ్య ప్రతినిధి ప్రజలందరి ప్రతినిధి అయ్యేవారు ప్రత్యేక నియోజకవర్గాలకు బదులు కొన్ని నియోజక వర్గాలు అస్పృశ్యులకు కేటాయించబడ్డాయి.

బ్రిటిష్ప్రభుత్వం కేంద్రంలో సంకీర్ణ స్వరూప ప్రభుత్వం రాష్ట్రాలలో ప్రాంతీయ ప్రభుత్వాలు నిర్మాణం చేయాలని సూచించింది. ఈ నేపథ్యంలో మూడవ రౌండ్ టేబుల్ పరిషత్ సమావేశాన్ని

NOT TO BE REPUBLISHED @KTBS

1932లో పిలిచింది. ప్రభుత్వం ప్రస్తావించిన వ్యవస్థను ధిక్కరించి కాంగ్రెస్ సమావేశంలో పాల్గొనలేదు. రౌండ్ టేబుల్ పరిషత్తుల పరిణామంగా బ్రిటిష్ ప్రభుత్వం 1935నాటి భారత ప్రభుత్వం శాసనం (చట్టం) జారీచేసింది. ఈ శాసనం భారతదేశ సంకీర్ణ (కూటమి) నిర్మాణం మరియు ప్రాంతీయ స్వయం ప్రత్తికి అవకాశాలు కల్పించింది. భారతీయులకు రాజకీయ హక్కులు లభించాయి దానివలన కాంగ్రెస్ మరియు ముస్లిం లీగ్ ఎన్నికల్లో పోటీచేశాయి. కాంగ్రెస్ మెజారిటి పొంది సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ సమయంలో రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైనప్పుడు యూరప్ రాజకీయ ప్రమాణాల్లో భాగంగా భారతదేశ వైస్రాయ్ ఏకపక్షంగా భారతదేశపరంగా జర్మనీకి వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించాడు. దానిని కాంగ్రెస్ నిరసన తెలిపి మంత్రిమండళినుండి బయటికొచ్చింది. వైస్రాయ్ నిర్ణయాన్ని వ్యతిరేకించిన గాంధీజీ వ్యక్తిగత సత్యాగ్రహం చేశాడు. అప్పుడు భారతీయులను తృప్తిపరచడానికి స్టాపర్డ్ క్రిప్స్‌ను రాయబారిగా పంపించడమైంది.

**క్విట్ ఇండియా ఉద్యమం (1942):** బ్రిటిష్‌ప్రభుత్వం భారతీయ నాయకులతో చర్చల కొరకు పంపిన స్టాపర్డ్ క్రిప్స్ కమిషన్ 1942లో భారతీయుల ముందు కొన్ని సలహాలు ముందుంచింది. ఆ కమిషన్ భారతదేశానికి డొమినియన్ హోదానివ్వడం, దానికొరకు రాజ్యాంగం నిర్మాణం చేయడానికి సభ పిలువడం, క్రొత్త రాజ్యాంగంలో భారతదేశ సంకీర్ణం (కూటమి) చేరెడి లేదా వదిలిపెట్టెడి స్వాతంత్ర్యానికి సంబంధించిన రాష్ట్రాలకు వదిలిపెట్టెడి సలహాలిచ్చింది. ఈ సలహాలను కాంగ్రెస్ ఒప్పుకోకుండా, క్విట్ ఇండియా ఉద్యమానికి పిలుపునిచ్చింది. 'ఆంగ్లేయులారా భారతదేశాన్ని వదిలి వెళ్ళిపోండి' అనునది క్విట్ ఇండియా ఉద్యమం యొక్క ఆశయం.

©KTBS NOT TO BE REPUBLISHED

**మీకిది తెలుసుండనీ:**

***ఈసూరు ఘటన:*** *మైసూరు సంస్థానంలోని శికారిపుర సమీపంలోగల ఒక గ్రామం ఈసూరు. స్వాతంత్ర్యోద్యమంలో ఒకస్థానం పొందిన ఆ గ్రామాన్ని స్వాతంత్ర్య గ్రామం అను పేరు పెట్టడమైంది. అక్కడ అందరూ గాంధీ టోపి ధరించేవారు. అధికారులకు గ్రామ ప్రవేశం నిషేధంగా ఉండేది. అయితే, 1942లో గ్రామాన్ని సందర్శించిన అధికారులకు గాంధీటోపి ధరించమని గ్రామస్తులు ఒత్తిడి చేశారు, దానిని వ్యతిరేకించిన అధికారుల జతలో ఉన్న పోలీసులు ప్రజలవైపు తుపాకీ పేల్చారు. దానివలన కోపోద్రేకులైన ప్రజలు వారిని హత్య చేశారు. దానిని చరిత్రలో ఈసూరు ఘటన అని పిలుస్తారు.*

మహాత్మాగాంధీ దేశప్రజలకు ''చేయి లేదా చావు'' అను పిలుపునిచ్చారు. ఆ పిలుపునిచ్చిన నేపథ్యంలో మహాత్మాగాంధీ, నెహ్రూ, రాజేంద్ర ప్రసాద్, అబుల్ కలాం ఆజాద్, సర్దార్‌వల్ల భాయి పటేల్ ఆ చార్య కృపలాని, కస్తూర్బా గాంధి మొదలగు నాయకులను బ్రిటిష్ ప్రభుత్వం బంధించి, జైల్లో పెట్టింది భారత జాతీయ కాంగ్రెస్‌లోని చాలామంది నాయకులు బంధనంలోనున్న కారణంగా భారతీయ జాతీయ కాంగ్రెస్సేతర సంస్థలు ప్రధాన భూమికలో ఉండేవి. క్రొత్త నాయకుల పుట్టుకకు ఈ పోరాటం దారి కల్పించింది. ఆ సందర్భంలో ఉద్యమానికి జయప్రకాష్ నారాయణ్ నేతృత్వం వహించాడు. వీరు కాంగ్రెస్‌కు చెందిన సమాజవాద గుంపుకు ముఖ్య నాయకుడు. వారు తమ మద్ధతుదారులతో దేశంలోని వివిధచోట్ల విప్లవాత్మక కార్యాచరణలలో పాల్గొన్నారు. సమాజవాదులు డి ఫ్రీడం స్ట్రగల్ ఫ్రంట్ అను పత్రం (Document) ద్వారా తమ కార్యతంత్రాలను అమల్లోకి తెచ్చారు. దానిద్వారా వారు కార్మికులకు శిక్షణనిచ్చారు. ప్రజలు పోరాటంలో పాల్గొనునట్లు పిలుపునిచ్చారు. డబ్బును క్రోఢీకరించి, దానిద్వారా వారు తెలివైన పోరాటానికి దిశానిర్దేశనమిచ్చారు. కుతూహలమైన విషయమేమిటనగా అదే సందర్భంలో భారతదేశ స్వాతంత్ర్యం కొరకు జరిగిన పోరాటం భారతదేశ సరిహద్దు వెలుపల కూడా ప్రారంభమయింది.



క్విట్ ఇండియా ఉద్యమం

ఈ దిశలో సుభాష్ చంద్రబోస్ ప్రయత్నం అద్వితీయమైనది. 1937నాటి ఎన్నికల తరువాత ప్రభుత్వం పాల్గొనడంలో ముస్లిం, లీగ్‌ను ప్రభుత్వ నిర్మాణం నుండి వదిలి వేయబడింది. 1939 లో భారత ప్రభుత్వం ఏకపక్షంగా రెండవ ప్రపంచ యుద్ధంలో భారతదేశాన్ని భాగస్వామి చేసిన సందర్భంలో మంత్రి మండళిలోనున్న కాంగ్రెస్ వాదులందరూ బయటి కొచ్చినప్పుడు ముస్లిం లీగ్ విముక్తి దివస్‌ను ఆచరించింది. అందువలన ముస్లిం లీగ్ భారత దేశం వదలి తొలగండి ఉద్యమంలో పాల్గొనలేదు. అది భారతదేశ విభజన ప్రస్తావననుముందుంచింది.



వల్లభాయ్ పటేల్



మౌలానా అబుల్ కలాం ఆజాద్

NOT TO BE REPUBLISHED @KTBS

**రైతుల నిరసన:** స్వాతంత్ర్యోద్యమంలో రైతు కార్మిక సంస్థల నిరసనలు కూడా ముఖ్యమైనవి. బ్రిటిష్ పాలనా కాలంలో జమీన్దారులు మరియు యూరోపియన్ ప్లాంటర్లకు వ్యతిరేకంగా రైతులు చాలాచోట్ల తిరుగుబాటు చేశారు. చంపారణ్య జిల్లాలో నీలిమందు పండించడాన్ని వ్యతిరేకించారు. భూశిస్తుకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు మహాత్మాగాంధీ సత్యాగ్రహం ద్వారా బ్రిటిష్ అధికారులను ఒప్పించి, పన్నులురద్దు చేయించాడు.

జాతీయోద్యమంలో భాగంగా రైతులను నిర్వహించే ప్రయత్నాన్ని భారతీయ జాతీయ కాంగ్రెస్ చేసింది చంపారణ్య, ఖేడా మొదలగు ప్రదేశాల రైతుల కార్యాచరణాలలో మహాత్మా గాంధీ ప్రభావం ఉండేది. భారతీయ జాతీయ కాంగ్రెస్ ప్రభావం వలన తేభాగ్, మలబార్ మొదలగుచోట్ల శోషణకులోనైన రైతులు మరియు జమీన్దారులు తీవ్రంగా ఆంగ్లేయులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. సహాయనిరాకరణోద్యమం, శాసనోల్లంఘనం, క్విట్ ఇండియా ఉద్యమాలలో రైతుల సమస్యలు కలిసిపోయాయి. చాలారకాల ఉద్యమాలు కిసాన్ సమావేశం కింద నిర్వహించబడ్డాయి. ఉద్యమాలు ఒక్కోసారి కాంగ్రెస్‌తో మరియు మరికొన్నిసార్లు కాంగ్రెస్‌కు వ్యతిరేక స్థితిని కల్గియుండేవి. తెలంగాణ రైతు పోరాటం జమీన్దారులు మరియు నిజామ్‌ల రజాకార్లకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాయి. బెంగాల్ రైతులు జమీన్దారుల శోషణకు వ్యతిరేకంగా తిరగబడ్డారు. మహారాష్ట్రలో రైతులు తక్కువ కూలికి వ్యతిరేకంగా ఉద్యమించారు.

**కార్మికుల తిరుగుబాటు:** కార్మికుల పోరాటం 1827లో కల్కత్తాలో ప్రారంభమైంది జనుము నేతకార్మికులు, రైల్వే కూలీలు తమ హక్కుల కొరకు సమ్మేళనాలలో పాల్గొన్నారు. రైల్వే కూలీలు రైల్వే స్టేషన్లలో సమ్మెచేసి, అధిక కూలీకొరకు బ్రిటిష్ అధికారులకు వ్యతిరేకంగా ప్రకటనలు కూశారు. కల్కత్తాలో ప్రింటర్స్ యూనియన్లు మరియు బాంబెలో నేత కార్మికులు జాతీయ చైతన్యం కల్గించారు. మద్రాసులో లేబర్ యూనియన్ స్థాపించబడింది. తరువాత కార్మిక సంస్థలు స్థాపించబడ్డాయి. కాంగ్రెస్, కార్మిక సంస్థల ఇలాంటి ఉద్యమానికి మద్ధతనిచ్చింది.

**గిరిజన ఉద్యమాలు:** బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెని పాలనలో అమల్లోకి తెచ్చిన శిస్తు మరియు అటవీచట్టాలు గిరిజనుల తిరుగుబాటుకు నేరుగా ప్రేరణ అయ్యాయి. గిరిజన తిరుగుబాట్లలో సంతాలుల తిరుగుబాటు, ముండ ఉద్యమం ముఖ్యమైనవి. కర్నాటకలో హాళగలి బేడల (వేటగాళ్ళు) తిరుగుబాటు ఈదిశలో గమనార్హమైనది.

సంతాలుల గిరిజన తిరుగుబాటును భారతదేశ పోరాటంగా గుర్తించబడినది. ఈ గిరిజనులను బెంగాల్ మరియు ఒరిస్సాలోని కొండ ప్రాంతాలలో గుర్తించవచ్చు ఆంగ్లేయులు అమల్లోకి తెచ్చిన శాశ్వత జమీన్దారి పద్ధతి వలన ఈ గిరిజనులు నిరాశ్రయులైనారు. గిరిజనుల భూమి జమీన్దారుల కైవసమైంది. బెంగాల్ జమీన్దారులు లావాదేవిగారులు మరియు కంపెని ప్రభుత్వం సంతాలుల ప్రత్యక్ష శోషణకు కారమయ్యారు సంతాలుల శాంతివాదం మరియు సభ్యత (మర్యాద)ను కంపెని ప్రభుత్వం శోషణకు ఉపయోగించుకొంది. దానివలన అసంతృప్తి

NOT TO BE REPUBLISHED @KTBS

చెందిన సంతాలులు రహస్యంగా సభలు నిర్వహించి, జమీన్దారులు మరియు గొప్ప వ్యక్తులను లూటి చేయాలని నిర్ణయించారు. తిరుగుబాటు బారహత్, భగత్‌పూర్ మరియు రాజమహల్‌లలో తీవ్రమైంది. పరిణామంగా గిరిజనులు వారి శత్రువులను హత్య చేశారు. దానివలన జమీన్దారులు, లావాదేవీ కారులు పలాయనం చెందారు. సంతాలుల తిరుగుబాటు అణచి వేయడానికి ఆంగ్లేయుల సైన్యాన్ని ఉపయోగించుకొన్నారు. సంతాలుల తిరుగుబాటు అంతమైనప్పటికీ అది ఆ తరువాత అనేక పోరాటాలకు ప్రేరణ అయింది.


సుభాష్ చంద్రబోస్

**సుభాష్ చంద్రబోస్:** భారతీయ స్వాతంత్ర్య పోరాటంలో సుభాష్ చంద్రబోస్ పాత్ర ఒకదిట్ట మైలురాలు. భారతీయ పౌర సేవా పరీక్షలో (ICS-Indian Civil Service) నాల్గవ ర్యాంక్‌పొందినప్పటికీ దేశాభిమానం వలన బ్రిటిష్‌ప్రభుత్వం యొక్కగొల్పి పదవిని వదులుకొని, స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. వారు నేజాతిగా ప్రజాదరణ పొందారు.

మహాత్మాగాంధీ సౌమ్య పోరాటానికి ప్రత్యామ్నాయంగా 30వ దశాబ్దం ప్రారంభంలో విదేశాలలో నెలకొన్న భారతీయులను ఐక్యపరచి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడు ప్రయత్నం చేశారు. వారు వియన్నా బెర్లిన్, రోమ్, ఇస్తాన్‌బుల్ మొదలుగు వివిధ చోట్లు పర్యటించి, తిరిగి మాతృభూమికి తమ మద్ధతు ఇవ్వడానికి ప్రజలను ప్రేరేపించాడు యూరఫ్‌లో ఆ విర్భవించిన కమ్యూనిస్ట్ మరియు సమాజవాద అల బారతదేశంలో కాంగ్రెస్ సంస్థను కూడా మార్పుకులోను చేసింది. కాంగ్రెస్‌లోపల కూడా స్పష్టంగా సమాజవాద వామపక్షం గోచారపడింది. ఈ నేపథ్యంలో భారతదేశంలో 1934లో జవహర్‌లాల్ నెహ్రూ మరియు సుభాష్ చంద్రబోస్‌లు కాంగ్రెస్ సమాజవాద పక్షం స్థాపించారు.

> **మీకిది తెలిసుండనీ:**
> జర్మన్లు రావడానికి ముందే భారతదేశం విడుదల కావాలి యూరప్‌లో ఇంగ్లాండు పొందిన ప్రతి దెబ్బకు భారత దేశం మీద బ్రిటిష్ సామ్రాజ్య అధికార పట్టు ఖచ్చితంగా తగ్గిపోతుంది.
> **– సుభాష్ చంద్రబోస్**

భారతీయ జాతీయ కాంగ్రెస్ 1938 నాటి హరిపురం సమావేశంలో మహాత్మాగాంధీ సహకారంతో సుభాష్ చంద్రబోస్ అధక్షులైరి ఆంగ్లేయుల యుద్ధ నీతి తయారికి సంబంధించి మొత్తాటి ధోరణులు కలిగియున్న గాంధీజీ మరియు ఆంగ్లేయులకు వ్యతిరేఖ ధోరణులు కల్గియున్న సుభాష్ చంద్రబోస్ మధ్య బాంధవ్యంలో ఏగళ్ళు ఏర్పడ్డాయి. మహాత్మా గాంధి అంతర్జాతీయ సహాయాన్ని ఈ సందర్భంలో కోరకుండా ఉండటాన్ని ఆక్షేపించారు. 1938లో కాంగ్రెస్ త్రిపుర సమావేశంలో సుభాష్ చంద్రబోస్ మహాత్మాగాంధీ వ్యతిరేకత మధ్యలో కూడా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డాడు. ఆ తరువాతి

NOT TO BE REPUBLISHED ©KTBS

రోజులలో మహాత్మాగాంధీ మరియు సుభాష్ చంద్రబోస్‌ల భిన్నాభిప్రాయాలు తీవ్రమయ్యాయి కాంగ్రెస్‌లోపలవుండి, ఆంగ్లేయులను తీవ్రంగా తరిమి గొట్టాలనే సుభాష్ చంద్రబోస్ కార్యక్రమం వెనుకబడిపోయింది. సుభాష్ చంద్రబోస్ కాంగ్రెస్ కార్యాచరణాలు మరియు మహాత్మాగాంధీ కార్యవిధానం వలన అసంతృప్తి చెంది కాంగ్రెస్‌నుండి బయటకువచ్చి ఫార్వర్డ్ బ్లాక్ అనుక్రొత్త పక్షాన్ని స్థాపించారు. అది కాంగ్రెస్ లోపల వుండి, ప్రగతిపర మరియు తీవ్రతర ఆశయాలు కల్గియుండేది. ఆంగ్లేయుల యుద్ధతయారీని మరియు ప్రపంచ యుద్ధంలో భారతదేశం పాల్గొనడాన్ని సుభాష్ చంద్రబోస్ వ్యతిరేకించారు. దాని పరిణామంగా బ్రిటిష్ ప్రభుత్వం సుభాష్ చంద్రబోస్‌ను బంధించింది.

**మీకిది తెలిసుండనీ:**

*భారత దేశం మరియు 38 కోట్ల మన దేశీయులను విముక్తి చేస్తాను అని దేవుడి పేరుతో ప్రమాణం చేస్తున్నాను. స్వాతంత్ర్యం పొందిన తరువాత కూడా స్వతంత్ర భారతదేశ రక్షణకొరకు నా చిట్టచివరి రక్తపు బొట్టును చెల్లించడానికి సదా సిద్ధంగా ఉంటాను.*

**సుభాష్ చంద్రబోస్**

**మీకిది తెలిసుండనీ:**

***భారతీయ జాతీయ సైన్యం (INA):*** *చాలామంది భారతీయ విప్లవకారులు దేశం కొరకు విదేశాలలో పనిచేస్తుండేవారు. వారిపైకి రాస్ బిహారి బోస్, జపాన్‌లో 1915 నుండి ఆంగ్లేయులవలన పలాయనం చెందినవారు నివసిస్తుండేవఅరు. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా సాయుధ పోరాటానికి భారతీయులను సన్నద్ధం చేయడానికి యుద్ధం ఇచ్చిన అవకాశాలను వారు ఉపయోగించుకున్నారు ఆంగ్లేయులపరంగా చాలామంది భారతీయ సైనికులు పోరాడుచుండేవారు. ఆగ్నేయ ఆసియాలో ఆంగ్లేయులను ఓడించిన తరువాత జపాన్ దేశస్థులు (జపానీలు) చాలామంది భారతీయ సైనికులను యుద్ధ ఖైదీలుగా తీసుకున్నారు. జపాన్ సైన్యాధికారి మేజర్ ఫుజివార్, కెప్టెన్ మోహన్ సింగ్‌ను యుద్ధ ఖైదీల జతలో పనిచేయడానికి ఒప్పించారు. 1942 మార్చిలో టోక్యోలో భారతీయ సమ్మేళనం జరపడమైంది. వారు ఇండియన్ ఇండిపెండెన్స్ లీగ్‌కు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. కెప్టెన్ మోహన్‌సంగ్ గారిని భారతీయ జాతీయ సైన్యానికి (INA) కమ్యాండర్‌గా నియమించారు. సుమారు 40,000 మంది సైనికులతో కూడి యుండేది. ఆ తరువాత సుభాష్ చంద్రబోస్‌ను ఈ ఉద్యమానికి నేతృత్వం వహించునట్లు విన్నవించుకున్నారు.*

ఆంగ్లేయులకు వ్యతిరేక శక్తులను కలిపి ఆలగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడాలని ఇష్టపడి. వారు గృహబంధనం నుండి తప్పించుకొని జర్మనీ వెళ్ళారు. జర్మనీ సర్వాధికారి హిట్లర్ వీరికి అన్ని రకాల సహాయాన్నిచ్చు భరోసా ఇచ్చాడు. చంద్రబోస్ జర్మనీలో భారతీయ యుద్ధ ఖైదీలను ఐక్యపరచాడు అజాజ్ హింద్ రేడియో ద్వారా తమ ప్రసంగాలను భారతీయులకు ప్రసారం చేశాడు. యుద్ధంలో జపాన్ విజయాన్ని తెలుసుకొని దాని సహాయంతో భారతదేశ విడుదల సాధ్యతకు సంబంధించి భారతీయులను ఐక్యపరచిన రాస్‌బిహారి బోస్‌తోపాటు టోక్యోలో స్థాపించిన ఇండియన్ ఇండిపెండెన్స్ లీగ్ సేనా విభాగాన్ని భారతీయ జాతీయ సేన (ఇండియన్ నేషనల్

NOT TO BE REPUBLISHED
© KTBS

ఆర్మీ) (INA) అని పిలిచేవారు. ఆ తరువాతి రోజులలో ఐ.ఎన్.ఎ. నాయకత్వాన్ని. సుభాష్ చంద్రబోస్ వహించారు. సుభాష్ చంద్రబోస్ ఆ సమయంలో ఢిల్లీ చలోకి పిలుపునిచ్చారు. నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యం ఇవ్వడానికి ప్రమాణం చేస్తున్నాను అను పిలుపునిచ్చారు. ఇండియన్ నేషనల్ ఆర్మీలో ఝాన్సీ రెజిమెంట్ అను విభాగం కూడా ఉండేది. కెప్టెన్ లక్ష్మి సెహగల్ ఈ రెజిమెంట్‌కు నేతృత్వం వహించారు.

సుభాష్ చంద్రబోస్ రంగూన్ ద్వారా ఆంగ్లేయుల చేతిలో ఉన్న ఢిల్లీని వశపరచుకోవడానికి యుద్ధ తంత్రాలు రూపించాడు దానికొరకు భారతదేశం నుండి ఐ.ఎన్.ఎ.లో చేరిన వేలాదిమంది యోధులు ఢిల్లీని ఆక్రమించడానికి తయారీ జరిపారు. ఈ నేపథ్యంలో వీరు సుభాష్‌చంద్రబోస్ ఆదేశం మేరకు సాయుధ పోరాటాన్ని బర్మా సరిహద్దులో ప్రారంభించారు. ఆంగ్లేయులు మరియు ఐ.ఎన్.ఎ మధ్య తీవ్రమైన యుద్ధం జరిగిన సమయంలో సుభాష్ చంద్రబోస్ ఆకస్మికంగా విమాన ప్రమాదంలో మరణించారు. బర్మా రాజధాని రంగూన్ ఆంగ్లేయుల వశంలో ఉన్నందున ఐ.ఎన్.ఎ సైనికులను ఆంగ్లేయులు బందించారు. తదనంతర రోజులలో మహాత్మాగాంధీతో కలిపి కాంగ్రెస్‌లోని చాలామంది నాయకులు ఐ.ఎన్.ఎ సైనికులను బంధన విముక్తుల్ని చేయడంలో శ్రమించారు.

> **కార్యాచరణం :**
> భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో సుభాష్ చంద్రబోస్‌గారి అభిప్రాయాలను వ్యాస రూపంలో రాయండి.



**డా.బి.ఆర్. అంబేడ్కర్**

**డా.బి.ఆర్. అంబేడ్కర్:** సామాజిక స్వాతంత్ర్యం లేని రాజకీయ స్వాతంత్ర్యం అర్థహీనమని డా.బి.ఆర్. అంబేడ్కర్ బలంగా నమ్మారు. భారతదేశ శ్రేణీకృత వ్యవస్థలోగల చట్టం చివరి మానవునికి సామాజిక మరియు ఆర్థిక స్వాతంత్ర్యం లభించనట్లయితే, రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థంలేదు. అది కేవలం కనుమరుగై మిగులుతుందని అంబేడ్కర్ తెలుసుకున్నారు. వారు భారతదేశాన్ని కేవలం ఒక రాజకీయ కల్పనగా చూడకుండా, దాని భావనాత్మక ముఖాన్ని పరిచయం చేశారు. వీరు కులవ్యవస్థ గురించి అధ్యయనం దాని వినాశనానికి ఉద్యమం రూపించాడు. అస్పృశ్యుల కనీస చేసిస్థాయి అవకాశాలనుండి వంచించబడటాన్ని నిరూపించడానికి మహాడ్ చెరువు మరియు 'కాలారాం' దేవాలయ ఉద్యమాలను రూపించాడు వీరు మూడు రౌండ్ టేబుల్ పరిషత్ సమావేశాలలో పాల్గొని, అమూల్యమైన సూచనలిచ్చారు. ఈ దిశలో మహాత్మాగాంధీ మరియు అంబేడ్కర్‌లో భిన్నాభిప్రాయాలు కలిగాయి. అంటరానివారి రక్షణ కొరకు ప్రత్యేక నియోజక వర్గాలను కోరడాన్ని మహాత్మాగాంధీ మరియు అంబేడ్కర్‌ల మధ్య వివాదానికి కారణమైంది. వీరు బరోడా మహారాజుగారి దగ్గర దివాన్ అయ్యారు. ముంబై లెజిస్లేటివ్ కౌన్సిల్ మరియు తదనంతరం వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో కూడా

> **మీకిది తెలిసుండనీ:**
> పత్రికలు లేని నాయకుడు రెక్కలులేని పక్షి.
> **డా.బి.ఆర్. అంబేడ్కర్**

@KTBS NOT TO BE REPUBLISHED

అత్యంత నిజాయితీగా కార్యాభారాలు నిర్వహించారు. అంబేడ్కర్ కాంగ్రెస్ పక్షంలో చేరకుండానే బహిష్కృత హితకారిణి 'సభ అను సంస్థను' మరియు స్వతంత్ర కార్మిక పక్షం (independent labour party) అను పక్షాన్ని స్థాపించారు. ప్రబుద్ధ భారత, 'జనతా', 'మూకనాయక' బహిష్కృత భారత పత్రికలను స్థాపించారు. కమ్యూనిస్ట్ మరియు సమాజవాద ధోరణులకు దూరంగా ఉండి, కార్మికుల ఉన్నతికి (ఎదుగుదల) కూడా వీరు శ్రమించారు.

**కార్యాచరణం:**
డా.బి.ఆర్. జీవిత చరిత్ర చదవండి.

స్వతంత్ర భారతదేశ దిక్సూచి నిర్మాణంగా భారతదేశ రాజ్యాంగాన్ని రాయవలసి వచ్చింది. రాజ్యాంగ సభకు అధ్యక్షుడిగా డా.బాబు రాజేంద్ర ప్రసాద్‌ను ఎన్నుకోవడమైంది కొనసాగి రాజ్యాంగ ముసాయిదా సమితి అధ్యక్షులుగా డా.బి.ఆర్. అంబేడ్కర్‌ను రాజ్యాంగ నిర్మాణ సమితి సర్వానుమతితో ఎన్నుకొంది. రాజ్యాంగంలో సమానత్వాన్ని ప్రతిపాదించి, అంటరానితనానికి వ్యతిరేకంగా చట్ట రక్షణలను ఒదిగించారు. అంటరానితనం నేరం అని భారతదేశ రాజ్యాంగం పరిగణించింది. స్వతంత్ర భారతదేశంలో డా.బి.ఆర్. అంబేడ్కర్ దేశ మొదటి న్యాయశాఖా మంత్రి అయ్యారు ఆధునికత, వైచారికత్వం మరియు పాశ్చాత్య విద్వాంసుల నుండి ప్రేరణపొందిననూ దేశీయ వేర్లవైపు ఆసక్తి చూపారు. కులవ్యవస్థ వలన విసుగుచెందిన వీరు హిందూమతాన్ని వదిలి భారతీయ సంస్కృతిలో భాగమైన బౌద్ధమతం స్వీకరించారు. మార్క్సవాదం ఏ మార్పులను రక్తం మరియు హింసను తీవచ్చో. దానిని బౌద్ధమతం శాంతి మరియు అహింసాత్మకంగా తేవచ్చని వారు నమ్మారు. వారి జీవితాంతరం సాధనకొరకు భారత ప్రభుత్వం వీరికి మరణానంతరం భారతరత్న పురస్కారం ఇచ్చి గౌరవించింది.

©KTBS NOT TO BE REPUBLISHED

**మీకిది తెలిసుండనీ:**
*మహారాష్ట్రకు చెందిన మహాడ్ అను ఊరిలోగల చెరువు నీటిని అస్పృశ్యులు వినియోగించునట్లు ఉండేదికాదు. నీటివినియోగాన్ని ఊరిలోని అంటరానివారు కూడా ఉపయోగించునట్లు రూపించిన ఉద్యమాన్ని మహాద్ ఉద్యమం అంటారు. అదేవిధంగా కాలారాం అను దేవాలయంలో మిగిలినచోట్ల మాదరిగానే అంటరానివారికి ప్రవేశం ఉండేది కాదు. అక్కడ కూడా అంటరానివారు దేవాలయంలో ప్రవేశించు విప్లవాత్మక ప్రణాళికను అంబేడ్కర్ రూపించాడు. అయితే, అవి ప్రజలలో చైతన్యపరచిన నూ ఉద్యమాలు ఆ కాలంలో విజయవంతం కాలేదు.*

**జవహర్‌లాల్ నెహ్రూ:** పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ హోంరూల్ ఉద్యమంతో స్వాతంత్ర్య పోరాటంలోనికి ప్రవేశించారు. 1920లో జరిగిన సహాయ నిరాకరణోద్యమంలో ప్రముఖపాత్ర నిర్వహించిన నెహ్రూ1929లో లాహోర్ సమావేశానికి అధ్యక్షులైరి. ఈ సమావేశంలో సంపూర్ణ స్వరాజ్య లక్ష్యాన్ని ప్రకటించడమైంది. మహాత్మాగాంధీ సహాయ నిరాకరణోద్యమాన్ని వాపసు తీసుకొన్నందున నెహ్రూ నిరాశ వ్యక్తపరచారు.


**జవహర్‌లాల్ నెహ్రూ**

నెహ్రూ ఆలోచనలు రాజకీయ కార్యాచరణాలకు నూతన రూపునిచ్చాయి. వీరు కమ్యూనిస్ట్ సిద్ధాంతాలకు ప్రభావం కలిగియుండేవారు. దీని పరిణామంగా భారత జాతీయ కాంగ్రెస్‌లో వామ పక్ష ఆశయాలు బలమైనాయి దాని ఫలితంగా నెహ్రూ మరియు సుభాష్ చంద్రబోస్ కాంగ్రెస్ సమాజ వాద పక్షాన్ని స్థాపించారు.

నెహ్రూ భారత జాతీయ కాంగ్రెస్ 49వ సమావేశానికి అధ్యక్షులైరి కాంగ్రెస్ అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న సామ్రాజ్యాధికార యుద్ధం వలన యుద్ధానికి దూరంగా ఉండాలని చాటారు. 'చరక' మరియు 'హరిజన' ఉద్యమాలు అంతగా పరిణామకారి కాదని వీరు వాదించారు. ఆ సమావేశంలో మహాత్మాగాంధీ ఆలోచనలకు దూరంగా ఉండాలని వీరు తెలుసుకున్నారు. అయినప్పటికీ గాంధీజీ గురించి వారి గౌరవం తక్కువకాలేదు. వివిధ మేధో ప్రవాహాలకు ప్రభావితులైన నెహ్రూ, వాటిని సమన్వయపరచడం ద్వారా సమిష్టిప్రజ్ఞను ప్రతిపాదించారు. ఈ దృష్టికోణాన్ని వారు ప్రతిపాదించిన విదేశాంగ పద్ధతియైన 'అలీన విధానం' మరియు మిశ్రమ 'ఆర్థిక వ్యవస్థ'లో మనంస్పష్టంగా గ్రహించవచ్చు.

50వ జాతీయ కాంగ్రెస్ సమావేశంలో నెహ్రూ తమ సమాజవాద మరియు వామపక్ష విషయాల గురించి మెత్తటి ధోరణులను వదిలేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ భారతదేశంలో సంపూర్ణ ప్రజాప్రభుత్వం కొరకు నిలబడింది. అలాగే ప్రజా ప్రభుత్వం కొరకు పోరాడుతున్నామే తప్ప సమాజవాదానికికాదన్నారు.

> **కార్యాచరణం:**
> పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మొదటి ప్రధానమంత్రిగా రూపించిన విదేశాంగ విధానం గురించి ఎక్కువ వివరాలు చదవండి.

పారిశ్రామికీకరణం మరియు నవభారత శిల్పియై భారతదేశ మొదటి ప్రధాన మంత్రియైన నెహ్రూను మనం చూశాం. భారతదేశ ఉక్కు మనిషిగా ప్రసిద్ధిచెందిన మొదటి హోంమంత్రియైన సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో భారత దేశంలోని చాలా దేశీయ సంస్థానాలను విలీనానికి నెహ్రూ కారణమయ్యారు. తరువాత భాషల వారిగా ప్రాంతాల నిర్మాణం ద్వారా భారతదేశానికి ప్రజా ప్రభుత్వం పునాది వేశారు. పెట్టుబడి మరియు సమాజవాద తత్వాలతోకూడిన మిశ్రమ ఆర్థిక పద్ధతి నెహ్రూగారి ఆధునిక భారతదేశ మైలురాయి అయింది. బృహత్ పారిశ్రామికీకరణం వలన దేశాభివృద్ధి సాధ్యమని వీరు బలంగా నమ్మారు, స్వాతంత్ర్యానంతరం పంచవర్ష ప్రణాళికల ద్వారా దేశాభివృద్ధికి కలగన్నారు. వీటికి భాధ్యతగా మనం నెహ్రూను చూడవచ్చు. విదేశాంగ పద్ధతి(నీతి)కి సంబంధించి భారతదేశం గుంపుల ధృవీకృత వ్యవస్థనుండి విముక్తి చెంది, అలీన విధానాన్ని ప్రకటించారు. పంచశీల తత్వాల అధారంగా రాజకీయ శక్తులు దూరంగా మిగిలి, శాంతి-సహజీవన సూత్రాలను అమల్లోకి తేవడానికి కారణమైనారు. వీరు 1964లో స్వర్గస్తులైనారు.

NOT TO BE REPUBLISHED @KTBS

**మహమ్మద్ ఆలి జిన్నా:** మహమ్మద్ ఆలీజిన్నా 1906లో భారతీయ జాతీయ కాంగ్రెస్‌లో చేరారు. అలాగే దాదాబాయి నౌరోజి ప్రైవేట్ కార్యదర్శిగా కూడా పనిచేశారు. తిలక్‌కు వ్యతిరేకంగా దావాల సందర్భంలో వారిపరంగా వహించినందున అది జిన్నాకు ప్రశంసలు తెచ్చిపెట్టింది. వీరు హోంరూల్ లీగ్‌లో చేరారు. 1916లో అనేక సమావేశాలలో హిందూ మరియు ముస్లిం మధ్య ఐక్యతా అవసరాలు తెలిపారు ముస్లింల పరమైన రాజకీయ



జిన్నా మరియు గాంధీజి

నాయకుడిగా గుర్తింపబడినందున ఆంగ్లేయుల ఆధిపత్యాన్ని వీరు వ్యతిరేకించారు. రౌలత్ చట్టాన్ని వ్యతిరేకించి, తమకేంద్ర శాసన సలహా సమితికి రాజీనామా చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో జిన్నా తానొక జాతీయవాద ముసల్మానుడిగా ప్రకటించుకున్నారు. 1937లో ఎన్నికల తరువాత కాంగ్రెస్ మరియు లీగ్ సంకీర్ణ ప్రభుత్వం రూపించడంలో విఫలమైనప్పుడు జిన్నా తన కార్యాతంత్రాలను మార్చుకున్నారు. జిన్నా ఆంగ్లేయులు స్వాతంత్ర్యం ఇచ్చే సందర్భం దగ్గరప డేటప్పటికి పాకిస్తాన్ డిమ్యాండ్(కోరిక)ను వివిధ రకాలుగా తీవ్రంచేశాడు. ఆంగ్లేయులన ుండి స్వాతంత్ర్యం పొందే సమయంలో దేశాన్ని విభజించి, పాకిస్తాన్‌ను పొందారు.

**భారత దేశ విభజన:** స్వాతంత్ర్యోద్యమం పొడవునా భారతీయ జాతీయ కాంగ్రెస్ అఖండ దేశ కల్పనను కలిగియుండేది. అయితే, మహమ్మద్ ఆలిజిన్నా, ముస్లింలకు ప్రత్యేక దేశం డిమ్యాండును సమర్థిస్తూనే ఉండేవారు. 1940లో జరిగిన ముస్లింలీగ్ లాహోర్ సమావేశం లో జిన్నా హిందువులు మరియు ముస్లింలు ఒకేదేశం కావడానికి సాధ్యంకాదని ప్రకటించారు. రెం డవ ప్రపంచయుద్ధం ముగిసి, బ్రిటన్‌లో లేబర్ పార్టీ (కార్మిక పక్షం) అధికారంలోనికి వచ్చింది. అది భారతదేశంలోని రాజకీయ సమస్యలు పరిష్కరించడానికి చర్య చేపట్టింది. అది క్యాబినెట్ కమిషన్‌న ు భారతదేశంలో స్వయం అధికారాన్నివ్వడం గురించి పంపబడింది. ఆ కమిషన్ కాంగ్రెస్ మరియు ముస్లిం లీగ్‌తో చర్చించింది. బారతదేశానికి పెడరల్ మాదరి ప్రభుత్వాన్ని సూచించింది. రాజ్యాంగ నిర్మాణ సభ పిలవడానికి మరియు మధ్యంతర జాతీయ ప్రభుత్వం స్థాపించడానికి శిఫారస్సు చేసింది. అయితే, కాంగ్రెస్ మరియు ముస్లింలీగ్ మధ్య మధ్యంతర ప్రభుత్వం నిర్మాణం చేసెడి విషయంలో భిన్నస్వరం ఏర్పడింది. ముస్లింలకు ప్రత్యేక దేశం కొరకు 1946 ఆగస్ట్ 16న ప్రత్యక్ష కార్యాచరణ దినోత్సవం (Direct Action Day) కు పిలుపు నిచ్చింది. దానివలన దేశమం తటా మత ఘర్షణలు జరిగాయి. డా. బాబు రాజేంద్ర ప్రసాద్ ఆధ్యక్షన చేరిన రాజ్యామగ సభలో

©KTBS NOT TO BE REPUBLISHED

ముస్లిం లీగ్ పాల్గొనలేదు. ఆంగ్లీయులు హిందూ మరియు ముస్లిం విభజనను సృష్టించెడి ఆసక్తిని కలిగియుండేవారు. బెంగాల్ విభజన 1909 చట్టం అమలు సందర్భంలో ఆంగ్లేయులు తమ రాజకీయ పితాసక్తిని కాపాడుకోవడానికి ప్రయత్నించడాన్ని ఇక్కడ చూడవచ్చు. ఆంగ్లీయుల వేసిన విభజన వేర్లు దేశ విభజనలో పర్యవసానమైంది.

> **మీకిది తెలిసుండనీ :**
> *1948 జనవరి 30న ప్రార్థనా సభకు నడుచుకొని వెళ్తున్న హిందూ-ముస్లిం సమైక్యతాకారుడు మహాత్మాగాంధీని నాథూరామ్ గాడ్సె హత్య చేశాడు. గాంధీజీని భౌతికంగా అంతం చేసినప్పటికీ వారి ఆశయాలు, మానవతా సంచలనాలు సమైక్యతా (భావకత) స్వప్నాలు మానవ సజాతికి ఆదర్శంగా నిలిచాయి.*

కాంగ్రెస్ మరియు ముస్లింలీగ్‌ల సంబంధం తీవ్రంగా దెబ్బతింది. ఆసమయలో బ్రిటిష్ ప్రభుత్వం త్వరగా అధికారాన్ని హస్తాంతరం చేస్తామని చెప్పి, 1946 మార్చిలో లార్డ్ మౌంట్ బ్యాటన్‌ను భారతదేశానికి వైస్రాయ్‌గాపంపింది బ్యాటన్ మహాత్మాగాంధీ, జిన్నా ఇంకాఇతర నాయకులతో చర్చలు జరిపి, భారతదేశాన్ని విభజించు ప్రణాళికను రూపించాడు. 1947 జులైలో భారతదేశ స్వాతంత్ర్య బిల్లు చట్ట రూపొందింది. చట్టం ప్రకారం 1947 ఆగస్ట్ 15న భారతదేశం మరియు పాకిస్తాన్ అను రెండు ప్రత్యేక దేశాలు అవతరించాయి. ర్యాడ్ క్లిఫ్ కమిషన్ ఈ దేశాల సరిహద్దులను గుర్తించింది. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశ మొదటి ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాడు.

© KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. భారతీయ జాతీయ కాంగ్రెస్ ________ లో స్థాపించబడింది.
2. సంపదలూటీ సిద్ధాంతాన్ని తెలిపినవారు ________.
3. స్వరాజ్యం నా జన్మహక్కు అని ప్రకటించినవారు ________.
4. ఆలి సోదరులు నడిపిన ఉద్యమం ________.
5. ముస్లింల కొరకు ప్రత్యేక దేశ డిమ్యాండును సమర్పించిన వారు ________.
6. 1929లో లాహోర్‌లో జరిగిన భారతీయ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించినవారు ________.
7. మహాడ్ మరియు కాలారాం దేవాలయ ఉద్యమాన్ని రూపించినవారు ________.
8. భారతీయ జాతీయ సైన్యపు ఝాన్సి రెజిమెంట్‌కు ________ గారు నేతృత్వం వహించారు.

9. ఉప్పు సత్యాగ్రహాన్ని మహాత్మాగాంధీ ________ అనుచోట చేశారు.

10. క్విట్ ఇండియా ఉద్యమం ________ లో జరిగింది.

**II. కింది వాక్యాలలో ఖాళీ వదిలిన స్థలాలను ఇచ్చిన ఎంపికలలో సరైన దానిని ఎన్నుకొని పూరించండి.**

11. భారతీయ జాతీయ కాంగ్రెస్ స్థాపకులు ________

(ఎ) మహాత్మాగాంధీ (బి) ఎ. ఓ. హ్యూమ్

(సి) బాలగంగాధర తిలక్ (డి) గోపాల కృష్ణ గోఖలె

12. మరాఠా పత్రిక ప్రచురణ కర్త ________

(ఎ) జవహర్‌లాల్ నెహ్రూ (బి) రాస్ బిహారి బోస్

(సి) బాలగంగాధర తిలక్ (డి) వి.డి. సావర్కర్

13. స్వరాజ్ పక్షం స్థాపించిన సంవత్సరం ________

(ఎ) 1924 (బి) 1922

(సి) 1929 (డి) 1906

14. హరిపురం సమావేశానికి భారతీయ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు ________

(ఎ) సర్దార్ వల్లభాయ్ పటేల్ (బి) డా. బి.ఆర్. అంబేడ్కర్

(సి) లాలా లజపతి రాయ్ (డి) సుభాష్ చంద్రబోస్

15. భారతదేశ ఉక్కు మనిషిగా ప్రసిద్ధి చెందినవారు ________

(ఎ) భగత్‌సింగ్ (బి) చంద్రశేఖర ఆజాద్

(సి) అబుల్ కలాం ఆజాద్ (డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

**III. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి.**

16. భారతీయ జాతీయ కాంగ్రెస్ స్థాపనకు ముందున్న సంస్థలేవి?

17. బ్రిటిష్ ప్రభుత్వం ముందుంచిన మితవాదుల డిమ్యాండ్లు ఏవి?

18. సంపద లూటీ సిద్ధాంతాన్ని వివరించండి.

19. భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలోని ఉద్యమ కారులను పేర్కొనండి.

20. స్వాతంత్ర్యోద్యమంలో బాలగంగాధర్ తిలక్ పాత్రను వివరించండి.

©KTBS NOT TO BE REPUBLISHED

21. బెంగాల్ విభజనను వాపసు తీసుకోవడానికి కారణాలేవి?

22. చౌర చౌర ఘటనకు వివరించండి.

23. ఉప్పు సత్యాగ్రహాన్ని వివరించండి.

24. క్విట్ ఇండియా ఉద్యమం వైఫల్యం చెందడానికి కారణాలేవి?

25. భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో ప్రధానంగా కనబడు అతివాదుల పేర్లు రాయండి.

26. రెండవ రౌండ్ టేబుల్ పరిషత్ సమావేశ ఫలితాలేవి?

27. స్వాతంత్ర్యోద్యమంలో సుభాష్ చంద్రబోస్ సాధనలను వివరించండి.

28. భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో గిరిజనుల తిరుగుబాట్లను వివరించండి.

**IV. కార్యాచరణాలు:**

1. స్వాతంత్ర్యోద్యమ కారుల చిత్రాలు సేకరించి, ఆల్బం తయారు చేయండి.
2. అంతర్జాలంలో జలియన్‌వాలాబాగ్ హత్యాకాండ మరియు దండి ఉప్పు సత్యాగ్రహానికి సంబంధించిన చిత్రాలు వివరాలతోపాటు సేకరించండి.
3. మహాత్మాగాంధీ సత్యాగ్రహం మరియు అహింస గురించి ఉపన్యాసాలు ఏర్పరచండి.

**V. కార్య యోజనం:**

1. పాఠశాలలో దేశ ప్రేమకు పూరకమైన నాటకాలు నిర్వహించండి.

@KTBS
NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 19

# స్వాతంత్ర్యానంతర భారతదేశం

U6C6R6

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- భారతదేశ విభజన పరిణామాలు
- నిరాశ్రయుల (శరణార్థులు) సమస్య
- ప్రభుత్వ నిర్మాణ సమస్య
- సంస్థానాల విలీనీకరణం
- రాష్ట్రాల పునర్విభజన

మౌంట్ బ్యాటన్ నివేదిక ఆధారంగా 1947 జూన్ 3న బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ప్రకటన భారతదేశం మరియు పాకిస్తాన్ అను రెండు స్వతంత్ర దేశాల అవతరణకు కారణమయ్యాయి. 1947 ఆగస్ట్ 15 భారతీయులకు వేడుకతో పాటు సంకష్టదినం కూడా అయింది. ప్రత్యేక దేశాలు భారతీయుల కోరిక కానప్పటికీ ఆంగ్లేయుల విభజించు పాలించు పద్ధతి (నీతి) వలన ఇలాంటి పరిస్థితి ఏర్పడింది భారతదేశ స్వాతంత్ర్యంజతలోనే చాలారకాల క్లిష్ట సమస్యలు రూపుగొన్నాయి. లక్షలాదిమంది నిరాశ్రయుల సమస్య, మత ఘర్షణలు, ప్రభుత్వ నిర్మాణం, దేశీయ సంస్థానాల విలీనీకరణం, ఆహార ఉత్పాదన, వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికాభివృద్ధి మొదలగు సమస్యలను ని పరిష్కరించాల్సి వచ్చింది.

NOT TO BE REPUBLISHED ©KTBS

**నిరాశ్రయుల (శరణార్థులు) సమస్య:** భారతదేశ విభజన సృష్టించిన ఘోర పరిణామాలలో నిరాశ్రితుల సమస్యకూడా ఒకటి. భారతదేశం నుడి పాకిస్తాన్‌కు మరియు పాకిస్తాన్ నుండి భారతదేశానికి లక్షలాది మంది ప్రజలు తమతమ పుట్టిన ఊర్లు, పెరిగిన పరిసరాలను, ఆస్తి–పాస్తులను పోగొట్టుకొని తమదికాని ప్రదేశాలకు వలస వెళ్ళాల్సివచ్చింది. ఆవిధంగా నిరాశ్రయులైన ప్రజలకు వసతి, ఉద్యోగం, భూమి, విద్య, ఆరోగ్యం, సామాజిక వాతావరణం అన్నింటిని నిర్మించి ఇవ్వాల్సిన బృహత్ బాధ్యత ప్రభుత్వం మీద పడింది. ఆ దిశలో కావలసినన్ని ప్రయత్నాలు జరిగాయి.

**మత ఘర్షణలు:** కాలాంతరంలో ఆంగ్లేయులు నాటిన మతాల మధ్య ద్వేషపు విత్తనం దేశ విభజన సమయానికి బాగా పెరిగింది. విభిన్న మతాల ప్రజల మధ్యగల సౌహార్థత కొండి వదులయింది. మొత్తానికి జీవించేవారి మధ్య మతపరమైన ద్వేషాలు పుట్టి, సామాన్య ప్రజలు అపారమైన కష్ట–నష్టాలు అనుభవించారు.

> **కార్యాచరణం:**
> భారతదేశం ఇప్పటికీ దేశ శాంతికి సంబంధించి ఎదుర్కొంటున్న సమస్యలను ఉపాధ్యాయులతో చర్చించండి.

వలసల సమయంలో జరిగిన మత ఘర్షణలను నియంత్రణలోకి తేవడం ప్రభుత్వానికి సాహసోపేత పనిగా ఉండేది. ప్రజలు మరియు దేశ సమైక్యతను నాశనం చేయు మత ఘర్షణలను నియంత్రించాలని మహాత్మగాంధీ పెద్దగా శ్రమించారు. రెండు దేశాల ప్రజలలో ఏర్పడిన బావోద్వేగాల నుండి విముక్తి చేయాలని మహాత్మా గాంధీ కల్కత్తాలో భగవద్గీత పఠిస్తూ ఉపవాసం చేశారు.

**సూచన ప్రభుత్వ నిర్మాణం:** 1947 ఆగస్ట్ 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు తాత్కాలిక ప్రభుత్వం నిర్మాణమయింది. మౌంట్ బ్యాటన్ భారతదేశ గవర్నర్ జనరల్ అయ్యారు. జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశ ప్రధాన మంత్రిగా ప్రభుత్వాన్ని నిర్మాణం చేశారు. రాజ్యాంగ ముసాయిదా సమితి అధ్యక్ష స్థానాన్ని డా.బి.ఆర్. అంబేడ్కర్ వహించుకున్నారు. 1950. జనవరి 26న. భారతదేశ రాజ్యాంగం అమలు అయింది. రాజ్యాంగం జారీ అయిన తరువాత డా.బాబు రాజేంద్ర ప్రసాద్ భారతదేశ మొట్టమొదటి రాష్ట్రపతి అయ్యారు. రాజ్యాంగ భారతదేశాన్ని సార్వభౌమ, ప్రజాసత్తాత్మక, గణతంత్ర రాజ్యంగా ప్రకటించింది. ఆ తరువాత రాజ్యాంగంలో 42వ సవరణ తెచ్చి 'లౌకిక' మరియు 'సమాజవాదం' అను రెండు అంశాలు చేర్చడమైంది. దాని ఆధారంగా భారత ప్రభుత్వం స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అను సరించింది. భారతదేశ పార్లమెంటు ప్రజాప్రభుత్వాన్ని అలవరచుకుంది.

©KTBS NOT TO BE REPUBLISHED

**మీకిది తెలుసుండనీ:**

**పార్లమెంటు ప్రజా ప్రభుత్వం:** రాజ్యాంగ నిర్మాణ సమితి ప్రపంచంలోని చాలారకాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి ప్రజలనుండి ఎన్నుకోబడిన పార్లమెంటు సభ్యులతో కూడిన పార్లమెంటు గొప్పది. మరియు అంతిమంగా ఉండాలని అభిప్రాయపడి పార్లమెంటు ప్రజాప్రభుత్వాన్ని అమల్లోకి తెచ్చింది. అధ్యక్షుల మాదరిని తిరస్కరించింది.

**దేశీయ సంస్థానాల విలీనీకరణం:**



వల్లభాయ్ పటేల్

ఆంగ్లేయులు భారతదేశం వదిలి వెళ్ళేటప్పుడు దేశంలో 562 సంస్థానాలుండేవి. ఆంగ్లేయులు దేశ విభజన చేయడంతోపాటు ఈ సంస్థానాల ముందు మూడు అవకాశాలు తెరచి ఉంచారు. ఒకటి భారతదేశ కూటమిలో చేరవచ్చు. రెండవది పాకిస్తాన్‌లో చేరవచ్చు. మూడవది ఏదేశంలో చేరకుండా స్వతంత్రంగా ఉండవచ్చు. ఈ నేపథ్యం లో 1947 నాటి విలీన చట్టం ప్రకారం భారత ప్రభుత్వం దేశీయ సంస్థానాలన్నింటెని భారతదేశ కూటమిలో చేరడానికి ఆహ్వానించింది. ఆవిధంగా విలీనం చెందిన వారికి ప్రతిఫలంగా ప్రభుత్వ ఆదాయం ఆధారంగా రాజధనాన్ని నిర్దిష్టపరచింది. దానికితోడు మరికొన్ని సౌకర్యాలు మరియు హోదాలు ఇవ్వడమైంది. అనంతరం 1969లో ఈ రాజధనం

మరియు ఇతర హోదాలను ప్రభుత్వం రద్దు చేసింది. సంస్థానాలు విలీనం చెందెడి ప్రక్రియలో జునాగఢ్ హైదరాబాద్ మరియు జమ్ము కాశ్మీర్ ఈ మూడు సంస్థానాలు తీవ్ర వ్యతిరేకత చూపాయి. "భారతదేశ ఉక్కు మనిషిగా ప్రసిద్ధిచెందిన భారతదేశ హోంమంత్రి వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో భారతదేశ దేశీయ సంస్థానాలను విలీనం చేయు కార్యభారాన్ని విజయవంతంగా నిర్వహించడమైంది.

**జునాగఢ్:** దీని నవాబు తన సంస్థానాన్ని పాకిస్తాన్‌లో చేర్చడానికి సుముఖత వ్యక్తంచేశాడు. అప్పుడు ప్రజలు నవాబుకువ్యతిరేకంగా వీధుల్లోకి వచ్చారు. దానిని ఎదుర్కోలేక నవాబు రాజ్యం వదిలి పలాయనం చెందాడు. అక్కడి దివాన్ భారత ప్రభుత్వానికి చేసిన విన్నపం ఆధారం గా సైన్యాన్ని పంపి శాంతిని స్థాపించడమైంది. 1949లో జునాగఢ్, భారతదేశ కూటమిలో విలీనమైంది.

**హైదరాబాద్:** ఈ సంస్థానం నిజామ్ ఆధీనంలో ఉండేది అతడు స్వతంత్రంగా ఉండాలనే ఉద్దేశంతో భారతదేశంలో చేరడానికి నిరాకరించాడు. అదే సమయంలో కమ్యూనిస్టుల నేతృ త్వంలో తెలంగాణ రైతుల సాయుధ పోరాటం నిజామ్ మరియు జమీన్దారులకు వ్యతిరేకం గా జరుగచుండేది. నిజామ్ క్రూరదళమైన రజాకారులకు వ్యతిరేకంగా ప్రజలలో విస్తారమైన వ్యతిరేకత ఉండేది. అప్పట్లో భారత ప్రభుత్వం సైన్యాన్ని పంపి నిజామ్‌ను ఓడించి, హైదరాబాద్ సంస్థానాన్ని 1948లో భారతదేశ కూటమిలో విలీనం చేసింది.

**జమ్ము-కాశ్మీర్:** జమ్ము-కాశ్మీర్ రాజైన హరిసింగ్ స్వతంత్రంగా ఉండాలని నిర్ణయిం చుకున్నాడు. జమ్ము-కాశ్మీర్ భారతదేశంలో చేరవచ్చుననే భీతితో పాకిస్తాన్ కాశ్మీర్ లోయలోని ముస్లిం గిరిజనులను ప్రజలను దాడి చేయునట్లు ప్రేరేపించింది. కాశ్మీర్ స్వాతంత్ర్యంకొరకు శ్రమించిన షేక్ అబ్దుల్లాయొక్క నేషనల్ కాన్ఫరెన్స్ పక్షం ధార్మిక రాజ్యాంగం కల్గిమున్న పాకిస్తాన్ కంటే ప్రజాప్రభుత్వ గణతంత్ర రాజ్యాంగం కలిగియున్న భారతదేశంలో గుర్తించుకోవడమే మం చిదని పోరాటం నడిపింది. ఇలాంటిదొక ఒత్తిడివలన రాజా హరిసింగ్ భారత ప్రభుత్వ సహాయం కోరాడు. పాకిస్తాన్ ఉద్దేశం విఫలమై కాశ్మీర్ కొన్ని షరతులతో భారతదేశంలో విలీనం చెందింది. కాశ్మీర్‌లోని ఒకభాగం పాకిస్తాన్ వశంలో ఉండి పోయింది దానికి వ్యతిరేకంగా భారతదేశం ప్రపం చ సంస్థకు ఫిర్యాదు చేసింది. ప్రపంచ సంస్థ జనవరి 1, 1949న యుద్ధవిరామ ఆదేశాన్నిచ్చింది. పాకిస్తాన్, ఆక్రమించిన కాశ్మీర్ ప్రదేశాన్ని 'పాక్ ఆక్రమిత కాశ్మీర్' అని ఇప్పడు కూడా పిలువ బడుతోంది. వేరే సంస్థానాలన్నింటి విలీనం కంటే కాశ్మీర్ విలీనం విశిష్టమైనది.

**పాండిచ్చేరి (పుదుచేరి):** స్వాతంత్ర్యానంతరం ఫ్రెంచ్ వర్తక స్థావర పాలకులు పాండిచ్చేరి, కారైకల్, మాహె మరియు చంద్రానగర్‌ల మీద పట్టును కొనసాగించారు. అవి భారతదేశంలో కలపాలని కాంగ్రెస్, కమ్యూనిస్ట్ మరియు ఇతర సంస్థల నేతృత్వంలో జరిగిన ఉద్యమాల ఫలితం గా 1954లో ఈ ప్రదేశాలు భారతదేశంలో విలీనమైనాయి. 1962లో పాండిచ్చేరి భారతదేశ కేం ద్రపాలిత ప్రదేశం అయింది.



NOT TO BE REPUBLISHED ©KTBS

**గోవా:** పోర్చుగీసువారి వర్తక స్థావర పాలనలో కొనసాగిన గోవా భారతదేశంలో కలపాలని నిరంతర ఉద్యమం జరిగింది. గోవాను విముక్తి చేయాలని ఆదేశించినప్పటికీ తలవంచని పోర్చుగీసువారు ఆఫ్రికా మరియు యూరప్ నుండి ఎక్కువగా సైన్యాన్ని పిలిపించుకొని ఉద్యమాన్ని అణచివేసి, అధికారం బలపరచుకోవడానికి ప్రయత్నించారు. 1955లో భారత దేశ వివిధ భాగాలనుండి సత్యాగ్రహులు వచ్చి గోవానుండి వర్తకస్థావర పాలకులు తొలగిపోవాలని విమోచనా పోరాటం ప్రారంభించారు. 1961లో భారతీయ సైన్యం మధ్యలో ప్రవేశించిగోవాను వశపరచుకొంది. 1987వరకు కేంద్రపాలిత ప్రాంతమైన గోవా తరువాత రాష్ట్రం అయింది.

**భాషా ప్రాతిపదికన రాష్ట్రాల నిర్మాణం:** భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత కనబడ్డ ముఖ్యమైన ప్రజాసత్తాత్మక ఉద్యమం అనగా భాషలవారిగా రాష్ట్రాలకొరకు పోరాటం. ప్రజలకు ఉత్తమ పాలననివ్వడానికి ప్రజల భాష ఆధారంగా భౌగోళిక సరిహద్దులు గుర్తించాలనే ఒత్తిడి తీవ్రంగా ఉండేది. బ్రిటిష్ మరియు దేశీయసంస్థానాలు రెండింటిలోను ప్రజలు మాట్లాడు భాషలో పాలన జరిగేది కాదు. ఈ నేపథ్యంలో దేశమంతటా భాషా ప్రాతిపదికన (బాషలవారిగా) రాష్ట్రాల నిర్మాణం కావాలనే పిలుపు తీవ్రంగా ఉండేది. విశాలాంధ్ర రాష్ట్రం నిర్మాణం చేయాలని ఆంధ్రమహాసభ నేతృత్వంలో 1952లో పొట్టి శ్రీరాములు 58రోజులు ఉపవాస సత్యాగ్రహం చేసి, అసువులు చాపిన తరువాత ఆ కోరిక తీవ్ర స్వరూపం పొందింది. 1953లో ప్రభుత్వం రాష్ట్ర పునర్విభజన కమిషన్‌నిర్మాణం చేసింది. దానిలో ఫజల్ ఆలి అధ్యక్షుడిగా కె.యం. ఫణిక్కర్ మరియు హెచ్. ఎస్. కుంజ్రు సభ్యులుగా ఉండేవారు. మొదటి భాషా ప్రాతిపదిక రాష్ట్రంగా 1953లో ఆంధ్రప్రదేశ్ నిర్మాణమయింది. ఆ కమిషన్ నివేదిక ప్రకారం 1956లో రాష్ట్రాల పునర్విభజన చట్టం అమల్లోకి వచ్చింది. ఆ చట్టం ప్రకారం అప్పట్లో దేశంలో 14 రాష్ట్రాలు మరియు 6 కేంద్రపాలిత ప్రదేశాలు నిర్మాణమయ్యాయి.

> **కార్యాచరణం:**
> *1970 తరువాత క్రొత్తగా ఉనికిలోనికి వచ్చిన రాష్ట్రాల పట్టిక తయారు చేయండి.*

కన్నడ మాట్లాడు ప్రదేశాలు చాలా సంస్థానాలలో చెదరిపోయి పంచబడ్డాయి. వాటన్నింటిని ఏకీ కరణం చేసెడి డిమ్యాండ్ పెట్టి 'అఖిల కర్నాటక రాష్ట్ర నిర్మాణ పరిషత్తు' నేతృత్వంలో ఉద్యమం జరిగింది. అంతిమంగా 1956 నవంబర్ 1న 'మైసూరు రాష్ట్రం' ఉనికిలోనికి వచ్చింది తరువాత 1973లో 'కర్నాటక' అని పునర్ నామకరణం చేయబడింది. ప్రస్తుతం భారతదేశంలో మొత్తం 28 రాష్ట్రాలు మరియు 8 కేంద్ర పాలిత ప్రదేశాలు మరియు ఒకటి దేశ రాజధాని ఢిల్లీ ప్రదేశం.

© KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. భారతదేశ మొదటి హోంమంత్రి ________
2. భారతదేశ మొదటి రాష్ట్రపతి ________
3. పాండిచ్చేరి భారతదేశ కేంద్రపాలిత ప్రాంతంగా ________ లో కలిసింది.
4. రాష్ట్ర పునర్విభజన చట్టం ________లో అమల్లోకి వచ్చింది.

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి.**

5. భారతదేశం స్వాతంత్ర్యం పొందిన సమయంలో ఎదుర్కొన్న సమస్యలేవి?
6. నిరాశ్రయుల సమస్యను దేశం ఎలా ఎదుర్కొంది?
7. పాండిచ్చేరిని ఫ్రెంచివారి నుండి విముక్తి కల్గించిన విధానాన్ని వివరించండి.
8. గోవాను పోర్చుగీసువారినుండి ఎలావిముక్తి చేయబడింది?
9. 1953లో భారత ప్రభుత్వం రాష్ట్ర పునర్విభజన కమిషన్‌ను ఎందుకు వేసింది?

**III. కార్యాచరణం.**

1. భారతదేశ భూపటం గీచి, రాష్ట్రాలను గుర్తించండి.

**IV. కార్యయోజనాలు.**

1. భారతదేశంలోగల ప్రతి రాష్ట్ర మాతృభాష, రాజధానుల పట్టిక తయారు చేయండి.
2. మన సరిహద్దు రాష్ట్రాల సాంస్కృతిక విశేషాల గురించి, ఉపాధ్యాయులు మరియు అంతర్జాలం సహాయంతో నివేదిక తయారు చేయండి.

@KTBS NOT TO BE REPUBLISHED

Q2U3F6

అధ్యాయం – 20

# ప్రపంచ యుద్ధాలు మరియు భారతదేశ పాత్ర

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- మొదటి ప్రపంచ యుద్ధం.
- నియంతల (సర్వాధికారులు) ఆవిర్భావం.
- రెండవ ప్రపంచ యుద్ధం.
- ప్రపంచ యుద్ధాలలో భారతదేశ పాత్ర.

**మొదటి ప్రపంచ యుద్ధం:** 1914 కంటే ముందు యూరప్‌కు చెందిన బలమైన దేశాలైన బ్రిటన్, జర్మని, ఫ్రాన్స్, ఇటలీ, ఆస్ట్రో – హంగేరియన్ సామ్రాజ్యం మరియు రష్యా వలసరాజ్యాల మీద పట్టు సాధించడానికి నిరంతరం ఘర్షణలు జరిగేవి పారిశ్రామిక విప్లవం మరియు నూతన ఆవిష్కరణలు యూరప్ దేశాలలో తీవ్ర పైపోటీని సృష్టించాయి. భారతదేశంతో కలిపి ప్రపంచంలోని వందలాది దేశాల మార్కెట్లు మరియు అక్కడి వనరులను కబళించాలనే దురాలోచన వలన ఆ యూరోపియన్ దేశాలు వలస స్థావర గుంపును రూపొంచించారు. ఆ ప్రక్రియలో ఏర్పడిన సంకీర్ణ ఒప్పందాలు భౌగోళిక సరిహద్దుల సమస్యలను సమర్పించాయి. అది యూరప్‌లోని బలమైన దేశాల మధ్య శక్తి సమతోలనాన్ని హెచ్చుతగ్గులు చేస్తుండేది.

దానివలన ప్రతి బలమైన దేశం కూడా మీతిమీరిన మిలిటరీకరణాన్ని చేసింది. చాలా మైత్రి కూటములు ఏర్పడ్డాయి. మితిమీరిన జాతీయత అక్కడక్కడ పెరిగింది. సామ్రాజ్య (వాదపు) విధానాలు బలపడ్డాయి. మొదటి ప్రపంచ యుద్ధం ఆదేశాలను రెండు విరుద్ధ గుంపులుగా విభజించింది. బ్రిటన్, ఫ్రాన్స్ మరియు రష్యా యుద్ధ బాంధవ్యత్రయం (Triple Entents) మైత్రి కూటమిని ఏర్పరచుకోగా, జర్మని, ఆస్ట్రియా–హంగేరి మరియు ఇటలీ యుద్ధం సౌహార్ధత్రయం (Triple Alliance) మైత్రి కూటమిని నిర్మాణం చేసుకున్నాయి. కొద్దికాలం లోనే ఇటలీ శత్రువు గుంపులో చేరుకుంది. యుద్ధం పెరిగేకొద్దీ గుంపులలో మార్పులు జరిగాయి.

మొదటి ప్రపంచ యుద్ధం 1914 నుండి 1918 వరకు జరిగింది. యుద్ధం ప్రారంభం కావడానికి తక్షణ కారణమేమనగా 1914 జూన్ 28న ఆస్ట్రియా రాజకుమారుడు ఆర్క్‌డ్యూక్ ఫ్రాన్సిస్ ఫర్డినెండ్ హత్య జరిగింది. ఆ ఘటన ఆస్ట్రియా మరియు సర్బియా దేశాల మధ్య వెంటనే సంక్షోభాన్ని సృష్టించింది.

యుద్ధం ప్రారంభంలో అమెరికా తటస్థంగా ఉండేది. రష్యా జర్మనీకి వ్యతిరేకంగా ఉండేది. యుద్ధం చివరి దశకు చేరినప్పుడు పరిస్థితి మారింది. అమెరికా బ్రిటన్ మరియు

NOT TO BE REPUBLISHED @KTBS

ఫ్రాన్స్ జతలో కలిసింది. నవంబర్ 1917లో రష్యాలో సమాజవాద విప్లవం సంభవించి జర్మనీతో యుద్ధ స్థితి ఒప్పందం చేసుకొని యుద్ధం నుండి వెనుకకు జారుకుంది. మైత్రిగుంపుదాడుల వలన దద్దరిల్లిన జర్మని యుద్ధాన్ని కొనసాగించలేక ఓటమిని ఒప్పుకొంది.

మైత్రి కూటమి 1919లో చాలా అవమానకరమైన వర్సెల్స్ ఒప్పందానికి సంతకం చేసింది ఆస్ట్రో-హంగేరి మరియు ఆటోమన్ సామ్రాజ్యాలు తమ ఉనికిని పోగొట్టుకున్నాయి జర్మని తన ఎక్కువ ప్రదేశాలను పోగొట్టుకుంది. యూరప్ భూపటమే మారిపోయింది. చాలా చిన్న స్వతంత్రదేశాలు ఉనికిలోనికి వచ్చాయి. తరువాతి రోజులలో సంభవించెడి యుద్ధాలను అరికట్టే దృష్టితో దేశాల సమాహారం (లీగ్ ఆఫ్ నేషన్స్) నిర్మాణమయింది. ఓడిన దేశాలలోపల పెరిగిన అవమానకర భావనలు తీవ్రమైన జాతీయవాదం కారణమైంది. జర్మనీ మీద పరిణామం చూపాయి. నిరుద్యోగం, పేదరికం, అభివృద్ధి కుంటు పడటం వలన ఏర్పడిన అసంతృప్తిని జర్మన్ పారిశ్రామిక వేత్తలు తమ లాభాల కొరకు ఉపయోగించుకున్నారు. రెండవ ప్రపంచయుద్ధానికి కారణమైన హిట్లర్‌లాంటి నియంత పెరుగుదలకు అది సహాయపడింది. బ్రిటన్, ఫ్రాన్స్ మరియు అమెరికాలో శస్త్రాస్త్రాలు తయారుచేసే వ్యాపారస్తులు పెద్ద మొత్తంలో లాభాలు పొందారు.

**మీకిది తెలుసుండనీ:** *మొదటి ప్రపంచ యుద్ధంలో రెండు గుంపుల పౌరులు మరియు సైనికులతో కలిపి సుమారు 1.00,00,000 మంది ప్రాణం పోగొట్టుకున్నారు. 2,00,00,000 మంది గాయపడ్డారు. 35,00,000 మంది శాశ్వతంగా వికలాంగులయ్యారు. ఏదైనా యుద్ధ విధానం లో మొదటి ప్రపంచ యుద్ధం కూడా కొందరి లాభాల కొరకు పైపోటీవలన జరిగాయి. అయితే, అపారమైన మరణాలు గాయాలు సంభవించాయి.*

©KTBS NOT TO BE REPUBLISHED

## నియంతల (సర్వాధికారులు) ఆవిర్భావం


హిట్లర్

**హిట్లర్:** మొదటి ప్రపంచ యుద్ధానంతరం ఏర్పడిన పరిస్థితి జర్మనీలో హిట్లర్ మరియు ఇటలీలో ముసోలిని నియంతలను ఉనికిలోనికి తెచ్చింది. హిట్లర్ జర్మని ఛాన్సలర్ అయి, తరువాత అధ్యక్షుడు హిండెన్‌బర్గ్ మరణానంతరం నియంత అయ్యాడు. హిట్లర్ ఫ్యూరర్ అయ్యాడు. హిట్లర్ ప్రాబల్యం పొందేసమయానికి జర్మనీలో కమ్యూనిస్టులు మరియు సోషియలిస్టులు (సమాజవాదులు) బలంగా ఉండేవారు. ఆ నేపథ్యంలో జర్మన్ పారిశ్రామికవేత్తల సంపూర్ణ సహాయం పొందిన హిట్లర్ వారిని అణచివేశాడు. కార్మిక సంఘాలను రద్దుచేశాడు. రాజకీయ పక్షాలను నిషేధించాడు. నాజి పక్షం ఏకైక పక్షంగా ప్రకటించాడు.

యూదులు ప్రపంచాన్ని నియంత్రిస్తున్నారనేభయం మరియు ఊహాజనిత విషయాలనా ఆనాటి ప్రజలను భయ పెట్టించాడు. ప్రపంచంలో జర్మన్ ఆర్య కులస్తులే శ్రేష్టులు అనుకులవాదాన్ని ముందుంచి ప్రబలంగా పెరిగాడు. వీటన్నింటిని చేయడానికి హిట్లర్ నాజివాదాన్ని అనుసరించాడు. దాని సారాంశం ఏమిటనగా, ప్రపంచంలో ఆర్య జర్మన్ కులస్తులే ఉన్నత కులస్తులు. ప్రపంచాన్ని పరిపాలించడానికి కేవలం జర్మన్లు మాత్రమే యోగ్యులు. మిగిలినవారు కేవలం వినడానికి మాత్రమే యోగ్యులు జర్మన్ల సమస్యలన్నింటికీ యూదులేకారణం. వారితోపాటు కమ్యూనిస్టులు, క్యాథొలిక్కు, సోషయలిస్టులు కూడా కారణమే. వారు జీవించడానికి యోగ్యులుకాదు. ఆవిధంగా రూపుగొన్న తీవ్రమైన జాతీయవాదం అత్యంత అమానుషంగా అమల్లోకి వచ్చింది. కులాల ద్వేషాన్ని ప్రచారం చేయడానికి గోబెల్స్ అను విశేషమైన మంత్రిని నియమించాడు. కలహాలుసృష్టించి ప్రజలలో భయంపుట్టించడానికి ''బూడిదరంగు చొక్కాదళం'' (Brown Shirts) అను శౌర్యదళం నిర్మాణం చేశాడు.

ఈ దిశలో హిట్లర్ చేసిన సామూహిక హత్యలు మరియు నరమేధాలు చరిత్రలో అత్యంత కుఖ్యాతి పొందాయి. ఒక అందాజు ప్రకారం 60 లక్షల మంది యూదులను, కోటికి పైగా ఇతర ప్రజలను చంపాడు. అతని సామూహిక భయంకర హత్యలు హోలోకాస్ట్ (Holocaust) అనిపిలువబడ్డాయి. 1935లో న్యూరెంబర్గ్ చట్టాలను హిట్లర్ అములుచేశాడు భోజనం నీరు. ఏదీ ఇవ్వకుండా బానిస పద్ధతిలో పనిచేయించుకొను కాన్సెంట్రేషన్ క్యాంప్స్ (Concentration Camps), గాలి-వెలుగులేని ఛేంబర్‌లలో ప్రజలను నూకి (వేసి) విషపుగాలి వదిలి చంపేవాడు. అంతేకాకుండా సామూహికంగా తుపాకులు పేల్చి చంపేవాడు (Mass Shooting's) అలా చాలా విధానాలలో నరమేధం చేశాడు. ఆ విధంగా పిల్లలు, మహిళలు, వృద్ధులు అనే తెడా చూడకుండా అందరినీ సామూహికంగా చంపడానికి విశేషదళాలను రూపొందించాడు. మొత్తం ప్రభుత్వయంత్రాంగాన్ని నరమేధం చేయడానికి ఉపయోగించుకున్నాడు. ప్రపంచాన్నే గెలవాలని మరియు జర్మన్ల ఆర్య కులస్తుల గొప్పతనాన్ని అమలు చేయాలనే గొప్ప ఆకాంక్షే రెండవ ప్రపంచ యుద్ధానికి ముఖ్య కారణాల్లో ఒకటయింది. హిట్లర్ కుల ద్వేష అధ్యాయం యుద్ధంలో అతని మరణంతో అంతమైంది.

**ముసోలిని:** 20వ శతాబ్దం ప్రారంభంలో యూరప్‌లో పుట్టుకొచ్చిన సామాజిక ఉద్యమాలు, మొదటి ప్రపంచ యుద్ధ దుష్పరిణామాలు మరియు రష్యన్ విప్లవ నేపథ్యంలో ప్రతిచర్యాత్మకమైన రాజకీయంగా ముసోలిని ఫ్యాసిస్ట్‌వాదం వృద్ధి చెందివచ్చింది బలమైన జాతీయవాదం, విదేశీ శక్తుల నాశనం, హింసయొక్క వైభవీకరణం, కులశ్రేష్టత, సామ్రాజ్యవాదపు విస్తరణం, నరమేధాలకు వ ఎద్ధతు మొదలగునవి ఫ్యాసిస్ట్ వాదపు లక్షణాలు.

1922 నుండి 1943 వరకు ఇటలి ప్రధానమంత్రియైన ముసోలిని జాతీయ ఫ్యాసిస్ట్ పక్షం స్థాపకుడు. 1925లో ఇటలీలో ప్రజాప్రభుత్వాన్ని రద్దుచేసి, చట్టబద్ధంగానే నియంత (సర్వాధికారం పొందాడు) అయ్యాడు, తన రహస్య పోలీసుల ద్వారా రాజకీయ శత్రువులందరినీ

NOT TO BE REPUBLISHED @KTRS

నాశనం చేశాడు. కార్మికుల సమ్మెలను నిషేధించాడు. ఏకపక్ష సర్వాధికారం స్థాపించాడు. హిట్లర్ జతలో కలిసి రెండవ ప్రపంచయుద్ధంలో లక్షలాది మంది మరణానికి కారణమైనాడు. 1945లో అతడు హత్యచేయబడ్డాడు.

**రెండవ ప్రపంచ యుద్ధం:** మొదటి ప్రపంచ యుద్ధ హత్యాకాండ చావులు–గాయాలు మరచిపోకముందే రెండవ ప్రపంచ యుద్ధం 1939 సెప్టెంబర్ 1న నాజి జర్మని కూడా పోలెండ్ మీద దాడి చేయడంతో ప్రారంభమయింది. రెండవ ప్రపంచ యుద్ధం బహుశః మానవ చరిత్రలో జరిగిన యుద్ధాలలోనే అత్యంత బృహత్తరమైనది మరియు అనాగరికమైనది. 30కి పైగా దేశాలు ఆ యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొన్నాయి. అది 1939నుండి 1945వరకు జరిగింది. సంపన్న దేశాలు మొదటి ప్రపంచ యుద్ధంలో డబ్బు ఖర్చు చేసిన పరిణామమగా 1930వ దశాబ్ధంలో తీవ్ర ఆర్థిక మాద్యం (Great Depression) కల్గించింది. దానివలన యూరప్ మరియు అమెరికాలో క్లిష్ట పరిస్థితులు నిర్మాణమైనాయి. ప్రజల జీవనస్తాయి తీవ్రంగా క్రుంగిపోయింద పరిశ్రమలు, వ్యవసాయాభివృద్ధి విచ్ఛిన్నం అయిపోయింది. నిరుద్యోగ పెరిగిపోయింది. మొదటి ప్రపంచ యుద్ధ ఓటమి అవమానకర ఒప్పందాలు విపరీతమైన నష్టాల నేపథ్యంలో జర్మనీ మరియు యూరప్‌కు చెందిన చాలాదేశాలలో జాతీయవాదం తీవ్రతరం చెందింది. జర్మని మరియు యూరప్‌కు చెందిన ఇతర దేశాలలో బృహత్ పారిశ్రామిక వేత్తలు జాతీయతా తీవ్రతను పెంచడానికి పెద్దమొత్తంలో డబ్బులు ఇచ్చారు. దానిని ఉపయోగించుకొని చెడు మరియు దురభిమాన ఉద్యమాలు పెరిగాయి. జర్మనీలో హిట్లర్ మరియు ఇటలీలో ముసోలిని వంటి నియంతలు పెరిగారు. తూర్పు ఆసియాలో తన సామ్రాజ్యాన్ని విస్తరించుకోడానికి చైనామీద దాడులు జరిపేవారు.

రెండవ ప్రపంచ యుద్ధంలో రెండు విరుద్ధ శత్రువు గుంపులు (Axis) మరియు మైత్రి గుంపులు (Allies) తయారయ్యాయి. ఆక్సిస్ గుంపులో జర్మని, ఇటలి మరియు జపాన్ దేశాలు అల్లీస్ గుంపులో బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా మొదలుగ దేశాలు ఉండేవి. పోలెండ్‌మీద జర్మని దాడి చేయాలనే బ్రిటన్ పోలెండ్ మిత్ర దేశమైనందున జర్మనీకి వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించింది. అయితే, వాస్తవంగా బ్రిటన్ వెంటనే పోలెండ్ సహాయానికి తొందరపడలేదు. అది జర్మని వశమైంది. అదే సందర్భంలో రష్యాలో కమ్యూనిస్ట్ వ్యవస్థ అమల్లో ఉండటం వలన బ్రిటన్, ఫ్రాన్, అమెరికా మొదలగు దేశాలు హిట్లర్ రష్యామీద దాడి చేయాలని కోరుకునేవి. దానిని పసగట్టిన రష్యా 1939 ఆగస్ట్ 24న జర్మనీ జతలో యుద్ధరహిత ఒప్పందం చేసుకొంది. అందువలన హిట్లర్ మొదట తూర్పుకు బదులు పడమర దాడిచేశాడు. ఇటలీజతలో ఒప్పందం చేసుకున్న హిట్లర్ డెన్మార్క్, నార్వే, హాలెండ్ దేశాలతో కూడిన చాలామటుకు పశ్చిమ యూరప్‌ను తన వశంలోనికి తీసుకున్నాడు. 1941లో సోవియట్ రష్యావైపు హిట్లర్ దృష్టిసారించాడు. దానివలన రష్యా యుద్ధంలో పాల్గొనాల్సివచ్చింది. అదే సందర్భంలో జపాన్ హిట్లర్ గుంపులో

©KTBS NOT TO BE REPUBLISHED

చేరుకుంది. ఫసిఫిక్ మహా సముద్ర పశ్చిమ భాగంలోగల అమెరికా మరియు యురోపియన్ ప్రదేశాలమీద దాడిచేసి చాలా ప్రదేశాలను జపాన్ ఆక్రమించుకొన్నది.

ఇటలి మరియు జర్మని ఉత్తర ఆఫ్రికాలోని బ్రిటిష్ వర్తక స్థావరాలు మరియు సూయెజ్ కాలువను వశపరచుకోవడానికి ప్రయత్నించి ఓడిపోయాయి. 1942లో స్టాలిన్ గ్రాడ్ యుద్ధం లో జర్మన్‌దళాలను రష్యా ఓడించింది. జర్మని 1943లో తూర్పు యూరప్‌లో వరుస ఓటవ యలు చూసింది. దానిలో రష్యా ప్రముఖ పాత్ర వహించింది. మిత్రదళాలు ఇటలీని ఆక్రమిం చాయి. జపాన్‌ను ఓడించడం ద్వారా పశ్చిమ పసిఫిక్ ద్వీపాలను అమెరికా వాపసు పొందింది. రష్యాకు చెందిన ఎరుపు సైనికుల గొప్ప ముందంజ మరియు పశ్చిమ దేశాల దాడివలన జర్మని లొంగిపోయింది (శరణాగతి), బెర్లిన్ పతనమయింది 1945లో హిట్లర్ ఆత్మహత్య చేసుకున్నాడు. దానితో యూరప్‌లో యుద్ధం అంతమైంది. 1945లో జపాన్‌లోని హిరోషిమా మరియు నాగసాకి మీద అమెరికా ప్రపంచ మొట్టమొదటి అణుబాంబు వేసింది. దానివలన లక్షలాడి మంది మృతిచెందారు. దాని దుష్పరిణామాలను జపాన్ నేటికి కూడా అనుభవిస్తోంది. 1945 ఆగస్ట్ 15న జపాన్ పూర్తిగా శరణాగతి అయింది. దీనితో మైత్రి గుంపు (అల్లీస్) యుద్ధం లో పూర్తిగా విజయం సాధించింది.

> *మీకిది తెలుసుండనీ:*
> ***రెండవ ప్రపంచ యుద్ధంలో ఎంతమంది చనిపోయారు?:*** *రెండవ ప్రపంచయుద్ధంలో పౌరులు మరియు సైనికులు కలిపి మొత్తానికి సుమారు 4,82,00,000 మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. జర్మనీ నేతృత్వ **(Axis)** దేశాలలో 82,00,000 మంది మృతిచెందగా, మైత్రి కూటమి దేశాలలో **(Allies)** 4,00,00,000 కోట్లమంది ప్రాణాలొదిరారు. చాలా ఎక్కువ ప్రాణాలను పోగొట్టుకున్న దేశం రష్యా – 2,00,00,000 రెండవది చైనా 1,00,00,000 వీరి అపారమైన త్యాగం లేనట్లయితే హిట్లర్‌ను ఓడించడం అయ్యేదికాదు. మానవ కులాన్ని నాజి కులస్తుల నియంతనుండి రక్షించబడేదికాదు.*

మానవ చరిత్రలోనే చాలా ఎక్కువ చావులు గాయాలు చూసిన రెండవ ప్రపంచ యుద్ధం. ప్రపంచ రాజకీయ మరియు సామాజిక నిర్మాణాన్ని మార్చేసింది. లీగ్ ఆఫ్ నేషన్స్ (జాతీయ సంఘం) స్థలంలో ప్రపంచ సంస్థ నిర్మాణమైంది. యుద్ధంలో విజేత దేశాలైన అమెరికా సంయుక్త రాష్ట్రాలు, సోవియట్ రష్యా, చైనా, బ్రిటన్ మరియు ఫ్రాన్స్ దేశాలు ప్రపంచ సంస్థకు చెందిన భద్రతా మండళిలో శాశ్వత సభ్యులైనారు. సోవియట్ రష్యా మరియు అమెరికా పరస్పరం శక్తివంతమైన శత్రుదేశాలయ్యాయి. శీతలయుద్ధానికి అదినాంది అయింది. ఆసియా మరియు ఆఫ్రికా వలస పాలన (కాలనీలు) స్వాతంత్ర్యం పొందడానికి వాతావరణం పూరకమయింది బ్రిటన్, ఫ్రాన్స్ మొదలగు దేశాలు తమ పట్టులోనున్న చాలా వలసకాలో నీలను పోగొట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో భారతదేశ స్వాతంత్ర్యాన్ని గమనించవచ్చు అమెరికా అణ్వాస్త్రాలు ప్రయోగించడంవలన బృహత్ దేశాల మధ్య పైపోటీకి దారితీసింది.

NOT TO BE REPUBLISHED @KTBS

**ప్రపంచ యుద్ధాలు మరియు భారతదేశ పాత్ర:** ప్రపంచ రెండు యుద్ధాలలో బ్రిటన్ భారతీయ సైన్య సహకారం లేనిదే విజయం సాధించడానికి సాధ్యపడేదికాదు దానిని సైనిక రికార్డులు (మిలిటరి రికార్డ్స్) మరియు రణభూమిలోగల యుద్ధ నివేదికలు నిరూపించాయి. భారతీయ సైనికుల శౌర్యం, సాహసం, త్యాగం (బలిదానాలు) ఇప్పటికీ వారు పోరాటం చేసిన దేశాల స్మృతిలో సజీవంగా ఉన్నాయి. మొదటి ప్రపంచయుద్ధం ప్రారంభమైన వెంటనే ఇంగ్లాండు రాజు మరియు భారతదేశ చక్రవర్తి ఐదవ జార్జ్ బ్రిటిష్ చక్రాధిపత్యానికి చెందిన దేశం మరియు దేశప్రజలను ఇంగ్లాండుకు సహాయంచేయాలని వేడుకున్నారు. అదే సందర్భంలో మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికా నుండి రావడం జాతీయోద్యమానికి స్ఫూర్తి నిచ్చాడు.

మొదటి ప్రపంచయుద్ధంలో బ్రిటన్ నేతృత్వం మరియు కీలక పాత్ర వహించింది. బ్రిటన్ సామ్రాజ్యమైన భారతదేశం మరియు అక్కడ దేశీయ ఆశ్రిత రాజులు ఆ యుద్ధాలకు సైనిక పరంగా, ఆర్థికంగా మరియు వస్తురూపంలో అపారమైన సహాయం చేశారు. సుమారు 15లక్షల మంది సిపాయిలు భారతదేశం నుండి ఆ యుద్ధంలో పాల్గొన్నారు అంతేగాక 1, 72, 815 జంతువులు అందులో 85,953 గుర్రాలు 10,781 ఒంటెలు, 5061 ఎద్దులు, 65,398 గాడిదలు, 7 కోట్లంత యుద్ధ సామగ్రులు, 6 లక్షల రైఫిళ్ళు మొదలగునవి సరఫరా చేసింది. 1914-18 మధ్య సుమారు 4, 19, 20, 223 బట్టలు సరఫరాచేసింది. అంతేగాక ముడిపదార్థాలు, మ్యాంగనీస్, అభ్రకం, కలప, టీ, రబ్బర్ మొదలగువస్తువులను భారతదేశం నుండి సరఫరా చేయబడినవి.



మైసూరు ల్యాన్సర్లు

@KTBS NOT TO BE REPUBLISHED

మహారాజు నాల్వడి (నాల్గవ) కృష్ణరాజ ఒడెయార్ భారతదేశ వైస్రాయ్‌కి 1914 ఆగస్ట్‌లో పత్రం రాసి ఇలాంటి కీలక సమయంలో తాము బ్రిటిష్‌సామ్రాజ రక్షణకు భుజాలకు భుజాలు ఇచ్చి (చేతులు కలిపి) నిలుస్తామని తెలిపారు. వెంటనే 50 లక్షల రూపాయలు సంస్థానం తరపున భారతదేశ యుద్ధ నిధికి ఒప్పించారు. సెప్టెంబర్ 1914లో మైసూరు ల్యాన్సర్లు రెజిమెంట్‌ను యుద్ధం కొరకు ఈజిప్టుకు బయలుదేరడానికి సిద్ధం చేయాలని హుకుం (ఆదేశం) చేరింది. అంతేగాక సేనాధికారి బి. చామరాజ అరసు నేతృత్వంలో మైసూరు సైన్యాన్ని రణభూమికి పంపారు కర్నల్ జె. దేసిరాజ అరసును దర్బార్ ప్రతినిధిగా మహారాజు యుద్ధభూమికి పంపించాడు. అతనితోపాటు 23మంది అధికారులు, 444మంది సిపాయిలు, 562 గుర్రాలు, 49 గాడిదలు; 132 మంది అనుచరులుగల ఈ రెజిమెంటు బెంగళూరు నుండి 1914. అక్టోబర్ 13లో బయలుదేరింది. మేజర్ యం.హెచ్ హండర్సన్ కూడా వాటిజతలో ఉన్నారు. ఇనుము, అభ్రకం, క్రోమైట్ వజ్రంగులు, రగ్గులు అధికంగా ఉత్పత్తిచేసి యుద్ధ భూమికి (రణరంగం) పంపించారు.

1915 నవంబర్‌లో సూయెజ్ కాలువ ప్రాంతంలో మూడు సార్లు శత్రువులతో పోరాడటమే కాకుండా 1917 నవంబర్‌లో పాలస్తీనాలోగల గాజాపట్టణం ముట్టడిలో ముందంజలో ఉండిరి. గాజా యుద్ధంలో సాహసపరులై యుద్ధం చేసి శత్రువులను వెంబడించి ఓడించారని ఈజిప్టు కమ్యాండర్ ఇన్‌ఛీఫ్ (సర్వ సైన్యాధ్యక్షుడు) నుంచి వైస్రాయ్‌కు విషయం తెల్పడమైనది.

టర్కిష్, (తరుష్కుల) సైన్యాన్ని నాశనంచేసి, పాలస్తీనా, సిరియా, డమాస్కస్ మరియు అల్లెప్పో పట్టణాలను ఆక్రమించుకొని హైఫా పట్టణాన్ని పట్టుకోవడంలో మైసూరు సైనికులు మరియు జోధ్‌పూర్ సైనికుల పాత్ర గొప్పది. అదేవిధంగా జోధ్‌పూర్ ల్యాన్సర్ల పోరాటం ఎదురులేనిదని టర్కి ప్రజలను డబ్బాలతో చంపారని తెలుస్తోంది.

కమ్యాండెంట్ ఎ.టి. త్యాగరాజ్ మైసూరు ల్యాన్సర్లలో ముఖ్యులు. రిసాల్దార్ అయిన ఎ. లింగరాజ అరస్, సుబ్బరాజ అరస్, బి.పి. కృష్ణ అరస్, విర్ తురాక్ ఆలి, సర్దార్ బహదూర్, బి. చామరాజ అరస్, రెజిమెంట్‌దార్ బి. చామరాజ అరస్ మరియు కర్నల్ జె. దేసిరాజ అరస్.

మైసూరు ల్యాన్సర్లు, జోధ్‌పూర్ మరియు హైదరాబాద్ ల్యాన్సర్లు కూడా ఆ యుద్ధంలో భాగస్వాములయ్యారు. వారి పేరుమీద ఆంగ్లేయులు ఢిల్లీలో ప్రసిద్ధ తీన్‌మూర్తి భవనం నిర్మించారు. (అనగా మూడు శిల్పాలు మైసూరు, జోధ్‌పూర్ మరియు హైదరాబాద్ సైనికులు అని అర్థం) అది ఇప్పటి తీన్‌మూర్తి మార్గంలో ఉంది. (ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెత న్యాహూ జనవరి 14, 2018న భారతదేశాన్ని సందర్శించినప్పుడు భారతదేశం మరియు ఇజ్రాయిల్ స్నేహానికి చిహ్నంగా తీన్‌మూర్తి చౌక్‌ను తీన్‌మూర్తి హైఫా చౌక్ అని మరియు తీన్‌మూర్తి మార్గాన్ని తీన్‌మూర్తి హైఫా మార్గం అని పునర్నామకరణం చేయబడ్డాయి.)

©KTBS NOT TO BE REPUBLISHED

ఇంత సహాయం పొందిన ఇంగ్లాండు తానిచ్చిన స్వాతంత్ర్యం ఇచ్చెడి వాగ్దానం నిలుపుకోకుండా 1919లో రౌలత్ చట్టాన్ని ప్రయోగించి జలియన్ వాలాబాగ్ హత్యాకాండకు నాంది అయింది.

**భారతదేశం మరియు రెండవ ప్రపంచ యుద్ధం:** ఆధునిక ప్రపంచ చరిత్రలో రెండవ ప్రపంచయుద్ధం ప్రపంచం యొక్క సామాజిక మరియు రాజకీయ భూపటాన్ని విస్తారంగా మార్చేసింది. అందులోని వలస పాలన (కాలోనీలు) వశంలోనున్న భారతదేశంలో గొప్పమార్పు అయింది. ఆ యుద్ధం యూరప్ కేంద్రీకృతమై సర్వవ్యాప్తం అయింది. 1939-45 మధ్యకాలంలో భారతదేశంఆయుద్ధంలోతనదైనరీతిలోపాల్గొనిందిమిలటరిఏకరూపవస్త్రాలుధరించినభారతదేశం చాలారకాల మార్పులు చూసింది. తూర్పు ఆఫ్రికా, సిసిలి, ఇటలీకి చెందిన ప్రధాన స్థానాలు, గ్రీస్, క్రీట్,సైప్రస్,ఇథియోపియామరియుసోమాలిల్యాండ్మొదలగుదేశాలలోపోరాడింది.భారతదేశం పశ్చిమంలో జర్మని మరియు తూర్పున జపాన్‌కు యుద్ధ విభజన రేఖగా పరిణమించింది. వలసరాజ్యం భారతదేశం ఒకవైపు స్వాతం త్ర్యపోరాటం, మరొకవైపు భారతీయ జాతీయ కాంగ్రెస్, ముస్లిం లీగ్ మరియు సుభాష్ చంద్రబోస్‌గారి ఆజాద్ హింద్ ఫౌజ్ నేపథ్యంలో పాల్గొంటూ పోరాటం జరుపుతుండేవి. భారతీయ వనరులు మరియు సిపాయిలు మిత్రదేశాలు యుద్ధంలో గెలవడానికి సహాయపడ్డాయి. జాతీ యోద్యమం ఆ యుద్ధంలో భాగస్వామి కావడం తోపాటు పొందిన అనుభవాలు భారతదేశానికి ఒకరకంగా ప్రోత్సాహకరంగా ఉండేది. ఆ యుద్ధం కొరకు బ్రిటన్ భారతీయ వ్యవసాయ వస్తువులను, పారిశ్రామిక పదార్థాలను ఉత్పత్తిచేయడానికి ఆర్డినెన్స్ కర్మాగారాలను ఉన్నతీకరించి, నూతన తంత్రాలను అలవరచుకుంది. దానివలన భారతీయ సైన్యం యుద్ధానికి ఉత్తర భాగంలో నాణ్యమైన మరియు పెద్దపరిమాణంలో ఉత్తమ యుద్ధ సామగ్రుల ఉపయోగం పొందింది.

భారతీయ సైన్యం నేర్చుకున్న చిన్న చిన్న యుద్ధ సాంకేతికత తూర్పు ఆఫ్రికాకు చెందిన ఇలులియన్లతో పోరాడటానికి సహాయపడింది. అంతేగాకుండా, ఎర్విన్ రోవల్ ఆఫ్రికా రార్ప్సను తిప్పికొట్టడానికి శిక్షణపొందిన భారతీయ సైన్యానికి సాధ్యమైంది. భారతీయ సైన్యం రెండవ ప్రపంచయుద్ధంలో పాల్గొనడం జర్మనీ సైన్యాన్ని ఓడించడంలో ప్రధాన కారణమై, భారతీయ మిలటరి చరిత్రలో ఒక ప్రధాన ఘట్టం అయింది.

1942లో భారతీయ సైన్యం జపాన్ చేతిలో ఓడిపోయింది. 1942-45ల మధ్య బర్మాలోని యుద్ధం భారతీయ సైన్యానికి చాలా ముఖ్యమైనదిగా పరిణమించింది. ఎందుకనగా ప్రధాన సైన్యాధికారి మరియు ఆగ్నేయ ఆసియా సైన్యాధికారులనుండి భారతీయ సైన్యానికి తీవ్రతరమైన మిలటరి శిక్షణ లభించింది. దానివలన భారతీయ సైనికులకు బర్మాలో 1944-45లో గెలవడానికి అనుకూలమైంది.

©KTBS NOT TO BE REPUBLISHED

1945లో రెండవ ప్రపంచ యుద్ధం అంతమైంది దానివలన ప్రపంచంలోని అనేక చోట్ల రాజకీయ మార్పులు జరిగాయి. బ్రిటన్ ఆధీనంలోనున్న చాలా దేశాలు స్వాతంత్ర్యం పొందాయి.

| దేశాలు | స్వాతంత్ర్యం పొందిన సంవత్సరం |
|---|---|
| లిబియా | 1951 |
| సూడాన్ | 1956 |
| ఘనా | 1957 |
| నైజీరియా | 1960 |
| అల్జీరియా | 1962 |
| కీన్యా | 1963 |
| జాంబియా | 1964 |

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. మొదటి ప్రపంచ యుద్ధం ________ లో అంతమైంది.
2. వర్సైల్స్ ఒప్పందం ________ లో ఏర్పడింది.
3. ఇటలీ నియంత (సర్వాధికారి) ________.
4. జర్మనీలో నాజి పక్షం నాయకుడు ________.
5. రెండవ ప్రపంచ యుద్ధం ________ సంవత్సరంలో ప్రారంభమైంది.
6. మైసూరు ల్యాన్సర్ల ప్రతినిధిగా ________ ను యుద్ధభూమికి పంపడమైంది.

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి.**

7. మొదటి ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణాలను వివరించండి.
8. నాజి సిద్ధాంతం జర్మనీని నాశనం చేసింది ఎలా? వివరించండి.
9. రెండవ ప్రపంచ యుద్ధానికి కారణాలేవి?
10. మైసూరు ప్రధాన కమ్యాండెంట్‌లను పేర్కొనండి.

@KTBS NOT TO BE REPUBLISHED

11. రెండవ ప్రపంచ యుద్ధ పరిణామాలేవి?

12. తీన్‌మూర్తి చౌక్ ఎక్కడ ఉంది?

13. భారతదేశ వనరులను బ్రిటన్ ఎలా రెండవ ప్రపంచ యుద్ధంలో ఉపయోగించుకొంది?

**III. కార్యాచరణాలు :**

1. యుద్ధాలనుండి మానవుల జాతిపై ఏర్పడు పరిణామాలను గురించి వివరాలను సేకరించండి.

2. అంతర్జాలం మరియు వార్తా పత్రికల సహాయంతో ప్రపంచ స్థాయిలో శాంతి స్థాపనకు భారతదేశం విదేశాలతో జరుపుతున్న ప్రయత్నాల గురించి, వ్యాసం రాయండి.

**IV. కార్య యోజనాలు :**

1. ప్రపంచ భూపటం గీచి మైత్రికూటమి (మిత్రగుంపు) మరియు శత్రుగుంపు దేశాలను గుర్తించి, రంగులు వేయండి.

2. ప్రపంచంలోని వివిధ దేశాల జాతీయ జెండాల చిత్రాలు సేకరించండి.

@KTBS
NOT TO BE REPUBLISHED

S5M6A9

అధ్యాయం – 21

# భారతదేశ విదేశాంగ విధానం మరియు ప్రపంచ సవాళ్ళు

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- భారతదేశ విదేశాంగ విధానపు మరియు సంక్షిప్త పరిచయం
- మానవ హక్కుల నిరాకరణ
- శస్త్రాస్త్రాల పైపోటి (ఆయుధాల పైపోటి)
- ఆర్థిక అసమానతలు
- తీవ్రవాదం (భయోత్పాదకం)

© KTBS NOT TO BE REPUBLISHED

రాజకీయ విద్వాంసుడు కారళ్ వుల్ఫ్ గ్యాంగ్ డ్యుసబ్ ప్రకారం "భవిష్యత్తులో నాగరికత వినాశనం అయింది. అనేటట్లయితే అది కరువు లేదా ప్లేగ్‌తో కాకుండా కేవలం అంతర్జాతీయ సంబంధాలు మరియు విదేశాంగ విధానం నుండి మాత్రమే అయివుంటుంది". వారి ఈ మాట విదేశాంగ విధానపు అధ్యయనం యొక్క ప్రాముఖ్యతను చాటుతుంది. భారతదేశ విదేశాంగ నీవిధానానికి భద్రమైన పునాది వేయడంలో జవహర్ లాల్ నెహ్రూ గారి పాత్ర ముఖ్యమైనది. అందువలన వారిని "భారతదేశ విదేశాంగ విధానపు పితామహుడు" అని అంటారు.

**విదేశాంగ విధానం అర్థం మరియు నిర్వచనం :** ఒక దేశం విదేశాలతో వ్యవహరించేటప్పుడు అనుసరించెడి విధానాన్ని విదేశాంగ విధానం అని అంటారు. ప్రస్తుతం ప్రతిదేశానికి తనదే అయిన విదేశాంగ విధానం చాలా అవసరం.

ప్రొ. మహేంద్రకుమార్ : జాతీయ ఆసక్తి యొక్క మార్గం (విషయం) ద్వారా ఆదేశింపబడిన విదేశాంగ సంబంధాలలో ఉద్దేశాల సాధనకొరకు జాగ్రత్తతో కూడిన కార్యాచరణాల సరలే (సిరీస్) విదేశాంగ విధానం.

**విదేశాంగ విధానం యొక్క నిర్ణయాత్మక అంశాలు :** విదేశాంగ విధానపు నిరూపనకు ప్రేరకమైన నిర్ణయాత్మక అంశాలే విదేశాంగ విధానపు నిర్ణయాత్మక అంశాలు. ఒక దేశం యొక్క విదేశాంగ విధానం ఆదేశం యొక్క భౌగోళిక, చారిత్రాత్మక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ, జనాభా, సైనిక మరియు తాత్వికమైన అంశాల నేపథ్యం ఆధారంగా నిర్మాణం చెందియుంటాయి. భారతదేశ విదేశాంగ విధానం కూడా చాలారకాల అంశాలాధారంగా సృష్టించబడింది (నిర్మాణమైంది). అవి కిందివిధంగా ఉన్నాయి.

**1. సాధారణ నిర్ణయాత్మక అంశాలు :**

1. దేశ ఐక్యత మరియు సార్వభౌమత్వం
2. పరస్పరం ఆధార పడటం.
3. జాతీయ ఆసక్తి యొక్క రక్షణ మరియు అభివృద్ధి.
4. ప్రేరణాత్మక (రెచ్చగొట్టే) అంశాలు.

**2. అంతర్గత నిర్ణయాత్మక అంశాలు :**

1. దేశ భౌగోళిక ఉనికి
2. జనాభా పరిమాణం
3. సైద్ధాంతిక, ఆర్థిక మరియు సైనిక అంశాలు

**3. బాహ్య నిర్ణయాత్మక అంశాలు :**

1. అంతర్జాతీయ పరిస్థితులు
2. అంతర్జాతీయ సంస్థలతోగల సంబంధాలు
3. ప్రపంచ సర్వజన అభిప్రాయం

అదేవిధంగా పై సాధారణ, అంతర్గత మరియు బాహ్య అంశాలు భారతదేశ విదేశాంగ విధానపు నిర్మాణం మీద తమదే అయిన ప్రభావం చూపాయి.

**భారతదేశ విదేశాంగ విధానం :** తన ఆసక్తుల రక్షణకొరకు ప్రతి దేశం కూడా తనదైన విదేశాంగ విధానం పొందియుండునట్లు భారతదేశం తన భౌగోళిక, సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక, రాజకీయ మరియు నైతిక నేపధ్యారంగా తనదైన విదేశాంగ విధానాన్ని నిర్మాణం చేసుకుంది.

**భారతదేశ విదేశాంగ నీతియొక్క వికాసం :** భారతదేశ విదేశాంగ విధానపు వికాసాన్ని ఆంగ్లేయుల కాలం నుండి కూడా గుర్తించవచ్చు. 1925లో భారతీయ జాతీయ కాంగ్రెస్‌లు విదేశాలతో వ్యవహరించడానికి ఒక ప్రత్యేక విదేశాంగ శాఖను ఏర్పాటు చేయడమైనది. అధ్యయనపు అనుకూలం కొరుకు దాని వికాసాన్ని మూడు విధాలుగా విభజించవచ్చు.

**భారతదేశ విదేశాంగ నీతియొక్క వికాసం :** భారతదేశ విదేశాంగ విధానపు వికాసాన్ని ఆంగ్లేయుల కాలం నుండి కూడా గుర్తించవచ్చు. 1925లో భారతీయ జాతీయ కాంగ్రెస్‌లు విదేశాలతో వ్యవ హరించడానికి ఒక ప్రత్యేక విదేశాంగ శాఖను ఏర్పాటు చేయడమైనది. అధ్యయనపు అనుకూలం కొరకు దాని వికాసాన్ని మూడు విధాలుగా విభజించవచ్చు.

NOT TO BE REPUBLISHED @KTBS

**1. జవహర్‌లాల్ నెహ్రూగారి ఆదర్శవంతమైన దశ (1947-1959) :**

ఈ దశలో నెహ్రూ గారి ఆదర్శవాదం విదేశాంగ పద్ధతిని ఎక్కువగా ప్రభావితం చేసింది. ఆదర్శవంతమైనది అనునది అందరితో కూడిన శాంతిలో బ్రతకడానికి ప్రేరణనిచ్చే విషయం. ఆదర్శవాదిమైతన నెహ్రూ తమ విదేశాంగ విధానంలో ఆదర్శంగాఆ ఉండునట్లు చూసుకున్నారు. 1947లో కాశ్మీర్ విషయాన్ని ప్రపంచ సంస్థకు తీసుకెళ్ళి శాంతితో పరిష్కరించుకోవలసే వైఖరి, 1954లో చైనాతోగల పంచశీల ఒప్పందం, అలీన విధానానికి మద్దతు, వలసవాద వ్యతిరేక విధానం, వర్ణభేధ నీతికి వ్యతిరేకత మరియు సామ్రాజ్యవాదపు వ్యతిరేకతలాంటి విధానాలు వారి వైఖరిని ప్రతిబింబిస్తున్నాయి. అయితే, చైనా, అమెరికా, పాకిస్తాన్ లాంటి కుటిల విధానాల వలన వారి ఆదర్శమైన విదేశాంగ విధానం విమర్శకులోనైంది.

**2. వ్యూహాత్మక వాస్తవికత దశ (1959 - 1991) :**

జవహర్‌లాల్ నెహ్రూగారు చైనాతో శాంతియుతమైన సహజీవన విధానాన్ని అనుసరించారు. అయితే, 1962లో చైనాదేశం భారతదేశం మీద చేసిన దాడివలన నెహ్రూగారే చైనాతోగల ఆదర్శవంతమైన విధానాన్ని పునర్విమర్శించారు. అంతర్జాతీయ సంబంధాలలో ఎవరూ శాశ్వత శత్రువులు కాదు మరియు ఎవరూ శాశ్వత మిత్రులు కాదు; కేవలం శాశ్వత ఆసక్తులుంటాయి అను వాస్తవిక సత్యం నెహ్రూగారికి నిదానంగా అర్థమైనట్లు తెలుస్తోంది. సా.శ. 1959లో చైనా శత్రువు టిబెట్‌కు చెందిన దలైలామాకు ఆశ్రయం ఇవ్వడం. 1961లో సైనిక బలంతో పోర్చుగీసువారి వశంలోనున్న గోవాను వశపరచుకోవడం వ్యూహాత్మక వాస్తవికతయొక్క ప్రారంభ దశ. నెహ్రూ తరువాత లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధి, రాజీవ్‌గాంధి మొదలగు ప్రధానమంత్రులు వ్యూహాత్మక వాస్తవికత యొక్క అభివృద్ధికి కారణ కర్తలయ్యారు. భారతదేశంలో ఆహార సవ స్యకు కారణవచ్చేసే విషయం తెలిసినప్పటికీ వియత్నాంలో అమెరికా విధానాన్ని లాల్ బహదూర్ శాస్త్రి ఖండించాడు. ఇందిరాగాంధిగారు పశ్చిమ పాకిస్తాన్‌లో భాగమైన తూర్పు పాకిస్తాన్‌నువిముక్తిచేసిబాంగ్లాదేశ్అవతరణకుకారణమైంది.రాజీవ్‌గాంధిగారికాలంలోచైనాతోగల సుమ్దోరాంగ్ చులోయ సంక్షోభం 1959 నుండి 1991 మధ్యగల భారతదేశ వ్యూహాత్మక వాస్తవికతయొక్క విదేశాంగ విధానానికి సాక్షంగా నిలిచాయి.

**3. ఆర్థిక ప్రాయోగిక దశ (1991 నుండి ఇప్పటివరకు)**

అంతర్జాతీయ రాజకీయాలు శక్తి సమతోలనంలో ఒక దేశ ఆర్థిక శక్తి ఎక్కువ ప్రభావం చూపుస్తుంది. దానిని నిదానంగా అర్థం చేసుకున్న భారతదేశం పి.పి.నరసింహారావ్ కాలావ ది అప్పటివరకు ఉనికిలోనున్న తన రక్షణాత్మక ఆర్థిక వ్యవస్థయొక్క విధానాన్ని వదిలిపెట్టి ప్రపంచీకరణం మరియు సరలీకరణం రూపంలో ప్రపంచానికి తెరచింది. ప్రైవేటీకరణం ద్వారా

ప్రైవేట్ మూలధన పెట్టుబడికి అవకాశం కల్పించింది. తరువాత అందరు ప్రధానమంత్రులు ఈ విధానానికి మద్దతునిచ్చి ప్రోత్సహించడం వలన దేశ వ్యాపార లావాదేవీలలో భారీ వృద్ధిచెండి దేశం నేడు ప్రపంచంలో 5వ బృహత్ ఆర్థిక శక్తివంత దేశంగా గుర్తింపుపొందింది. దేశ ఆర్థికతకు శక్తినిచ్చే విదేశాంగ విధానం నేడు ఎక్కువగా ప్రజాజరణ పొందింది. చాలా దేశాలతో కావలసినన్ని భిన్నాభిప్రాయాలున్నప్పటికి ఆర్థిక సంక్షోభానికి కారణం కాకుండా ఇప్పటి విదేశాంగ విధానాన్ని అమలు చేయబడుతోంది.

ఈ విధంగా వివిధ కాలాలలో అంతర్జాతీయ పరిస్థితులకు పొందుకొని భారతదేశ విదేశాంగ విధానం వికసిస్తోంది.

**భారతదేశ విదేశాంగ విధానపు ప్రాథమిక సూత్రాలు**

**1. వలసవాదానికి వ్యతిరేకత :** భారతదేశం స్వాతంత్ర్యానికి పూర్వం తాను యురోపియన్ దేశాల వలసవాదంలో ఉండేది. అందువలన బ్రిటిష్ వలసవాదానికి వ్యతిరేకంగా పోరాడి స్వాతంత్ర్యం పొందింది. అందువలన వలసవాదపు పరిణామాలు గురించి అవగాహనగల భారతదేశం దానిని అంతర్జాతీయ వేదికలలో వ్యతిరేకిస్తూ వచ్చింది

**2. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకత :** పేదదేశాలను వలస వాదం పేరుతో హించించి, తమ సామ్రాజ్యం విస్తరించుకోవాలని ఇష్టపడే సంపన్న దేశాల సామ్రాజ్యవాద విధానాన్ని భారతదేశం వ్యతిరేకిస్తున్నది.

**3. వర్ణబేధ నీతికి వ్యతిరేకత :** భారతదేశంలో కుల వ్యవస్థ నాటుకుపోయినట్లు అమెరికా, యూరప్ మరియు ఆఫ్రికా ఖండాల దేశాలలో శరీర వర్ణం (రంగు) ఆధారంగా వర్ణబేధ నీతి అవ ఎల్లో ఉంది. భారతదేశం దానిని వ్యతిరేకిస్తున్నదిఈ

**4. అలీన విధానం :** 1945 తరువాత ప్రపంచం అమెరికా మరియు రష్యా కేంద్రీకృతమై గుంపుల మధ్య వర్గాలుగా విడిపోయినప్పుడు భారతదేశం ఏ గుంపులో (వర్గం) చేరకుండా ఆటస్థంగా ఉంది. ఇప్పుడు కూడా అలీనవిధానం భారతదేశ విదేశాంగ విధానపు ప్రాథమిక సూత్రాలలో ఒకటి.

**5. ఆఫ్రిక మరియు ఆసియా ప్రగతికి వెలుదటి ప్రాధాన్యత :** ప్రపంచ భూపటంలో కనబడు సార్వభౌమ దేశాల మీద కన్నుపెట్టి చూచినప్పుడు ఆఫ్రికా మరియు ఆసియా ఖండాల దేశాలు వలసవాదం కారణంగా ఆర్థికంగా వెనుకబడి ముండుట మనకు అర్థమవుతుంది. ఈ వలసలన్నీ శోషిత దేశాలు ప్రధాన స్రవంతికి (ముఖ్యవాహిని) రావాలనే వైఖరి భారత దేశ విదేశాంగ విధానపు సూత్రం (తత్వం).

@KTBS NOT TO BE REPUBLISHED

**6. నిరాయుధీకరణానికి మద్దతు :** అణుబాంబు, హైడ్రోజన్‌బాంబు మరియు ఇంకా ఇతర జీవహానికారక వస్తువులను సృష్టించకుండా అరికట్టాలనే వైఖరికి భారత దేశం మద్ద తీస్తోంది. అదేవిధంగా భారతదేసం తనదైన అణు ఆయుధాలు తయారు చేసుకొని ముండటం బాహ్య శక్తుల ఆక్రమణకు వ్యతిరేక రక్షణకొరకు మాత్రమే 'మొదట తాను అణుఆయుధాలను (అణ్వాస్త్రాలు) ప్రయోగించడు (No first use) అను విధానానికి భారత దేశం కట్టుబడిఉంది'.

**7. ప్రపంచ సంస్థ మరియు ప్రపంచ శాంతికి మద్ధతు :** బుద్ధుని శాంతి మంత్రాన్ని తన విదేశాంగ విధానపు మంత్రంగా ఉంచుకున్న భారతదేశం ప్రపంచ శాంతికి మరియు దానిని కాపాడుకోవడానికీ అవతరించిన ప్రపంచ సంస్థకు మద్ధలేస్తోంది.

ఈ విధంగా భారతదేశ విదేశాంగ విధానం చాలారకాల నీతి నియమాలకు లోబడి దానిని నిర్వహించడంతోపాటు అంతర్జాతీయ వేదికలలో తన ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక మరియు సైనిక హితాసక్తులను కాపాడుకొంటూ వస్తోంది.

**ప్రపంచ సవాళ్ళు మరియు భారతదేశ పాత్ర**

ప్రపంచంలో భారీప్రమాణంలో ప్రజాప్రభుత్వ దేశమైన భారతదేశం అభివృద్ధి శ్రేణిలో 5వ అతిపెద్ద దేశంగా కీర్తికెక్కి అభివృద్ధి చెందుతున్న దేశాలలో ముందుంజలో ఉంది. అలీన దేశాలు మరియు ఇంకే ఇతర వెనుకబడిన దేశాల ధ్వనియైన భారతదేశం ప్రపంచ శక్తివంతమైన దేశంగా విరాజిల్లుతోంది. ఇలాంటి సందర్భాలలో ప్రపంచం ముందున్న సవాళ్ళను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో తన పాత్ర గురించి మననం చేసుకుంది. ఈ ప్రపంచ సవాళ్ళను తన శక్త్యానుసారం క్రమబద్ధంగా ఎదుర్కొని, నిర్వహించుకొని వెళ్ళడానికి విదేశాలు మరియు అంతర్జాతీయ సంస్థలతో తన ఎంపికతు అను గుణంగా సందర్భానుసార విదేశాంగ విధానాన్ని అమలు చేసింది.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం వలసవాదం మరియు సామ్రాజ్యవాదం పతనం చెందాయి. పాత ప్రపంచ మార్పులతో పాటు నూతన ప్రపంచం అవతరించడం ప్రారంభమైంది. 1945లో ప్రపంచ సంస్థ లేదా సంయుక్త దేశ సంస్థ ప్రారంభంతోపాటు నూతన శకం ప్రారంభమైంది. అయినప్పటికీ ప్రపంచపరంగా మానవహక్కులు, శాస్త్రాస్త్రాల పైపోటి, ఆర్థిక అసమానతలు వర్ణ భేదనీతి మరియు తీవ్రవాదంలాంటి చాలారకాల సమస్యలు ఇంకా అలాగే మిగిలిపోయాయి. విశ్వకుటుంబంలో ఒక ముందుగల సభ్యత్వదేశంగా భారతదేశం ఈ ప్రపంచ సవాళ్ళ పరిష్కారం కొరకు అనుబంధ (పూరక) ప్రయత్నం చేసింది.

**1. మానవ హక్కుల నిరాకరణ :** వ్యక్తి యొక్క వ్యక్తిత్వ వికాసానికి అనుబంధమైన మానవీయ న్యాయయుతమైన, సామాజిక స్థితిగతులే మానవ హక్కులు. మానవతావాదులు ప్రతియొక్కరి జన్మతః లేదా పుట్టుకతోనే వచ్చెడి హక్కుల గురించి ప్రతిపాదించారు. అయితే దురదృష్టవశాత్తు

NOT TO BE REPUBLISHED @KTBS

ప్రపంచంలోని చాలామంది సుదీర్ఘకాలం ఈ మానవ హక్కులను అనుభవించలేదు. మతం, జాతి, లింగం, కులం, రంగు మరియు జాతీయత మొదలగు వాటన్నింటి కారణాలవలన మానవ హక్కుల నిరాకరణ మరియు శోషణను మన చూడవచ్చు.

1776లో అమెరికా స్వాతంత్ర్య యుద్ధం, 1789లో ఫ్రెంచి విప్లవం, 1917లో రష్యావిప్లవం, 20వ శతాబ్దం ప్రథమార్థంలో భారతదేశం మరియు ఇంకా ఇతర దేశాల స్వాతంత్ర్య పోరాటం, ఇవన్నియు మానవ హక్కులు.

### మానవ హక్కుల సార్వత్రిక ఘోషణ (ప్రకటన)

ప్రపంచం 20వ శతాబ్ధపు ప్రథమార్ధ భాగంలో రెండు ఘోర ప్రపంచ యుద్ధాలకు సాక్షిగానిలిచింది. సర్వాధికారుల కోపలి విధానం చాలామంది ప్రాణహానికి లోను కావడానికి ప్రపంచ సాక్షిగానిలిచింది. లక్షలాది మంది ప్రజల మారణహోమానికి కారణమైన దేశాల వివక్ష కారక హింసకు వ్యతిరేకంగా స్థాపించబడిన ప్రపంచసంస్థ 1948 డిశంబర్ 10న తన సాధారణ సభలో మనవ హక్కుల సార్వత్రిక ప్రకటనను అంగీకరించింది. అందువలననే ప్రతి సంవత్సరం డిశంబర్ 10న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఆచరించబడుతోంది. మానవ హక్కుల నిరాకరణకు వ్యతిరేకంగా ప్రపంచ సంస్థ యొక్క మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన ఒక మైలురాయిగా భావించబడింది.

బానిసత్వ పద్ధతి, మానవుల దొంగ రవాణా, పిల్లల శ్రమ, మహిళల శోషణ మొదలగు వాటిని మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన నిషేధించించి. జీవించెడి మరియు స్వాతంత్ర్యపు హక్కు, స్వరక్షణా హక్కు, ధార్మిక స్వాతంత్ర్యపు హక్కు, సాంస్కృతిక మరియు విద్యా హక్కులు ప్రజా ప్రభుత్వ దేశాలన్నీ రాజ్యాంగబద్ధంగా గుర్తింపుపొందిన హక్కులు అయితే, నిరంకుశ ప్రభుత్వాలు మరియు ఏక సిద్ధాంత వేదాలలో ప్రాథమిక హక్కుల నిరాకరణను మనం ఇప్పుడు కూడా గమనించవచ్చు.

NOT TO BE REPUBLISHED @KTBS

### మానవ హక్కుల సంరక్షణకు భారతదేశ ప్రయత్నాలు

సార్వత్రిక మానవ హక్కులను భారతదేశం నిరంతర ప్రతిపాదిస్తూ వచ్చింది. ప్రపంచ సంస్థలో యొక్క సాధారణ సభలో ప్రపంచమంతటా మానవ హక్కులు సురక్షితంగా ఉండాలని భారతదేశం సమర్థిస్తూ వచ్చింది. రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను నమోదు చేసింది. మారణహోమం, అని రకాల శోషణలు మరియు అణచిపేతకు భారత దేశం వ్యతిరేకిస్తున్నది. ప్రపంచ సంస్థ మరియు ఇంకా ఇతర ప్రపంచ వేదికల ద్వారా భారతదేశం మానవ హక్కుల సంరక్షణకు ప్రయత్నిస్తోంది. జాతీయ మానవ హక్కుల కమిషన్ మరియు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ మరియు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లను స్థాపించింది.

**2. ఆయుధాల పైపోటికి :** **ఆయుధాల తయారి, నిల్వ మరియు వినియోగానికి సంబంధించి వివధ దేశాల మధ్య ఏర్పడిన పోటీని ఆయుధాల పైపోటి అనవచ్చు.**

**ఆయుధాల పైపోటివలన కలిగే దుష్పరిణామాలు :** ప్రపంచమంతటా భయం, అస్థిరత్వం సృష్టించబడుతోంది యుద్ధ సంభవనీయత పెరుగుతోంది. ప్రపంచశాంతి స్థాపనకు ఆడ్డుగా నిలుస్తోంది. ఆర్థికంగా నష్టదాయక స్థితి మరియు ఆర్థిక అస్థిరత్వానికి దారి కల్పిస్తోంది. అమెరికా మాజి అధ్యక్షులైన హోవర్ ఒకసారి ఇలా అన్నారు. ''ఆయుధాలు పొందిన ప్రపంచం కేవలం డబ్బును మాత్రమే వృథా చేయదు; బదులుగా కార్మికుల చెమటను, శాస్త్రజ్ఞుల జ్ఞానాన్ని మరియు పిల్లల ఆశలను వ్యయం చేస్తుంది'. ఈ వ్యాఖ్యానం ఆయుధాల పైపోటీవలన కలిగే దుష్పరిణామాలను దృఢపరుస్తుంది. ఈ చెడులన్నింటిని దూరం చేసే దృష్టితో నిరాయుధీకరణం ప్రబలమైన ప్రపంచ అవసరంగా భావించబడుతోంది.

**నిరాయుధీకరణం :** నిరాయుధీకరణ ప్రపంచంలోని ఇప్పటి మరియు మునుపటి రక్షణకు చాలా అవసరమనిపిస్తుంది. ఆయుధాల పైపోటీని ఆపడానికి నిరాయుధీకరణం ఒకటే ముఖ్య ఉపాయంగా భావించాల్సి వస్తోంది.

**నిరాయుధీకరణం అనగా నిర్దిష్ట లేదా ఆయుధాలన్నీ తగ్గించెడి తేది పూర్తిగా వదులుకొనే ప్రత్యక్ష ప్రక్రియ :** అణు ఆయుధాలు లేదా న్యూక్లియర్ బాంబుల తయారీతోపాటు నిరాయుధీకరణం తేదా ఆయుధ నియంత్రణం యొక్క ప్రశ్న చాలా గంభీరంగా పరిగణించబడింది. ఒక ప్రసిద్ధ మాట ఉంది – 'అణు ఆయుధ యుగంలో మనం యుద్ధాన్ని ముగించాలి, తీనట్లయితే యుద్ధం మనల్ని ముగిస్తుంది.

భారతదేశం ఒక శాంతిప్రియ దేశం కావడంవలన అయుధాల నియంత్రణను ప్రతిపాదిస్తున్నది తరువాత ప్రపంచ సురక్షణా దృష్టితో యుద్ధాల నివారణ చాలా ఆవసరం. నిరాయుధీకరణ సాధనకొరకు చాలారకాల ప్రపంచ ఒప్పందాలు ఏర్పడ్డాయి. అవి ఎవనగా నిర్ణయాత్మక ఆయుధ నియంత్రణ ఒప్పందం (SALT) అణు ప్రసరణ నిషేధ ఒప్పందం (NPT), సమగ్ర పరీక్షా నిషేధ ఒప్పందం (CTBT), దోపిడీ నిషేధ చట్టం, జీవసంబంధ ఆయుధాల సమావేశం (BWC) వీటన్నింటిని ఆయుధాల పైపోటిని ఆరికట్టడంలో కొన్ని ప్రవ ముఖ ప్రపంచ స్థాయి ఒడంబడికలుగా పరిగణించవచ్చు. ఈ విధంగా ''పరస్పర నిశ్చిత నాశనానికి కారణమగు ఆయుధాల నియంత్రణకు అనుబంధ వాదాన్ని భారతదేశం సమర్థిస్తుంది. ఈ దిశలో భారతదేశంతో పాటు అన్ని దేశాలు ప్రయత్నించాల్సిన అవసరం ఉంది.

**3. ఆర్థిక అసమానతలు :** ప్రపంచ కుటుంబ సభ్యులలో పరస్పరం ఆర్థిక అసమానతలు ఒక ప్రముఖ సమస్య. అవి వలసవాదం మరియు సామ్రాజ్యవాదం యొక్క ఒక చరిత్రాత్మక

NOT TO BE REPUBLISHED ©KTBS

ప్రయోజనంగా భావించబడింది. యూరఫ్ దేశాలు ఆఫ్రికా, ఆసియా మరియు ల్యాటిన్ అమెరికన్ దేశాలలో తమ వలసరాజ్యాలను స్థాపించాయి. ఈ సామ్రాజ్య వాదాల చేతిలో ఉన్నటువంటి దేశాలు ఆర్థికంగా చాలా వెనుకబడ్డాయి. 20వ శతాబ్దం పూర్వ భాగంవరకు వారి ప్రగతి చాలా కుంటుపడింది. స్వాతంత్ర్యానంతరం ఆసియా మరియు ఆఫ్రికా దేశాలు అభివృద్ధి సాధించడానికి ప్రయత్నించాయి. అయితే వ్యవసాయం, పరిశ్రమలు, రవాణా మరియు సంపర్కం, విజ్ఞానం, విద్య, ఆరోగ్యం మొదలగు అన్ని రంగాలలో ప్రగతి సాధించడానికి ఆర్థిక అడ్డంకులు తలదూరాయి. అందువలన విదేశీ ఆర్థిక సహకారం వాటికి చాలా అవసరంగా కనబడింది.

ఆర్థికంగా వెనుకబడిన దేశాలకు 1945 తరువాత రాజకీయ ధ్రువీకరణం ఆధారంగా అమెరికా మరియు సోవియట్ రష్యా గుంపులు సహాయమివ్వడం ప్రారంభించాయి. అయితే, ఆ దేశాల పేదరికం, అభివృద్ధి చెందిన దేశాల రాజకీయ స్వార్థపు సాధనకు పూరకంగా పరిణమించింది.

**ఆర్థికంగా వెనుకబడిన దేశాల లక్షణాలు :**

పెదరికం మరియు నిరుద్యోగం పెరుగుతోంది. సహజ వనరుల వినియోగం అసమర్థవంతంగా ఉంది. విద్యతో నాణ్యత లోపిస్తోంది. అనారోగ్యం మరియు అపౌష్టికత పెరుగుతోందె సాంకేతిక జ్ఞానం కొరత పెరుగుతోంది. ప్రాథమిక సౌకర్యాల కొరత కనబడుతోంది.

**ఆర్థిక అసమానతల నివారణకొరకు భారతదేశం కింది సంస్కరణా విధానాలు చేపట్టింది.**

భారతదేశ అలీన విధానం ప్రపంచంలో కొనసాగింది. ఎటువంటి షరతలు లెకుండా కొనసాగిన దేశాలు పేద దేశాలకు ఆర్థిక సహాయం చేయాలనే విధానాన్ని భారతదేశం ప్రతిపాదించింది. తద్వారా వెనుకబడిన దేశాల ఆత్మగౌరవాన్ని భారతదేశం ఎత్తి చూపడానికి సహాయపడింది. దానితోపాటు సంపన్నదేశాల పెట్టుబడులు కూడా పేదదేశాలకు ప్రవహించి వచ్చేటట్లు ప్రయత్నించింది.

**తృతీయ ప్రపంచం (జగత్తు) :** ఆల్ఫ్రెడ్ సావిర్ గారు 'తృతీయ జగత్తు' (Third World) అను పదాన్ని మొదటిసారి ఉపయోగించాడు. 'తృతీయ జగత్తు' అను ఆలోచనే 'పేద దేశాలు' అను అంశాన్నిఎత్తిచూపుతోంది.ఆదేశాలుఆహారం,పెట్టుపడి,సాంకేతికత,ఆరోగ్యఉపకరణాలు,ఉన్నత విద్యావకాశాలు మొదలగువాటి కొరతలనుండి బయటపడటానికి ప్రత్నిస్తున్నాయి. అదే విధంగా విదేశాలలోని అనవసర ఖర్చులు, స్వతంత్ర వ్యాపారం, చాలని పైపోటి, ప్రపంచీకరణం మొదలగు ప్రమాణాలు పేద దేశాలమీద చాలాసార్లు దుష్పరిణామాలు చూపాయి. వాటన్నింటిని అధిగమించడంలో ప్రపంచ సంస్థ మరియు అభివృద్ధి చెందిన దేశాలు పూరకంగా ప్రయత్నించాల్సి ఉంది. భారతదేశం ఒక అభివృద్ధి చెందుతున్న దేశంగా ప్రపంచ కుటుంబంలోని దేశాలన్నింటి మధ్య ఆర్థిక న్యాయం మరియు సమానత్వాలను ప్రతిపాదిస్తున్నది.

©KTBS NOT TO BE REPUBLISHED

**4. తీవ్రవాదం:** తీవ్రవాదాన్ని భీతివాదం, ఉగ్రవాదం అని కూడా పిలువవచ్చు. అదొక బలప్రయోగపు ఒత్తిడి తంత్రాలు (వ్యూహాలు), రాజకీయ, ధార్మిక లేదా సిద్ధాంతపరమైన ఆధారంగా లక్ష్యంకలిగిన తీవ్రవాదం వ్యక్తులు మరియు ఆస్తులకు విపరీతమైన నష్టం కల్గిస్తుంది. అందులోను ఎక్కువగా తీవ్రవాదం మానసిక వేదనను ఇస్తుంది. సామాజిక సంస్క ృతికి, అదేవిధంగా ప్రభుత్వానికి ప్రతికూల ప్రభావం చూపుతుంది ఉగ్రవాద సంస్థ ఉద్దేశం నెరవేర్చుకోవడానికి మరియు భయపు వాతావరనం సృష్ఠించుఉద్దేశం కలిగిన రాజకీయ వ్యూహాలను తీవ్రవాదం లేదా భయోత్పాదకం అనవచ్చు. ఇలాంటి నిర్వహణాత్మక హింసా కృత్యాలు చట్టవ్యతిరేకం మరియు సమాజద్రోహంలాంటివి. 2001లో అమెరికాలోని ప్రపంచ వ్యాపార కేంద్రం ధ్వంసం 2002 నాటి ఇండోనేషియాకు చెందిన చాలి దీవిలో సంభవించిన జంట బాంబుల విస్ఫోటనం అదేవిధంగా బ్రిటన్, ఇరాన్, భారతదేశం, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, ఇండోనేషియా మొదలగు చాలా దేశాలలో వరుస బాంబు ప్రేలుళ్ళు ప్రపంచ స్థాయిలో చాలా కలవర పెట్టిన విషయాలు. ఈ తీవ్రవాదం ధార్మిక ప్రాథమిక ఆలోచనలు వేర్పాటు (ప్రత్యేక)వాదం, వామపక్ష తీవ్ర ఆలోచనలు. ప్రాంతీయవాదం, వర్ణభేదనీతి మొదలగు ఆలోచనాధారలవలన ప్రేరేపించబడినది. ఒకదేశం మరొక దేశంలో తీవ్రవాదానికి ఆర్థిక, ఇంకా ఇతర సహాయపడటం కూడా ఉంది. ఈ ఉగ్రవాదం ఒక దేశ పౌరుల మీద మిలిటరి దళాల మీద అలాగే నిర్దిష్ట భాషలవారు, ధార్మిక, వర్గాలు (జాతీయ) లేదా రంగు (వర్ణం) ఆధారంగా ప్రభావం చూపి చావులు–గాయాలు ఏర్పరుస్తాయి ఉగ్రవాదం భయాన్నిపెంచెడి, ప్రచారం పొందెడి ఉద్దేశంలో జరుగుతుంది. అంతేగాక అత్యధిక మరణాలు–గాయాలు కల్గించడానికి ప్రేలుడు వస్తువులు, విషవాయులవులను ఉపయోగించడానికి దారి కల్పిస్తుంది. అలాంటి ప్రమాదకర కృత్యాలు కావలసిన ముందస్తు ప్రణాలిక ప్రకారం రూపుచెందుతాయి. తీవ్రవాదులు తమదే అయిన గుప్తచరులు మరియు శిక్షణ పొందిన జాలం కల్గియుంటారు వారి సహాయంతో డబ్బుకూడా సేకరిస్తారు. అత్యాధునిక రవాణా, సంపర్కసాధనాలు కూడా ఉపయోగిస్తారు. వారు తమ నిర్దిష్ట గురి మరియు నిర్వహణకు తగిన ప్రచారం పొందుతారు.

బస్టాండ్‌లు, ర్వెల్వే, విమానం ప్రభుత్వ కార్యాలయాలు, కిక్కిరిసిన జనసమూహం, మార్కెట్ ప్రదేశం మొదలగునవి ఈ తీవ్రవాదులు హాని కలిగించే స్థావరాలు. ఈ తీవ్రవాదం ప్రచారం వెనువెంటనే కొనసాగుతుంది. అదొక అసంప్రదాయ యుద్ధం అని చెప్పవచ్చు ఆత్మాహుతి దాడి, విమానాల దొంగతనం, తుపాకీ పేల్చడం, బాంబుదాడి, నిర్దిష్ట లేదా అమాయక ప్రజలను బంధించడం ఇవన్నియు ఉగ్రవాదులు చేసెడి హీనమైన కృత్యాలు.

భారతదేశం ఇలాంటి తీవ్రవాదానికి కావలసినంత బలైపోయిన దేశం. కాశ్మీర్, లడాఖ్, ఈశాన్య భారతదేశ రాష్ట్రలైన నాగాల్యాండ్, మిజోరాం, మణిపూర్, అస్సాం, మేఘాలయ, లాంటి చాలా రాష్ట్రాలలో తీవ్రవాదం తలెత్తుతూనే ఉంది. 1993లో జరిగిన ముంబై దాడి, 2001 డిశంబర్ 13న న్యూఢిల్లీలోని పార్లమెంటు భవనం మీద జరిగిన దాడి, 2008 నవం

NOT TO BE REPUBLISHED @KTBS

బర్ 26న ముంబైలోని తాజ్‌మహల్ హోటల్ మరియు రైల్వే స్టేషన్ల దాడి, న్యూఢిల్లీలోని పార్లమెంటు భవనం మీద అదేవిధంగా హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, బుద్ధగయా మొదలగు చోట్ల ఇలాంటి విధ్వంసకర కృత్యాలు జరిగాయి. నక్సలైట్లు భీకరమైన కార్యాచరణాలు చేస్తుంటారు. మన పొరుగు దేశాలైన పాకిస్తాన్ మరియు చైనా మనలోని ఇలాంటి తీవ్రవాదానికి కుమ్మక్కవడం గురించి చర్చిస్తుంటాయి.

**తీవ్రవాదం యొక్క సవాళ్ళను ఎదుర్కోవడానికి భారతదేశం చాలారకాల చర్యలు (విధానాలు) చేపట్టింది. అవి :** జాతీయ తనిఖా దళాన్ని (NIA) స్థాపించింది. విశేష పరిణతి దళాలను నిర్మాణం చేసింది. కొన్నిసార్లు తీవ్రవాదులకు వ్యతిరేక కార్యాచరణానికి రక్షణా దళాలన ు వినియోగిస్తుంది. తీవ్ర వ్యతిరేకత వ్యక్తపరుస్తోంది. తీవ్రవాదం ఆణచివేతకు రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రవాద ఆణచివేత దళాలను (ATS) నిర్మాణం చేసుకున్నాయి. ఇంటెలిజెన్స్ బ్యూరో (IB), పరిశోధన మరియు విశ్లేషణా కేంద్రం (RAW) మొదలగు ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు (సంస్థల) స్థాపించబడ్డాయి. ఇంటెలిజెన్ ఏజెన్సీని బలపరచబడింది. తీవ్రవాదులకు ఆర్థిక బదిలోని అరికట్టడానికి ఆర్థిక ఇంటెలిజెన్స్ కేంద్రం స్థాపించబడింది. అన్నిరకాల తీవ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ పోరాటానికి భారతదేశం మద్ధతును సూచిస్తున్నది.

మానవజాతి చరిత్రను పరిశీలించినప్పుడు ఒక నిజం గోచరిస్తుంది. హింస, తీక్రవాదం వలన సాధించింది అల్పం మరియు సత్యం, అహింస, ప్రేమ వలన సాధించండి అపారం. మనకు దగ్గరగా తెలిసేదేమనగా మహాత్మా గాంధి, శ్యామ్ ప్రసాద్ ముఖర్జి, ఇందిరాగాంధీని హత్య చేసినప్పటికీ నూతన చరిత్ర ఏమియూ నిర్మాణంకాలేదు. అయితే, బుద్ధుడు, మహావీరుడు, మహాత్మాగాంధీ, డా. అంబేడ్కర్, నెల్సన్ మండేలా, దలైలామా మరియు మదర్‌థెరిసా, లాంటివారినుండి మానవ జాతికి చైతన్యం, క్రొత్త వెలుగు, ప్రశాంతత ప్రాప్తించింది. హింస–ద్వేషాల కంటే శాంతి–ప్రేమలే గొప్పవి.

NOT TO BE REPUBLISHED ©KTRS

### మీకివి తెలిసుండనీ

**విస్తృతరూపం (Abbrevations)**

SALT - The Strategic Arms Limitation Treaty.
NPT - The Nuclear Non-proliferation Treaty.
CTBT - Comprehensive nuclear-test-ban-treaty.
BWC - Biological Weapons convention.
NIA - National Investigation agency.
ATS - Anti-terrorism squad.
RAW - Research and analysis wing.
IB - Intelligence Bureau.

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. భారతదేశ విదేశాంగ విధానపు శిల్పి ________ .
2. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని ________ న ఆచరిస్తాం.
3. భారతదేశం ఒక శాంతిప్రియ దేశమైనందువలన ________ నియంత్రణను ప్రతిపాదిస్తున్నది.

**II. కింది ప్రశ్నలకు గుంపులతో చర్చించి, జవాబులివ్వండి.**

4. విదేశాంగ విధానం అనగానేమి ?
5. భారతదేశ విదేశాంగ విధానపు ప్రాథమిక సూత్రాలు ఏవి?
6. రెండవ ప్రపంచయుద్ధానంతరం ప్రపంచ సవ్వాళు ఏవి?
7. మానవ హక్కుల సంరక్షణదనకొరకు భారతదేశం చేపట్టిన విధానాలు తెల్పండి.
8. శస్త్రాస్త్రాల (ఆయుధాలు) పైపోటి ప్రపంచ నాశనానికి నాంది. ఈ నేపథ్యంలో శస్త్రాస్త్రాల పైపోటీవలన కలిగే పరిణామాలేవి?
9. ఆర్థికంగా వెనుకబడిన దేశాల లక్షణాలేవి? ఈ విధంగా వెనుకబాటు తనానికి కారణాలేవి?
10. ఆర్థిక అసమానతల నిర్మూలన కొరకు భారతదేశం ప్రయత్నాలను తెలపండి.
11. తీవ్రవాదం వలన కలిగే పరిణామాలేవి?
12. తీవ్రవాదా సంవాళ్ళను ఎదుర్కొనుటకు భారతదేశం చేపట్టిన చర్యలేవి?

**III. కార్యాచరణాలు:**

1. మానవ హక్కులను రక్షించడానికి నిర్మాణం చేసిన మానవ హక్కల కమిషన్ గురించి వివరాలు సేకరించండి.
2. కైలాష్ సత్యర్థిగారి జీవిత చరిత్ర గురించి వివరాలు సేకరించండి.

**IV. కార్యాచరణాలు:**

1. మానవ హక్కుల నిరాకరణకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుల జీవిత చరిత్రలు చదవండి.

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 22

# ప్రపంచ సంస్థలు

F9A7M1

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- విశ్వసంస్థ స్థాపన
- విశ్వసంస్థ ఉద్దేశాలు
- విశ్వసంస్థ అనుబంధ సంస్థలు
- విశ్వసంస్థ సాధనలు
- విశ్వసంస్థ ఆశ్రయంలోగల వివిధ సంఘ సంస్థలు
- ప్రాంతీయ సహకారం

## ప్రపంచ సంస్థ (యు.ఎన్.ఓ):



20వ శతాబ్దం రెండు ప్రపంచ యుద్ధాలను చూసింది. మొదటి ప్రపంచయుద్ధం తరువాత ప్రపంచశాంతి కొరకు 'లీగ్ ఆఫ్ నేషన్' (దేశాల సంఘం) అను సంస్థ ప్రారంభమయింది. అయితే 1939 లో రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమయ్యే నాటికి ఈ సంస్థ పతనమయింది. ఈ రెండవ ప్రపంచ యుద్ధం భీకరంగా జరుగుతుండగానే, ప్రపంచవ్యాప్తంగా శాశ్వత శాంతి స్థాపన ప్రయత్నం కూడా ప్రారంభమైంది. ప్రపంచ స్థాయిలో ఇంగ్లాండుకు చెందిన విన్‌స్టన్ చర్చిల్, రష్యాకు చెందిన జోసెఫ్ స్టాలిన్, అమెరికాకు చెందిన ఫ్రాంక్లిన్ డి రూస్ వెల్ట్ ప్రపంచ స్థాయి సంస్థ స్థాపనకు ముందుకొచ్చారు. 'ప్రపంచ సంస్థ' (యునైటెడ్ నేషన్స్) అను శబ్దాన్ని అమెరికా యొక్క అప్పటి అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ డి రూస్ వెల్ట్ అమల్లోకి తెచ్చారు.

1942 జనవరి 1న ప్రపంచ సంస్థ స్థాపన కొరకు జరిగిన సమ్మేలనంలో 26 దేశాలు పాల్గొని, ప్రకటనలో ప్రపంచ (విశ్వ)సంస్థ అను పదాన్ని మొదటి సారి ఉపయోగించబడింది. తరువాత 1945 అక్టోబర్ 24న ప్రపంచసంస్థ అవతరించింది. అది ఇప్పుడు సుమారుగా 193 దేశాలు ఈ ప్రపంచ సంస్థలో సభ్యత్వం పొందాయి. దాని ప్రధాన కార్యాలయం అమెరికాలోని న్యూయార్క్ న గరంలో ఉంది శాంతియుత దేశాలన్నింటికి వాటి సభ్యత్వం పొందడానికి స్వతంత్ర అవకాశం ఉంది. భారతదేశం ప్రపంచ సంస్థయొక్క వ్యవస్థాపక సభ్యత్వ దేశం అయింది.

© KTBS NOT TO BE REPUBLISHED

**ప్రపంచ సంస్థ ఉద్దేశాలు:** విశ్వ సంస్థ చిన్నది. ఈ ప్రపంచ సంస్థ ప్రధాన నమోదు అనిపించుకొంది. దీనిలో 19 అధ్యాయాలుండి, 111 విధులను కల్గియుంది. "విశ్వసంస్థ ప్రజాసముదాయం అనిపించుకొన్న మనం .........." అను వాక్యంతో విశ్వ సంస్థ యొక్క చార్టర్ ప్రారంభమవుతుంది.

**విశ్వ సంస్థ ధ్యేయోద్దేశ్యాలు కింది విధంగా ఉన్నాయి:**

1. అంతర్జాతీయ శాంతి, భద్రతను కాపాడటం.
2. దేశాల మధ్య పరస్పరం మైత్రిని పెంచడం.
3. మానవుల ప్రాథమిక హక్కుల గురించి నమ్మకాలు పెంచడం.
4. అంతర్జాతీయ స్థాయి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక లేదా మానవీయ దృక్పద సమస్యలకు అంతర్జాతీయ సహకారంతో పరిష్కారం కనుగొనడం.
5. అంతర్జాతీయ స్థాయి న్యాయ, ఒడంబడికల షరతులకు సహకారం ఒదిగించడం.
6. దేశాల మధ్య పరస్పర సౌహార్థతల కేంద్రంగా కార్యం నిర్వహించడం.

NOT TO BE REPUBLISHED
@KTBS

**విశ్వసంస్థ అనుబంధ (అంగ) సంస్థలు :**

విశ్వసంస్థ స్థాపన ప్రకారం మొత్తం ఆరు ప్రధాన అనుబంధ సంస్థలకు అవకాశం కల్పించ బడినవి. అవి –



**ప్రపంచ సంస్థ యొక్క అనుబంధ సంస్థలు**

**1. సాధారణ సభ:** సభ్యత్వ దేశాలన్నింటి ప్రతినిధులతో కూడిన అనుబంధ, ప్రతి సభ్యత్వ దేశం 5 మంది సభ్యులను దీనికి పంపుతుంది. అయితే ప్రతి సభ్యత్వ దేశానికి ఒక ఓటుహక్కు మాత్రమే ఉంటుంది. ఈ సాధారణ సభ తన మొదటి సమావేశంలోనే ఒక సంవత్సరం అవధికి ఒక అధక్షుణ్ణి ఎన్నుకొంటుంది. అదేవిధంగా 17 మంది ఉపాధక్షులను, 7 స్థాయి సమితులకు, ఏడుమంది అధ్యక్షులను ఇక్కడ

> **మీకిది తెలిసుండనీ:**
> విశ్వసంస్థలో చైనీస్, ఇంగ్లీష్, ఫ్రెంచ్, రష్యన్, స్పానిష్, అరబిక్ భాషలు పరినాలనా భాషలుగా గుర్తించబడ్డాయి.

ఎన్నుకోబడుతుంది. ఈ సాధారణ సభ యొక్క సమావేశం సాధారణంగా సెప్టెంబర్ నెలలో ప్రారంభమై డిశంబర్ మధ్య భాగం వరకు జరుగుతుంది. అన్ని ఎక్కువ ముఖ్య నిర్ణయాలకు మూడింట రెండు భాగాల సభ్యులు సభలో సమ్మతి పొందాల్సి ఉంటుంది. ఏవైనా అత్యవసర విషయాలు చర్చ జరగాలంటే విశేష సమావేశం పిలవాలి. ప్రపంచ పార్లమెంటు విధానంలో ప్రపంచంలోని అన్ని ముఖ్య విషయాల చర్చలో ఇది ప్రధాన పాత్ర వహిస్తుంది.

**2. భద్రతా సమితి:** ఇది విశ్వసంస్థ యొక్క మంత్రి మండలి మాదరిలో ఉండి, అత్యంత ప్రభావిత అనుబంధ సంస్థ. దీనిలో 15 మంది సభ్యులుంటారు. వారిలో అమెరికా సంయుక్త రాష్ట్రాలు, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్ మరియు చైనా శాశ్వత సభ్యత్వం పొందిన దేశాలు మిగిలిన 10 మంది తాత్కాలిక సభ్యులను 2 సంవత్సరాల కాలానికి సాధారణ సభ ఎన్నుకొంటుంది. వీరు ప్రపంచంలోని వివిధ భౌగోలిక ప్రదేశాలను ప్రతినిధిస్తారు. ప్రతి సభ్యునికీ ఒక ఓటు వేయు హక్కు ఉంటుంది. అయితే శాశ్వత సభ్యులందరి సమ్మతి ప్రతి ముఖ్య నిర్ణయానికి అవసరం ఉంది. బారతదేశం కూడా దీని శాశ్వత ప్రాతినిధ్యానికి ప్రయత్నిస్తోంది.

ప్రపంచ సమస్యలకు శాంతియుత పరిష్కారం కొరకు భద్రతా మండళి ప్రయత్నిస్తోంది. అవసరమైతే విశ్వసంస్థ యొక్క శాంతిపాలనా దళాన్ని (IPKF - International Peace Keeping Force) అంతర్జాతీయ శాంతి మరియు సువ్యవస్థ లకు నియోజిస్తుంది. అంతర్జాతీయ న్యాయాలయ న్యాయాధీశులను ఇది నియమిస్తుంది. విశ్వ సంస్థ యొక్క ప్రధాన కార్యదర్శి అభ్యర్థిత్వానికి పేరు సూచిస్తుంది.

@KTBS NOT TO BE REPUBLISHED

**3. ఆర్థిక, సామాజిక సమితి:** ఈ సమితిలో 54 మంది సభ్యులుంటారు. వీరిలో 18 మంది 3 సంవత్సరాలకొకసారి ఎన్నుకోబడుతారు. తమ సభ్యులలో ఒకరిని అధ్యక్షుడిగా ఎన్నుకొంటారు.

**ఈ సమితి ముఖ్య కార్యాలు:**

(i) అంతర్జాతీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, విద్యా, ఆరోగ్య మరియు ఇంకా ఇతర సంబంధించిన విషయాల అధ్యయన నివేధిక సమర్పించడం.

(ii) నిరాశ్రితుల గురించి, మహిళల హోదా, వసతిసమస్యలు మొదలగు చాలా విషయాలు ఈ సమతి కార్యవ్యాప్తిలోనికి వస్తాయి.

(iii) మానవ హక్కులు, ప్రాథమిక స్వాతంత్ర్యాల గురిమచి ఈ సమితి శిఫారస్సు చేస్తుంది.

(iv) మానవ వనరులు, సంస్కృతి, విద్య మొదలగు విషయాల గురించి అంతర్జాతీయ సమ్మేళనాలను నిర్వహిస్తుంది.

(v) విశేష ప్రావీణ్యంగల అనుబంధ సంస్థలైన అంతర్జాతీయ కార్మిక సంఘం (ఐ.ఎల్.ఓ) ఆహారం మరియు వ్యవసాయ సంస్థ (ఎఫ్.ఎ.ఓ) ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ. హెచ్. ఓ) మొదలగువాటి కార్యాలను సమన్వయం చేయడం. ఇవన్నియు ఆర్థిక, సామాజిక సమితి యొక్క ముఖ్యసంస్థలు.

**4. ధర్మ కర్తృత్వ మండళి (ట్రస్టీషిప్ కౌన్సిల్) :** వలస వాదానికి లోనైన ప్రదేశాలు సార్వభౌమ దేశాలుగా అవతరిస్తున్న పరివర్తనా సమయంలో (కాలంలో) ఆ ప్రదేశాల పర్యవేక్షణ చేయడానికి స్థాపించిన సమితీ ధర్మకర్తృత్వ మండళి. (ధర్మ కర్తృత్వ సమితిని ప్రపంచ సంస్థ మండళి మరియు టిస్ట్రీషిప్ కౌన్సిల్ అని పిలిచే వాడుక ఉంది).

మొత్తం 11 ప్రదేశాలు ధర్మ కర్తృత్వ సమితి పాలనకు లోనయ్యాయి. ఈ ప్రదేశాలన్నీ స్వాతంత్ర్యం పొంది స్వయం పరిపాలన పొందాయి. ఈ మండళి పాలనకు లోబడి స్వాతంత్ర్యం పొందిన చివరి ప్రదేశమే పలావు గణతంత్ర రాజ్యం (1994). ఉదాహరణకు పలావు (ద్వీప సమూహం) భూప్రదేశం సార్వభౌమ గణతంత్ర రాజ్యంగా అవతరించడంతోపాటు ధర్మకర్తృత్వ మండళి తన ఔచిత్యాన్ని పోగొట్టుకుంది. ప్రస్తుతం ఏ భూ ప్రదేశం కూడా మండళి పాలనకు లోబడిలేదు.

**5. అంతర్జాతీయ న్యాయాలయం:** ఇది విశ్వసంస్థ యొక్క ఒక ప్రధాన అనుబంధ సంస్థ. సభ్యత్వ దేశాలన్నీ ఈ న్యాయాలయ పరిధిలో తమ మద్ధతునివ్వడానికి బద్ధులైవుంటారు. ఈ న్యాయాలయంలో 15 మంది న్యాయమూర్తులుంటారు. వీరి అధికారావధి తొమ్మిది సంవత్సరాలు. వీరు పునర్నియామకానికి అర్హులై ఉంటారు. నెదర్లాండ్‌లోని హేగ్ అనుచోట ఈ న్యాయాలయం స్థాపించబడింది. మూడు సంవత్సరాల అవధికి ఒక అధ్యక్షుడు, ఉపాధ్యాక్షున్ని ఈ న్యాయాలయపు న్యాయమూర్తులే ఎన్నుకొంటారు. మెజారిటీ (బహుమత) ఆదారంగా దీని నిర్ణయాలు చేపట్టబడుతాయి న్యాయ తీర్పులతోబాటు చట్ట విషయాలలో ఇది యోగ్యమైన సలహాలిస్తుంది.

నైతిక మరియు వైచారిక ఫోర్ట్‌పోలియో మీద ఈ న్యాయాలయ నిర్ణయాలు ప్రాముఖ్యత పొందాయి. అయితే ఈ న్యాయాలయ తీర్పు ఖచ్చితంగా ఏ దేశానికి అన్వయించరాదు. పరిమితులన్నింటి మధ్య అంతర్జాతీయ శాంతి, సుభద్రతకు అంతర్జాతీయ న్యాయాలయం తనదే అయిన సేవలు చేసింది.

NOT TO BE REPUBLISHED ©KTBS

**మీకిది తెలిసుండనీ:**

బెనగల్ నరసింగరావ్ అంతర్జాతీయ న్యాయాలను ప్రధానన్యాయ మూర్తి అయిన మొదటి భారతీయుడు. వీరు కర్నాటకలోని మంగళూరుకు చెందినవారు. నాగేంద్ర సింగ్, రఘునందన్ స్వరూప్ పాఠక్ మరియు దల్వీర్ బండారిలు అంతర్జాతీయ న్యాయాలయపు న్యాయ మూర్తులుగా పనిచేసిన భారతీయులు ప్రస్తుతం దల్వీర్ బండారి రెండవ అవధికి ఈ న్యాయాలపు న్యాయమూర్తిగా పని చేస్తున్నారు.

**6. సచివాలయం (సెక్రెటేరియట్) :** ప్రధాన కార్యదర్శి మరియు విశ్వసంస్థ సిబ్బంది వర్గం: ఈ అనుబంధ సంస్థకు చెందినవారు. ప్రధాన కార్యదర్శి ఈ కార్యాంగ ముఖ్యస్తులు. వీరిని భద్రతా మండలి శిఫారస్సు మేరకు సాధారణ సభ 5 సంవత్సరాల కాలానికి ఎన్నుకొంటుంది. దీని ప్రధాన కార్యాలయం న్యూయార్క్‌లో ఉంది. జెనీవా, వియన్నా, నైరోబిలలో దీని శాఖలున్నాయి. దినసిత్య పరిపాలనాత్మక కార్యయోజనం, సంస్థ కార్యాలు ఈ సచివాలయ వ్యాప్తిలో ఉన్నాయి.

**మీకిని తెలిసుండనీ**

**విశ్వసంస్థ ప్రధాన కార్యదర్శులు:**

| | | | |
|---|---|---|---|
| 1 | ట్రిగ్వెలీ | (1946–1952) | నార్వే |
| 2. | ధాగ్ హ్యామర్ శీల్డ్ | (1953–1961) | స్వీడన్ |
| 3. | యు. థాంట్ | (1961–1971) | బర్మా |
| 4. | కర్ట్ వాల్డ్ హీమ్ | (1972–1981) | ఆస్ట్రేలియా |
| 5. | జేవియర్ పేరుజ్ డే కుయెల్లార్ | (1982–1991) | పెరు |
| 6. | భౌత్రోస్ ఘాలి | (1992–1996) | ఈజిప్ట్ |
| 7. | కోఫి ఎ. అన్నన్ | (1997–2006) | ఘనా |
| 8. | బాన్ – కి – మూన్ | (2007–2016) | దక్షిణ కొరియా |
| 9. | ఆంటోనియో గుటెరస్ | (2017–నుండి) | పోర్చుగల్ |

**విశ్వసంస్థే మరియు నోబెల్ శాంతి బహుమతి.**

1961లో అప్పటి విశ్వసంస్థ సెక్రటరి జనరల్ డ్యాగ్ హ్యామర్ షీల్డ్, 1988లో విశ్వసంస్థ శాంతి పరిరక్షక దళానికి, 2001లో విశ్వసంస్థ సెక్రటరీ జనరల్‌గా ఉన్న కోఫీ అన్నన్ మరియు విశ్వసంస్థ సంయుక్తంగా అందుకున్నాయి నోబెల్ శాంతి బహుమతి.

NOT TO BE REPUBLISHED @KTBS

## విశ్వసంస్థ సాధనలు

విశ్వసంస్థ ప్రపంచ శాంతి స్థాపనకొరకు, ఆర్థిక సంక్షోభాన్ని నివారించడానికి సామాజిక మరియు విద్యారంగాలలోని సమస్యల నివారణ కొరకు తనదైన రీతిలో శ్రమిస్తున్నది. విశ్వ సంస్థ యొక్క ప్రముఖ సాధనాలను ఈ కింది విధంగా పట్టీ చేయవచ్చు.

1. కొరియా వివాదం, సూయెజ్ కాలువ సంక్షోభం, వియాట్నం, సమస్యలను పరిష్కరించింది.
2. కాశ్మీర సమస్య మరియు ప్యాలిస్తేన్–ఇస్రేల్ వివాదపు పరిహారం కోసం నిరంతరంగా శ్రమిస్తున్నది.

3. నిశ్శస్త్రీకరణ సాధన దిశలో ప్రయత్నాన్ని కొనసాగించింది.

4. విశ్వబ్యాంక్, అంతర్జాతీయ ఆర్థిక నిధి మరియు విశ్వ వ్యాపార సంస్థల ద్వారా ఆర్థిక మరియు అంతర్జాతీయ వ్యాపార క్షేత్రాలలోగల సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తున్నది.

5. విశ్వ ఆరోగ్య సంస్థ ద్వారా సాంక్రమిక మరియు సాంకమికం కాని రోగాల నిర్మూలనకు ప్రయత్నిస్తున్నది.

6. మానవుని హక్కుల సార్వత్రిక ప్రకటన ద్వారా ప్రపంచమంతటా మానవ హక్కుల అమలుకు ప్రయత్నిస్తున్నది.

7. వర్ణ బేధనీతి, సామ్రాజ్య వాదం, వలసంవాదాలను అంత్యం చేయడానికి ప్రయత్నిస్తున్నది.

8. ప్రపంచ ఉష్ణోగ్రత పెరుదలవలన కలుతున్న దుష్పరిణామాలను అరికట్టడానికి శ్రమిస్తున్నది.

**విశ్వ సంస్థ ఆశ్రయంలోని వివిధ సంఘ సంస్థలు:**

(ఎ) **ఆహారం మరియు వ్యవసాయ సంస్థ (FAO - Food and Agricultural Organisation):** ప్రపంచమంతటా పేదరికం ఆకలి, పౌష్టికలోపాలకు వ్యతిరేకంగా పోరాడటానికి ఆహారం, వ్యవసాయ సంస్థ 1945లో అవతరించింది. దీని లోపలి ప్రధాన 3 భాగాలనగా (i) సమ్మేళనం, (ii) సమితి, (iii) ప్రధాన నిర్దేశకులు ఈ సంస్థ ప్రముఖ ఉద్దేశాలేవనగా: ఎ) వ్యవసాయ రంగం అభివృద్ధి (బి) పౌష్టికాహారం ఒదిగించడం; (సి) ప్రపంచ ప్రజాసముదాయాన్ని ఆకలినుండి విముక్తిచేయడం, (డి) గ్రామీణ ప్రదేశాల ప్రజల జీవన స్థాయి సంస్కరణ ఈ సంస్థ ప్రధాన కార్యాలయం రోమ్‌లో ఉంది.

(బి) **విశ్వ ఆరోగ్య సంస్థ (WHO - World Health Organisation):** ప్రపంచం లోని మానవుల ఆరోగ్యం. బాగుచేయడానికి 1948 లో ప్రపంచ ఆరోగ్య సంస్థ. స్థాపించబడింది. ఈ సంస్థ కలరా, ప్లేగ్, మలేరియా, పోలియో మొదలగు రోగాలను సంపూర్ణంగా నిర్మూలించడానికి ప్రయత్నిస్తున్నది. పోలియో రోగాన్ని సమగ్రంగా వివరించడంలో ఈ సంస్థ విజయం సాధించింది, జనాభాపెరుగుదల, పర్యావరణ సంరక్షణ, ఆకలి, పౌష్టికాహారలోపం మొదలగు విషయాలు, ఈ సంస్థ కార్యసూచికలో ఉన్నాయి. ఈ రంగాలన్నింటిలో విశ్వ ఆరోగ్య సంస్థ సేవ ఉద్దేశించబడింది. దీని ప్రధాన కార్యాలయం స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఉంది.

NOT TO BE REPUBLISHED ©KTBS

(సి) యునెస్కో (**UNESCO - United Nations Educational Scientific and Cultural Organisation):**

> **మీరే చేయండి:**
> కర్నాటకలో యునెస్కో వారు గుర్తించిన చారిత్రాత్మక స్మారకాలను పట్టీ చేయండి.

ఇది 1945లో స్థాపించబడింది. దీని ప్రధాన కేంద్రం ప్యారిస్‌లో ఉంది. ఇది ప్రపంచమంతటా విజ్ఞానం, విద్య, సంస్కృతి మొదలగు వాటిని ప్రోత్సహించడానికి ఉద్దేశించిన ప్రావీణ్యతా సంస్థ, సాంకేతిక విద్య, మాధ్యమ తంత్రాలు నిర్మాణాత్మక చింతన, సాంస్కృతిక విషయాలు, పరిసరాల విజ్ఞానం గురించి ఇది కార్యోన్ముఖం అవు తుంది. ప్రపంచమంతటా విద్య, జ్ఞాన ప్రసార దృష్టిలో ఇది ప్రభుత్వాలకు, ప్రభుత్వేతర స్వయం సేవా సంస్థలకు సహాయం చేస్తుంది.

డి) యునిసెఫ్ (**UNICEF - United Nations international childrens Emergency Fund):** ఈ సంస్థ రెండవ ప్రపంచ యుద్ధం తరువాత పిల్లల సంక్షేమం కొరకు 1946లో స్థాపించబడింది. తరువాత 1957లో ఇదొక శాశ్వత సరస్థ అయింది. ఈ సంస్థలో 30 మంది సభ్యులుంటారు. మహిళలు, పిల్లల అభివృద్ధికి పూరకమైన పరిసరాలను ఒరిగించడమే ఈ సంస్థమూల ఉద్దేశం. ఈ ఉద్దేశం పూరించడానికి అవసరమైన దేశాలన్నింటికి ఇది సహాయపడుతుంది. 1965లో యునిసెఫ్ శాంతినోబెల్ బహుమానం పొందింది. శుభాకాంక్షల పత్రాల ద్వారా ఈ సంస్థ సంపాదించు డబ్బును పిల్లల యోగ క్షేమాలకు వినియోగిస్తుంది. ఈవిధంగా ఈ సంస్థ మానవీయ దృష్టికోనం పొందిన సంస్థ అయింది.

ఇ) ఐ.యం.ఎఫ్ (**IMF - International Monetary Fund):** 1945లో ప్రారంభమైన ఈ అంతర్జాతీయ ఆర్థిక సంస్థ 1947 తరువాత పూర్తి ప్రమాణంలో కార్యం ప్రారంభించింది. దీని ప్రధాన కార్యాలయం అమెరికాలోని వాషింగ్‌టన్‌లో ఉంది. ఇది అంతర్జాతీయ స్థాయి ఆర్థిక సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తున్నది. విశ్వ వాణిజ్య వ్యవహార పెరుగుదలకు, ఆర్థిక స్థిరత్వం, ఉత్తమ విదేశీ జమల సమతూలనాన్ని కాపాడుకోవడానికి ఇది సహకరిస్తుంది. దీనిలో పరపాలనా మండళి, కార్య నిర్వహణ నిర్దేశనా మండళి, పరిపాలనా నిర్దేశకులు కార్యం నిర్వహిస్తారు. దీని కార్యం నిర్వహణా నాణ్యతా స్థాయి, పారదర్శకత కావలసిన గుర్తింపు పొందింది. వినిపి బ్యాంకులకు ఇదొకేంద్ర బ్యాంకుగా పిలువబడింది. ఆర్థికంగా కొనసాగిన, నెత్తు వ సంబంధాలు పెంచడంలో ఇది పూరక పాత్ర వహిస్తున్నది.

© KTBS NOT TO BE REPUBLISHED

ఎఫ్) ఐ.బి.ఆర్.డి **(IBRD - International Bank of reconstruction and Development) :** ప్రపంచ బ్యాంకు అని పిలువబడుతున్న ఈ సంస్థ 1947 లో ప్రారంభమైంది. దీని ప్రధాన కార్యాలయం వాషింగ్టన్‌లో ఉంది. రెండవ ప్రపంచయుద్ధం తరువాత ఆర్థిక పునశ్చేతనకు ఈ బ్యాంకు స్థాపించబడింది. వ్యవసాయం, పరిశ్రమలు, రవాణా, సందర్భం అభివృద్ధికి అవసరమైన సభ్యదేశాలన్నింటికి ఈ బ్యాంకు పెద్ద మొత్తంలో అప్పు ఇస్తున్నది. ఇది వ్యాపారం, విదేశీ వినిమయం జమల సమతూలనానికి సహాయం చేస్తుంది. ఈ బ్యాంకు అభివృద్ధి చెందుతున్న దేశాలన్నీ ఆర్థికాభివృద్ధికి చాలా ఎక్కువ సహాయం చేస్తుంది. దీనిలో పరిపాలనా మండలి, కార్యక్రమ మండళి, అధ్యక్షుడు కార్యం నిర్వహిస్తారు. దీని ఆధీనంలో రెండు అనుబంధ సంస్థలు ఉన్నాయి. అవి ఏవనగా (ఎ) అంతర్జాతీయ అభివృద్ధి కూటమి మరియు (బి) అంతర్జాతీయ ఆర్థిక సంస్థ.

జి) అంతర్జాతీయ కార్మిక సంఘం **(ILO - International Labour Organisation) :** ఈ సంస్థ పేరులో సూచించినట్లుగా ఇది కార్మికుల సంక్షేమం కొరకు ప్రారంభమైన సంస్థ. దీని ప్రధాన కార్యాలయం స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఉంది. ప్రతి సభ్యత్వ దేశం ఇద్దరు ప్రతినిధులను ఈ సంస్థకు పంపుతుంది. అందులో ఒకరు కార్మిక ప్రతినిధి, మరొకరు పరిపాలన జరుపు ప్రతి నిధి. కార్మిక వర్గపు సామాజిక, భద్రత, ఆరోగ్యం, సంరక్షణ, ఉత్తమ జీవనస్థాయి మొదలగు విషయాలు ఈ సంస్థ కార్యవ్యాప్తికి చెందుతాయి. మహిళా కార్మికుల ప్రసూతి సౌకర్యం, కనిష్ట వేతనం అమలు, వసతి నిర్మాణం మొదలగు విషయాలు ఈ సంస్థ పరిధిలోపల ఉంటాయి. ఈ సంస్థ నిర్ణయాలు కేవలం సలహాల రూపంలో ఉన్ననూ, సభ్యత్వ దేశాలు వాటికి ప్రాముఖ్యత నిస్తాయి. దీని సామాన్య సమ్మేళనం కార్మిక వర్గపు ప్రపంచ పార్లమెంట్‌లాగనే ఉండి. వారి హితాసక్తులను రక్షించడానికి ప్రయత్నిస్తున్నది.

హెచ్) విశ్వ సంస్థయొక్క వ్యాపార మరియు వాణిజ్య అభివృద్ధి మండళి **(UNCTAD - United Nations Conference on Trade and Development) :** ఈ సంస్థ ప్రధానంగా ప్రపంచ స్థాయి వ్యాపారం, వాణిజ్య విషయాల అభివృద్ధికి ప్రయత్నిస్తున్నది. అంతర్జాతీయ వ్యాపారాభివృద్ధికి కావలసిన సాంకేతిక సహకారం ఈ సంస్థ కల్పిస్తుంది. ప్రపంచ స్థాయిలో ఏదైనా చెడు ధోరణాత్మక ఇబ్బందులను ఇది నివారించి, తద్వారా అంతర్జాతీయ వ్యాపారం, వాణిజ్యం అభివృద్ధికి ఇది సహకరిస్తుంది. ఈ విధంగా విశ్వకుటుంబంలో ఆర్థికాభివృద్ధికి పూరకంగా పనిచేస్తుంది.

©KTBS NOT TO BE REPUBLISHED

ఐ) **పంచ వ్యాపార సంస్థ (WTO - World Trade Organisation) :** రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అంతర్జాతీయ వ్యాపారానికి అడ్డంకులను నివారించడానికి 1948, జనవరి 1న "సుంకములు మరియు వ్యాపారం మీద 'సామాన్య ఒప్పందం' (GATT- General Agreement on Tariffs and Trade) ఆమోదం సూచించాయి. 1995 జనవరిన విశ్వ వ్యాపార సంఘం అమలోకి వచ్చింది. అంతర్జాతీయ స్థాయి వాణిజ్యం, వ్యాపార తొడకుల నివారణకు ఇది ప్రయత్నిస్తున్నది. ఇది ప్రపంచ బ్యాంకుతో అంతర్జాతీయ వాణిజ్య వ్యవహారాల ధోరణులు రూపించడంలో సహాయపడుతుంది. స్వతంత్ర వాణిజ్య ధోరణులు రూపించడంలో సహాయపడుతుంది, స్వతంత్ర వాణిజ్య ధోరణులలో ప్రవర్ధమానం వైపుకు సాగే దేశాలు కొన్ని సమస్యలు అనుభవించాల్సి ఉంటుంది. ఇది ఐ.బి.ఆర్.డి సంస్థలతో తృతీయ ఆర్థిక ఆధారస్తం భంగా పిలువబడింది.

**ప్రాంతీయ (ప్రాదేశిక) సహకారం :** విస్తారమైన ప్రపంచంలో చాలా ప్రాదేశిక సంస్థలు ఉండటం. మన గమనించాల్సి ఉంది. ఇవి సభ్యత్వదేశాల పరస్పర సహకారం, జ్ఞానాన్ని బలపరుస్తాయి. ఇలాంటి ప్రాదేశిక సంస్థలలో కిందిని ముఖ్యమైనవి.

©KTBS NOT TO BE REPUBLISHED

1) **కామన్వెల్త్ దేశ సంఘం (Common Wealth of Nations) :** దీనిని గతంలో బ్రిటిష్ కామన్ వెల్త్ ఆఫ్ నేషన్స్ అని పిలిచేవారు ఆ తరువాత బ్రిటిష్ అను శబ్దాన్ని తీసేశారు. ఈ సంస్థ 1926 లో స్థాపించబడింది. తరువాత భారతదేశం కూడా కలిసి స్వాతంత్ర్యం పొందిన చాలా దేశాలు దీని సభ్యత్వం స్వ ఇచ్ఛతో పొందాయి. దీనికి సాంకేతికంగా బ్రిటన్ రాజు పెద్దరికం ఉంది. ప్రస్తుత ఈ కామన్వెల్త్ సంస్థలో 54 సభ్యత్వ దేశాలున్నాయి. దీని ప్రధాన కార్యాలయం బ్రిటన్‌కు చెందిన లండన్‌లో ఉంది. దీని కార్యకలాపాలలో సభ్యత్వదేశాల ప్రధా నమంత్రులు, ఆర్థిక మంత్రులు మరియు విదేశాంగ మంత్రులు పాల్గొంటారు. ప్రజా తంత్రాలను ఎత్తి చూపడం, స్వాతంత్ర్య సంరక్షణ, పేదరిక నిర్మూలన, విశ్వశాంతిని నెలకొల్పడం, క్రీడలు, విజ్ఞానం, కళల అభివృద్ధికి, వాటి గురించిన సంబంధాలవృద్ధి మొదలగు ఈ సంస్థ బలపరుస్తుంది.

2) **సార్క్ – దక్షిణాసియా ప్రాదేశిక సహకార సంఘం (SAARC - South Asian Association of Regional Co-peration) :** ఈ సంస్థ 1985లో స్థాపించబడింది ఇప్పుడిది భారతదేశం, బాంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, పాకిస్తాన్, మాల్దీవులు, భూటాన్, ఆఫ్ఘనిస్తాన్ – ఈ 8 దేశాలు సార్క్ సభ్యత్వం పొందాయి ఆర్థిక సంబంధాల అభివృద్ధి, సామాజిక ప్రగతి, సాంస్కృతిక పెరుగుదలను పరస్పర సహకారంతో సాధించడం సంస్థ మూల ఉద్దేశం, ఈ లక్ష్య సాధనకొరకు చాలా సాంకేతిక సమితులు, కార్యాచరణ దళాలు, స్థాయి సమితులు నిర్మాణమయ్యాయి. అయితే సభ్యత్వదేశాల

పరస్పర అపనమ్మకాలు, వివాదాలు ఈ సంస్థ ప్రగతికి అడ్డంకి అయ్యాయి. నిర్ణయాలన్ని సభ్యత్వదేశాల వ్యతిరేక రహితంగా ఉండాలి. అను సూత్రం కూడా ఈ సంస్థ ప్రగతికి ఒక అడ్డంకిగా పరిణమించింది. తమ తమలో గల వివాదాలే ఈ సభ్యత్వదేశాల మధ్య కావలసినన్ని ఉన్నాయి. అయిననూ వరుస సమావేశాలు పరస్పర శాంతియుత పరిష్కారానికి అవకాశం కల్పిస్తున్నాయి. విజ్ఞానం, సాంకేతికత వ్యవసాయం మొదలగు విషయాల గురించి సభ్యత్వ దేశాల ప్రతినిధుల కార్ఖానాలు, తర్ఫీదు కార్యాగారాలు జంటగా జరుగుతున్నాయి. సార్క్ కార్యాచరణాలలో భారతదేశం క్రియాశీల పాత్ర వహిస్తున్నది. దాని ప్రధాన కార్యాలయం నేపాల్‌లోని కాఠ్మండులో ఉంది.

3) **యూరోపియన్ యూనియన్ (EU - European Union) :** ఈ సంస్థ 27 యూరప్ సభ్యత్వ దేశాలతో కూడిన సంస్థ. మ్యాస్ట్రిచ్ అనుచోట యూరోపియన్ యూనియన్ ఒప్పందానికనుగుణంగా 1992లో ఇది స్థాపించబడింది, దీని సభ్యత్వ దేశాల మధ్య సమాన ఏక మార్కెట్, ఒకే చలామణి కరెన్సి, సమాన వ్యవసాయం మరియు వ్యాపార ధోరణులు మొదలగువాటికి అవకాశం కల్పిస్తున్నది. దీనిలోని ముఖ్య అనుబంధ సంస్థలేనగా (1) మండళి (2) కమిషన్ (ఆయోగం) (3) యూరప్ పార్లమెంటు, (4) యూరప్ న్యాయాలయం. ఈ యూరోపియన్ యూనియన్ ఒక సంయుక్త రాజ్యాన్ని పోలి ఉంటుంది. దీని ప్రతిపాదకులు చెప్పినట్లుగా ఈ సంస్థ శాంతి, ప్రజాతంత్రాల కొరకు పనిచేస్తుంది. ఈ యూరోపియన్ యూనియన్ వెనుకటి యూరోపియన్ ఎకనామిక్ కమ్యూనిటీ (ఇ.ఇ.సి) వారసత్వ సంస్థ. దీని సభ్యత్వ దేశాలు స్వయం ఇచ్ఛతో తన సార్వ భౌమాధికారం గమనించ దగ్గ అంశాలు ఈ సంస్థకిచ్చారు.

4) **ఆసియన్ ఆగ్నేయ ఆసియా దేశాల కూటమి (ASEAN - Association of Southeast Asian Nations) :** ఈ సంస్థ 1967లో అవతరించింది. దీని స్థాపక సభ్యత్వ దేశాలు సింగపూర్, మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పైన్, థాయ్ ల్యాండ్. ప్రస్తుతం దీనిలో 10 దేశాలు సభ్యత్వం కల్గియున్నాయి. దీని ముఖ్య ఉద్దేశాలేవనగా ఈ ప్రదేశపు ఆర్థికాభివృద్ధికి, సామాజిక పెరుగుదలకు ప్రయత్నం, సాంస్కృతిక ప్రగతి సాధించడం. మరియు ఆర్థిక, సాంస్కృతిక, సాంకేతిక, వెజ్ఞానిక, పరిపాలనాత్మక మొదలగు రంగాలలో వర స్పర సహాయం భాగస్వామ్యం పొందుకోవడం.

ఇది ఒక మిలిటరి కూటమి కాదు. భారతదేశం ఈ సంస్థ గురించి ఉదారనీతి కల్గిననూ, దాని సభ్యత్వం కాదు. దీనిలో ప్రపంచంలోని మొత్తం జనాభాలో 9 శాతం మంది ఉన్నారు.

©KTBS NOT TO BE REPUBLISHED

5) ది ఆరనైజేషన్ ఆఫ్ ఆఫ్రికన్ యూనిటి **(OAU - Organisation of African Unity) :** ఈ ఆఫ్రికన్ కూటమి సంస్థ 1963లో స్థాపించబడింది. స్వాతంత్ర్యం పొందిన ఆఫ్రికన్ దేశాలు తమతమలో చాలా ప్రాంతీయ సంస్థలను నిర్మించుకున్నాయి. తరువాత అవన్నియు ఒకటిగా ఆర్గనైజేషన్ ఆఫ్ ఆఫ్రికన్ యూనిటి అనుకొత్త సంస్థను స్థాపించుకొన్నాయి. అన్ని స్వతంత్ర దేశాల స్వయం నిర్ధార హక్కులను ఈ సంస్థ ప్రతిపాదిస్తున్నది. ఇది స్వాతంత్ర్యం, సమానత్వం, న్యాయం, ఐకమత్యాన్ని ఆఫ్రికన్ దేశాలలో నెలకొల్పడానికి శ్రమిస్తున్నది. నూతన వర్తక స్థావర అధికారానికి వ్యతిరేకంగా ధ్వని ఎత్తడానికి సంస్థ సభ్యులు బద్ధులైనారు. దీని సమ్మతికి ఒప్పుకొన్న ఆఫ్రికన్ దేశాలన్ని ఈ సంస్థ సభ్యులుకావడానికి అర్హులవుతారు. ఈ సంస్థ 2002లో ఆఫ్రికన్ కూటమి (AU-African Union) గా పునర్నామకరణం చెందింది ఆ సంస్థలో ప్రస్తుతం 55 సభ్యత్వ దేశాలున్నాయి. 2023లో న్యూఢిల్లీలో జరిగిన జి–20 శిఖరాగ్ర సభలో ఆఫ్రికన్ కూటమికి జి–20 సమూహంలో శాశ్వత సభ్యత్వల ఇవ్వబడింది.

ఈ సంస్థలో (1) సభ్యత్వదేశాల ముఖ్యులు మరియు అక్కడి ప్రభుత్వ ముఖ్యుల సభ, (2)మంత్రిమండళి(3)మధ్యస్థఒప్పందంమరియురాజీపంచాయతిసమితిఉంటాయి. వర్తకస్థావరాల అధికారం, వర్ణభేదనీతి, సామ్రాజ్యాధికారం (రాజరిరం) మొదలగువాటికి వ్యతిరేకంగా ఈ సంస్థ ఉత్తమ పాత్ర వహించింది.

NOT TO BE REPUBLISHED ©KTBS

**మీకివి తెలిసుండనీ**

**ప్రపంచ బ్యాంక్ (World Bank) సమూహంలో కూడియున సంస్థలు**

1. అంతర్జాతీయ పునర్నిర్మాణ మరియు అభివృద్ధి బ్యాంక్
   **(IBRD - International Bank for Reconstruction and Development)**
2. అంతర్జాతీయ అభివృద్ధి సంఘం
   **(IDA - International Development Association)**
3. అంతర్జాతీయ ఆర్థిక సంస్థ
   **(IFC - International Finance Corporation)**
4. బహుపాక్షిక పెట్టుబడి హామీ ఏజెన్సి
   **(MIGA - Multilateral Investment Guarantee Agency)**
5. పెట్టుబడి వివాదా పరిష్కారానికి అంతర్జాతీయ కేంద్రం
   **(ICSID - International Centre for Settlement of Investment Disputes)**

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. ప్రపంచ సంస్థ ప్రారంభమైన సంవత్సరం ________ .
2. ప్రపంచ సంస్థ ప్రధాన కార్యాలయం ________ నగరంలో ఉంది.
3. ప్రపంచ సంస్థ మంత్రి మండళి అనెడి మాదరిలోగల అనుబంధ సంస్థ ________ .
4. అంతర్జాతీయ న్యాయాలయ న్యాయమూర్తుల న్యాయమూర్తుల అధికారావధి ________ సంవత్సరాలు.
5. ఆహారం మరియు వ్యవసాయ సంస్థప్రధాన కార్యాలయం ________ లో కలదు.
6. ప్రపంచ సంస్థ ప్రస్తుత ప్రధాన కార్యదర్శి పేరు ________ .
7. ప్రపంచ ఆరోగ్య సంస్థ స్థాపించబడిన సంవత్సరం ________ .
8. సార్క్ ________ సంవత్సరంలో స్థాపించబడింది.
9. అంతర్జాతీయ న్యాయాలయం ________ అనుచోట ఉంది.

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి రెండు–మూడు వాక్యాలలో సమాధానాలివ్వండి.**

10. విశ్వసంస్థ స్థాపనకు కారకులైన వారి పేర్లు తెల్పండి.
11. విశ్వ సంస్థయొక్క అనుబంధ సంస్థ లేవి?
12. భద్రతామండళిలోని శాశ్వత సభ్యత్వ దేశాలేవి?
13. విశ్వ ఆరోగ్య సంస్థ కార్య సూచికలోని విషయాలేవి?
14. అంతర్జాతీయ కార్మిక సంఘం కార్యాలను పట్టీ చేయండి.
15. SAARC ను విస్తరించి రాయండి.

**III. కింది ప్రశ్నలకు గుంపుల్లో చర్చించి, ఆరు నుండి ఎనిమిది వాక్యాలలో జవాబులివ్వండి :**

16. ప్రపంచ సంస్థ ఉద్దేశాలను పట్టీ చేయండి.
17. సాధారణ సభ నిర్మాణాన్ని వివరించండి?

NOT TO BE REPUBLISHED @KTBS

18. ఆర్థిక, సామాజిక సమితి (మండళి) కార్యాలేవి?

19. ప్రపంచ సంస్థ సాధనలను పట్టీ చేయండి.

20. యునెస్కో కార్యాలేవి?

21. ప్రపంచ స్థాయిలో ఆర్థిక సమస్యలు పరిష్కరించడంలో ఐ.యం.ఎఫ్ పాత్రను విశ్లేషించండి.

22. కామన్‌వెల్త్ దేశాల సంఘ ఉద్దేశాలను పట్టీ చేయండి.

23. యూరోపియన్ యూనియన్ సంస్థ గురించి వివరించండి.

**IV. కార్యాచరణం :**

1. 2023లో యునెస్కోవారు గుర్తించిన కర్నాటకకు చెందిన చారిత్రాత్మక స్మారకాల చిత్రాలు సేకరించి, వాటి వాస్తుశిల్ప వైశిష్ట్యాలను పట్టీ చేయండి.

**V. కార్యయోజనం:**

1. ప్రపంచ స్థాయిలో ప్రపంచ సంస్థ నిర్వహించిన శాంతి ప్రక్రియలకు సంబంధించి వార్తా ప్రతికలలో వచ్చిన వివరాలు సేకరించండి.

@KTBS NOT TO BE REPUBLISHED

I6V4I4

అధ్యాయం – 23

# సామూహిక ప్రవర్తన మరియు నిరసనలు

**ఈ అధ్యాయంలో మీరు కింది అంశాలు తెలుసుకుంటారు.**

- జనమంద – అర్థం, స్వరూపం, ప్రభావం
- అల్లర్లు – అర్థం, స్వరూపం, ప్రభావం
- సమూహ ప్రవర్తనల వివిధ రూపాలు
- మహిళా ఉద్యమాలు,
- రైతు ఉద్యమాలు, కార్మిక మరియు అస్పృశ్యత ఉద్యమాలు

@KTBS NOT TO BE REPUBLISHED

సంఘజీవియైన మానవుడు ఎల్లప్పుడూ సమూహాలు, సముదాయాలు, సమాజాలలో నివసిస్తుంటాడు. సమూహంలో సభ్యుడైన అతడు జన సమూహం మధ్యలో ఉన్నప్పుడు తాను ఒంటరి వాడైనప్పుడు ప్రవర్తించు రీతికంటే భిన్న రీతిలో ప్రవర్తిస్తాడు. సమూహంలో ఉన్నప్పుడు. చేయు అతని ప్రవర్తనను 'సామూహిక ప్రవర్తన' అంటారు. సామూహిక ప్రవర్తన మన సాంఘిక జీవనపు అంతర్భాగం.

''కావలసిన పెద్దసంఖ్యలో ప్రజలు ఆకస్మికమైన, మరియు ప్రణాళికా రహితమైన రీతిలో ఆలోచనలు, భావనలు ప్రవర్తనలను 'సమూహ ప్రవర్తన' అనవచ్చు. ఉదాహరణకు జన మంద పుకార్లు, సార్వజనిక, అభిప్రాయం విప్లవం, సామాజిక ఆందోళన.

**జనమంద (జనసమూహం):** ఎటువంటి పూర్వ యోజన (నిరీక్షణ) లేకుండా అనిశ్చితం గా ఒక ఆసక్తి చుట్టూ నెలకొన్న జనరాశియే జనమంద. జనమంద ఒక ఆసక్తియొక్క ప్రచోదనకు ఒకటిగా ప్రతిక్రియ చూపుతున్న ప్రజల తాత్కాలిక జనసందడి. ఉదాహరణకు, చలన చిత్రమందిరం దగ్గర టికెట్ పొందడానికి ముట్టడి చేసినట్లు కలిసే జనప్రవాహం. రహదారుల ప్రక్కన గలాటాలు (వివాదాలు) వీక్షించడానికి చేరిన జన సమూహం. రహదారి ప్రమాదం వీక్షించడానికి కలిసిన జనసమూహం. ఇత్యాది.

జనమంద తాత్కాలిక స్వరూపపు సమూహమవుతుంది. దీనిలో ప్రజలు ఏదో ఒక నిర్దిష్ట స్థళంలో భౌతికంగా ఒకటిగా చేరుతారు. జనమందలోని సభ్యులు పరస్పర అభిప్రాయాలు, భావనలు, క్రియల ప్రభావాలకు చాలా త్వరగా లోనవుతారు. ఒక్కోసారి దీనిద్వారా వ్యక్తి అంతరాళం పొంగుతున్న భావనలు ప్రకటించబడుతాయి. ఒక్కొక్కసారి ప్రేలేటట్లు ఉంటాయి.

**జనమంద ప్రభావం:**

జనమందలోగల ప్రజల అనియంత్రిత నడవడిక ఎన్నోసార్లు సమాజంలోని లోపదోషాలను సూచిస్తాయి. ఇది ఒక్కొక్కసారి సామాజిక సంస్థ కార్యవిధానం గురించిన ప్రజలు అసంతృప్తితని ప్రకటించాలి. అంతేగాక ఇది ఒక్కొక్కసారి ప్రభుత్వ పథకాలు, ధోరణులు, నిర్దిష్ట కార్యక్రమాలు గురించిన ప్రజల అసమాధానాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి.

జనమంద నడవడిక మితిమీరి వెళ్ళినప్పుడు దానిని నియంత్రించడానికి నియమాలు చట్టాలు, పోలీస్‌దళాలు, రక్షణా దళాలు, సైనిక దళాలు మొదలగు సాధనలు ఉపయోగించబడుతాయి.

**అల్లర్లు (గలాటాలు):** అల్లరి అనునది జనమంద ప్రవర్తన యొక్క మరొక మాదరి. అల్లరి తీవ్ర హింసాత్మక, వినాశనాత్మక స్వరూపంలోని జనమంద ప్రవర్తనను 'అల్లరి' అంటారు. అనియంత్రిత వివాదాలు ఉగ్రరూపం దాల్చినచో అవి వినాశనానికి కూడా కారణం కావచ్చు.

**అల్లరి స్వరూపం:** జనమందలో కనబడినంత కనిష్ట స్థాయి ఉద్దేశం, ఐక్యత కూడా అల్లరిలో ఉండదు. అల్లర్లలో పాల్గొనువారు ఎదురుగా దొరికిందంతా నాశనం చేస్తూ వెళ్ళుతారు. గందర గోళం సృష్టించడమే అల్లర్ల ఉద్దేశం. ఒక్కొక్కసారి ఈ అల్లర్లు అపారమైన హాని కల్గిస్తాయి. అల్లర్లలో భాగస్తులైన వారికి తాము ఆక్రమణలకు నిశ్చితమైన గురి ఉండదు. అల్లర్లు చట్టాలు, సువ్యవస్థకు గంభీరమైన సవాళ్ళయినాయి.

మృతకలహాలు, కుల కలహాలు, గుంపు ఘర్షణలు మొదలగునవి. అల్లర్లకు ఉదాహరణలు. అల్లర్లు సాధారణంగా నగరాలు, పట్టణాలలో ఎక్కువగా సంభవిస్తాయి. ప్రచోదక సన్నివేశాలు, వ్యక్తుల అనియంత్రిత నడవడికలు, అనాగరిక నడవడికలు, కలహాలు సృష్టించడంలో నేరగుణం, అల్లర్ల పరమైన మనోభావాలు మొదలగునవి అల్లర్లకు కారణాలు.

అల్లర్లు ధీర్ఘకాలం జరగలేవు. ఒక దశలో అని అంతంకానేకావాలి. అధికారుల సమయ ప్రజ్ఞ, పోలీస్, రక్షాణా దళాలు, చట్టాలు మొదలగు సాధనాల ద్వారా అల్లర్లను నియంత్రించవచ్చు.

**సమూహ ప్రవర్తనలు మరియు ఉద్యమాలు:**

సమూహ ప్రవర్తన ప్రణాళికాబద్ధంగా ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని కలిగియుండి, సామాజిక మార్పులకు ప్రయత్నిస్తే, దానిని 'ఉద్యమం' అనవచ్చు. ఇలాంటి అనేక ఉద్యమాలు భారతదేశం లో జరిగాయి. దానికి ఉదాహరణగా పర్యావరణ ఉద్యమాలను గమనించవచ్చు.

© KTBS NOT TO BE REPUBLISHED

**పర్యావరణ ఉద్యమాలు:**

''భూమి, గాలి, నీరు, జీవమండలాలతో కూడిన మన చుట్టుప్రక్కలగల పర్యావరణం విష కారక, రసాయన అంశాలతో కలుషితం కావడాన్ని'' పర్యావరణ కాలుష్యం అంటారు.

నేడు జనాభా పెరిగిన పరిణామంగా వారి జీవనావసరాలు మితిమీరి పోయాయి. దీని పరిణామంగా మానవులు నివసిస్తున్న పరిసరాలపైన ఒత్తిడి, ఆక్రమణ పెరుగుతూ వెళ్ళుతుంది. అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలలో వనరులను ఎక్కువగా ఉపయోగించుకొను ప్రయత్నం జరుగుతోంది. అభివృద్ధి చెందిన దేశాలు తమ సుఖభోగ జీవనానికి పరిసరాలను దురుపయోగం చేస్తున్నాయి. సమస్యలను ఎదుర్కొనడానికి పరిసరాలపైన ఒత్తిడి తెస్తున్నాయి. అంతేకాకుండా అనియంత్రిణంగా సాగుతున్న నగరాల అభివృద్ధి మొదలగు వాటినుండి అడవుల నాశనం, పరిసరాల కాలుష్యం ఏర్పడుతుంది. అందువల్ల ఇదొక గంభీరమైన సమస్యగా పరిణమించింది.



పర్యావరణ సమస్యల నివారణ గురించి చాలామంది బుద్ధిజీవులు, పర్యావరణ నిపుణులు మొదలగువారు విశేషంగా చింతితులైనారు. అంతేకాకుండా రానురాను ప్రజలు కూడా పర్యావరణ సంరక్షణకు సామూహిక నిరసనలు జరుపుతున్నారు. అలాంటి కొన్ని ప్రముఖ నిరసనల గురించి సంక్షిప్తం గా పరిచయం చేసుకుందాం.

**1. చిప్కో ఉద్యమం :**

ఉత్తరాఖండ్‌లోని తెహ్రి-ఘర్వాల్ జిల్లాలో ప్రభుత్వం బూరగ చెట్లు నరకడానికి అనుమతినిచ్చింది. దీనివలన అడవులు నాశ నమవుతాయి, పర్యావరణం నాశనమవుతుందని తెలుసుకొని, ప్రజలు చెట్లను కౌగిలించుకొని నరకకుండా ఆపారు. ఈ ఉద్యమం 1973లో శ్రీ సుందర్ లాల్ బహు గుణ, శ్రీచండి ప్రసాద్ భట్టు గార్ల నేతృత్వంలో జరిగింది. దీని పరిణామం గా బూరగ చెట్లు నరకడానికి ప్రభుత్వమిచ్చిన అనుమతి రద్దయింది.

**2. అప్పికో ఉద్యమం :**

కర్నాటకలోని ఉత్తరకన్నడ జిల్లా సల్యాని గ్రామ రైతులు 1983లో అప్పికో ఉద్యమాన్ని నడి పించారు. అక్కడి కలసె అరణ్యంలో కౌలుదారులు చెట్లు నరకడానికి వచ్చినప్పుడు దానిని ఆపడానికి రైతుల చెట్లను కౌగిలించుకోవడం ద్వారా ప్రతిఘటించారు. చెట్ల దొంగరవాణా తప్పిం

© KTBS NOT TO BE REPUBLISHED

చడం, మొక్కలు – వృక్షాలు పెంచడం, పరిసర మహత్వం గురించి సామాన్య ప్రజలకు జాగృతి కల్పించడం రైతుల ఉద్దేశ్యంగా ఉండేది.

**3. నర్మదా బచోవో ఆందోళన :**

గుజరాత్ రాష్ట్రంలోని సర్దార్ సరోవర యోజనంలో నర్మదా నదికి నిర్మించిన ఆనకట్ట నిర్మాణంతో అరణ్యానాశనం, పరిసరనాశనం, జీవరాశికి సమస్యలు ఏర్పడుతాయనే ఉద్దేశ్యంతో పర్యావరణ ప్రేమికుడైన మేధాపాట్కర్, బాబా ఆమ్టేగార్ల నేతృత్వంలో ఆనకట్ట నిర్మాణానికి వ్యతిరేకంగా ఉద్యమం జరిపారు.

**4.మౌనలోయ ఆందోళన**

కేరళలోని పాల్ఘాట్ తాలూకాలోగల మౌనలోయలో స్థాపించడానికి ఉద్దేశించిన ఆనకట్ట నిర్మాణంతో పర్యావరణ ప్రేమికులు అనేక జీవ ప్రభేదాలు జీవించడానికి సమస్యలు ఏర్పడుతాయి. అందువల్ల కేరళసాహిత్య పరిషత్తు ప్రేమికులు వన్యమృగ ప్రేమికులు ఆనకట్ట నిర్మాణానికి వ్యతిరేకం గా ఉద్యమం నడిపారు. ఈ ఉద్యమం అనేక జీవరాశులను రక్షించడంలో విజయవంతమయింది.

**5. కర్నాటక తీరప్రాంతంలోని (కరావళి) వివిధ స్థావరాల వ్యతిరేక ఉద్యమం**

కర్నాటకలోని మంగళూరులో స్థాపిస్తున్న తైల కర్మాగారంనుండి విడుదలయ్యే రసాయనిక అంశాలతో పరిసరం నాశనమవుతుందని తెలుసుకున్న పర్యావరణ ప్రేమికులు మంగళూరు రిఫైనరీస్ మరియు పెట్రో కెమికల్స్ లిమిటెడ్ (MRPL)కు వ్యతిరేకంగా ఉద్యమం చేశారు.

**6. కైగా వ్యతిరేక ఉద్యమం :**

కర్నాటకలోని ఉత్తర కన్నడ జిల్లాలోని కైగాలో స్థాపించబడిన అణు విద్యుత్ ఉత్పాదనా కేంద్రానికి వ్యతిరేకంగా కైగా వ్యతిరేక ఉద్యమాన్ని డా.శివరామ కారంత్ మరియు బుద్ధిజీవులు ఉద్యమించారు. అణు విద్యుత్ ఉత్పాదనా కేంద్ర స్థాపనతో అరణ్యానాశనం, అణువికిరణాలతో పర్యావరణ కాలుష్యం మొదలైన దుష్పరిణామాలతో జీవ సమూహాల మీద హానికర పరిణామాలు ఏర్పడుతాయినే ఉద్దేశ్యంతో కైగా వ్యతిరేకోద్యమం నడిపించారు.

పర్యావరణ కాలుష్యంనుండి ఏర్పడు దుష్పరిణామాల గురించి సార్వజనిక జాగృతి తప్పనిసరి. మనం బ్రతుకుతున్న పరిసరాన్ని రక్షించడం, పోషించడం, మన ప్రధాన కర్తవ్యం అను జ్ఞానం అవసరం. అప్పుడు ప్రతిపౌరుడు నిస్వార్థంగా, క్రియాత్మకంగా పర్యావరణ సం రక్షణకు పరిణామక్రమ ప్రణాళికలు, కార్యక్రమాలు అమలు చేయడం ద్వారా ప్రజలలో చైతన్యం కల్గించాల్సిన అవసరం ఉంది.

©KTBS NOT TO BE REPUBLISHED

**1) మహిళా ఉద్యమాలు :**



మహిళాస్వయం సహాయ సమూహం (సంఘం)

1980వ దశాబ్ధంలో జరిగిన సామూహిక ఉద్యమాలలో మహిళా విమోచనా ఉద్యమం ముఖ్యమైనది. పురుష ప్రాధాన్యత సంస్కృతియొక్క దర్పం, దౌర్జన్యం మరియు శోషణకు వ్యతిరేకంగా మహిళలు జరిపిన నిరసనలే మహిళా ఉద్యమాలు.

**మహిళలు రూపకల్పన చేసిన ప్రముఖ ఉద్యమాలు :**

**అ) మధ్యపాన నిషేద ఉద్యమం :** వ ుధ్యపాన నిషేద ఉద్యమం ముఖ్యమైనది. గ్రామీణ పేద మహిళలు మరియు కూలీల మహిళల జీవితంలో ప్రమాదాలు సృష్టించిన మధ్యపాన వ్యతిరేక నిషేధ ఉద్యమాలను మహిళలే నిర్వహించారు.

**ఆ) స్వయం-సహాయ సంఘాలు :** మహిళల నమ్మకాలుఇ సహకారాలాధారిత స్వయం -సహాయ సంఘాలను మహిళలు రుపకల్పన చేసుకోగా, అవి స్త్రీలను ఆర్థికంగా మరియు సామాజికంగా సాధికారతతోపాటు, వారికి సమానహక్కులు, అవకాశాలు, బాధ్యతలు మరియు అధికారాలు లభింపజేసేడి దిశలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి.



**2) రైతు ఉద్యమాలు :** తిరస్కరణ ద్వారా ప్రారంభమైన రైతుల నిరసనలు ఆర్థిక సంక్షోభాలకు వ్యతిరేకంగా ఇప్పటికీ జరుగుతూనే ఉన్నాయి. కర్నాటకలో 1972లో అధికారానికొచ్చిన డి. దేవరాజ అరసు, సామాజిక బలహీనుల విమోచనకు అనుబంధమైన చాలా చట్టాలు అమల్లోకి తెచ్చారు. వీటిలో కౌలుదారులను భూయజమానుల పట్టునుండి విడుదల చేసేడి జీతం పద్ధతి (దాసత్వం) ముఖ్యమైనది.

1980లో నరగుందలో జరిగిన రైతుల తిరుగుబాటు ప్రభుత్వ దౌర్జన్యానికి వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటు మాత్రమేకాదు మొత్తానికి రైతుల పరమైన ఉద్యమం. ఆ తిరుగుబాటు తరువాత ప్రజాపరమైన ఉద్యమకారులు ప్రొ|| ఎం.డి. నంజుడస్వామిగారి నేతృత్వంలో కర్నాటక రాష్ట్ర రైతు సంఘాన్ని స్థాపించారు. గ్రామీణ ప్రజలపరమైన ప్రజాస్వామ్యడిమాండ్లను సమర్పిస్తూనే కర్నాటక రైతు ఉద్యమం నిర్వహిస్తునే ఉన్నారు.

@KTBS NOT TO BE REPUBLISHED

**3) కార్మిక ఉద్యమాలు :** కార్మికుల పండుగ మరియు పరువును ఎత్తి చూపడానికి మరియు కార్మికుల హితాసక్తిని రక్షించడానికి కార్మిక సంస్థల ద్వారా జరిగెడి ఉద్యమాన్ని కార్మిక ఉద్యమం అంటారు.

సమకాలీన కార్మిక పరమైన సిద్ధాంతం పెట్టుబడిదారుల శోషణను వ్యతిరేకిస్తు పెరిగింది. దేశంలో నీటికీ అనేక కార్మిక సంస్థలు ఉనికిలోఉండి తమ పోరాటాలను కొనసాగిస్తున్నాయి.

**4) అంటరాని తనానికి (అస్పృశ్యత) వ్యతిరేకోద్యమం :** క్రమానుగత కుల వ్యవస్థలో అంటరానితనం అనేది మానవ వ్యతిరేక ఉద్యమం. అస్పృశ్యులు అనేదారి కారణంగా దళితుల మీద జరిగెడి దాడి, కులాధారిత సామాజిక దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జరిగిన ప్రజా ఉద్యమాలే అస్పృశ్యతా ఆచరణ వ్యతిరేక ఉద్యమం. దానిని 19వ శతాబ్దంలోనే మహారాష్ట్రకు చెందిన జ్యోతి బా ఫులె ప్రారంభించారు. 1917లో తమిళునాడు, కర్నాటక మొదలగు చోట్ల అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమాలు పుట్టుకొచ్చాయి. 1925లో ఇ.వి. రామస్వామి నాయర్ (పెరియార్) గారు. ఆత్మగౌరవ ఉద్యమం ప్రారంభించారు. డా. చి.ఆర్. అంబేడ్కర్‌గారి జీవితంపొడవునా సామాజికంగా దౌర్జన్యానికి లోనైన అస్పృశ్యులు మరియు మహిళల హక్కులను ప్రతిపాదించారు. 'మూకనాయక' పత్రికను ప్రారంభించి అంతరానితనం ఆచరణకు వ్యతిరేకంగా చాలాపెద్ద ఉదయమాన్ని రూపకల్పన చేయడానికి కారకులయ్యారు. మహాత్మాగాంధీ కూడా అంతరానితనం నివారణ కావాలని సంస్కర్త అయ్యారు. నేటికీ వివిధ సంస్థలు అంతరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తూనే ఉన్నాయి.

NOT TO BE REPUBLISHED @KTBS

**మీకిది తెలిసుండవీ:**

*స్వయం సహాయ సంఘాల ద్వారా మహిళా స్వావలంబ జీవనానికి ఒక ఉత్తమ నిదర్శనం కర్నాటకలోని 'స్త్రీ శక్తి యోజన','స్త్రీ శక్తి యోజన' పేరుతో కర్నాటకలోని మహిళా స్వయం-సహాయ సంఘాలు ఇటీవల రాష్ట్రమంతటా చాలా జనప్రియమైనవి. దీని గురించి ఒక ఉదాహరణ కింద ఉల్లేఖించబడినది.*

*ఉదాహరణ: కర్నాటకలోని దక్షిణ కన్నడ జిల్లాలో గల శ్రీక్షేత్రం ధర్మస్థళ గ్రామీణాభివృద్ధి యోజనకు చెందిన 'సిరి' అను గ్రామోద్యోగ సంస్థ గ్రామీణ మహిళలకు విలువాధారిత (మౌల్యయుత) ఆర్థిక వస్తువులను ఉత్పత్తి చేయడానికి అవకాశం కల్పించింది. అంతేగాక అది ఉత్పత్తి చేసిన వస్తువులను యోగ్యమైన వెలకు అమ్మడానికి మహిళలలో కొత్త ఆర్థిక భరోసాలు కల్పించడంలో విజయవం తమయింది.*

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. చిప్కో ఉద్యమం __________ రాష్ట్రంలో జరిగింది.
2. ''నర్మదా ఆందోళనకు'' __________ నేతృత్వం వహించారు.

3. డా. శివరామ కారంత్ ________ లో అణువిద్యుత్ కేంద్రం స్థాపించడాన్ని వ్యతిరేకించారు.

**II. కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో జవాబులివ్వండి.**

4. సమూహ ప్రవర్తన అనగానేమి?
5. చిప్కో ఉద్యమ నేత ఎవరు ?
6. స్వయం సహాయక సంఘం అనగానేమి?
7. కార్మిక ఉద్యమం అనగానేమి?

**III. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, రెండు లేదా మూడు వాక్యాలతో జవాబులివ్వండి.**

8. సమూహ ప్రవర్తన ఏమేమి కలిగియుంటుంది?
9. జనమంద (ప్రజాగుంపు) అనగానేమి? ఉదాహరణమివ్వండి.
10. జనమంద స్వరూపం తెల్పండి.
11. పర్యావరణ కాలుష్యం అర్థం, స్వరూపాలు తెల్పండి.
12. మహిళా స్వయం-సహాయ సంఘాల ప్రాముఖ్యతను వివరించండి.

@KTBS NOT TO BE REPUBLISHED

**IV. కార్యాచరణాలు:**

1. మీ ఊరిలోగల మహిళా, స్వయం సహాయ సంఘాలను సందర్శించండి. ఇలాంటి సంఘాలను వ్యవస్థల ముఖ్య ఉద్దేశాలతో రూపుగొన్న కార్యక్రమాలను సేకరించండి.
2. స్త్రీశక్తి సంఘం, స్వయం సహాయ సంఘాలు మహిళలలో ఆర్థికాభివృద్ధి మనోభావాలను ఎలా వృద్ధి చేశాయో, అనే దానిని గురించి ఆ సంఘాల సభ్యుల నుండి వివరాలు పొందండి.

**V. కార్యయోజనం :**

1. కర్నాటకలో పర్యావరణం మరియు అడవుల సంరక్షణ కొరకు జరుగుతున్న ఉద్యమాల గురించి వార్తా పత్రికలలో వస్తున్న వివరాలను సేకరించి, ఆల్బమ్ తయారు చేయండి.
2. మీ పాఠశాలలో చేపట్టిన 'సస్యశ్యామల' పథకం గురించి నివేదిక తయారుచేయండి.

అధ్యాయం – 24

# సామాజిక సవాళ్ళు

L4G1E7

**ఈ అధ్యాయంలో మీరు కింది అంశాలు తెలుసుకుంటారు.**

- బాల కార్మిక సమస్యలు – అర్థం, పరిణామం, నిర్మూలన కొరకు రాజ్యాంగ నిబంధనలు.
- మహిళల పై హింసాచారం – బాల్యవివాహాలు.
- వరకట్నం – స్వరూపం, పరిణామాలు, పరిష్కార మార్గాలు.
- ఆడ భ్రూణహత్యలు.

సమాజం సంకీర్ణమయ్యేకొద్దీ, సంపూర్ణ కార్యనిర్వహణ యొక్క సమస్యలు ఒక్కొక్కసారి. వ్యక్తి మరియు సంస్థలను కుబ్జం (మరుగజ్జు) చేసి, శోషణకు గురిచేస్తుంటాయి. అవి ఆయా కాలపు సామాజిక శోషణలుగా, సమస్యలుగా వ్యక్తమవుతాయి.

NOT TO BE REPUBLISHED
@KTBS

భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న సమాజాలలో చాలారకాల సామాజిక సమస్యలు తాండవిస్తున్నాయి. ఉదాహరణకు, మితిమీరిన జనాభా, పేదరికం, నిరుద్యోగం, భిక్షాటన, బాల నేరాలు, బాలకార్మికుల సమస్యలు, అవినీతి, మహిళల శోషణ, వరకట్న వేధింపులు, యువత అశాంతి మొదలగునవి. వీటిని సమస్యలు అను ప్రతికూల దృష్టిలో చూడటానికి బదులు సవాళ్ళు అను ధనాత్మక దృష్టితో చూడాల్సిన అవసరం ఉంది.

ఇలాంటి చాలా సామాజిక సమస్యలలో కొన్ని ముఖ్య సమస్యల గురించి చిరు పరిచయం చేసుకుందాం.

**బాల కార్మిక సమస్య :**

సామాన్యంగా "అప్రాప్త వయస్సు పిల్లల ఈ సంపాదనను బాల కార్మికతనం" అని అంటారు. భారత రాజ్యాంగం ప్రకారం "14 సంవత్సరాలకంటే తక్కువ వయస్సు పిల్లలు ఆర్థిక సంపాదనా ఉద్దేశంతో పని చేస్తుంటే అలాంటి వారిని బాల కార్మికులు" అంటారు.

భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న చాలా దేశాలలో పిల్లల దురుపయోగం, సంపాదన ఒక సామాజిక దురంతంలాంటింది. ఇది సంవత్సరం నుండి సంవత్సరానికి మరింత గంభీరంగా స్వరూపం దాల్చుతోంది. పద్నాలుగు సంవత్సరాలు నిండని ఎంతోమంది పిల్లలను వేర్వేరు ప్రదేశాలలో పని చేయించుకుంటున్నారు. పెరిగిన జనాభాలో బాలకార్మికులు పొలాలు, భూములు, తోటలు మొదలగు గ్రామీణ పరిసరాలలో పనిచేస్తుంటే, మిగిలినవారు నగరాలు, పారిశ్రామిక ప్రదేశాలలో పనిచేస్తున్నారు.






**కారణాలు :**

నిరుపేదరికం, కుటుంబకలహాలు, విడాకులు, కుటుంబ హింసలు, పోషకుల అతినియంత్రణ, పారిశ్రామిక వేత్తల లాభదాయకత నిరక్షరాస్యత, పిల్లల అపహరణ, ఒత్తిడికి గురి చేయడం మొదలగు కారణాలతో బాలకార్మిక సమస్య పెరుగుతూనే ఉంది.

**దుష్పరిణామాలు :**

పిల్లల సంపాదన అనేది సామాజిక వ్యవస్థలో ఒక గంభీరమైన కొరత. పిల్లలను రోజంతా పని చేయించుకోవడం వల్ల వారు మానసిక, భావనాత్మక, విద్య, వైద్య ఇంకా ఇతర అవసరాల గురించి ఆసక్తి వహించరు. దానికి బదులుగా వారిని శారీరకంగా, మానసికంగా హింసించడం జరుగుతూనే ఉంది.

అనారోగ్యం, పౌష్టికాహార లోపం, వైద్యసౌకర్యాల కొరత, ఒత్తిడితో సంపాదన (పని), ఆర్థిక మరియు సామాజిక శోషణ మొదలగు కారణాల వలన లక్షలాది మంది బాలకార్మికులు ఇప్పటికీ కష్టపడుతున్నారు.

**నియంత్రణా విధానాలు :**

బాలకార్మికులను సంపాదనా రంగం నుండి బయటకు తెచ్చిన తరువాత వారిని మార్చడా నికి శోషణనుండి విముక్తి చేయడానికి సరైన కార్యయోజనలను చేపట్టాలని ప్రభుత్వం

©KTBS NOT TO BE REPUBLISHED

నిర్ణయించింది. భారత ప్రభుత్వం ''బాల కార్మికుల పునర్వసతి సంక్షేమ నిధి'' స్థాపించడం ద్వారా విద్య, వైద్య, ప్రాథమిక అవసరాలను తీర్చెడి, వారి శోషణను అరికట్టు కార్యయోజనాలు చేపట్టింది.

బాలకార్మికులను నియమించుకోవడాన్ని నిలపాలని ''బాలకార్మిక నిషేధ మరియు నియంత్రణ చట్టం (1986)'' అమలు చేయబడింది. ఈ చట్టం లేదా శాసనాన్ని ఉల్లంఘిస్తే యజమానులు ప్రతి బాలకార్మికునికి ₹20,000/- జరిమానా సంక్షేమ నిధికి ఖచ్చితంగా చెల్లించాల్సి ఉంటుంది.

**రాజ్యాంగ బద్ధమైన పరిష్కార మార్గాలు:**

మన రాజ్యాంగంలోని 24వ విధి 14 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో నియమించుకోవడం శిక్షార్హ నేరంగా ప్రతిపాదించింది. ప్రమాదకరమైన ఏదైనా పారిశ్రామిక కేంద్రంలో పిల్లలను ఉద్యోగులుగా నియమించరాదని హెచ్చరించింది. రాజ్యాంగంలోని రాజ్య నిర్దేశనా సూత్రాల ప్రకారం పిల్లల హిత సంరక్షణను సాధించు బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలిపింది.

బాలకార్మికులను నిర్మూలించడానికి చాలారకాల చర్యలు చేపట్టడమైంది. 1988లో జాతీయ బాలకార్మికుల ప్రణాళికను (NCLP - National Child Labour Project) అమల్లోకి తెచ్చాయి. ఈ ప్రణాళిక రాష్ట్రాల స్థాయిలో ఉంది. రాష్ట్రంలో విద్యాశాఖ, కార్మిక శాఖ మరియు మహిళా మరియు శిశు సంక్షేమ శాఖలు కలిసి కర్మాగారాలను సందర్శించి, బాలకార్మికులను గుర్తిస్తారు. బాలకార్మికులుగా దొరికిన పిల్లలను పిలుచుకొనివచ్చి అన్ని విధాల ఉచిత సౌకర్యాలతో విద్య నివ్వబడుతుంది. ఇలాంటి పిల్లల విద్యకొరకు తాలూకా మరియు జిల్లా స్థాయిలో బాలమందిరాలు స్థాపించబడి, ఈ పిల్లలకు ఉచితంగా వసతి, భోజనం ఇత్యాది సౌకర్యాలు ఒదిగించబడుతాయి.

> **కార్యాచరణం:**
> మీ స్నేహితులు ఎవరైనా బాలకార్మిక తనానికి లోనైనచో బడినుండి బయటమిగిలినచో వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురండి.

సర్వశిక్షణ అభియానలో కర్నాటక రాష్ట్రంలో బాలకార్మిక పిల్లలను పాఠశాలకు పిలుచుకొనిరావడానికి 'కూలియింద శాలెగె' (కూలినుండి బడికి) అను కార్యక్రమం ద్వారా ఈ పిల్లలను బడిలో చేర్పించుకొని ఉచితవిద్య ఇవ్వబడుతున్నది. విద్యాహక్కు చట్టం 2009లో 6 నుండి 14 సంవత్సరాల పిల్లలకు ఖచ్చితంగా ఉచిత విద్యా హక్కును కల్పించింది. ఈ చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు బాలకార్మిక పిల్లలు, వెనుకబడిన జాతుల పిల్లలు, షెడ్యూల్డు తెగల పిల్లలు మరియు విశేష అవసరాలుగల పిల్లలకు కేటాయించడమైనది.

NOT TO BE REPUBLISHED ©KTBS

సర్వోన్నత న్యాయాలయం బాలకార్మికుల శోషణ తప్పించి, వారి ఆర్థిక ఆసక్తి మరియు మానవీయ హక్కులను సంరక్షించడానికి బాలకార్మిక పునర్వసతీకరణ సంక్షేమ నిధిని స్థాపించాలని భారత ప్రభుత్వ ఆదేశించింది. భారత ప్రభుత్వల, 1987లో బాలకార్మికుల సంక్షేమం కొరకు 'జాతీయ విధానం'ను అమలు చేసింది. 1988లో బాలకార్మికుల సంక్షేమం కొరకు కార్యయోజనం రూపించింది. 2006లో ప్రభుత్వం ''బాలశ్రమ నిర్మూలన మరియు పునర్వసతీకరణ చట్టా''న్ని అమలు చేసింది.

### పిల్లల మీద లైంగిక దౌర్జన్యాలు (వేథింపులు)

ఇటీవలి రోజులలో పిల్లల మీద పాఠశాలలు, కుటుంబాలు, సర్వజన స్థలాలలో పెరుగుతున్న లైంగిక వేధింపులను అరికట్టేదిశలో 'లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణా చట్టం – 2012 (Protection of Children from Sexual Offences Act-2012) అమల్లోకి తేవడమైంది. ఈ చట్టం పిల్లళ మీద లైంగిక వేధింపులను ఇలా వివరిస్తున్నది. 18 సంవత్సరాల లోపలి ఏ పిల్లల మీదైనా (బాల – బాలికలు) ఏవిధమైన లైంగిక ఉద్దేశంలో శోషణ, హింస, వేధింపులు (దౌర్జన్యాలు), దాడులు జరిపినటో లేదా అభద్రత స్పర్శ చేసినచో దానిని లైంగిక దౌర్జన్యంగా పరిగణించి, అలాంటివారికి శిక్షవేయడానికి చట్టం ఉంది. ఆ చట్టాన్ని (Protection of Children from Sexual Offences Act-2012) నవంబర్ 14, 2012లో భారత ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది.

@KTBS NOT TO BE REPUBLISHED

### బాల్య వివాహాలు :



బాల్య వివాహం మన సమాజాన్ని వారసత్వంగా పీడిస్తున్న ఒక సామాజిక సమస్య అలాగైతే బాల్యవివాహం అనగానేమో తెలుసుకుందాం.

చట్టం ప్రకారం బాల్యవివాహం అనగా 18 సంవత్సరాలలోపలి బాలికకు లేదా 21 సంవత్సరాల అనగా 18 సంవత్సరాలలోపలి బాలికకు లేదా 21 సంవత్సరాలలోపలి బాలునికి పెళ్ళి చేసినచో దానిని 'బాల్యవివాహం' అని అంటారు. ఇద్దరిలో ఎవరైనా ఒకరు చట్టం చెప్పేదాని కంటే చిన్నవయస్సు వారున్నచో అది బాల్యవివాహం. బాలునికి 21 సంవత్సరాలు నిండియుండాలి లేదా బాలికకు 18 సంవత్సరాలు నిండియుండాలి. లేనిచో అలాంటి పెళ్ళి బాల్యవివాంగా అవుతుంది. వీటితోపాటు 18 సంవత్సరాలలోపలి బాలికను ఎవరైనా పెద్దవారు వివాహమాడినచో అది బాల్యవివాహం అవుతుంది. ఆ వయస్సులోపల ఎవరికైనా పెళ్ళి జరిగినచో అది చట్టవ్యతిరేకం మరియు నేరం.

**మీకిది తెలిసుండనీ:**

*బాల్యవివాహం ఎందుకు చేయకూడదు అనగా 18 సంవత్సరాలోపలి పిల్లలకు వివాహం చేసినచో, అది చట్టం ప్రకారం నేరం. ఎవరైనా స్త్రీకి 'వివాహం' అను పద్ధతికిలోను కావాలంటే ఆమె శరీరం, మనస్సు, గర్భాశయం, మానసిక, మేధావి, మొత్తానికి శారీరక సామర్థ్యం పెరగడానికి 18 సంవత్సరాలు కావాలి. అందువలన స్త్రీ వివాహానంతరం గర్భం ధరించడం, పిల్లలు కనడం సహజం ఆడపిల్లలు గర్భం ధరించడానికి వారి శారీరక మరియు మానసిక పెరుగుదలకు చాలాముఖ్యం. వైద్య పరిశోధనల ప్రకారం ఆడపిల్లలు 'గర్భం' ధరించడానికి అనగా, గర్భాశయం సమర్థవంతంగా పెరగడానికి 18 సంవత్సరాలు నిండియుండాలి. అప్పుడు మాత్రమే అది భ్రూణాన్ని 9నెలలు సమర్థవంతంగా పెంచడానికి సాధ్యం. లేనట్లయితే. భ్రూణం (శిశువు)కు సమస్య (ఇబ్బంది) కలిగి రక్తస్రావమై, భ్రూణం మరణించే అవకాశాలు ఎక్కువ. చిన్న వయస్సులో 'గర్భం' ధరించడం వలన ప్రసవ సమయంలో తల్లి మరణానికి లోనయ్యే అవకాశం ఎక్కువ. ఈ కారణం వలన ఖచ్చితంగా స్త్రీకి 18 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహం చేయాలని చట్టం రూపొందించబడింది. దానికొరకు ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తరువాతనే వివాహం చేయాలి.*

పిల్లల శారీరకంగా మరియు మానసికంగా పెరగడానికి ముందు చేసే వివాహాన్ని బాల్యవివాహం అని చట్టంలో పరిగణించబడి, శిక్షార్హ నేరంగా చెప్పబడింది. శారీరక మరియు మానసిక పెరుగుదల లేకుండా, వారికి పుట్టే పిల్లల శారీరక పెరుగుదలతోపాటు అన్నీ కుంటుపడుతాయి. పిల్లల శారీరక పెరుగుదల తోపాటు అన్నీ కుంటుపడుతాయి. దానివలన ఈ చట్టంలో బాల్యవివాహాలను నిషేధించడమైనది.

© KTBS NOT TO BE REPUBLISHED

**బాల్య వివాహాలకు కారణాలు:**

1. బాల్యవివాహాలకు ప్రధానకారణం 'లింగ తార తమ్యం' స్త్రీ వేరేవారి ఇంటికి వెళ్ళిపోయేది. ఆమెను త్వరగా పెళ్ళి చేసి పంపించాలనే నమ్మకం. 'ఆడ' మరియు 'పురుష' పిల్లల మధ్యగల భేదభావం ప్రస్తుతం ఎక్కువగా బాల్య వివాహాలకు కారణమైంది. అప్రాప్తులను (మైనర్లు) వివాహం చేసెడి ఒక సంప్రదాయం కారణం కూడా బాల్యవివాహాలు జరుపబడుతున్నాయి. గతంలో బాల్యవివాహాలకు లోనైన వారందరూ కుటుంబంలో తరతరాలనుండి సాగివచ్చిన పద్ధతిలాగా దానినే కొన సాగిస్తున్నారు.

2. 'బాల్యవివాహాలకు ప్రధానకారణం విద్యలేకపోవడం బాలకార్మికత, పిల్లల రవాణా మరియు అమ్మకం. చిన్న వయస్సులో పాఠశాలకు వెళ్ళకుండా బాలకార్మికులైనచో తరువాత నిరక్షరాస్యులై బాల్యవివాహంలాంటి సమస్యకులోనవుతారు. ఉదాహరణకు 8వ తరగతి లేదా 10వ తరగతి వరకు చదివిన లేదా విద్య పొందిన పేద కుటుంబాలు తమ పిల్లలను 1821 సంవత్సరాలలోపల వివాహం చేయరు. అందువలన 18 సంవత్సరాల వరకు 'విద్య' ఎంత ముఖ్యమోతెలియాలి.

3. చట్టం యొక్క కనిష్టస్థాయి, అమలు మరియు వినియోగ లోపం, విద్యా వ్యవస్థలో చట్టాల అమలులోపం విద్యకు సమాజ/సముదాయాల/సార్వజనిక అవిధేయత. పిల్లల హక్కులు మరియు పిల్లల అభివృద్ధి కార్యక్రమాల దోషపూరితమైన అమలు.

**బాల్యవివాహాల దుష్పరిణామాలు:**

పిల్లల సర్వతోముఖాభివృద్ధి కుంటుపడి వారు ప్రశ్నించే స్వాతంత్ర్యాన్ని పోగొట్టుకుంటారు. దాని పరిణామంగా పిల్లలమీద విపరీతమైన దౌర్జన్యం, నిర్లక్ష్యం, హింస, శోషణ మరియు లైంగిక దౌర్జన్యాలు పెరుగుతాయి. పిల్లల అన్ని హక్కుల ఉల్లంఘన బాల్యతనం, విద్య వినోదం, మిత్రులలో ఆట్లాడటానికి నష్టం, అపౌష్టికత, రక్తహీనత, అనారోగ్యం, గర్భస్రావం, శిశుమరణాలు, తల్లి మరణానికి కారణమగుతాయి. విశేషంగా ఆడపిల్లలు చిన్న వయస్సులో వితంతువు అయ్యే అవకాశాలు ఎక్కువ. ఆడపిల్లలు ఎటువంటి సామాజిక భద్రతలు లేక అప్పుడప్పుడు దౌర్జన్యాలకు లోనగు సందర్భాలు ఎక్కువ.

**బాల్య వివాహాలను నిరోధించడం ఎలా?**

కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం సుమారు 47 మంది వివిధ దశల అధికారులను 'బాల్యవివాహ నిషేధాధికారులు'గా కేటాయించింది. అందువలన ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినప్పుడు మనం పిర్యాదు చేయవచ్చు. మొట్టమొదటగా పిల్లల సహాయవాణి 1098కు పిర్యాదు చేయవచ్చు. పిర్యాదు చేసినవారు పేరు చెప్పకుండా ఉండవచ్చు. స్థానికంగా మీ ఇంటి ప్రక్కన ఏదైనా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు లేదా ఆ వ్యాప్తిలోని పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయవచ్చు. వారందరూ బాల్యవివాహ నిషేధాధి కారులు అనగా, 'బాల్యవివాహాలు, జరగకుండా చూసుకొనేవారు. ఒకవేళ బాల్యవివాహం జరిగివుంటే దానికి వ్యతిరేకంగా చర్య చేపట్టడానికి పోలీస్ స్టేషన్‌కు చట్టపరంగా పిర్యాదు లేదా కేసు పెట్టేవారవుతారు. వారితోపాటు తాలూకా/జిల్లాస్థాయి అధికారులందరూ బాల్య వివాహ నిషేధాధికారులు అవుతారు. వారికి ఏ సమయంలోనైనా బాల్యవివాహం గురించి ఫిర్యాదు చేయవచ్చు.

**బాల్య వివాహాలకు పరిష్కార మార్గాలు**

1. 18 సంవత్సరాల వరకు ఏ పిల్లలు పాఠశాల/కళాశాల వదిలిపెట్టకుండా విద్యాభివృద్ధి కార్యక్రమాలు అమలు అనగా 100% పిల్లలందరు పాఠశాలలో నమోదు కావాలి. హాజరుతోపాటు 100%. జనన నమోదు మరియు జనన ప్రమాణ పత్రం పొందడం నిర్బంధం చేయడం.

NOT TO BE REPUBLISHED ©KTBS

2. ఆడపిల్లల విద్యకు అధిక ప్రాధాన్యత, బాలికల (మహిళా) సాధికారత మరియు సబలీకరణకు ప్రాధాన్యత. ఎక్కడ బాల్యవివాహం జరిగిననూ తప్పకుండా ఫిర్యాదు చేయడం, ఖండించడం, ప్రశ్నించడం.

**బాల్య వివాహ నిషేధ చట్టం-2006**

భారతదేశంలోని రాష్ట్రాలన్నింటికి ఈ చట్టం అన్వయిస్తుంది. కొన్ని సవరణల ద్వారా 2006లో బాల్యవివాహ నిషేధ చట్టం అమల్లోకివచ్చింది. గతంలో 1929 నాటి వివాహపు కనీస వయస్సును నిర్దిష్ట పరచింది. అయితే, భారతీయ పిల్లల హక్కుల ఒడంబడికకు 1992 డిసంబర్ 11న సంతకం చేశాక, కొన్ని పిల్లల పరమైన మార్పులతో నూతన చట్టాలను అమల్లోకి తేవడమైంది.

| |
|---|
| **కార్యాచరణం:** మీ స్నేహితులు ఎవరికైనా బాల్యవివాహం జరిగే పరిస్థితి ఎదురైనట్లయితే, వెంటనే పిల్లల రక్షణా సమితికి మరియు దాని సభ్యుల దృష్టికి తీసుకెళ్ళండి. లేదా 1098కు ఫోన్ చేయండి. |

స్త్రీ లేదా పురుషుడు ఎవరైనా ఒకరులేదా ఇద్దరూ చిన్నవారైనా కూడా అది నేరం. ఏదైనా చిన్న బాలికను ఎవరైనా పెద్దవారు వివాహం చేసుకున్నచో వారు శిక్షార్హులు. అలాంటి బాల్య వివాహం జరిగినచో (పిల్లలను మనహాయించి) వివాహం చేసిన, చేయించిన, కుమ్మక్కైన, సహాయం చేసిన పాల్గొన్నవారందరికీ 2 సంవత్సరాల జైలు, లక్షరూపాయల జరిమానా శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. ఈ చట్టంలోగల కాలం-9, 10, 11 ప్రకారం బాల్య వివాహం చేయించిన పురోహితుడు, వంటవారు, షామియానావారు, ఫోటోగ్రాఫర్, వీడియోగ్రాఫర్, వాద్యకారులు, వాహన చోదకులు మరియు వివాహంలో పాల్గొన్న అందరూ నేరస్తులవుతారు.

NOT TO BE REPUBLISHED ©KTRS

**కార్యాచరణం:** మీ స్నేహితులు ఎవరికైనా బాల్య వివాహం జరిగే పరిస్థితి ఎదురైనట్లయితే, వెంటనే పిల్లల రక్షణా సమితికి మరియు దాని సభ్యుల దృష్టికి తీసుకెళ్ళండి. లేదా 1098కు ఫోన్ చేయండి.

ముఖ్యంగా వివాహం చేసిన బాలుడు/బాలిక తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు మరియు కల్యాణ మండపం యజమానులు కూడా నేరస్తులు. ఈ చట్టం వివాహ పత్రిక టైపుచేసిన, ముద్రించిన, ముద్రణాకారులు కూడా నేరస్తులుగా చెప్పుతోంది. ఎందుకనగా, 'బాల్య వివాహం' పిల్లల హక్కుల ఉల్లంఘన, దానికి ఎవరు సహకరించిననూ లేదా దానిని ప్రశ్నించకుండా పాల్గొన్నచో లేదా మన సామాజిక బాధ్యత మరచిపోయినచో అది పిల్లల హక్కులు మరియు మానవ హక్కుల ఉల్లంఘన. అందువలన వారందరూ నేరస్తులు. ఈ దేశ ప్రజలు తమ సామాజిక బాధ్యత మరియు జవాబ్దారులను ఎవరు మరచిపోకూడదని ఈ చట్టం స్పష్టపరుస్తోంది.

**మహిళలపైన హింసాచారం:** భారతీయ మహిళలు ఎదుర్కొంటున్న చాలా సమస్యలలో హింసాచారం కూడా ఒకటి. ఇటీవల విద్య, ఆర్థిక, రాజకీయ పారిశ్రామిక రంగాలలో అభివృద్ధికొరకుస్త్రీలపైనహింసాచారాలుజరుగుతూనేఉన్నాయి.అత్యాచారం,అనాచారం,దౌర్జన్యం, వరకట్న వేధింపులు, శారీరక మరియు మానసిక వేధింపులు, గర్భస్రావానికి ప్రేరేపించడం, ఆశ్లీల పదాలు ఉపయోగించడం మొదలగు రూపాలలో హింసాచారాలు కుటుంబం లోపల, బయటా స్త్రీలపైన జరుగుతూనే ఉన్నాయి, వాటిలో కొన్ని ముఖ్య సమస్యల గురించి చర్చిద్దాం.

**వరకట్నం :** వరకట్నం అనునది భారతీయ వివాహ పద్ధతిలో చేరుకున్న ఒక ఆచరణ. ' వర' అనగా వివాహమయ్యే ప్రాప్తవయస్సు పురుషుడు, 'కట్నం' అనగా ''బహుమానాలు ఇవ్వడం'' అని అర్థం.

వివాహ సమయంలో లేదా దానికి ముందుగా లేదా వివాహానంతరం వరునికి వధువు వైపు వారు ఇచ్చే ఏదైనా ఆస్తులు, బంగారు ఆభరణాలు నగదు లేదా వాహనాలు మొదలగునవి వరకట్నం రూపాలు అవుతాయి వరకట్నం ఇవ్వడం మరియు పొందడం శిక్షార్హమైన నేరం.

వరుని వైపువారి డిమ్యాండ్ మేరకు అడిగినంత డబ్బు, బంగారు అభరణాలు మొదలగునవి ఇచ్చే సామర్థ్యం తీసున్ననూ ఇవ్వాల్సిన అనివార్యత వధువు వైపువారికి ఏర్పడితే అది ఒక రకమైన శోషణ అవుతుంది. ఈ శోషణ నుండి వధువువైపువారు తీవ్ర ఆర్థిక సంకష్టాలకు గురవుతారు.

ఈ విధంగా వరకట్నం అనేది మహిళలను పీడిస్తున్న ఒక సామాజిక పిడుగులాంటిది. వరకట్నం పేరుతో మహిళలపైన దౌర్జన్యాలకు దిగడమే కాకుండా వారిని శోషణ, హత్య, హింసలకు గురిచేయబడుతోంది.

ఇబ్బందులకు గురికావడం, వరకట్న డబ్బు దాహంతో మోసపు వివాహాలు కూడా జరుగుతాయి. వరకట్న పిడికిలినుండి తప్పించుకోవడానికి బాల్యవివాహ పద్ధతి ఆచరణకు వస్తోంది. స్త్రీ భ్రూణ హత్యలు, స్త్రీ శిశు హత్యప్రకరణలు పెరుగుతున్నాయి. వివాహ విడాకుల సంఖ్య పెరుగుతోంది.

**వరకట్న సమస్యల పరిష్కార మార్గాలు:**

**1961 వరకట్న నిషేధ చట్టం:**

వరకట్న పిడుగును శాసనాత్మకంగా నివారించడానికి భారత ప్రభుత్వం 1961లో ''వరకట్న నిషేధ చట్టం అమలు చేసింది. వరకట్నం షరతుల మేరకు వివాహం కావడాన్ని ఈ చట్టం నిషేధించింది. ఈ చట్టం ఉల్లంఘించిన వారికి ₹ 5000 జరిమానా, లేదా 6 నెలల కారాగృహవాసం లేదా రెండూ ఒకటిగా విధించవచ్చు.

NOT TO BE REPUBLISHED @KTRS

ఈ చట్టాన్ని 1986 లో సవరణ చేసి, దానిని మరింత కఠినం చేశారు. ఈ చట్టం ప్రకారం వరకట్నం ఇవ్వడం, తీసుకోవడం, ఇచ్చు నట్లు ఒత్తిడిచేయు వ్యక్తులకు 5 సంవత్సరాలకు తక్కువ కాకుండా కారాగృహ శిక్ష మరియు ₹ 15,000 లకు తక్కువ కాకుండా డబ్బు జరిమానాగా విధించవచ్చు.

వరకట్న చావు ప్రకరణలను 'భారతీయ శిక్షాస్మృతి' (న్యాయసంహిత' BNS) మరియు భారతీయ పౌర సురక్షా సంహిత (BNSS) లో చేర్చడమైంది. ఈ విచారణలను జామీను రహిత, రాజీరహిత దృష్టితో జరపాల్సి ఉంటుంది.

చట్టం ద్వారా కాకుండా జనవిద్య, కులాంతర వివాహం, ఆధునిక ప్రచార మాధ్యమాలు, స్వయం సేవా సంస్థలు మరియు మహిళాసంఘాలను ప్రోత్సహించడం ద్వారా వరకట్న పిడుగును తొలగించవచ్చు.

NOT TO BE REPUBLISHED ©KTBS

## స్త్రీ భ్రూణ హత్యలు మరియు స్త్రీ శిశు హత్యలు (Female Foeticide and Female&Infanticide)

ఆధునిక స్వతంత్ర భారతీయ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలలో స్త్రీ భ్రూణ హత్యలు, స్త్రీ శిశు హత్యలు రెండు కూడా అమానవీయ పద్ధతులు.

## స్త్రీ భ్రూణ హత్యలు (Female Foeticide)

గర్భంలోగల భ్రూణం (పిండం) ఆడ (స్త్రీ) భ్రూణమైయుండి, అది తల్లిదండ్రులకు వద్ద నుకునే స్త్రీ భ్రూణ మైతే దానిని గర్భంలో నే చంపివేయడమే స్త్రీ భ్రూణహత్య.

ఆధునిక వైద్య రంగంలో ఎక్కువ అభివృద్ధి చెందిన నేపథ్యంలో తల్లిగర్భంలో గల భ్రూణం (పిండం) ఆడ లేదా మగ అను లింగ పరీక్షా విధానాలతో పరీక్షించడానికి సాధ్యమవుతుంది.

మగ పిల్లల కోరిక వ్యామోహంతో ఆధునిక తంత్రజ్ఞాన దురుపయోగం జరుగుతుంది. స్కానింగ్ అను ఆధునిక తంత్రజ్ఞాన ఉపయోగంతో తల్లి గర్భంలోగల శిశువు జైవిక లింగాన్ని గుర్తించి, అది వద్దనుకునే ఆడ శిశువు అయితే దానిని గర్భంలోనే చంపివేయడం ద్వారా గర్భ స్రావ ప్రకరణలు పెరుగుతున్నాయి.

పేదరికం, వరకట్న భారం, నిరక్షరాస్యత, అజ్ఞానం, స్త్రీ వ్యతిరేక విషయాలు, మగ పిల్లల కోరిక మొదలగు కారణాల వలన స్త్రీ భ్రూణ హత్య ప్రకరణలు జరుగుతున్నాయి.

స్త్రీ భ్రూణ హత్య ప్రకరణలతో స్త్రీల సంఖ్యా ప్రమాణంలో తరుగుదల, లింగ ఆడ అపమౌల్యీకరణం మొదలగు దుష్పరిణామాలు ఏర్పడుతాయి.

ఆధునిక సాంకేతిక జ్ఞానం ద్వారా గర్భంలోగల జైవిక లింగాలను గుర్తించడాన్ని నియంత్రించడానికి 1994 లో ప్రసవ పూర్వ లింగ పరీక్ష తంత్రాల ప్రతిరోధక చట్టం అమల్లోకి తేవడమైంది. అయిననూ రహస్యంగా ఆడభ్రూణ హత్యా ప్రకరణలు నేటికీ జరుగుతూనే ఉన్నాయి.

> **గమనించండి:** 2011 భారతీయ జనాభా లెక్కల ప్రకారం కేరళ రాష్ట్రం మరియు పాండిచ్చేరి కేంద్ర పాలిత ప్రదేశాలను మినహాయించి మిగిలిన అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రాపాలిత ప్రదేశాలలో లింగ నిష్పత్తి పురుషుల కంటే స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది.

| 2001 నాటి జనాభాలెక్కల ప్రకారం లింగ నిష్పత్తి | | 2011 నాటి జనాభాలెక్కల ప్రకారం లింగ నిష్పత్తి | | |
|---|---|---|---|---|
| స్త్రీలు | పురుషులు | | స్త్రీలు | పురుషులు |
| 933 | 1000 | | 943 | 1000 |
| | | గ్రామీణ | 949 | 1000 |
| | | పట్టణాలు | 928 | 1000 |

@KTBS NOT TO BE REPUBLISHED

## స్త్రీ శిశు హత్యలు (Female Infanticide)

''జననం తరువాత ఆడ బిడ్డలను హత్య చేయు కౄరమైన పద్ధతే స్త్రీ శిశు హత్య'' ఇటీవలి రోజులలో శిశు హత్యా ప్రకరణలు చాలా తక్కువ అయ్యాయి.

స్త్రీ శిశు హత్యలాంటి హేయమైన కృత్యాలను అరికట్టడానికి ప్రభుత్వం ప్రతిరోధక చట్టం అమలు చేసింది స్త్రీ భ్రూణహత్య మరియు స్త్రీ శిశు హత్యలు రెండూ శిక్షార్హమైన నేరాలవుతాయి.

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. రాజ్యాంగంలోని ____________ విధి పిల్లలను శ్రమకు గురిచేయడం చట్ట విరుద్ధం అని ప్రకటించింది.
2. ''బాల కార్మిక నిషేధ చట్టం'' ____________ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది.

3. బాలకార్మికుల సంక్షేమానికి __________ లో ''జాతీయ విధానం'' అమల్లోకి వచ్చింది.

4. వరకట్న నిషేధ చట్టం మొదట __________ లో అమల్లోకి వచ్చింది.

5. బాల్యవివాహ నిషేధ చట్టం మొదట అమల్లోకి వచ్చిన సంవత్సరం __________ .

**II. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో జవాబులివ్వండి.**

6. భారతదేశం యొక్క ఏవైనా రెండు సామాజిక సవాళ్ళను పేర్కొనండి.

7. బాలస కార్మికులు అనగా ఎవరు?

8. స్త్రీ భ్రూణ హత్య అనగానేమి?

9. స్త్రీ శిశు హత్య అనగానేమి?

10. బాల్య వివాహం అనగానేమి?

**III. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి.**

11. బాల కార్మిక సమస్యకు కారణాలేవి ? తెల్పండి.

12. బాల కార్మిక సమస్యల వల్ల కలుగు పరిణామాలేవి ?

13. బాల కార్మిక సమస్యల నిర్మూలనా విధానాలేవి ? వివరించండి.

14. వరకట్న పిడుగునుండి ఏర్పడు దుష్పరిణామాలేవి?

15. వరకట్న సమస్యలకు పరిష్కార మార్గాలేవి?

16. బాల్య వివాహపు పరిణామాలేవి ?

**IV. కార్యాచరణం.**

1. మీ ఊరి సామాజిక సవాళ్ళను పట్టీ చేసి, వాటికి పరిష్కారాలు రాయండి.

**V. కార్యయోజనం.**

1. మీ పాఠశాలకు న్యాయనిపుణులను పిలిచి, బాల్య వివాహం, బాలకార్మికతనం మరియు శిశు హత్యలకు సంబంధించి చిన్న చట్టాల గురించి ఉపన్యాసం ఏర్పరచండి.

NOT TO BE REPUBLISHED @KTBS

భూగోళ శాస్త్రం

అధ్యాయం – 25

# భారతదేశ భూవినియోగం మరియు వ్యవసాయం

P3L8K6

**ఈ అధ్యాయంలో మీరు కింది అంశాలు తెలుసుకుంటారు.**

- భూవినియోగంపై ప్రభావం చూపు అంశాలు.
- భూవినియోగ విధానాలు
- వ్యవసాయం అర్థం, ప్రాముఖ్యత.
- వ్యవసాయ విధాలు
- పంటల పంపకం, పంటల మాదరీని నిర్ధారించు అంశాలు.
- ఆహార పంటలు, వాణిజ్య పంటలు, నార పంటలు, పానీయ పంటలు, తోటల పెంపకం, పుష్ప వ్యవసాయం.

NOT TO BE REPUBLISHED ©KTBS

**భూవినియోగం**

భూమి నైసర్గిక వనరులలో చాలా ముఖ్యమైనది. దీనిని సాగుబడి, అరణ్యాలు, పచ్చిక బయళ్ళు, బీడుభూములు, వ్యవసాయేతర వినియోగం–ఇలా వివిధ ఉద్దేశాలకు ఉపయోగించడాన్నే భూవినియోగం అంటారు.

**భూవినియోగంపై ప్రభావం చూపు అంశాలు:**

భూమిని వాటి గుణ లక్షణాలు మరియు అవసరాల కనుగుణంగా వివిధ ఉద్దేశాలకు ఉపయోగిస్తారు. భూవినియోగంపైన చాలా నైసర్గిక, ఆర్థిక, సామాజిక అంశాలు ప్రభావం చూపుతాయి. **నైసర్గిక అంశాలు :** వాటిలో భూస్వరూపాలు, శీతోష్ణ స్థితి, మట్టి లక్షణాలు, స్వాభావికంగా ప్రభావం చూపుతాయి. **ఆర్థిక అంశాలు :** భూసాగుబడి, జనాభా, వ్యవసాయ ఉత్పత్తుల అవసరాలు, ఆర్థిక, ఉద్యోగ, **సామాజిక అంశాలు :** ప్రజల మనోభావాలు, సామాజిక పరిస్థితి, ఇతర అంశాలైన సాంకేతికత, నీటిపారుదల సౌకర్యం, మానవుల సామర్థ్యం భూయజమాన్యం మొదలైనవి.

**భూవినియోగ విధాలు (Types of Land use):**

భారతదేశంలో లభించు భూమి వినియోగాన్ని వివిధ రకాలుగా విభజించబడింది. (1) నిఖర సాగుబడి క్షేత్రం, (2) అటవీభూములు (3) వ్యవసాయేతర భూవినియోగం, (4) బీడు భూములు (5) పచ్చిక బయళ్ళు (6) ఉపయోగించని వ్యవసాయ యోగ్య భూమి మొదలగునవి.

1) **నిఖర సాగుబడి క్షేత్రం:** ఇది భారతదేశ భూవినియోగ విధాలలో అత్యంత ప్రముఖమైనది. భారతదేశ వ్యవసాయ ప్రధాన ఆర్థికతకు అనుగుణంగా చాలా ఎక్కువ భూమిని సాగుబడికి ఉపయోగించబడుతోంది. భారతదేశం ప్రపంచంలో సాగుబడి క్షేత్ర వైశాల్యంలో అమెరికా సంయుక్త రాష్ట్రాల తరువాత రెండవ స్థానంలో ఉంది. హర్యానా, పంజాబ్, పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, బీహార్లలో నిఖర సాగుబడి క్షేత్రం 60 శాతం కంటే ఎక్కువగా ఉంది.

2) **అరణ్య భూమి:** భారతదేశంలో సమీక్షకులోబడిన మొత్తం భూప్రదేశం 21.71 శాతం మాత్రమే అరణ్యాలతో కూడియుంది. అది 1950–51లో 16.2 శాతం ఉండేది. జాతీయ అరణ్యయోజన ప్రకారం 33 శాతం అరణ్యాలుండాలి. అందువల్ల అరణ్య భూమిని పెంచడానికి కావలసి నన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి.

3) **వ్యవసాయేతర భూవినియోగం:** సాగుబడి, అరణ్యక్షేత్ర వైశాల్యం వదిలి వ్యవసాయేతర వినియోగానికి ఎక్కువ భూమిని ఉపయోగించబడుతోంది. కట్టడ నిర్మాణాలు, జలాశయాలు, పరిశ్రమలు, రహదారులు మొదలగువాటి నిర్మాణం కొరకు ఎక్కువ భూమిని ఉపయోగిస్తున్నారు.

4) **బీడు భూములు:** జనాభా అధికమయ్యే కొద్దీ వ్యవసాయోత్పత్తులపైన ఎక్కువ ఒత్తిడి కలిగి, దానికి అనుగుణంగా ఎక్కువ క్షేత్రాన్ని సాగుబడికి ఉపయోగించబడింది. అంతేగాక బీడు పడిన, వ్యవసాయానికి యోగ్యం కాని భూప్రదేశాలను కూడా సాంకేతిక అలవడికతో నేడు వ్యవసా యానికి ఉపయోగించబడింది.

5) **పచ్చిక బయళ్ళు:** వ్యవసాయ ప్రదేశం విస్తరించడంతోపాటు పచ్చిక బయళ్ళ క్షేత్రం నిరంతరంగా తక్కువ అయింది. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం ఎక్కువ పచ్చిక బయళ్ళ ప్రదేశం కల్గియుంది. పంజాబ్, హర్యానా రాష్ట్రాలు చాలా తక్కువ పచ్చిక బయళ్ళు కల్గియున్నాయి.

6) **వినియోగించని వ్యవసాయ యోగ్య భూమి:** భారతదేశ వివిధ భాగాలలో గతంలో వ్యవసాయానికి వినియోగిస్తున్న కొన్ని భాగాలు నేడు మట్టియొక్క రసాయనిక సంయోజనాల మార్పుల వల్ల నిరుపయోగంగా పరిణమించాయి.

NOT TO BE REPUBLISHED @KTBS

## వ్యవసాయం

వ్యవసాయం మానవుని పురాతన వృత్తులలో ఒకటి. నాగరికత ప్రారంభం నుండి కూడా మానవుడు ఈ వృత్తిలో మెలిగాడు. వ్యవసాయాన్ని భూమిని దున్నే (చీల్చే) కళ అని వ్యాఖ్యానించడమైంది. సరళంగా భూమిని దున్ని, మొక్కలను పోషించి, దాని నుండి మానవులు మరియు ప్రాణులు ఉపయోగం పొందుటనే వ్యవసాయం లేదా కృషి అని పిలుస్తారు. విస్తారమైన అర్థంలో ఇది మత్స్య సంపద, పాడిపరిశ్రమ (పశువుల పెంపకం) అడవుల పెంపకాలు కూడా ఇందులో ఉంటాయి.

**వ్యవసాయ ప్రాముఖ్యత:** వ్యవసాయం భారతీయుల ముఖ్య ఉద్యోగం ఇది దేశంలోని అన్ని భాగాలలో వివిధ రూపాలు, వివిధ ఉత్పాదన పని చేయడం చూడవచ్చు. దేశంలోని అధిక జనాభాకు వ్యవసాయం ఆహార ధాన్యాలను ఒదిగిస్తున్నది. వ్యవసాయం జీవనాధార ఉద్యోగమై, మిగిలిన రంగాలన్నింటికంటే ఎక్కువ ప్రజలకు ఉద్యోగావకాశాలు ఇచ్చింది. భారతదేశం ఉత్పత్తి

చేస్తున్న చాలారకాల వ్యవసాయోత్పత్తులు, ముడిపదార్థాల ఆధారంగా అసంఖ్యాక పరిశ్రమలను పోషిస్తున్నాయి. ఉదాహరణ: రసాయనిక ఎరువులు, కీటకనాశినులు, యంత్రోపకరణ పరిశ్రమలు మొదలగునవి. వ్యవసాయం సంచారరవాణా వ్యాపారం మొదలైన చాలా రకాల తృతీయ ఆర్థిక ఉద్యోగాలను పోషించింది.

**వ్యవసాయ విధాలు:**

1) **సాంద్ర వ్యవసాయం (Intensive Farming):** ఒక ఏడాదిలో ఒకే వ్యవసాయ క్షేత్రం లో 2–3 పంటలు పండించడాన్ని సాంద్ర వ్యవసాయం అని పిలుస్తారు. భారతదేశంలో జనాభా అధికమైనందున, వ్యవసాయ క్షేత్రంపైన ఒత్తిడి పెరుగుతోంది. అందువలన అధిక జనాభాగ కల్గిన వ్యవసాయ ఉత్పత్తులకు ఎక్కువ డిమ్యాండ్ ఉంది. సారవంతమైన ప్రదేశాలలో ఇలాంటి వ్యవసాయం రూఢీలో ఉంది.

2) **జీవనాధార వ్యవసాయం (Subsistance Farming):** రైతులు తమ జీవనానికి అవసరంగల ఉత్పత్తులు పండించడాన్ని జీవనాధార వ్యవసాయం అని పిలుస్తారు. ఈ వ్యవసాయ పద్ధతిలో రైతులు ఆహారధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు మొదలగు వాటిని పండిస్తారు. ఈ వ్యవసాయంలో రెండు రకాలున్నాయి. (ఎ) స్థిర (నిశ్చల) వ్యవసాయం, (బి) స్థళాంతర వ్యవసాయం.

   ఎ) **స్థిర వ్యవసాయం:** ఏదైనా ఒక ప్రదేశంలోని ప్రజలు శాశ్వతంగా స్థిరపడి వ్యవసాయం చేయడాన్ని స్థిర వ్యవసాయం అని పిలుస్తారు. ఈ వ్యవసాయం సాంప్రదాయకమైనదైయుండి, చిన్న సాగుబడులు కల్గియుంటుంది.

   బి) **స్థళాంతర వ్యవసాయం:** ఏదైనా ఒక ప్రదేశంలోని ప్రజలు స్థిరంగా స్థిరపడకుండా అక్కడున్న అడవులు నరికి వ్యవసాయం చేస్తారు. ఒకట్రెండు సంవత్సరాలు వ్యవసాయం చేసి, అక్కడిమట్టి సారవంతం తక్కువయ్యాక వేరే ప్రదేశాలకు వెళ్ళి వ్యవసాయం చేస్తారు. ఇలాంటి వ్యవసాయాన్ని స్థళాంతర వ్యవసాయం అని అంటారు. నేడు దీనిని నిషేధించడమైంది.

3) **వాణిజ్య వ్యవసాయం:** వ్యాపార ఉద్దేశంకొరకు చేపట్టు వ్యవసాయాన్ని వాణిజ్య వ్యవసాయం అని అంటారు. పొగాకు, చెరకు, ప్రత్తి, తేయాకు, కాఫీ, రబ్బర్, ఇత్యాది వాణిజ్య వ్యవసాయ పంటలు.

4) **మిశ్రమ వ్యవసాయం:** వ్యవసాయ భూమిని పంటలు పండించడమేకాక పశువుల పెంపకం, కోళ్ళ పెంపకం, తేనెటీగల పెంపకం, పందుల పెంపకం, పట్టు వ్యవసాయం మొదలగు ఉద్దేశాలకు కూడా ఉపయోగిస్తారు. దీనిని మిశ్రమ వ్యవసాయం అంటారు.

NOT TO BE REPUBLISHED @KTBS

5) **తోటలు పెంపకం:** భారతదేశ ముఖ్య వ్యవసాయ పద్ధతులలో తోటల పెంపకం కూడా ఒకటి. కాఫీ, తేయాకు, రబ్బర్, తోటల పెంపక పంటలలో ముఖ్యమైనవి. ఒకే పంటను విశాలమైన తోటలలో పండించబడుతాయి.

**పంటల మాదరి (Cropping Pattern):** ఏదైనా ఒక ప్రదేశం ఒక నిర్దిష్ట కాలావధిలో చాలా పంటలతో ఆవరించిఉంటే, వాటి నిష్పత్తిని పంటల మాదరి అని అంటారు. పంటల మాదరిలో ముఖ్యంగా ఆహార ధాన్యాలు, ఆహారేతర లేదా వాణిజ్య పంటలు అని రెండు రకాల పంటల నిష్పత్తిని చూడవచ్చు. భారత దేశంలో ఏదైనా ఒక ప్రదేశం పంటలమాదరి ముఖ్యం గా భూస్వరూపం, శీతోష్ణ స్థితి, మట్టి, నీటి సరఫరా, ఆర్థిక అంశాలు, సామాజిక అంశాలు, సాం కేతిక జ్ఞానాలను ఆధారపడి ఉంటుంది.

**పంటల మాదరిని నిర్ధారించు అంశాలు:** ఏదైనా ఒక ప్రదేశంలోని పంటలు అక్కడగల నైసర్గిక, ఆర్థిక, సామాజిక మరియు రైతుల మనోభావాలు మొదలైన అంశాలతో నిర్ణయించబడుతుంది.

1) **నైసర్గిక అంశాలు:** నైసర్గిక అంశాలలో భూస్వరూపం, శీతోష్ణ స్థితి, వర్షం ముఖ్యమైనవి. పంటల మాదరీని నిర్ణయించడంలో ప్రముఖ పాత్ర వహిస్తాయి.

2) **ఆర్థిక అంశాలు:** భారతదేశ కొన్ని విశాలమైన సాగుబడులు కలిగిన ప్రదేశాలలో ముఖ్యం గా అధిక వాణిజ్య ఉత్పత్తులు పండించబడుతాయి. దీని ముఖ్య ఉద్దేశం అధిక ఆర్థిక లాభం పొందడం.

3) **సామాజిక అంశాలు:** ముఖ్యంగా సామాజిక అంశాలైన సంప్రదాయం, మూఢనమ్మకాలు, నిరక్షరాస్యత మొదలగు అంశాలు కూడా పంటల మాదరీని నిర్ణయించడంలో ముఖ్యపాత్ర వహిస్తాయి.

4) **రైతుల మనోభావాలు:** ఏదైనా ఒక ప్రదేశంలోని పంటల మాదరిలో రైతుల ధోరణులు ముఖ్య ప్రభావం చూపుతాయి. ఉదాహరణకు: ఉత్తర కర్నాటకలో రైతులు మొదట జొన్నలు, గోధుమలు ఎక్కువగా పండించేవారు. అయితే ఇటీవల ఆర్థిక లాభాలనిచ్చు సూర్యకాంతి, శెనగలు, కందులు, ఉల్లి పంటలు పండిస్తున్నారు.

పై అంశాలేకాకుండా నీటి సరఫరా, రవాణా సంపర్కం, మార్కెట్, సంస్కరణా వంగడాలు రసాయనిక ఎరువులు, భూ సంస్కరణలు, మొదలగునవి కూడా పంటల మాదరీపైన ప్రభావం చూపుతాయి.

@KTBS NOT TO BE REPUBLISHED

**ಋతు పంటలు లేదా పంటకాలాలు (Crop seasons):** భారతదేశంలో ఏడాదిలోని అన్ని కాలాలలో వివిధ ప్రదేశాలలో పంటలు పండిస్తారు. ఇలా దేశమంతటా సంవత్సరంలో ఒకానొక భాగంలో పంటలు పండించడం చూడవచ్చు, దేశంలో మూడు వ్యవసాయ కాలాలు కనబడుతాయి.

1) తొలకరి వ్యవసాయం లేదా ఖరీఫ్ పంటలు
2) రబీపంటలు
3) వేసవి లేదా జేడ్ పంటలు

1) **తొలకరి లేదా ఖరీఫ్ పంటలు:** నైఋతి మాన్సూన్ పవనాల అవధి వ్యవసాయాన్ని తొలకరిపంటలు లేదా ఖరీఫ్ పంటలు అంటారు. పంటలను జూన్ లేదా జులైనెలలో విత్తనాలు విత్తి సెప్టెంబర్ మరియు అక్టోబర్ నెలలలో పంటలు కోస్తారు. దేశంలోని ఎక్కువ భాగం ఈ అవధిలో సాగుబడికి చేపట్టుతారు వరి, రాగులు, పత్తి, జొన్నలు, మొక్క జొన్నలు, నూనెగింజలు ఈ కాలంలోని ముఖ్య పంటలు.

2) **చలికాలం వ్యవసాయం లేదా రబీ పంటలు:** ఇది చలికాలంలో వర్షం కురియు ప్రదేశాల ముఖ్య సాగుబడికాలం, వాయువ్య భారతదేశంలోని పంజాబ్, హర్యానా, జమ్ము మరియు కాశ్మీర్, ఉత్తర ప్రదేశ్ అలాగే దక్షిణ భారత దేశంలోని ఆంధ్రప్రదేశ్, తమిళనాడులు ఈ కాలం వ్యవసాయానికిలోబడినాయి. వాయువ్య భారతదేశంలో గోధుమలు అతిముఖ్య రబీలేదా చలికాలం పంటలు. చలికాలంలో చల్లటి సమశీతోష్ణస్థితి కలిగిన తుంపర వర్షాలతో కూడిన శీతోష్ణస్థితి ఉంటుంది. ఇది గోధుమ పంటలకు అత్యంత అనుకూలమైనది. అక్టోబర్, నవంబర్ నెలలలో విత్తనాలు విత్తి ఫిబ్రవరి – మార్చి కాలం లో పంటలు కోస్తారు.

3) **వేసవి లేదా జేడ్ పంటలు:** రబి మరియు ఖరీఫ్ పంటల మధ్య కాలంలో కూడా భారతదేశ చాలాచోట్ల వ్యవసాయం కనబడుతుంది. వేసవిలోని ఈ వ్యవసాయాన్ని జేడ్ వ్యవసాయం అని పిలుస్తారు. ద్విదళ ధాన్యాలైన ఉద్దులు, పెసర్లు, నూనెగింజలు, కూరగాయలు ఈ అవధిలో పండిస్తారు.

**ప్రముఖ పంటలు:** భారతదేశం ప్రపంచ ప్రముఖ వ్యవసాయ దేశాలలో ఒకటి అయింది. హరిత గృహ పరిణామంగా భారతీయ వ్యవసాయ క్షేత్రం నీటి పారుదల, ఆధునిక యంత్రోపకరణాలు, రసాయనిక ఎరువులు, అధిక దిగుబడులనిచ్చు వంగడాలు క్రిమినాశినులు మరియు రోగ నాశకాలు మొదలగు వాటిని ఉపయోగించుకొని కావలసిన అభివృద్ధి సాధించింది. దీనికితోడు ఆహారధాన్యాల ఉత్పాదనలో గణనీయమైన అభివృద్ధి సాధించింది. భారతదేశం ఉత్పత్తి చేస్తున్న పంటలలో ఆహార ధాన్యాలు, వాణిజ్య పంటలు, నారపంటలు (జనుము), పానీయ పంటలు ముఖ్యమైనవి.

©KTBS
NOT TO BE REPUBLISHED

### 1) ఆహార పంటలు ( Food Crops)

**వరి:** భారతదేశం ఉత్పాదిస్తున్న ఆహార ధాన్యాలలో వరి చాలా ముఖ్యమైనది. భారతదేశం ప్రపంచంలో చాలా ఎక్కువ వరి క్షేత్రాన్ని కల్గియుంది, ఉత్పాదనలో చైనా తరువాత రెండవ స్థానంలో ఉంది. దేశంలోని ఎక్కువ మంది వరినే ప్రముఖ ఆహార ధాన్యంగా ఉపయోగిస్తారు. వరి ముఖ్యంగా ఖరీఫ్ పంట. వరి పంటకు 25°C ఉష్ణోగ్రత మరియు 100 నుండి 200 సెం.మీ వర్షపాతం అవసరం. సారవంతమైన ఒండ్రుమట్టి, బంకమట్టి వరిపంటకు అనుకూలమైనది. పంటకోతకు వచ్చేవరకు పైరు అడుగు భాగంలో నీరు నిల్వ ఉండాల్సినందున సమతలమైన భూమి కావాలి. తక్కువ వర్షం కురిసే చోట్ల నీటి పారుదల అవసరం.




పశ్చిమ బెంగాల్ భారతదేశంలో చాలా ఎక్కువ వరి పండించు రాష్ట్రం. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా, కర్నాటక, ఉత్తరప్రదేశ్, పంజాబ్ వరి పండు ఇతర ప్రముఖ రాష్ట్రాలు:.

**గోధుమ:** ఇది భారతదేశ చలికాలంపు (రబీ) ముఖ్య పంట. మన దేశం గోధుమ ఉత్పాదనలో కావలసిన ప్రగతి సాధించింది. గోధుమలు ఎగుమతి చేయు ప్రపంచ ప్రముఖ దేశాలలో ఒకటి. గోధుమ పంటకు 10°C నుండి 15°C ఉష్ణోగ్రత 50 నుండి 70 సెం.మీ వర్షపాతం అవసరం ఇసుక మిశ్రిత బంకమట్టి, నల్లరేగడి మట్టిలో గోధుమలు బాగా పండుతాయి.




@KTBS NOT TO BE REPUBLISHED

ఉత్తర మైదానాలైన పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్‌లో గోధుమలు ఎక్కువగా పండిస్తారు పంజాబ్ గోధుమ కణజం (ధాన్యం నిల్వ) అంటారు. మధ్యప్రదేశ్, బీహార్, రాజస్తాన్, గుజరాత్, కర్నాటకలోని ఉత్తర భాగం, మహారాష్ట్రగోధుమలు పండించు ఇతర రాష్ట్రాలు. ఉత్తర భారత దేశం గోధుమల ఉత్పాదనలో ప్రథమ స్థానం పొందింది.

**వాణిజ్య పంటలు (Commercial Crops)**

1) **చెరకు (Sugarcane):** ఇది భారతదేశ అతి ముఖ్య వాణిజ్య పంట. భారతదేశంలో చెరకు వ్యవసాయం చాలా ప్రాచీన కాలం నుండి కూడా రూఢీలో ఉంది. దీనిమూలం భారతదేశమే. ప్రపంచంలో చెరకు ప్రదేశం, ఉత్పాదనలో బ్రెజిల్ తరువాత రెండవ స్థానం పొందింది. ఇది వార్షిక పంట నీటి పారుదల ప్రదేశంలో పండే పంట. ఈ పంటకు ఎక్కువ ఉష్ణోగ్రత, తేమాంశం కల్గియున్న శీతోష్ణస్థితి అవసరం. దీనికి 21°C నుండి 26°C ఉష్ణోగ్రత 100 నుండి 150 సెం.మీ. వర్ష పాతం కావాలి. ఒండ్రుమట్టి, నల్లరేగడి మట్టిలో చెరకు బాగా పండుతుంది. ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటక, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో చెరకు ముఖ్య వాణిజ్య పంట. భారతదేశ చాలా రాష్ట్రాలలో దీనిని పండిస్తున్నారు.

NOT TO BE REPUBLISHED © KTBS

**మీకిది తెలిసుండనీ:**

- చెరకు అఫిసినేరయ్ గుంపుకు చెందిన బహు వార్షిక మొక్క. దేశంలోని చక్కెర పరిశ్రమ, సమూహ పరిశ్రమలు, బెల్లం తయారీ, ఆల్కహాల్ పరిశ్రమలు, చెరకు ఉత్పాదనపై ఆధారపడ్డాయి. అంతే గాక చెరకు పిప్పి కాగిత పరిశ్రమలో ముఖ్య ముడి పదార్థం.
- భారతదేశంలో చెరకు ఉద్పాదనకు ఉపయోగిస్తున్న పద్ధతులలో గెణుపు పద్ధతి *(Ratoon System)* చాలా ముఖ్యమైనది. ముందుగా చెరకు ముక్కలు నాటిగడను పొందిన తరువాత దాని గెణుపు వదిలి దున్ని, గెణుపు చిగురించిన తరువాత మరొక గడలను పొందుతారు. దీనినే 'గెణుపు పద్ధతి' అంటారు.

2) **పొగాకు (Tobacco):** భారతదేశం పొగాకు ఉత్పాదనలో ప్రపంచంలోనే మూడవ స్థానం పొందింది. పొగాకును బీడి, సిగరెట్, హుక్కా, నస్యం తయారీ మరియు తినడానికి ఉపయోగిస్తారు. పొగాకు సేవనం ఆరోగ్యానికి హానికరం అని తెలిసినమూ, నేడు ప్రపంచ మార్కెట్లో పొగాకు, దానితో తయారు చేసిన వస్తువుల అవసరాలు రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. ఇది ఉష్ణవలయ పంట. $21^0C$ నుండి $27^0C$. ఉష్ణోగ్రత అవసరం. సాధారణ వర్షం కురియు ప్రదేశం అవసరం.

వర్షపాతం సరాసరి 50 సెం.మీ కావాలి ఇసుక మిశ్రిత మట్టి, రసాయనిక ఎరువులు అవసరం. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, కర్నాటక, బీహార్, తమిళనాడు, మహారాష్ట్రలలో పొగాకు ఉత్పాదిస్తారు. కర్నాటకలోని బెళగావి జిల్లాలోని నిప్పాణి నగరం పొగాకు మార్కెట్ కేంద్రం అయింది.

**మీకిది తెలిసుండనీ:**
పొగాకు 'నికోషియాన' వర్గానికి చెందిన మొక్క. దీని మూలం దక్షిణ అమెరికాలోని యాండిస్ పర్వత ప్రదేశం. జీన్ నికోట్ అనునతడు దీనిని ఫ్రాన్స్‌కు పరిచయం చేశాడు. అక్కడి నుండి భారతదేశానికి పోర్చుగీసులు 17వ శతాబ్దంలో పరిచయం చేశారు.

## నార పంటలు (Fibre Crops)

ప్రత్తి, జనుము భారతదేశం ఉత్పాదిస్తున్న చాలా ముఖ్య నారపంటలు. ఇవి ప్రత్తి బట్టల పరిశ్రమ, జనుప నార పరిశ్రమలను పోషిస్తున్నాయి.

1) **ప్రత్తి (Cotton):** భారతదేశం ఉత్పాదించు నారపంటలలో ప్రత్తి ప్రముఖమైనది. ముడి ప్రత్తిని యంత్రాలలో ముడి పదార్థంగా ఉపయోగించడమే కాక, అధిక ప్రమాణంలో ప్రత్తిని ఎగుమతి చేసి, విదేశీ వినిమయాన్ని పొందుతోంది. భారతదేశం ప్రత్తి పండించు ప్రదేశాలలో ప్రపంచంలోనే మొదటిది. ఉత్పాదనలో రెండవ స్థానం పొందింది. ప్రత్తి ఉష్ణమండల. మరియు ఉపఉష్ణమండల పంట. దీని ఉత్పాదన $20^0$C నుండి $25^0$C ఉష్ణోగ్రత అవసం. సుమారు 75 నుండి 150 సెం.మీ కంటే వర్షం కురియు ప్రదేశాలలో పండించవచ్చు. నల్లరేగడి మట్టి, ఒండ్రుమట్టిలలో పండించవచ్చు. అయితే తేమాంశాన్ని పట్టి ఉంచుకొను మట్టి దీనికి చాలా మంచిది. దీనిని తొలకరి (ఖరీఫ్) పంటగా పండిస్తారు. గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, హర్యానా, కర్నాటక, మధ్యప్రదేశ్లో ప్రత్తిని పండిస్తారు.

©KTBS NOT TO BE REPUBLISHED

## పానీయ పంటలు (Beverage Crops)

భారతదేశం ఉత్పాదిస్తున్న ముఖ్య తోటల పెంకక పంటలైన తేయాకు, కాఫీ ముఖ్య పానీయ పంటలు. భారతదేశం ప్రపంచంలో ఈ పంటలను ఉత్పాదించు, ఎగుమతి చేయు ప్రముఖ దేశం.

**మీకిది తెలిసుండనీ:**
తేయాకు థీయాన్ అను ఉత్తేజకారకాలను కలిగియుంటుంది. అస్సాం, పశ్చిమ బెంగాల్, తమిళునాడు, కేరళ, త్రిపుర, హిమాచల్ ప్రదేశ్, కర్నాటక, అరుణాచల్ ప్రదేశ్, నాగాల్యాండ్ మణిపూర్‌లలో తేయాకు తోటలను చూడవచ్చు.

1) **తేయాకు (Tea):** తేయాకు భారతదేశంలో మాత్రమే గాక ప్రపంచంలోనే చాలా ముఖ్యమైన పానీయం. భారతదేశం నేడు తేయాకు రంగంలో రెండవ స్థానంలో ఉంది. ఉత్పాదనలో ప్రపంచంలోని మొదటి స్థానం పొందింది. చాలా కాలం వరకు అంతర్జాతీయ మార్కెట్లో

భారతదేశం ఎగుమతి ఆధిపత్యాన్ని పొంది ఉండేది. తేయాకు అపారమైన ఉద్యోగావకాశాలను ఒదిగించడం వలన ప్రాముఖ్యత పొందింది. తేయాకు ఉష్ణవలయ, ఉప ఉష్ణవలయాలలో పండు నిత్య హరిద్వర్ణ బహువార్షిక పంట సరాసరి ఉష్ణోగ్రత 210C ఉపయోగకరం. 150–200 సెం. మీ. వర్షం అవసరం. క్రుళ్ళిన జైవికాంశాలుగల, నీరు సులభంగా ఇంకిపోవునటువంటి ఇసుక మిశ్రిత బంకమట్టి తేయాకు వ్యవసాయానికి ఉత్కృష్టమైనందువలన సుమారు 1200 నుండి 2400 మీ. ఎత్తుగల ఏటరాలు ప్రదేశాలలో పండిస్తారు. అస్సాం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు మరియు కేరళలలో తేయాకు వ్యవసాయంచూడవచ్చు. భారతదేశం తేయాకు ఎగుమతికి ప్రసిద్ధి చెందింది.

## వ్యవసాయాభివృద్ధిలో తోటల పెంపకం, మరియు పుష్పవ్యవసాయం పాత్ర:

భారతదేశం ఆహార పంటలు, వాణిజ్య పంటలు, నారపంటలేకాకుండా తోటల పెంపకం పంటలు, పుష్ప వ్యవసాయం (పూల పెంపకం) ఇటీవల ఎక్కువగా అభివృద్ధి చెందింది. పరిశోధనా సంస్థల పాత్ర చాలా మహత్తరమైంది.

**మీకిది తెలిసుండనీ:**

భారతదేశంలో వ్యవసాయ క్షేత్ర పరిశోధనలో

- I CAR (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రిసర్చ్).
- I I H R (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చరల్ రిసర్చ్) మొదలగు సంస్థలు కార్యం నిర్వహిస్తున్నాయి.

**1) తోటల పెంపకం పంటలు (Horticultural crops):** తోటల పెంపకంలో పండ్లు, కూరగాయలు, పూల ఉత్పాదనలతో కూడి ఉంది. ఇది చాలావరకు అల్పావధి లేదా నియమితకాలం అనగా నిర్దిష్ట అవధిలో ఫలాలనిచ్చు పంటలతో కూడి యుంది. తోటల పెంపక వ్యవసాయం ఇతర వ్యవసాయ పద్ధతుల కంటే ఎక్కువ సాంద్రతగల మరియు వాణిజ్య మాదరి పంట.

భారతదేశంలో మామిడి, అరటి, సపోట, నిమ్మజాతి పండ్ల ఉత్పాదనలో ప్రపంచంలోనే మొదటి స్థానం పొందింది. దీనివల్ల ప్రభుత్వం తోటల పెంపక వ్యవసాయానికి ఎక్కువ ప్రాముఖ్యతనిచ్చింది. ఈ రంగం అపారమైన అభివృద్ధి సాధించింది. తోటల పెంపక వ్యవసాయం యొక్క ఈ పురోగతిని **'సువర్ణ క్రాంతి' (Golden Revolution)** అని పిలుస్తారు. తోటల పెంపకానికి అవసరమైన అన్ని భౌగోళిక వైవిధ్యమయ భూస్వరూపాలు, శీతోష్ణస్థితి, మట్టి, నీటి పారుదల సౌకర్యం, కార్మికులు, మార్కెట్, ప్రభుత్వ ఉత్తేజనం మొదలగునవి దేశంలో ఎక్కువ పూరకమైనవి.

**మీకిది తెలిసుండనీ:**

తోటల పెంపకం ఉత్పాదనా ప్రదేశాలను మార్కెట్లకు సంపర్కించు మహత్తర పథకాన్ని చేపట్టడమైంది. మార్కెట్లు చుట్టుప్రక్కల ఉత్పాదనా ప్రదేశాలతో నేరుగా సంపర్కం కల్గియుంటాయి. దీనిని టర్మినల్ మార్కెట్ **(Terminal Market)** అని అంటారు.

@KTBS NOT TO BE REPUBLISHED

## పుష్ప వ్యవసాయం (Floriculture):

భారతదేశ వ్యవసాయ పద్ధతులలో పుష్ప వ్యవసాయం కూడా ఒకటి. పూలు పండించు కళ భారతీయులకు చాలా పురాతన కాలం నుండి కూడా తెలిసింది. వాణిజ్య మాదరి పుష్ప వ్యవసాయం లేదా సేద్యాన్ని ఫ్లోరికల్చర్ అని పిలుస్తారు. భారతదేశం పండించు పూలలో మల్లె, చెండుమల్లె, సంపంగి, కాగడాలు, చేమంతి, కనకాంబరం, గులాబి, లిల్లి మొదలగునవి ముఖ్యమైనవి. సాంప్రదాయ రీతి పూలకంటే పొడవుగా కత్తరించిన (Cut Flowers) గులాబి, ఆర్కిడ్, లిల్లి, గ్లాడియోలస్, కారనేషన్, ఆంథోరియం మొదలగు పూలకు అపారమైన గిరాకీ ఉంది. వీటి ఉత్పాదన ఎక్కువ ప్రాముఖ్యం పొందింది.

పుష్ప వ్యవసాయం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పరిమితమైంది. తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, హిమాచల ప్రదేశ్, హర్యానా, రాజస్తాన్ మొదలగు రాష్ట్రాలు పుష్ప వ్యవసాయం చేస్తున్నాయి. భారతదేశ వ్యవసాయం ప్రస్తుత వైవిధ్యతను మైమరిపిస్తున్నాయి. దీనివల్ల పుష్ప వ్యవసాయం పారిశ్రామిక పద్ధతిలో అభివృద్ధి చెందడానికి ఉత్తమ అవకాశాలున్నాయి. తోటంపెంపకం పంటలు మరియు పుష్ప వ్యవసాయం ఇటీవలి రోజులలో వ్యవసాయ రంగంలో ముఖ్యమైన ఆర్థికత్వం పొందాయి. ఇవి రైతులకు ఇతర వ్యవసాయాల అభివృద్ధికి పూరకంగా ఉన్నాయి.

NOT TO BE REPUBLISHED @KTBS

### అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1) భూమిని వివిధ ఉద్దేశాలకు ఉపయోగించడాన్ని __________ అంటారు.

2) ఒకే వ్యవసాయ క్షేత్రంలో ఒక సంవత్సరంలో రెండు మూడు పంటలు పండించడాన్ని __________ అని పిలుస్తారు.

3) రైతులు తమ జీవనానికి అవసరమైన పంటలు మాత్రం పండించడాన్ని __________ వ్యవసాయం అని అంటారు.

4) తోటల పెంపకం వ్యవసాయంలో జరిగిన అపారమైన ప్రగతిని __________ అంటారు.

5) భారతదేశంలో చాలా ఎక్కువగా వరి పండించు రాష్ట్రం __________.

6) వేసవి కాల వ్యవసాయాన్ని __________ అంటారు.

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి.**

7) భూవినియోగం పైన ప్రభావం చూపు అంశాలేవి?

8) వ్యవసాయం అనగానేమి? వ్యవసాయ రకాలు ఏవి ?

9) ఖరీఫ్ వ్యవసాయం అనగానేమి?

10) రబీ వ్యవసాయం అనగానేమి ?

11) ప్రత్తి పంట పండించడానికి అవసరమైన భౌగోళికాంశాలు ఏవి?

**III. కార్యాచరణాలు:**

1) భారతదేశంలో పండు వివిధ రకాల ఆహార మరియు ద్విదల ధాన్యాలను సేకరించండి.

2) భారతదేశంలో గోధుమలు, వరి పండించు ప్రదేశాలను భారతదేశం భూపటంలో గుర్తించండి.

3) పొగాకు సేవనం ఆరోగ్యానికి హానికరం ఎలా అనే దానిని గురించి వైద్యుల నుండి వివరాలు సేకరించండి.

**IV. కార్యయోజనం:**

1) మీ చుట్టుప్రక్కల ప్రదేశంలో సాగుబడి చేయు వివిధ పంటల గురించి టిప్పణి రాయండి. దానికి సంబంధించిన చిత్రాలు సేకరించండి.

2) ఆడపిల్లలను స్వావలంబులుగా (స్వయం సమృద్ధులుగా) చేయడానికి పుష్ప వ్యవసాయం ఎలా పూరకమైనదో చర్చించండి.

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 26

# భారతదేశ ఖనిజ మరియు శక్తి వనరులు

K9N7D7

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- భారతదేశంలో లభించు ఖనిజాల పరిచయం, వాటి ప్రాముఖ్యత.
- భారతీయ ప్రముఖ ఖనిజాల పంపకం, ఉత్పాదన.
- అసంప్రదాయక శక్తి మూలాలు, సౌరశక్తి, పవనశక్తి అవశ్యకత.
- శక్తి వనరుల కొరతకు కారణాలు.
- శక్తి వనరుల, సంరక్షణ మరియు పరిష్కారాలు

ఖనిజాలు సహజవనరులలో చాలా ముఖ్యమైనవి. ప్రకృతిలో సహజంగా లభించు నిర్దిష్ట రసాయనిక సంయోజనంతో కూడిన మిశ్రమాన్నే ఖనిజాలు అని పిలుస్తారు. ఇవి శిలలు, ఇంకా ఇతర భూఉపరితల రంగ మిశ్రమాలతో లభిస్తాయి. వాటిలో ముడి ఇనుము, ముడి మ్యాంగనీస్, బాక్సైట్, అభ్రకం, బంగారు ఖనిజం ముఖ్యమైనవి. ఇవేకాకుండా శక్తి వనరులైన నేలబొగ్గు, పెట్రోలియం, అణు ఖనిజాలను దేశంలో ఉత్పాదిస్తున్నారు. వీటితోపాటు అసంప్రదాయక వనరులైన సౌరశక్తి, పవన (వాయు) శక్తి మొదలైనవి విద్యుత్ అపారమైన కొరతగల మన దేశంలో చాలా ముఖ్యమైనవి.

@KTBS NOT TO BE REPUBLISHED

**1) ఇనుప ఖనిజం (Iron ore)**: భారతదేశం ఉత్పాదించు ఇనుము సంబంధ ఖనిజాలు మరియు లోహ ఖనిజాలలో ఇనుప ఖనిజం చాలా ముఖ్యమైనది. దేశం ఉత్పాదించు మొత్తం ఖనిజాల విలువలో 20 శాతం ముడి ఇనుముతో కూడియుంది. ఇనుప ఖనిజం అగాధ ప్రమాణంలో నిక్షేపాలు కల్గియున్న దేశాలలో భారత దేశం ప్రపంచంలోనే ఆరవస్థానం పొందింది.

భారతదేశంలో జార్ఖండ్, ఒరిస్సా, కర్నాటక రాష్ట్రాలు చాలా ఎక్కువ ఇనుప ఖనిజ నిక్షేపాలు కల్గియున్న రాష్ట్రాలు. జార్ఖండ్‌లోని సింగభూమ్, ఒడిశాలోని కెయోంజార్, మయూర్ భంజ్ మరియు సుందర్ ఘర్ జిల్లాలలో పెద్ద మొత్తంలో ఇనుప ఖనిజ నిక్షేపాలు కల్గియున్నాయి. కర్నాటకలోని కెమ్మణ్ణు గుండి, హోస్పేట, సండూరు, కుదురేముఖలలో ఇనుప ఖనిజ నిక్షేపాలున్నాయి.

**మీకిది తెలిసుండనీ:**
*ఇనుప ఖనిజ రకాలు: ఇనుప ఖనిజంతో కూడిన ఖనిజాంశ ప్రమాణం మరియు కలుషితాల ప్రమాణం ఆధారంగా నాలుగు ముఖ్య రకాలుగా విభజించబడింది. అవి: 1) మ్యాగ్నటైట్, 2) హెమటైట్, 3) లిమోనైట్, 4) సిడరైట్*

ఇనుప ఖనిజాన్ని కర్నాటక, ఛత్తీస్ ఘడ్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, ఒడిశా మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోగల ఇనుము మరియు ఉక్కు పరిశ్రమలలో ఉపయోగించబడుతోంది. దీనికితోడు జపాన్, చైనా, ఇటలీ, ఇరాన్ మొదలగు దేశాలకు ఎగుమతి చేసి, విదేశీ వినిమయం పొందబడుతోంది.



©KTBS NOT TO BE REPUBLISHED

**మ్యాంగనీస్ ఖనిజం:** భారతదేశం ఉత్పాదిస్తున్న ఇనుము మిశ్రమలోహాలలో మ్యాంగనీస్ చాలా ముఖ్యమైనది. దీని ముఖ్య ఉపయోగాలేవనగా మ్యాంగనీస్‌ను ఉక్కు ఉత్పాదనలో ఉపయోగిస్తారు. రసాయనిక మరియు విద్యుత్ ఉపకరణాల తయారీ, రంగుల గాజుల తయారీలో ఉపయోగించబడుతుంది.

**2) మ్యాంగనీస్ ఖనిజం రకాలు:** మ్యాంగనీస్ ముఖ్య ఖనిజాలు పైరోలోసైట్, సైలో మెలెన్, మ్యాగ్నటైట్, బ్రానైట్ మరియు హోల్యాండైట్.

భారతదేశంలో లభించు మ్యాంగనీస్ ఖనిజం అత్యుత్తమమైనది. పైరోలోసైట్, సైలో మెలెన్ మ్యాంగనీస్ ముఖ్య ఖనిజాలు ఒరిస్సా, కర్నాటక, మధ్యప్రదేశ్ మరియు మహారాష్ట్రలు మ్యాంగనీస్ ఖనిజం ఉత్పాదించు ప్రముఖ రాష్ట్రాలు, ఇవేకాకుండా బీహార్, ఛత్తీసడ్, రాజస్తాన్, పంజాబ్ మరియు గోవాలలో మ్యాంగనీస్ ఖనిజం లభిస్తుంది.

**3) బాక్సైట్ ఖనిజం:** బాక్సైట్ అల్యూమినియం లోహపు ముఖ్య ముడిపదార్థం. ఐరన్ ఆక్సైడ్ మరియు ఇసుకతో మిశ్రమమై ఉంటుంది. గోధుమ, పసుపు, బూడిద రంగులతో మిశ్రమమైన బాక్సైట్ బంకమట్టిలాగా జిగురు గుణాన్ని కల్గియుంటుంది. బాక్సైట్ ఖనిజం 60 నుండి 70 శాతం అల్యూమినియం ఆక్సైడ్ కల్గియుంటుంది. దానిని సంస్కరించి అల్యూమినియంను పొందబడుతోంది. బాక్సైట్ వైవిధ్యమయ ఉపయోగాలుగా వినియోగించడం వలన 20వ శతాబ్దపు అద్భుతలోహంగా పిలువబడుతోంది.




@KTBS
NOT TO BE REPUBLISHED

బాక్సైట్ ఖనిజం ముఖ్యంగా అల్యూమినియం తయారీలో ఉపయోగపడుతుంది. భారతదేశం విస్తారమైన బాక్సైట్ నిక్షేపాలు కల్గియుండి, అల్యూమినియం ఉత్పాదనలో స్వావలంబన అయింది. నిక్షేపంలో దేశం ప్రపంచంలో 5వ స్థానంలో ఉంది. భారతదేశంలో ముఖ్యంగా **ఒరిస్సా**లోని కోరాపట్, కాళహంది, బోలాంగీర్, సుందర్‌ఘర్, **గుజరాత్**లోని జామనగర్, భావనగర్, జునాగఢ్, బరూచ్, సూరత్ జిల్లాలలో, **జార్ఖండ్**లోని రాంచి, పలమావు, శహబాద్, లోహర్ దగ్ జిల్లాలలో, **మహారాష్ట్ర**లోని రత్నగిరి, కొల్హాపూర్, అంబోలి ఘాట్, ఉదయగిరి, రాధానగరి, దంగర్వాడి, దర్భాంబ, **చత్తీస్‌ఘడ్**లోని బస్తార్, బిలాస్పుర, రాయగడ్, సురగజా జిల్లాలలో విస్తరించ బడింది. ఇవేకాకుండా మధ్యప్రదేశ్, కర్నాటకలోని బెల్గాం, తమిళనాడులోని సేలం, మధురై ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణం మొదలగు స్థళాలలో బాక్సైట్ ఖనిజం దొరుకుతుంది భారతదేశం నుండి సౌది అరేబియా, యు.ఎ.ఇ, బ్రిటన్, జర్మనీ, యు.ఎస్,ఎ దేశాలు బాక్సైట్ ఖనిజాన్ని దిగుమతి చేసుకుంటాయి.

NOT TO BE REPUBLISHED @KTBS

**4) అభ్రకం (Mica):** ఇనుపయేతర వర్గ ఖనిజాలలో అభ్రకం చాలా ముఖ్యమైన ముడి పదార్థం. భారతదేశం అభ్రకపు నిక్షేపాలు మరియు ఫలక అభ్రకపు ఉత్పాదనలో ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంది. అభ్రకం మంచి పారదర్శక, స్థితిస్థాపక, ఉష్ణ నిరోధక మరియు ప్రకాశంగల సిలికేట్ ఖనిజం. ఇది ఉష్ణం, విద్యుత్ మంద వాహకంగా ఉండుటవలన దీనిని ఉష్ణ నిరోధక, విద్యుత్ నిరోధక వస్తువుగా టెలిఫోన్, టెలిగ్రాఫ్, వైర్లెస్ సేవలు, గాజుల తయారీ, రంగుల వార్నిష్, కృత్రిమ రబ్బర్, డైనోమోలు, రసాయన పరిశ్రమలలో ఉపయోగించబడుతుంది. అభ్రకం '**కాకి బంగారం**'గా ప్రసిద్ధి చెందింది.

**అభ్రకం రకాలు:** అభ్రకంలో కనబడు రసాయనిక అంశం, రంగులకనుగుణంగా దానిని అనేక రకాలుగా విభజించడమైనది. అవి – మస్కోవైట్ (శ్వేత అభ్రకం), బయోటైట్, (నలుపు అభ్రకం), ఫ్లోగోపైట్ (గోధుమరంగు అభ్రకం) మొదలైనవి. భారతదేశంలో అత్యుత్తమ శ్రేణి శ్వేత అభ్రకం విస్తారంగా వ్యాపించింది.

భారతదేశంలో అభ్రకం ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, వరంగల్, కృష్ణా, తూర్పు గోదావరి జిల్లాలు, తెలంగాణలోని వరంగల్ జిల్లా, జార్ఖండ్‌లోని ధనభాద్, పలము, గిరిదిహ్ కొడెరా జిల్లాలు బీహార్‌లోని గయా, మొంగైర్, భాగల్పూర్, నావడ జిల్లాలు రాజస్థాన్‌లోని ఉదయపూర్, అజ్మీర్, బిల్వార్, జైపూర్, గ్రామీణ జిల్లాలు, కేరళలోని తిరువనంతపురం, తమిళనాడులోని సేలం, మధ్య ప్రదేశ్‌లోని జింద్వార మరియు బాలఘాట్, ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన బస్తార్ జిల్లాలలో వ్యాపించియుంది. వెనుకటి సంవత్సరాలలో భారతదేశం భారీ ప్రమాణంలో ఉత్పాదించి ఎగుమతి చేసేది. నేడు అభ్రకానికి పర్యాయ వస్తువులు దొరుకుతుండటం వలన, దీని ఎగుమతి తక్కువ అయింది.

**5) బంగారు ఖనిజం:** బంగారం చాలా విలువైన లోహమైయుండి, ప్రపంచమంతటా ప్రాచీన కాలం నుండి కూడా చాలా ఎక్కువ విలువ కల్గియుంది. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో మరియు అంతర్జాతీయ విలువ నిర్ణయించడంలో బంగారం నిర్ధారక మాధ్యమంగా ఉపయోగించబడుతోంది. భారతదేశంలో బంగారు నిక్షేపాలు చాలా తక్కువ ఉన్నాయి. కర్నాటకలోని కోలార్, రాయచూరు, హట్టి నిక్షేపాలు ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం, బీహార్, కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో కనబడుతాయి. ఇవికాక గదగ్ దగ్గర గల కప్పత గుడ్డలో బెణచు బండ (గ్రానైట్) శిలా పొరలలో ఆకుల రూపంలో లభిస్తాయి. ప్రస్తుతానికి హట్టి గని దేశంలో చాలా ఎక్కువ బంగారం ఉత్పాదన చేస్తున్నది.

## శక్తి వనరులు (Power Resources)

శక్తి వనరులు దేశ ఆర్థికాభివృద్ధికి చాలా అవసరం. సాంప్రదాయక **(conventional)** మైనవి మరియు ముగిసిపోవు వనరులు ఉదా: నేలబొగ్గు, పెట్రోలియం, అణుశక్తులు ఇత్యాది అసంప్రదాయక మైనవి (non-conventional) మరియు అంతరించిపోవు శక్తి వనరులలో నేలబొగ్గు, పెట్రోలియం, అణుశక్తులకు ఉదాహరణాలు అంతరించిపోని శక్తి వనరులలో సౌరశక్తి, గాలి, జల విద్యుత్‌లు ప్రముఖమైనవి.

NOT TO BE REPUBLISHED @KTBS

### నేలబొగ్గు (Coal) :

> **మీకిది తెలిసుండనీ:**
> నేల బొగ్గులోగల కర్బనం, అది ఇచ్చు ఉష్ణాంశం ఆధారంగా నాలుగురకాలుగా విభజించడమైనది.
> *1) అంత్రసైట్ 2) బిటుమినస్ 3) లిగ్నైట్, 4) పీట్*

భారతదేశం ఉత్పాదిస్తున్న మరియు వినియోగిస్తున్న శక్తి వనరులలో నేలబొగ్గు చాలా ముఖ్యమైనది. భారతదేశం ప్రపంచంలో నేలబొగ్గు ఉత్పాదనలో మూడవ స్థానంలో ఉంది. కోట్లాటి సంవత్సరాల వెనుక భూమి దట్టమైన అరణ్యాలతో కూడిఉండేదని, క్రమేణ అవి భూపొరలలో మూసుకుపోయి ఉష్ణం, ఒత్తిడివల్ల నేలబొగ్గుగా మార్పిడి జరిగిందని నమ్మబడింది. నేలబొగ్గు కేవలం శక్తి ఖనిజమేకాకుండా కీటక నిరోధకాలు, ప్రేలుడు వస్తువులు, కృత్రిమనార, కృత్రిమ రబ్బర్, ప్లాస్టిక్, రసాయనిక ఎరువులు మొదలగునవి తయారుచేయడంలో ఉపయోగించబడుతుంది. నేలబొగ్గు బహు ఉపయోగ వనరు కావడం వలన దీనిని 'నల్లటి వజ్రం' (Black Diamond) అని పిలుస్తారు.

భారతదేశంలో నేలబొగ్గు నిక్షేపాలు దామోదర నదీ లోయలలో విస్తారంగా వ్యాపించాయి. జార్ఖండ్, ఛత్తీస్‌ఫుడ్ రాష్ట్రాలు చాలా ఎక్కువ నేలబొగ్గు ఉత్పాదించు రాష్ట్రాలు. ఝరియా, బొకారో, గిరధి, కరణపురం ముఖ్య ప్రదేశాలు. ఇవేకాకుండా గోదావరి, మహానది, వార్ధానదులలోయలలో నిక్షేపాలున్నాయి. నేలబొగ్గును ఉత్పాదించు ముఖ్య రాష్ట్రాలు – జార్ఖండ్, ఛత్తీస్‌ఘడ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు మధ్య ప్రదేశ్ దేశంలో నేలబొగ్గు అవసరాలు అపారం. దీనివల్ల ఉత్తమ శ్రేణి నేలబొగ్గు దిగుమతి చేసుకుంటోంది.

**పెట్రోలియం (Petrolieium):** పెట్రోలియం పురాతన కాలంలో జీవుల అవశేషాలనుండి ఉత్పత్తి చెందాయని విజ్ఞానులు అభిప్రాయపడ్డారు. భూమిలోపలినుండి బయటికి తీయు పెట్రోలియం చాలారకాల మిశ్రమాలతో కూడియుంటుంది. దానిని 'ముడితైలం' (ముడిచమురు) (Crude oil) అని పిలుస్తారు. దీనిని శుద్ధీకరణ కేంద్రాలలో శుద్ధీకరించి గ్యాసోలిన్, పెట్రోల్, డీజల్, కిరోసిన్ మొదలగు వాటిని పొందవచ్చు. పెట్రోలియం ముఖ్యమైన శక్తి వనరు మాత్రమేగాక, ఒక ముఖ్య ముడి (కచ్చా) వస్తువు కూడా. దీనిని ముడి పదార్థంగా ఆధారపడిన అనేక పరిశ్రమలు అభివృద్ధి చెందాయి. వ్యవసాయం, పరిశ్రమలు, రవాణారంగాలలో పెట్రోలియం అమూల్యమైన శక్తి వనరు. ఇది శాంతి మరియు యుద్ధం రెండు కాలాలలోనూ అమూల్యమైనది. అందువలన ద్రవ రూప బంగారం అని పిలువబడింది.

భారతదేశంలో అస్సాంలోని 'దిగ్బాయ్' అనుచోట పెట్రోలియంను మొదట గుర్తించబడింది. స్వాతంత్ర్యం వచ్చే వరకు అదొక్కటే తైల ఉత్పాదనా ప్రదేశం. నేడు లకియేపూర్, హుగ్రిజన్, మోరాన్, సహర్‌కటియా మరియు ఇతర బావులనుండి నూనెను ఉత్పాదించబడుతున్నది.

గుజరాత్ రాష్ట్రం ముడి తైలాన్ని ఉత్పాదించు మరొక ప్రదేశం అంకలేశ్వరలో మొదటి తైల బావిని త్రవ్వడమైంది. 1974లో అరేబియా సముద్రంలో ముంబై 110 కి.మీ దూరంలో గల బాంబె హైలో తైలాన్ని గుర్తించి 1976లో తైలోత్పాదనను ప్రారంభించడమైంది. ఇది భారతదేశ అతి పెద్ద తైల (చమురు) నిక్షేపం. ఇటీవల కావేరి, కృష్ణా, గోదావరి, మహానదుల ముఖజ భూమిలో తైల నిక్షేపాలను గుర్తించడమైంది. ప్రస్తుతం మొత్తం 19 తైల (చమురు) శుద్ధీకరణకేంద్రాలున్నాయి. వాటి ద్వారా ముడి చమును పొందబడుతోంది. భారత దేశంలో ఉత్పాదన తక్కువగా ఉండి, ఇరాన్, ఇరాక్, సౌది అరేబియా మరియు రష్యా నుండి ముడి తైలం దిగుమతి చేసుకుంటోంది.

**అణు ఖనిజాలు (Atomic Minerals):**

భారతదేశం విస్తారమైన అణు ఖనిజాలను కలిగిన దేశం. అణు ఖనిజాలతో అణుశక్తిని ఉత్పాదించబడుతుంది. ఒక దేశ హోదా మరియు శక్తిని ప్రదర్శించడంలో అణుశక్తి పాత్ర చాలా మహత్తరమైనది. అణుశక్తిని కేవలం దేశరక్షణా వ్యవస్థకు మాత్రమే ఉపయోగించబడేది. నేడు దీని విద్యుత్ ఉత్పాదన కూడా ముఖ్యమైంది. భారతదేశంలో కనబడు అణు ఖనిజాలలో యురేనియం, థోరియం, బెరీలియం, లిథియం మొదలగునవి ముఖ్యమైనవి.

ఎ) **యురేనియం:** జార్ఖండ్‌లోని సింగభూమ్ మరియు హజారిబాగ్ జిల్లాలు, బిహార్‌లోని గయా జిల్లా ఉత్తర ప్రదేశలోని, శహరణ్‌పురంలోగల ఒంద్రుమట్టి కేరళ తీరంలో వ్యాపించింది.

బి) **థోరియం:** ఇది కేరళ, బీహార్, తమిళనాడు, రాజస్తాన్‌లలో వ్యాపించింది.

సి) **బెరిలియం:** బెరిలియం ఆక్సైడ్‌ను అణువిద్యుత్ ఉత్పాదనా రియాక్టరులలో 'మోడరేటర్' కార్యం కొరకు ఉపయోగించబడుతుంది. భారతదేశం అవసరమైనంత బెరిలియం నిక్షేపాలు కల్గియుంది.

@KTBS NOT TO BE REPUBLISHED

డి) **లిథియం:** ఇది తేలికైన లోహమైయుండి, లెపిడోలెట్ మరియు ష్యాడోమిన్ ముడిపదార్థాలనుండి పొందవచ్చు. భారతదేశంలో జార్ఖండ్, మధ్య ప్రదేశ్‌లో ఇది విస్తారంగా వ్యాపించింది.

**అ సంప్రదాయక శక్తి మూలాలు (Non-conventional Energy Sources):** ప్రపంచమంతటా సాంప్రదాయక శక్తి మూలాల వినియోగంతో హరితగృహ పరిణామం ఏర్పడేది. భూవాయుమండలంలో ఉష్ణోగ్రత పెరిగే అవకాశాలు గమనించబడింది. దీనినే గ్లోబల్ వార్మింగ్ అని పిలుసగబడింది. అంతేగాక జనాభా పెరుగుదల, నగరీకరణం, పారిశ్రామికాభివృద్ధి మొదలైనవి ఈ సాంప్రదాయక ఇంధనాల వినియోగం నిరంతరంగా పెరగడానికి కారణమైంది. దీనివల్ల పరిసరాల కాలుష్యం కూడా పెరుగుతోంది. వీటి వినియోగాన్ని పరిమితం చేసి, అసంప్రదాయక శక్తి మూలాలను ఉపయోగించాల్సిన అవసరం ఉంది.




@KTBS
NOT TO BE REPUBLISHED

పునరుపయోగించదగు శక్తి, మూలాలైన సౌరశక్తి, పవనశక్తి, అలల శక్తి, భూఉష్ణ శక్తి, జైవిక వాయు శక్తి (బయోగ్యాస్)మొదలగువాటిని అసాంప్రదాయక శక్తి మూలాలు అంటారు.

**1) సౌరశక్తి (Solar Energy):** సూర్యకిరణాలతో బయటకు వెదజల్లబడు ఉష్ణ వినియోగాన్నే సౌరశక్తి అనిపిలుస్తారు. ఇది ముగియని శక్తి వనరు. సౌరశక్తిని నేరుగా ఉష్ణంగా మార్చవచ్చు. సౌరశక్తిని ఇదివరకే వివిధ విధానాలలో ఉపయోగించబడుతోంది. వీటిలో సోలార్ వాటర్ హీటర్, కుక్కర్, సోలార్ థర్మల్, విద్యుత్ దీపం, రైల్వే సిగ్నల్స్, నీరుతోడుటకు మరియు సంపర్కమాధ్యమాలలో ఉపయోగించబడుతోంది. భారతదేశంలో సౌరవిద్యుత్ ఉత్పాదనా కేంద్రం రాజస్థాన్లోని' జైసల్మేర్ జిల్లాలోని నౌఖ అనుచోట స్థాపించబడింది. కర్నాటకలోని తుమకూరు జిల్లాలోని పావగడలో కూడా సౌరవిద్యుత్ కేంద్రం స్థాపించడమైనది.

**2) పవన శక్తి (Wind Energy):** భారతదేశంలో పవన శక్తి వాణిజ్య ఉద్దేశాల కొరకు ఉత్పాదించ బడుతోంది రాబోవు దశాబ్దాలలో దేశంలోని చాలాభాగాలు పవనశక్తిని ప్రధానంగా ఉపయోగించదగు అవకాశాలు కనిపిస్తున్నాయి. భారతదేశం ప్రపంచంలో గాలితో విద్యుత్‌ను ఉత్పాదించుటలో ఐదవ స్థానం పొందింది. తమిళనాడు, మహారాష్ట్ర, కర్నాటక, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలలో పవన విద్యుత్ కేంద్రాలు స్థాపించబడినవి.

NOT TO BE REPUBLISHED @KTBS

**అసాంప్రదాయక శక్తి వనరుల అవశ్యకత (Need for non&conventional Energy):** భారతదేశంలో శక్తి వనరులలో ముగిసిపోయే (సాంప్రదాయక) వనరులు ప్రధానమైనవి. వీటి ఉత్పాదన తక్కువగా ఉండి, విదేశాల నుండి దిగుమతి చేసుకోబడుతున్నాయి. దీనివలన జాతీయ ఆదాయంపైన పరిణామం ఏర్పడుతోంది. అందువలన అసాంప్రదాయక శక్తి వనరుల ఉపయోగం అనివార్యమైంది. ముగియని వనరులను గుర్తించడం, వినియోగానికి పంచవార్షిక ప్రణాళికలలో కావలసినంత ప్రాముఖ్యత ఇవ్వబడుతోంది.

భారతదేశంలో ఏర్పడుచున్న శక్తి వనరుల కొరతను అధిగమించడానికి చాలారకాల పరిహారాలు చేపట్టాల్సిన అవసరం ఉంది. అలాగే అనివార్యం కూడా ఉంది. 1) అసాంప్రదాయక శక్తి వనరులు ఎక్కువగా ఉపయోగించడం, 2) జలవిద్యుత్ ఉత్పాదనకు ప్రాముఖ్యతనివ్వడం, 3) పర్యాయ స్థానిక వనరులు ఉపయోగించడం, 4) అసాంప్రదాయక శక్తి వనరుల వినియోగానికి ప్రోత్సాహమివ్వడం, 5) శక్తి వనరులను మితంగా ఉపయోగించడానికి చైతన్యం నింపడం, 6) నిరుపయోగ వస్తువులు ఉపయోగించి, విద్యుత్ ఉత్పాదించడం మొదలైనవి.

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1) భారతదేశంలో ____________ మరియు ____________ రాష్ట్రాలు చాలా ఎక్కువ ఇనుప ఖనిజ నిక్షేపాలు కల్గియున్నాయి.

2) బాక్సైట్ ఖనిజంతో ____________ లోహం ఉత్పాదన చేస్తారు.

3) అభ్రకంను తెలుగులో ____________ అని అంటారు.

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి.**

4) భారతదేశంలో లభించెడి ఖనిజ వనరులేవి?

5) భారతదేశంలో ప్రముఖ మ్యాంగనీస్ ఉత్పాదన చేయు రాష్ట్రాలేవి?

6) భారతదేశంలో ఉత్పాదన చేయు ఇనుప ఖనిజ రకాలు తెల్పండి.

7) భారతీయ ప్రముఖ శక్తి వనరులేవి? వివరించండి.

8) అసాంప్రదాయక శక్తి మూలాలు ఏవి? వాటి ప్రాముఖ్యతను వివరించండి.

9) శక్తి వనరుల కొరతను నివారించడానికి మీవే అయిన సలహాలివ్వండి.

**IV. కార్యాచరణం :**

1) భారతదేశ భూపటంలో ఖనిజాల పంపకాన్ని గుర్తించండి మరియు పేర్కొనండి.

©KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 27

# భారతదేశ రవాణా మరియు సంపర్కం

W1X5X2

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- భారత దేశంలో రవాణా సౌకర్యాల ప్రాముఖ్యత
- రోడ్డు రవాణా విధాలు – ప్రముఖ జాతీయ రహదారులు
- రోడ్డు రవాణా సమస్యలు
- రైలు రవాణా, వాయు రవాణ మరియు జలరవాణాల గురించి తెలుసుకొనట
- సమూహ మాధ్యమాల గురించి తెలుసుకోవడం
- సంపర్క మాధ్యమాల విధాలు, సంపర్కం యొక్క ప్రాముఖ్యత
- భౌగోళిక సమాచార వ్యవస్థ. జి.పి.ఎస్. దూర సంవేది సాంకేతిక జ్ఞానం

NOT TO BE REPUBLISHED ©KTBS

వస్తువులు, సేవలు, వివరాలు మరియు సరుకులను ఒక స్థళం నుండి, మరొక స్థళానికి సాగించడాన్ని రవాణా అని పిలుస్తారు. సరుకులు సేవలను ఉత్పాదించిన ప్రదేశాల నుండి అవసరంగల ప్రదేశాలకు సరఫరాచేయడం. రవాణాద్వారా వస్తువులు, సేవలు ఉత్పాదన చేయు ప్రదేశాల నుండి కొరత గల ప్రదేశాలకు సాగింపజేసి వినియోగానికి సహాయపడుతాయి.

రవాణా ఆర్థికాభివృద్ధిలో నిర్వహించు పాత్ర మహత్తరమైనది. ముఖ్య ఆర్థిక రంగాలయిన వ్యవసాయం, పరిశ్రమలు, గనులు, అరణ్యాలు, మత్స్య పరిశ్రమ, పాడి పరిశ్రమ మొదలగు వాటిని రవాణా మార్కెట్ లతో సంపర్కిస్తుంది. దీనివలన త్వరితగతిన ఆర్థికాభివృద్ధికి రవాణా అభివృద్ధి అవసరం ఉంది.

**రవాణా విధాలు:** రవాణాలో ముఖ్యంగా నాలుగు విదాలున్నాయి. 1) రోడ్డు మార్గాలు 2) రైలు మార్గాలు 3) వాయుమార్గాలు 4) జలమార్గాలు

*మీకిది తెలిసుండనీ:*
వ్యవసాయం, పరిశ్రమలు ఒకదేశ వెన్నెముక మరియు కండరాలు అయితే, రవాణా దాని నాడీవ్యవస్థ లాగా పనిచేస్తుంది.

**1) రోడ్డు మార్గాలు (రోడ్డు రవాణా) (Road Transport):** భారతదేశంలో పురాతన కాలం నుండి కూడా రహదారులు నిర్మాణమయ్యాయి. ప్రాచీన భారత దేశంలో చాలామంది రాజులు రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత నిచ్చారు. ఆంగ్లేయుల కాలంలో రహదారులను చాలావరకు రక్షణా వ్యవస్థల కొరకు నిర్మాణం చేసేవారు.

**భారతదేశంలో రోడ్ల ప్రాముఖ్యత:** భారతదేశం గ్రామాల దేశం మరియు వ్యవసాయం ప్రధానమైన దేశం. గ్రామాలు, వ్యవసాయాభివృద్ధికి రహదారుల అవసరం ముఖ్యమైనది. రైతులు తాము పండించిన ఉత్పత్తులను మార్కెట్‌కు తీసుకెళ్ళడానికి రహదారుల సహాయంతో మాత్రమే సాధ్యం. గ్రామాలకు కావలసిన అవసరమైన వస్తువులను సరఫరా చేసుకోవడానికి రహదారులు సహాయపడుతాయి. రోడ్డు మార్గాలు, రైలు మార్గాలకు పూరకంగా ఉంటాయి. సరుకులు సాగించడానికి రోడ్డు మార్గాలతో సాధ్యమయింది. రోడ్డు మార్గాలను జాతీయ రహదారులు, రాష్ట్రీయ రహదారులు, జిల్లా రహదారులు, గ్రామీణ రహదారులుగా వర్గీకరించడమైనది.

**జాతీయ రహదారులు (National Highways) :**

ఇవి దేశంలోని చాలా ముఖ్య రహదారులు, దేశం పొడవునా నిర్మాణమయ్యాయి. ఇవి రాష్ట్ర రాజధానులు, ప్రధాన ఓడరేవులు మరియు పారిశ్రామిక నగరాలను సంపర్కిస్తాయి. వీటి నిర్మాణం, నిర్వహణ కేంద్ర ప్రభుత్వ బాధ్యత, భారతదేశం సుమారు 70,934 కి.మీ పొడవుగల జాతీయ రహదారి మార్గాలతో కూడిఉంది. భారత ప్రభుత్వం జాతీయ రహదారుల నిర్మాణం. నిర్వహణ 1989లో భారతదేశ జాతీయ రహదారి ప్రాధికారం (National Highway Authority of India) (NHAI) ను 1988లో ఈ సంస్థ 1995లో కార్యారంభం చేసింది.

భారతదేశం సుమారు 1,45,240 కి.మీ. పొడవాటి జాతీయ రహదారులు కూడియుంది. ప్రస్తుతం జాతీయ రహదారి 44 భారతదేశంలోని చాలా పొడవైన జాతీయ రహదారిమైయుండి, 3745 కి.మీ. పొడవు ఉంది. జమ్ము మరియు కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో ప్రారంభమై తమిళనాడులోని కన్యాకుమారిలో అంత్యమవుతుంది. భారతీయ సరిహద్దు ప్రాధికారం (సంస్థ) (BRO - Border Roads Organisation) ప్రపంచంలోని చాలా ఎత్తైన రోడ్డు మార్గాన్ని (Motorable Road) లడాఖ్‌లోని ఉమ్లింగ్లా లోయల్ నిర్మించింది. అదే సముద్ర మట్టానికి 19024 అడుగుల ఎత్తులో ఉంది.

**జాతీయ రహదారుల అభివృద్ధి పథకం (యోజనం) (NHDP - National Highway Development Project)**

భారతదేశం పొడవునా సుమారు 13150 కి.మీ. పొడవుగం నాలుగు లేదా ఆరు పథముల జాతీయ రహదారులను నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం అమలుచేసిన పథకమే (యోజనం) జాతీయ రహదారుల అభివృద్ధి పథకం. ఈ పథకం స్వతంత్ర భారతదేశంలో చేపట్టిన అతిపెద్ద వ ఎరియు ప్రతిష్టాత్మకమైన ప్రాథమిక సౌకర్య పథకం.

5846 కి.మీ. పొడవుగల సువర్ణ చతుర్భుజ (చతుష్కోన) మరియు 7300 కి.మీ. పొడవుగల ఉత్తర–దక్షిణ మరియు తూర్పు – పశ్చిమ కారిడార్ రహదారులు రాజీయ రహదారుల అభివృద్ధి పథకంలో భాగమయ్యాయి.

**1) సువర్ణ చతుష్కోన రహదారులు (Golden Quadrilateral Highways) :** భారతదేశ నాలుగు ప్రముఖ నగరాలైన ఢిల్లీ, ముంబై మరియు కోల్కత్తాలను నాలుగు లేదా ఆరుపథాల జాతీయ రహదారుల ద్వారా సంపర్కించెడి (కలిపెడె) రహదారులే సువర్ణ చతుష్కోన రహదారులు.

@KTBS NOT TO BE REPUBLISHED

**2) ఉత్తర – దక్షిణ మరియు తూర్పు పశ్చిమ కారిడార్ రహదారులు (Corridor Highways) :** ఉత్తర–దక్షిణ కారిడార్ రహదారి ఉత్తరంలో శ్రీనగర్ నుండి (జమ్ము మరియు కాశ్మీర) దక్షిణంలో కన్యాకుమారిని (తమిళనాడు) కలుపుతోంది.

తూర్పు – పశ్చిమ కారిడార్ రహదారి పశ్చిమంలో పోర్–బందర్‌ను (గుజరాత్) తూర్పులో సిల్చార్ (అస్సాం)తో సంపర్కం చేస్తోంది / కలుపుతోంది.

సువర్ణ చతుష్కోన మరియు కారిడార్ రహదారులతో కూడిన జాతీయ రహదారులు ఆర్థికంగా మాత్రమే గాక రాజకీయంగా కూడా అధిక ప్రాధాన్యత పొందాయి. సరుకులు సామగ్రులను అత్యల్పకాలంలో దేశంలోని ఒక చోటనుండి మరొక చోటకి చాలా తక్కువ ఖర్చుతో రవాణా చేయడానికి ఉపయోగకరంగా ఉన్నాయి. అవి భారతదేశాన్ని భావనాత్మకంగా కలిసిపోయి జాతీయసమైక్యతను కల్గించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి.




@KTRS NOT TO BE REPUBLISHED

**రోడు రవణా సమస్యలు :**

1) అనేక గ్రామీణ మరియు జిల్లా రోడ్లు వర్షాకాలంలో వాహనసంచారానికి కొన్ని సమయాలలో నిరుపయోగంగా ఉంటాయి.

2) రోడ్డు రవాణా పర్యావరణ కాలుష్యం, వాహన రద్దీ, ప్రమాదాలకు కారణాలవుతాయి.

3) రోడ్లు వర్షం, వరదలు, తుఫానులవలన ప్రతి సంవత్సరం దెబ్బతింటుంటాయి.

4) జాతీయ, రాష్ట్రీయ రహదారుల నిర్మాణం, నిర్వహణ కూడా సరిపోదు.

5) రోడ్ల ప్రక్కలో కావలసిన అవరసరాల కొరతను దేశమంతటా చూడవచ్చు.

**2) రైలు రవాణా (రైలు మార్గం) (Rail Transport) :** 'లైఫ్ లైన్ ఆఫ్ ద నేషన్' (దేశ జీవనాడి) అని కీర్తికెక్కిన రైల్వే ఎక్కువ మంది ప్రజలను మరియు అధిక మొత్తంలో సరుకులు, సేవలను ఏకకాలంలో సాగించెడి రవాణా మాధ్యమం.

భారతదేశంలో మొట్టమొదటి రైలు రవాణా సేవ 16.04.1853న మహారాష్ట్రలోని వ ుంబై మరియు థాణి మధ్య ప్రారంభమైంది. భారతీయ రైల్వే వ్యవస్థ ప్రస్తుతం ఆసియాలోని అతిపెద్ద మరియు ప్రపంచంలోని నాల్గవ అతిపెద్ద రైల్వే వ్యవస్థ అయింది. పాలనా అనుకూలం కొంకు భారతీయ రైల్వే కార్యాజాలాన్ని 18 రైల్వే మండలాలుగా విభజించబడింది.

NOT TO BE REPUBLISHED @KTBS

**రైలు రవాణా యొక్క ప్రాముఖ్యత :**

1. ఆర్థికాభివృద్ధి యొక్క సాధన అయింది.
2. ప్రయాణికులు మరియు సరకుల రవాణాఖు చాలా అనుకూలం.
3. తక్కువ ఖర్చులో ప్రయాణానికి అవకాశం.
4. వ్యవసాయం మరియు తోటల పెంపకం ఉత్పత్తులను త్వరితగతిన సాగించడానికి సహాయకారి.

**3) జలరవాణా (Water Transport) (జల మార్గాలు) :** భారతదేశం పురాతన కాలంనుం డికూడా జలమార్గాలు కల్గియుంది. భారతదేశం మూడువైపుల సముద్ర ప్రదేశం కల్గియుంది. ఓడరేవులు కూడా కల్గియుంది. కొన్ని ఓడరేవులు పరిచయం కింది విధంగా ఉంది.

**భారతదేశ ముఖ్య ఓడరేవులు :**

**కాండ్లా :** ఇది గుజరాత్‌లోని కచ్ ఖాతం యొక్క శిరోభాగంలో ఉంది.

**ముంబై :** ఇది మహారాష్ట్రలో ఉంది. ముంబై ఓడరేవును భారతదేశ ముఖద్వారం అని అంటారు.

**నవశేవా :** ఇది మహారాష్ట్రలో ఉంది. ముంబై ఓడకావు యొక్క అధిక ఒత్తిడిని తనివారించడానికి అత్యాధునిక సౌకర్యాలతో నవశేవా ఓడరేవులు నిర్మిం చడమైనది.

**మర్మగోవా :** ఈ ఓడరేవు గోవా రాష్ట్రంలోని ఝువారి ఖాతం ప్రదేశంలో ఉంది.

**నవ మంగళూరు :** ఇది కర్నాటక రాష్ట్రంలో ఉంది. ఇది కర్నాటకకు చెందిన ముఖ్య ఓడరేవు.

**కొచ్చిన్ :** ఇది కేరళ రాష్ట్రంలో ఉంది.

**తూతుకుడి :** ఇది తమిళనాడు రాష్ట్రంలో ఉంది.

**చెన్నై :** ఈ ఓడరేవు కృత్రిమ ఓడరేవు చాలా పాత ఓడరేవులలో ఒకటి. ఇది కూడా తమిళనాడు రాష్ట్రంలో ఉంది.

**విశాఖ పట్టణం :** ఇది సహజ ఓడరేవు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉంది.

**పారాదీప్ :** ఇది ఒరిస్సా రాష్ట్రంలో ఉంది. ఇటీవల అభివృద్ధి చేసిన ఓడరేవు.

**కోల్కత్తా :** ఇది పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఉంది. ఇది స్వాభావిక రేవు పట్టణం. ఈ ఓడరేవును భారతదేశ తేయాకు ఓడరేవు అని పిలువబడింది.

**హాల్దియా :** కోల్కత్తా ఓడరేవుకు ఒత్తిడి తక్కువ చేయడానికి నిర్మించిన కృత్రిమ ఓడరేవు. ఇది కూడా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఉంది.

**4) వాయురవాణా (Air Transport) (వాయు మార్గాలు) :** వాయు రవాణా అత్యంత వేగవంతమైన రవాణా మాధ్యమమైయుంది, ఆర్థికాభివృద్ధియొక్క ప్రముఖ సాధనమైనది. సువ ర్ణ చతుష్కోన మరియు కారిడార్ రహదారులు భారతదేశ జాతీయ మరియు అంతర్జాతీయ విమానాశ్రయాలకు సంపర్కం కల్పిస్తున్నాయి.

**భారతీయ విమానాశ్రయ ప్రాధికారం / మండళి (AAI-Airports Authority of India) :** ప్రస్తుతం భారతదేశంలో పౌర విమానయానానికి అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు నిర్మాణం చేసెడి మరియు నిర్వహించెడి సంస్థ. అది 1995లో స్థాపించబడింది. దాని ప్రధాన (కేంద్ర) కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది. ప్రస్తుతం భారతదేశంలో 24 అంతర్జాతీయ విమానాశ్రయాలు మరియు 130 జాతీయ (దేశీయ) విమానాశ్రయాలను AAI నిర్వహిస్తోంది.

© KTBS NOT TO BE REPUBLISHED

| క్ర. సం. | విమానాశ్రయం పేరు | స్థలం |
|---|---|---|
| 1. | ఇందిరాగాంధి అంతర్జాతీయ విమానాశ్రయం | న్యూఢిల్లీ |
| 2. | ఛత్రపతి శివాజి మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం | ముంబై |
| 3. | నేతాజి సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయం | కోల్కత్తా |
| 4. | చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయం | చెన్నై |
| 5. | కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం | బెంగళూరు (దేవ నహళ్ళి) |
| 6. | మంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయం | మంగళూరు |
| 7. | సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం | అహ్మదాబాద్ |
| 8. | లోకప్రియ గోపినాథ బార్డోలి అంతర్జాతీయ విమానాశ్రయం | గువాహటి (గౌహటి) |
| 9. | చౌదరి చరణ్‌సింగ్ అంతర్జాతీయ విమానాశ్రయం | లక్నో |
| 10. | రాజీవ్‌గాంధి అంతర్జాతీయ విమానాశ్రయం | హైదరాబాద్ |
| 11. | మనోహర్ అంతర్జాతీయ విమానాశ్రయం | మోప (గోవా) |
| 12. | మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం | అయోధ్య |

**సంపర్కం :** నేడు చాలారకాల సంపర్క మాధ్యమాలు రూఢీలో ఉన్నాయి. వివిధ ప్రదేశాల ప్రజలతో సులభంగా సంపర్కించవచ్చు. ఈ విధంగా ప్రజలందరికి చేరు సంపర్క మాధ్యమమే సమూహ మాధ్యమం. సాంప్రదాయక వార్తా పత్రికలు, రేడియోలే కాకుండా విద్యున్మాన సాంకేతిక పరిశోధనలలో సంపర్క జాలం భారతదేశంలో విస్తృతంగా వ్యాపించబడి, నేడు మహత్తరమైన కార్యాలు నిర్వహిస్తున్నది.

**సంపర్కం మాధ్యమాలు :**

విద్యున్మాన సాంకేతిక జ్ఞాన అభివృద్ధితో నేడు చాలారకాల సంపర్క మాధ్యమాలు రూఢీలోనికి వచ్చాయి. సాంప్రదాయక విధానాలైన తపాలా మరియు వృత్త పత్రికలతోపాటు రేడియో, దూరదర్శన్, కృత్రిమ ఉపగ్రహాలు, కంప్యూటర్ జాలం, అంతర్జాలం, ఇ-మెయిల్, సంచార దూరవాణిలు మొదలగునవి నేడు సంపర్కంలోని ప్రధాన రకాలు.

NOT TO BE REPUBLISHED @KTBS

**సంపర్కం ప్రాముఖ్యత:**

- సంపర్క మాధ్యమాలు దేశంలోని ప్రజలకు వివిధ ప్రదేశాల రాకపోకలను తెలుసుకోవడానికి అవసరం.
- ప్రభుత్వ నీతి– నియమాలను తెలియచేసి, వాటి గురించి చైతన్యం కలుగచేయవచ్చు.
- ప్రజలకు కావలసిన వ్యవసాయం, పరిశ్రమలు మొదలైన జ్ఞానాలను ఇవ్వడంవల్ల అభివృద్ధి ప్రక్రియ త్వరగా కొనసాగుతుంది.
- వాణిజ్య వ్యాపారాభివృద్ధికి సంపర్క మాధ్యమాలు మూల అవసరాలు అయ్యాయి.
- దేశ ఐక్యత, ఐకమత్యం, స్థిరత్వం కాపాడుకోవడానికి అనుకూలమవుతాయి.

**1) భోగోళిక సమాచార వ్యవస్థ (GIS-Geographical Information System):**

పృథ్వి ఉపరితలం యొక్క లెక్కలు లేదా సమాచారాన్ని గుర్తించు, సేకరించు అవసరమున్నప్పుడు వినియోగించు, చూపు బలమైన ఉపకరణాల సమూహాన్ని భోగోళిక సమాచార వ్యవస్థ (GIS) అనిపిలువబడింది. 1960 లో మొదట కెనడాలో ప్రారంభమై, దీని వినియోగం నేడు విశ్వమంతా వ్యాపించింది.

భూఉపరితలం వివిధ రకాల నైసర్గిక, సాంస్కృతిక లక్షణాలు రెండూ కూడా కూడుకొని ఉంది. దీనిలో జిల్లాలు, భూ స్వరూపాలు, నదుల వ్యవస్థ, వసతి గృహాల పంపకం, భూ స్వరూపం, భూవినియోగం, మట్టి – పంటల వ్యాపకం మొదలగు వాటిని ఒకరానిపై మరొకటి పెట్టి, వాటి సం బంధాన్ని సులభంగా విశ్లేషించవచ్చు. ఈ విధంగా జి.ఐ.ఎస్. కంప్యూటర్ ఆధారిత భూ ఉపరితలం యొక్క వైవిధ్యమయ లెక్కలను సంస్కరించు మరియు విశ్లేషించు ఒక వ్యవస్థ అయింది.

**ఉపయోగాలు:**

- జి.ఐ.ఎస్. సాంకేతిక జ్ఞానం ఆధారిత భూపటాలు ఎక్కువ ఆకర్షక మరియు ఖచ్చిత మైన సమాచారాన్ని స్పష్టంగా ఇస్తాయి.
- వివిధ రకాల భోగోళిక, సామాజిక, ఆర్థిక భూ ఉపరితల సమాచారాన్ని సులభంగా విశ్లేషించి, వాటి మాదరీలను గీయవచ్చు.
- స్వాభావిక వనరుల నిర్వహణలో వాతావరణ నివేదిక ఇవ్వడంలో జిఐఎస్ సాంకేతిక జ్ఞాన ప్రాముఖ్యత ఎక్కువగా కనబడుతుంది.
- ఇది కంప్యూటర్ ఆధారిత విశ్లేషణ అయివుండి, భూపటాలను చాలా త్వరగా, అవసరాలకు తగినట్లు భూపట శాస్త్రజ్ఞాన సహాయంలేకుండా చాలా తక్కువ అవధిలో పొందవచ్చు. అలాగే భూపటాలను మార్పిడి చేయవచ్చు.

©KTBS NOT TO BE REPUBLISHED

ప్రస్తుతం వినియోగించ బడుతున్న భోగోళిక సమాచార వ్యవస్థ మరియు భూపటాల నిర్మాణం సాంకేతికాంశంలో యాపల్, ఆర్కే ఇన్ఫో, ఆటోక్యాడ్, మ్యాప్ ఇన్ ఫో, ఆక్వ్యా మొదలగునవి చాలా ముఖ్యమైనవి.

**చర్చించండి :**

'మొబైల్ దూరవాహిలు నేడు అనివార్యం' – ఎలా?

## 2) గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం (GPS) :

దీని ముఖ్య కార్యం భూఉపరితలంలోని ఏదైనా ఒక స్థిరంగాగల లేదా ప్రయాణిస్తున్న వస్తువు లేదా వ్యక్తి స్థానాన్ని అక్షాంశాలు లేదా రేఖాంశాల ద్వారా ఖచ్చితంగా సూచించడం అలాగే ఆ వస్తువు స్థానం లో ఎత్తును కూడా సూచించడం.

ఈ వ్యవస్థ నేడు చాలా ఎక్కువ ఉపయోగం కల్గియుంది, చాలా రంగాలలో లాభదాయకంగా ఈ సాంకేతిక జ్ఞానాన్ని వినియోగించబడుతోంది. జి.పి.ఎస్. సాంకేతిక జ్ఞానం కృత్రిమ ఉపగ్రహాలు పంపు సమాచారం మరియు భూ ఉపరితలంలో ఏదైనా వ్యక్తి దగ్గరల రిసీవర్లతో కార్యంనిర్వహించ బడుతుంది.

**కార్య నిర్వహణ :**

జి.పి.ఎస్, వ్యవస్థ ఇరవైకి పైగా కృత్రిమ ఉపగ్రహాల వ్యవస్థను కల్గియుంది. దీనిని అమెరికా సంయుక్త రాష్ట్రాలు ప్రయోగించి నిర్వహిస్తున్నాయి. ఇవి భూమిని నిరంతరంగా చుట్టుతాయి. ప్రతి ఉపగ్రహం బలమైన కెమెరా మరియు సౌర తాపంతో చలించు ఖచ్చితమైన గడియారం, సమాచార రవాణా యాంటీనాను కల్గియుంటాయి. వీటినుండి పంపు సమాచారాన్ని భూమిలో ఏదైనా వ్యక్తి దగ్గర గల రిసీవర్ పొంది విశ్లేషించి, ఆవ్యక్తి గల స్థానం, స్థళం ఎత్తును సూచిస్తుంది. ఉపగ్రహాలనుండి పొందు సమాచారం ఆధారంగా ఆ వస్తువునుండి ఆయా ఉపగ్రహాలు ఎంత దూరంలో ఉన్నాయోలెక్కించి, ఆ వస్తువు స్థానాన్ని అక్షాంశాలు, రేఖాంశాల ద్వారా స్పష్టంగా తెలియచేస్తుంది. దీనివల్ల జి.పి.ఎస్. వ్యవస్థను మార్గ సూచిక లేదా పాత్ ఫైండర్ (Path finder) అని కూడా పిలుస్తారు. నేడు జి.పి.ఎస్, చాలా ముఖ్యమైనదిగా ఉంది, రక్షణా దృష్టిలో కూడా చాలా ముఖ్యం దీనివల్ల భారతదేశం తనదే అయిన ప్రాంతీయ జి.పి.ఎస్, వ్యవస్థ పొందడానికి ఏడు ఉపగ్రహాలు ప్రయోగించింది. భారతదేశ ప్రాదేశిక మరియు స్వతంత్ర జి.పి.ఎస్. వ్యవస్థకు నావిక్ (NAVIC - Navigation with indian Constellation) అను పేరు ఉంది.

**ఉపయోగాలు:**

- ప్రకృతి విపత్తుల స్పష్టమైన భోగోళిక స్థానాలను గుర్తించి, పరిష్కారం చేపట్టడానికి ఉపయోగపడుతాయి.

© KTBS NOT TO BE REPUBLISHED

- అడవులు, పర్వతారోహణం చేయువారికి మార్గాలు తెలుసుకోవడానికి ఉపయోగకరం గా ఉంటాయి.
- సైనికులు, వైమానికులు, మత్స్యకారులు, నావికులు సరైన మార్గాలను అనుసరించడానికి జి.పి.ఎస్. వ్యవస్థ అవసరమైన సమాచారాన్నిస్తుంది. నేడు రవాణా సిబ్బంది నిర్వహణలో కూడా దీని వినియోగం ఎక్కువయింది.
- పట్టణాలలో 'ఇంటి ద్వార సేవ' ఇచ్చెడి కొన్ని సంస్థలకు ప్రస్తుతం జి.పి.ఎస్ వ్యవస్థే జీవనరేఖ.
- గూగల్ మ్యాప్ లాంటి వ్యవస్థలు జి.పి.ఎస్ వ్యవస్థను ఉపయోగించి దారి చూపుతాయి.

**3) దూర సంవేది సాంకేతిక జ్ఞానం (Remote Sensing Technology):**

భూఉపరితలానికి సంబంధించి లెక్కల సేకరణలో నేడు వినియోగంలోగల ఆధునిక సాంకేతిక జ్ఞానాలలో దూర సంవేది చాలా ముఖ్యమైనది. వస్తువులను భౌతికంగా స్పర్శించకుండా దూరం నుండే వాటికి సంబంధించిన సమాచార సేకరణను దూర సంవేది అని పిలుస్తారు. వైమానిక చిత్రాలు, ఉపగ్రహాల నుండి పొందిన చిత్రాలు దూరసంవేది చిత్రాలు అవుతాయి.

**ఉపయోగాలు:స**

- ఈ చిత్రాలతో ఆ కాలపు అవధిలోని నిజమైన మరియు నమ్మదగిన స్పష్టమైన సమాచారం లభిస్తుంది.
- ఇది భూఉపరితల సర్వేక్షణ కంటే చాలా త్వరగా, అల్పావధి మరియు తక్కువ ఖర్చులో సమాచార సేకరణ విధానం.
- దీనిని పొందు సమాచారాన్ని సులభంగా కంప్యూటర్లతో విశ్లేషించవచ్చు.
- వాతావరణంలో వైపరీత్యాలు, భూ ఉపరితల హెచ్చు తగ్గులున్ననూ దూర సంవేది చిత్రాలను ఉపగ్రహాలనుండి పొందవచ్చు.
- తుఫానులు, వేగపుగాలులు, వరదలు, కరువు మొదలగు ప్రకృతి విపత్తుల ప్రభావ ప్రదేశాలు, వాటి నష్టాల తీవ్రతల అధ్యయనాలకు దూరసంవేది చిత్రాలు చాలా ఉపయోగపడుతాయి.
- ఉపగ్రహ చిత్రాలు, భూవినియోగం, అరణ్య ప్రదేశం, జలరాశులు, వసతి ప్రదేశాలు, పంటల విస్తరణ, మట్టి కోత, ఖనిజ నిక్షేపాలు ఇలా వివిధ రకాల స్వాభావిక వనరుల విశ్లేషణలో అత్యంత మహత్తరమైనవి.

©KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1) బెంగళూరులోని అంతర్జాతీయ విమానాశ్రయం పేరు ____________

2) గ్రామాలు మరియు వ్యవసాయాభివృద్ధికి ____________ రవాణా అవసరం

3) భారతదేశ ముఖద్వారం అని ____________ ఓడరేవును అంటారు.

4) భారతదేశ 'తేనీటి ఓడరేవు' ____________

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి.**

5) భారతదేశంలో రోడ్ల ప్రాముఖ్యతను తెల్పండి.

6) భారతదేశంలో గల రోడ్ల రవాణాల రకాలు ఏవి?

7) సువర్ణ చతుర్భుజ ప్రణాళిక అనగానేమి?

8) భారతదేశంలోని ముఖ్య ఓడరేవులను పట్టీ చేయండి.

9) భారతదేశ రోడ్డు రవాణా సమస్యలను పట్టీ చేయండి.

10) సంపర్క మాధ్యమం అనగా లేమి? సంపర్క యొక్క రకా లేవి ?

11) సంపర్కం యొక్క ప్రాముఖ్యత తెల్పండి.

12) జి.పి.ఎస్, జి.పి.ఎస్ కంటే భిన్నమైనది. ఎలా?

13) దూర సంవేది సాంకేతికత గురించి రాయండి.

**III. కార్యాచరణాలు:**

1) భారతదేశంలో కనబడు ఉత్తర–దక్షిణ, తూర్పు–పడమర కారిడార్ మరియు సువర్ణ కారిడార్, జాతీయ రహదారులను భూపటంలో గుర్తించి పేర్కొనండి.

2) భారతదేశ కృత్రిమ ఉపగ్రహ ప్రయోగ చిత్రాలు సేకరించండి.

**IV. కార్యయోజనం:**

1) మీ ప్రదేశంలోని రవాణా వ్యవస్థ గురించి మీ స్నేహితుల జతలో తరగతిలో చర్చించండి.

2) గ్రామీణ రోడ్ల స్థితిగతులు, నిర్వహణా అవసరాల గురించి చర్చించండి.

3) దేశ ఆర్థికాభివృద్ధిలో రవాణా పాత్రను చర్చించండి.

4) కర్నాటకలో ఇస్రో పని మరియు కార్యాచరణాల గురించి. వివరాలు సేకరించండి.

NOT TO BE REPUBLISHED @KTBS

అధ్యాయం – 28

V5K1L6

# భారతదేశ ప్రముఖ పరిశ్రమలు

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- *భారతదేశ పరిశ్రమల ప్రాముఖ్యత, ప్రముఖ పారిశ్రామిక ప్రదేశాలు.*
- *పరిశ్రమల స్థానికీకరణం పైన ప్రభావం చూపు అంశాలు.*
- *వివిధరకాల పరిశ్రమల పరిచయం.*
- *జ్ఞానాధారిత పరిశ్రమలు; సమాచార సాంకేతిక జ్ఞానం, జైవిక సాంకేతిక జ్ఞానం (బయోటెక్నాలజి), ఉన్నత సాంకేతిక జ్ఞానం.*

మానవుల ఆధునిక ఆర్థిక కార్యాచరణాలలో పరిశ్రమలు చాలా ముఖ్యమైనవి. ఏదైనా దేశ ఆర్థిక ప్రగతిని నిర్ణయించడానికి ఆదేశం కల్గియున్న పారిశ్రామికాభివృద్ధిని కూడా ప్రధానంగా పరిగణించబడుతుంది. పరిశ్రమలు నాగరికత లక్షణాలైవుండి, మనకు అవసరమైన వస్తువులను సరఫరా చేయడమేగాక కావలసినన్ని ఉద్యోగావకాశాలు లభింపజేస్తున్నాయి సాధారణంగా ముడి పదార్థాలను సిద్ధ వస్తువులుగా పరివర్తించు మానవుల ఉద్యోగాలన్నింటిని పరిశ్రమలు అని పిలుస్తారు.

**మీకిది తెలిసుండనీ:**

**పరిశ్రమల రకాలు:**

*1) భారీ పరిశ్రమలు*

*2) మధ్యమ పరిశ్రమలు*

*3) చిన్న పరిశ్రమలు*

**ముడి పదార్థాలాధారంగా పరిశ్రమలను వివిధ రకాలుగా విభజించడమైంది.**

*1) వ్యవసాయాధారిత పరిశ్రమలు*

*2) ఖనిజాధారిత పరిశ్రమలు*

*3) అరణ్యాధారిత పరిశ్రమలు*

*4) రసాయన పరిశ్రమలు*

**ఉదా:** చెరకును చక్కెరగా, ప్రత్తిని బట్టలుగా, బాక్సైట్‌ను అల్యూమినియం లోహంగా, చెక్క గుజ్జును కాగితాలుగా పరివర్తించడం.

## భారతదేశ పారిశ్రామిక ప్రదేశాలు (Industrial Zones of India):

భారతదేశంలో స్వాతంత్ర్యానంతర అవధిలోని పంచవార్షిక ప్రణాళికలన్నింటిలో పరిశ్రమలకు ప్రాధాన్యతనివ్వబడింది. గత ఐదు దశాబ్దాలలో భారతదేశం పరిశ్రమలు, సాంకేతిక రంగాలలో సాధించిన ప్రగతిమహత్వపూర్ణమైనది. పరిశ్రమలు దేశంలోని సమగ్ర జాతీయ ఆదాయంలో 35 శాతం తీర్చుతున్నాయి. 'దేశంలోని మొత్తం కార్మికులలో 16 శాతం మందికి ఉద్యోగాలు కల్పించాయి. ఆదాయం మరియు ఉద్యోగాలివ్వడం రెండింటిలోను పరిశ్రమలు భారతదేశంలో వ్యవసాయం తరువాత రెండవ స్థానంలో ఉన్నాయి.

NOT TO BE REPUBLISHED ©KTBS

దేశంలోని కొన్ని భాగాలలో పరిశ్రమలు ఎక్కువగా కేంద్రీకృతమయ్యాయి. ఇలాంటి వాటిని ''పారిశ్రామిక మండలాలు (జోన్లు)అని పిలుస్తారు.

భారతదేశంలో 8 ప్రధాన పారిశ్రామిక మండలాలను గుర్తించడమైంది. అవి:

1) హుగ్లి ప్రదేశం 2) ముంబై–పూనాప్రదేశం, 3) అహ్మదాబాద్–వడోదర ప్రదేశం 4) దామోదరలోయ ప్రదేశం 5) దక్షిణ పారిశ్రామిక ప్రదేశం 6) నేషనల్ క్యాపిటల్ ప్రదేశం 7) విశాఖ పట్టణం – గుంటూరు ప్రదేశం 8) కొల్లం – తిరువనంతపురం ప్రదేశం.

**పరిశ్రమల స్థానికీకరణంపైన ప్రభావం చూపు అంశాలు:**

పరిశ్రమలు అత్యంత అనుకూలకరమైన స్థానాలలో మాత్రమే స్థాపించబడ్డాయి. వాటి స్థానంపైన ముడి పదార్థాలు, శక్తి వనరులు, మార్కెట్, రవాణాసౌకర్యాలు, కార్మికుల సరఫరా, ఓడరేవుల సౌకర్యం మొదలైన చాలా అంశాలు ప్రభావం చూపుతాయి. ఇవే కాకుండా పరిశ్రమల స్థానం తక్కువ ధరలో భూమి లభించడం, సాంకేతికత, ప్రభుత్వ నీతి – నియమాలపైన కూడా ప్రభావితమవుతాయి. పరిశ్రమల స్థానికీకరణ అంశాలు ఒక రకమైన పరిశ్రమ నుండి మరొక రకం పరిశ్రమలకు వ్యత్యాసం కల్గియుంటాయి.

**భారతదేశ ప్రముఖ పరిశ్రమలు:**

**1) ఇనుము మరియు ఉక్కు పరిశ్రమలు:**

వీటిని మూల పరిశ్రమలు అని పిలుస్తారు. దీనికి కారణమేమనగా ఈ పరిశ్రమలు యంత్రోపకరణాలు, రైల్వే, పడవల నిర్మాణం, విద్యుత్ ప్రణాళిక, నీటిపారుదల పథకం కట్టడ నిర్మాణం, గృహ నిర్మాణం మొదలైన ఇంకా ఇతర చాలారకాల పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థాలను ఒదిగిస్తాయి.

**వ్యాప్తి(పంపకం):**

భారతదేశంలో మొత్తం 9 బృహత్ ఇనుము, ఉక్కు పరిశ్రమలున్నాయి. దేశంలో మొదటి ఉక్కు పరిశ్రమ 1870 లో పశ్చిమ బెంగాల్లోని 'కుల్టి' అనుచోట బెంగాల్ ఐరన్ కంపెనీ లిమిటెడ్ సంస్థ నుండి స్థాపించబడింది. తరువాత 1907 లో టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెని జంషెడ్‌పూర్ దగ్గర, 1919లో ది ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కంపెని, పశ్చిమ బెంగాల్‌లోని బర్న్‌పూర్‌లో ఉక్కు కేంద్రం ప్రారంభించబడింది. 1923లో మైసూరు రాజసంస్థానం ది మైసూరు ఐరన్ అండ్ స్టీల్ వర్క్ పరిశ్రమను భద్రావతిలో స్థాపించింది.

**ప్రస్తుతం భారతదేశంలోగల ఇనుము, ఉక్కు ముఖ్య పరిశ్రమలు:**

1) టాటా ఇనుము మరియు ఉక్కు పరిశ్రమ (Tisco) జంషెడ్‌పూర్ – జార్ఖండ్

@KTBS NOT TO BE REPUBLISHED

2) ఇండియన్ ఐరన్ మరియు స్టీల్ కంపెనీ (IISCO), బర్నపూర్ – పశ్చిమ బెంగాల్

3) విశ్వేశ్వరయ్య ఐరన్ మరియు స్టీల్ కంపెని (VISCO), భద్రావతి – కర్నాటక

4) బిలాయ్ ఐరన్ మరియు స్టీల్ కంపెనీ, బిలాయ్ – ఛత్తీస్ ఘడ్

5) రూర్కెలాఐరన్ మరియు స్టీల్ కంపెనీ – ఒడిశా

6) దుర్గాపూర్ ఐరన్ మరియు స్టీల్ కంపెనీ, – పశ్చిమ బెంగాల్

7) బొకారో ఐరన్ మరియు స్టీల్ ప్లాంట్ – జార్ఖండ్

8) సేలం ఐరన్ మరియు స్టీల్ కంపెనీ – తమిళనాడు.

9) విశాఖపట్టణం ఐరన్ మరియు స్టీల్ కంపెనీ విశాఖపట్టణం – ఆంధ్రప్రదేశ్.

ఇటీవల అనేక ప్రైవేట్ సంస్థలు ఉక్కు కర్మాగారాలను స్థాపిస్తున్నాయి. భారతదేశం ఉక్కు ఉత్పాదన మరియు ఎగుమతులకు ఉత్తమ అవకాశాలు కలిగియుంది. దీనివల్ల ఎగుమతులు పెరుగుతున్నాయి.

**2) ప్రతి బట్టల పరిశ్రమ:**

వివిధ రకాల దారాలతో బట్టలు తయారు చేయడాన్ని 'జవుళి పరిశ్రమ' (Textile Industry) అని పిలుస్తారు. జవుళి పరిశ్రమలో ప్రత్తి బట్టల పరిశ్రమ, జనుప నార పరిశ్రమ, రేష్మ పరిశ్రమ, ఉన్ని బట్టల పరిశ్రమ మరియు కృత్రిమ దారాల బట్టల తయారీ మొదలగునవి. ప్రత్తి బట్టల పరిశ్రమ చరిత్ర ఇతర పరిశ్రమల కంటే సుదీర్ఘమైనది. దేశంలో ఈ పరిశ్రమ మొదట 1854లో ముంబై, బరూచ్‌లలో స్థాపించబడ్డాయి. 1951 దేశం మొత్తం 378 ప్రత్తి బట్టల పరిశ్రమలు కల్గియుంది, ప్రస్తుత వీటి సంఖ్య గణనీయంగా పెరిగాయి. ఇవి దేశంలోని 175 పట్టణాలు, నగరాలలో వ్యాపించాయి.

@KTBS NOT TO BE REPUBLISHED

**విస్తరణ (పంపకం):**

మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్నాటక, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్ రాష్ట్రాలు చాలాభాగం ప్రత్తి బట్టల పరిశ్రమలు కల్గియున్నాయి. మహారాష్ట్రలోని ముంబైలో చాలా ఎక్కువ ప్రత్తి కర్మాగారాలున్నాయి. దీనిని భారతదేశ 'మాంచెస్టర్' (ఇంగ్లాండులోని చాలా ప్రముఖ ప్రత్తి బట్టల పారిశ్రామిక కేంద్రం). లేదా భారతీయ 'కాటనోపోలీస్' అని పిలుస్తారు. ఇదే కాకుండా మహారాష్ట్రలోని నాగపూర్, షోలాపూర్, పశ్చిమ బెంగాల్‌లోని కోల్కత్తా, ఉత్తర ప్రదేశలోని కాన్పూర్, మధ్య ప్రదేశ్‌లోని ఇండోర్, గుజరాత్‌లోని సూరత్, తమిళనాడులోని కోయంబత్తూరు, సేలం, చెన్నై, కర్నాటకలోని బెంగళూరు, దావణగెరె ప్రముఖ ప్రత్తి బట్టల పారిశ్రామిక కేంద్రాలు.

### 3) చక్కెర పరిశ్రమ :

> **మీకిది తెలిసుండనీ:**
> - ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ జిల్లా అధిక చక్కెర పరిశ్రమలు కల్గియుండుంట వలన దీనిని 'భారతదేశ జావా' అని పిలుస్తారు.
> - చక్కెర ఇంగ్లీష్ సంభాషణ పదం 'సుగర్' దాని మూలా సంస్కృత భాషలోని 'శర్కర్ ఇదీ కన్నడంలో 'సక్కరె' అయింది.

భారతదేశం ప్రపంచంలో చక్కెర ఉత్పాదనలో ప్రథమ స్థానం మరియు ఎగుమతిలో ద్వితీయ స్థానం పొందింది. చక్కెర తయారీ భారతీయులకు పురాతన కాలం నుండి కూడా తెలుసు. ఈ పరిశ్రమలు చెరకు పండు ప్రదేశంలో స్థాపించ బడుతాయి. భారతదేశంలోని చాలామటుకు చక్కెర పరిశ్రమలు గంగానది. మైదాన ప్రదేశంలో స్థాపించబడ్డాయి. ఈ పరిశ్రమలు కల్గిన ప్రముఖ రాష్ట్రాలు – మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్, మధ్యప్రదేశ్, మొదలైనవి. భారతదేశంలో మొత్తం 700 చక్కెర పరిశ్రమలుండి సుమారుగా 359 టన్నుల లక్షల చక్కెర ఉత్పత్తి అవుతోంది. భారతదేశం నుండి చక్కెర యు.ఎస్.ఎ, బ్రిటన్, ఇరాన్, కెనడా, మలేషియా దేశాలకు ఎగుమతి అవుతోంది.

@KTBS
NOT TO BE REPUBLISHED

### 4) అల్యూమినియం పరిశ్రమ:




అల్యూమినియం అనగా 1886లో కనుగొనబడింది. భారత దేశం ఉత్పాదన చేయు ఇనుముయేతర లోహా లలో అల్యూమినియం చాలా ముఖ్యమైనది. అల్యూమినియం చాలా ముఖ్యమైనది. అల్యూ మినియం పరిశ్రమలు దేశంలోని కొన్ని స్థళాలలో మాత్రమే స్థాపించబడ్డాయి. ఈ పరిశ్రమ ముఖ్యం గా మూడు అంశాలను అవలంబించింది. విద్యుచ్ఛక్తి ఒదిగించడం బాక్సైట్ సరఫరా, ఇతర లోహాలు మరియు పెట్టుబడులు

ఒదిగించడం. భారతదేశంలో ఒడిశా, జార్ఖండ్, ఛత్తీస్ ఘడ్, మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, కర్నాటక మరియు తమిళనాడు రాష్ట్రాలలో ఈ పరిశ్రమలు ఉన్నాయి.

**5) కాగిత పరిశ్రమ :**

> **కార్యాచరణం:**
> సమాచార సాంకేతిక జ్ఞానం మీ పాఠశాలలో ఏవిధంగా ఉపయోగించబడుతున్నదో, తెలుసుకోండి.

భారతదేశంలో మొదటి కాగిత పరిశ్రమ 1840లో పశ్చిమ బెంగాల్‌లోని సెరాంపురంలో హుగ్లినది. తీరంలో స్థాపించబడింది. తరువాత 1867 లో మరొక పరిశ్రమ కోల్కత్తాకు దగ్గరలో గల బాల్టి నగరంలో ప్రారంభమైంది. అడవులలో లభించు వెదురు, చెట్ల తుండ్లు, గడ్డి కాగితం తయారీలో ఉపయోగించు ప్రముఖ ముడి పదార్థాలు. దేశంలోని ఎక్కువ కాగిత పరిశ్రమలు పశ్చిమ బెంగాల్‌లో కనబడుతాయి. ఇవేకాకుండా మహారాష్ట్రలోని ముంబై, పూనా, అమరావతి, నాగపూర్, నాసిక్, కరాడ, ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరం, రాయఘడ్, తిరుపతి, ఉత్తర ప్రదేశ్‌లోని మీరట్, వారణాసి, గజియాబాద్, లక్నోలలో కూడా కాగిత పరిశ్రమలు ఉన్నాయి. గుజరాత్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, తమిళనాడులోని కొన్నిచోట్ల కాగిత పరిశ్రమలు స్థాపించబడ్డాయి. న్యూస్ ప్రింట్ కాగితాన్ని నార్వే, స్వీడన్, కెనడా మరియు అమెరికా సంయుక్త రాష్ట్రాలు దేశాల నుమడి దిగుమతి చేసుకో బడుతోంది.

**6) జ్ఞానాధారిత పరిశ్రమలు (Knowledge Based Industry):**

భారతదేశంలో ప్రస్తుతం చాలావేగంగా అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ అనగా సమాచార సాంకేతిక జ్ఞానం (Information Technology). ఇది జ్ఞానాధారిత పరిశ్రమ అని పిలువబడింది. దీనికి మానవుని జ్ఞానమే ఆధారమయినందున దీనిని ఈ పేరుతో పిలువబడింది. ఇది దేశ ఆర్థిక మరియు ప్రజల జీవన శైలిపైన అపారమైన పరిణామాలు పడ్డాయి. దీని వృద్ధిప్రమాణం మిగిలిన అన్ని పరిశ్రమలకంటే ముందు వరుసలో ఉంది.

**a) సమాచార సాంకేతిక జ్ఞానం: (IT - Information Technology)**

భారత ప్రభుత్వం సాఫ్ట్వేర్ పరిశ్రమ ప్రోత్సహించి ఎగుమతులను ఉత్తేజపరచడానికి సాఫ్ట్‌వేర్ టెక్నాలజి పార్కులను (STP) 1991లో స్థాపించింది. నేడు దేశంలో కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఈ పరిశ్రమపైన సంపూర్ణ నియంత్రణ సాధించాయి. ఈ రాష్ట్రాలు సమాచార సాంకేతిక జ్ఞాన తర్ఫీదు కేంద్రాలు మరియు విశ్వ విద్యాలయాలు అభివృద్ధి పరచాయి. సాఫ్ట్‌వేర్ ముఖ్య ఎగుమతి వస్తువుపై ఉండి, విదేశీ వినిమయం పొందడానికి సహాయపడింది. బెంగళూరు సాంకేతిక జ్ఞానపు ముఖ్య కేంద్రమై ఉంది. దీనిని 'సిలికాన్ సిటి' అంటారు.

@KTBS NOT TO BE REPUBLISHED

**b) జైవిక సాంకేతిక జ్ఞానం: (BT-Biotechnology)**

భారత ప్రభుత్వం 1980లో జైవిక సాంకేతిక జ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి ప్రత్యేకమైన సంస్థను స్థాపించింది. దీనివల్ల వ్యవసాయంలో పెద్దవిప్లవం జరగడం ప్రారంభమైంది.

సస్యాలు, ప్రాణులు మొదలగువాటిని సంకరం చేయడం వలన క్రొత్త క్రొత్త విత్తనాలు, ఔషధాలు, ఎరువులు, జైవిక ఎరువులు వినియోగంతో సోయా, అనప, మొక్కజొన్న, ప్రత్తి మొదలైన సంకర వంగడాలు అభివృద్ధి చేయబడినవి. ఇటీవల సస్య జైవిక సాంకేతిక జ్ఞానం, పరిసరాలు, జీవ వైవిధ్యం, వైద్య జైవిక సాంకేతిక జ్ఞానం కూడా ఉపయోగించబడుతోంది. భారతదేశంలో చాలా రాష్ట్రాలు జైవిక సాంకేతిక జ్ఞానం అభివృద్ధి చేశాయి. వీటిలో ఉత్తర ప్రదేశ్, అరుణాచల ప్రదేశ్, మధ్య ప్రదేశ్, కేరళ, పశ్చిమ బెంగాల్, జమ్ము – కాశ్మీర్, హర్యానా, పంజాబ్, గుజరాత్ మరియు కర్నాటక ముఖ్యమైనవి.

**c) ఉన్నత సాంకేతిక జ్ఞానం (AT - Advanced Technology):**

ఉన్నత సాంకేతిక జ్ఞానపు వినియోగంవలన దూరవాణి, అంతర్జాల (ఇంటర్నెట్) సంపర్కం, రక్షణ శాఖకు సంబంధించి యుద్ధ సామగ్రుల తయారీ, అణుబాంబుల తయారీ ఉపగ్రహ ప్రయోగం, చంద్రుని మీద పాదార్పణ, ప్రభుత్వ కార్యాలయాలలో పారదర్శక ఇ-పాలన (ఉదా: నెమ్మది/శాంతి కేంద్రం, జనస్పందన, సకాల మొదలగునవి) విద్యాసామాజిక, ఆర్థిక సంస్కరణలు – ఇవన్నియు సాధ్యమయ్యాయి ప్రస్తుతం కృత్రిమ మేధస్సు (AI - Artificial Intelligence) వినియోగంతో ఉన్నత సాంకేతిక జ్ఞానం కొత్తిపుంత (దశ) ను పొందింది.

**ఇస్రో – భారతదేశ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ISRO - Indian Space Research Organisation) :**

అంతరిక్ష సాంకేతికత యొక్క ప్రయోజనాలను భారతదేశం మరియు మానవజాతి పురోగతికి ఉపయోగించడాన్ని సాధ్యం చేసిన సంస్థ ఇస్రో. ఈ సంస్థ 1969 ఆగస్టు 15న ఉనికిలోకి వచ్చింది. దీని ప్రధాన కార్యాలయం బెంగళూరులో ఉంది. డా॥ విక్రమ్ సారాభాయ్ ఇస్రో మొదటి అధ్యక్షులు (ఛైర్మన్).

NOT TO BE REPUBLISHED ©KTBS

ఇస్రోయొక్క ముఖ్యమైన సాధనలు (విజయాలు) :

1) భారత జాతీయ ఉపగ్రహ వ్యవస్థ అభివృద్ధి (INSAT - Indian National Setellite Systems)

2) తొలి ప్రయత్నంలోనే మంగళ గ్రహాన్ని (అంగారక గ్రహం) చేరుకున్న తొలి దేశం భారత్. ఈ విజయానికి మూల కర్త ఇస్రో.

3) చంద్రుని దక్షిణ ధృవం దగ్గర బాహ్యాకాశ నౌకను దింపిన మొదటి దేశం భారతదేశం. ఈ సాధనయొక్క వెనుకటి శక్తి ఇస్రో సంస్థది.

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1) బెంగాల్ ఐరన్ కంపెనీ పశ్చిమ బెంగాల్‌లోని ____________ అనుచోట స్థాపించబడింది.

2) వివిధ రకాల దారాలతో బట్టలను తయారు చేయడాన్ని ____________ అని పిలుస్తారు.

3) భారతీయ మొట్టమొదటి కాగితపు పరిశ్రమ ____________. నది ఒడ్డున స్థాపించబడింది.

4) ఇస్రో స్థాపించబడిన సంవత్సరం ____________.

NOT TO BE REPUBLISHED @KTBS

**II. కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా, సమాధానాలు రాయండి.**

5) పారిశ్రామిక మండలాల (జోన్లు) పట్టిక తయారు చేయండి.

6) ఇనుము మరియు ఉక్కు పరిశ్రమలు గల స్థలాలేవి?

7) పరిశ్రమల స్థానికీకరణ పైన ప్రభావం చూపు అంశాలేవి?

8) కాగితం తయారీలో ఉపయోగించు ముడి పదార్థాలు ఏవి?

9) ప్రత్తి బట్టల పరిశ్రమల విస్తరణను వివరించండి.

10) జైవిక సాంకేతిక జ్ఞానంతో వ్యవసాయ రంగంమీద పడిన పరిణామా లేవి?

11) ఉన్నత సాంకేతిక జ్ఞాన వినియోగంవలన కలిగిన మార్పులేవి?

12) ఇస్రో ప్రముఖ సాధనలు ఏవి?

**III. జతపరచి రాయండి**

| అ | ఆ |
|---|---|
| i. ముంబై | (అ) 'సిలికాన్ సిటి' |
| ii. బెంగళూరు | (ఆ) చక్కెర పరిశ్రమలు |
| iii. భద్రావతి | (ఇ) మాంచెస్టర్ ఆఫ్ ఇండియా |
| iv. బెళగావి జిల్లా | (ఈ) విశ్వేశ్వరయ్య ఐరన్ అండ్ స్టీల్ కంపెని |

**IV. కార్యాచరణం:**

1) భారతదేశం భూపటం గీచి, వివిధ పారిశ్రామిక కేంద్రాలను గుర్తించండి.

**V. కార్యయోజనం:**

1) మీకు సమీపంలోగల ఏదైనా ఒక పరిశ్రమను సందర్శించండి. అక్కడ వినియోగించబడు ముడి పదార్థాలు, ఉత్పత్తి చేయు వస్తువుల గురించి వివరాలు సేకరించండి.

@KTBS
NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 29

# భారతదేశ ప్రకృతి వైపరీత్యాలు

Y4Q8S5

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- ప్రకృతి విపత్తులైన తుఫానులు, కారణాలు, పరిణామాలు, ముందు జాగ్రత్తా చర్యలు.
- వరదలు, కారణాలు, ప్రభావిత ప్రదేశాలు, పరిణామాలు, నియంత్రణలు.
- కొండచరియలు విరిగిపడటం, సముద్ర తీరకోత, భూకంపాలు.

## ప్రకృతి విపత్తులు లేదా వైపరీత్యాలు (Natural —Disasters):

ప్రకృతిలో సంభవించు చాలా ఘటనలు మానవాటతీతమైనవి. వీటిని అరికట్టడం, అవి ఎక్కడ, ఎప్పుడు ఎలా సంభవిస్తాయో నిర్ధారించడానికి ఊహించడం ప్రస్తుత వైజ్ఞానిక కాలంలో కూడా అసాధ్యమైంది. ప్రకృతిపరంగా సంభవించు మానవులు ప్రాణం, ఆస్తి–పాస్తుల నాశనానికి కారణమగు, విపత్కర ఘటనలను స్వాభావిక ప్రకృతి వైపరీత్యాలు లేదా విపత్తులు అని పిలుస్తారు. ఇలాంటి ప్రకృతి విపత్తులలో భూకంపాలు, వరదలు, కరువులు, తుఫానులు, కొండచరియలు విరిగిపడటం, కోస్తాప్రాంతకోతలు, హిమపాతం మొదలైనవి ప్రకృతి విపత్తులు.

@KTBS NOT TO BE REPUBLISHED

## తుఫానులు (Cyclones):

పృథ్వీమీద సంభవించు ప్రకృతి విపత్తులలో ఆవర్తన గాలులు అత్యంత హానికరం మరియు వినాశక కారకాలయ్యాయి. ఈ గాలులను సామాన్యంగా 'తుఫానులు' అని అంటారు.

**తుఫానులు ఏర్పడానికి కారణాలు:** తుఫానులు బంగాళాఖాతంలో పుట్టుతాయి. మూడువైపుల భూభాగం ఉండి, భూమి సముద్ర భాగాల మధ్య ఉష్ణోగ్రత, ఒత్తిడిలో తీవ్ర వ్యత్యాసముండి, బంగాళాఖాతంలో తుఫానులు ఏర్పడటానికి కారణమయ్యాయి.

**మీకిది తెలిసుండనీ:**
తుఫానులకు *2004* నాటి అంతర్జాతీయ ఒప్పందం ప్రకారం పేర్లు పెట్టుతారు. ఈ విధంగా ఉత్తర హిందూ మహాసముద్ర తీరం కలిగిన బాంగ్లాదేశ్, భారతదేశం, మాల్దీవులు, మయన్మార్, ఒమన్, పాకిస్తాన్, శ్రీలంక మరియు థాయ్‌ల్యాండ్‌లు తాము ఎంచుకొన్న తుఫానులు పేర్లను భారతీయ వాతావరణ సంస్థ ప్రాంతీయ కార్యాలయం ఢిల్లీలో పేర్కొంటాయి. ఇటీవల సంభవించిన తుఫానులు బాంగ్లాదేశ్ సూచించిన 'చైవర్ జాయ్' అని పిలువబడింది. ఆ తరువాత శ్రీలంకకు చెందిన 'బందూ' థాయిల్యాండ్‌కు చెందిన ఫిట్, బాంగ్లాదేశను చెందిన 'గిరి' భారత దేశానికి చెందిన 'తేజ్' మొదలగు పేర్లు తుఫానులకు పెట్టడమైనది.

- సాధారణంగా ఇవి బంగాళా ఉపసముద్రంలో పుట్టిపశ్చిమంవైపు ప్రయాణించి తమిళనాడు లేదా ఆంధ్రప్రదేశ్ తీరాన్ని కబలిస్తాయి. ఒక్కొక్కసారి వాయువ్యానికి ప్రయాణించి, ఒరిస్సా తీరాన్ని కబలిస్తాయి. భారతదేశంలో తుఫానులు రెండు అవధులలో ఎక్కువగా సంభవిస్తాయి. ఇవి అక్టోబర్ – నవంబర్ నెలలలో ఎక్కువగా సంభవిస్తాయి. ఇవేకాకుండా మే – జూన్ నెలలలో కూడా సంభవిస్తాయి.




NOT TO BE REPUBLISHED @KTBS

**తుఫానుల పరిణామాలు:**

- తుఫానులు అత్యంత భయంకరంగా ఉంటాయి. కొన్ని సమయాలలో తుఫానులు కబలించిన ప్రదేశంలోని జనజీవనమే సంపూర్ణ మార్పు చెందుతుంది.
- వీటివలన అపారమైన మరణాలు సంభవిస్తాయి.
- సముద్ర అలలు లోతట్టు ప్రాంతానికి చాంచి జలచరాలు లవణయుక్తమవుతాయి.

- పంటలు సంపూర్ణంగా నాశనమవుతాయి.
- రవాణా సంపర్కం, విద్యుత్ సౌకర్యం, జనజీవనం అస్తవ్యస్తమవుతుంది.
- తుఫానులు ఆగిన తరువాత అంటువ్యాధులు అపారమైన హాని కల్గిస్తాయి.

**ముందు జాగ్రత్త చర్యలు:**

- ప్రమాదకర తగ్గు ప్రదేశాల నుండి ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించడం.
- విద్యుజ్జనక యంత్రాలు, (జనరేటర్లు) బోట్లు, హెలికాప్టర్ మొదలగు వాటిని సిద్ధం గా ఉంచడం.
- రైలు – బస్సు మొదలైన మార్గాలను తుఫాను ప్రభావిత ప్రాంతాల నుండి దారి మళ్ళించడం.
- సమూహ మాధ్యమాల ద్వారా తుఫానుల గురించిన వివరాలను నిరంతరం ప్రజలకు సమకూర్చడం.
- అవసరంగల సేనా దళాలను సిద్ధపరచడం.
- కావలసినంత త్రాగునీరు, ఆహారం మరియు బట్టలు, నిల్వచేసి ఉంచడం
- ఔషధాలు, ఇతర వైద్య సహాయం కొరకు సంసిద్ధులవడం.

**2) వరదలు (Floods)**

భారతదేశం ప్రతి సంవత్సరం ఎదుర్కొంటున్న ప్రకృతి విపత్తులలో వరదలు చాలా ప్రమాదకరమైనవి. అత్యధిక వర్షం కురిసినప్పుడు, అత్యధిక ప్రమాణంలో మంచు కరిగినప్పుడు నదులనీటి ప్రమాణం, వాటి పాత్ర సామర్థ్యం కంటే ఎక్కువ నదుల ఒడ్డులు పొంగి ప్రవహించడం. దీనిని నదులవరదలు అని పిలుస్తారు. నదులనీరు నదీ పాత్రలలో ప్రవహించలేక రెండు వైపుల తగ్గు ప్రదేశాలను ఆవరిస్తాయి. కొన్ని సమయాలలో ఒకే వైపులో ధారాళంగా వర్షం పడటం వల్ల ఒకేసారి నదులు పొంగి ప్రవహిస్తాయి.

> ***దీనిని తెలుసుకోండి:***
> *జులై 17, 2013*న ఉత్తరాఖండలో మందాకిని నది వరదవలన కేదారనాథ్‌లో ఏర్పడిన విధ్వంసం చాలా భయంకరమైనది.

**వరదలు ఏర్పడటానికి కారణాలు (Causes for Floods):**

- మాన్సూన్ వర్షం అనిశ్చితం. కొన్ని సమయాలలో అత్యధిక వర్షం కురవడం వలన వరదలు ఏర్పడుతాయి.

@KTBS NOT TO BE REPUBLISHED

- నదీ పాత్రలలో చెరువుల, నీరు పరివాహక ప్రాంతాలలో ప్రవహించి వరదలు ఏర్పడుతాయి.
- ఆనకట్టలు, ఇతర అడ్డకట్టలు పగిలి ఒకేసారి విడుదల అగు నీటితో వరదలు ఏర్పడుతాయి.
- నదులు పరివాహక ప్రాంతాలను మార్చడం వల్ల కూడా వరదలు ఏర్పడుతాయి.
- తుఫానుల వలన అపారమైన వర్షం పడటం కూడా వరదలకు కారణమవుతుంది.
- సముద్రాల మధ్యలో భూకంపాలు సంభవించడం వలన కూడా వరదలు ఏర్పడుతాయి.

పై ప్రకృతి (స్వాభావిక) కారణాలేకాకుండా మానవకారణాలైన అరణ్యానాశనం, సరైన పద్ధతిలో కట్టని సేతువులు, ఆనకట్టులు ఒడ్లు, నదీ పాత్రలు, అక్రమంగా భూవినియోగం వలన కలుగు మార్పులు మొదలైనవి ప్రముఖమైన కారణాలు.

**భారతద దేశంలో వరదలకు గురియగు ప్రదేశాలు:**

భారత దేశమంతటా వరదలగు గురియగు ప్రదేశాలు కిందివిధంగా ఉన్నాయి.

- గంగానది ఉపనదులైన యమునా, గండక్, కోసి, ఘాఘ్రనదులు, ఉత్తర ప్రదేశ్, బీహార్‌లో వరదలను ఏర్పరుస్తాయి.
- దామోదర మరియు సువర్ణ రేఖా నదులు ఛత్తీస్ ఘడ్ మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో వరదలు ఏర్పరుస్తాయి.
- బ్రహ్మపుత్ర మరియు దీని ఉపనదులైన దీహాంగ్, దిబాంగ్, సుబన్ సిరి మరియు లోహిత్ మరియు అస్సాం లోయ లోని కొన్ని నదులతో అస్సాంలో వరదలు ఏర్పడుతాయి.
- హిమాలయ పర్వతాలలో మేఘ విస్ఫోటనంతో ఉన్నట్లుండి క్షిప్ర వరదలు ఏర్పడుతాయి.
- నర్మదా, తపతి, సబర్మతి మరియు మహి నదులు ఏడాదిలోని కొన్ని రోజులలో గుజరాత్ రాష్ట్రంలో వరదలను ఏర్పరుస్తాయి.
- కర్నాటకలో కృష్ణా, తుంగభద్రా, ఘటప్రభ, మలప్రభ, దోణినది, బెణెహళ్ళ (తగ్గు) మొదలగునవి వర్షాకాలంలో ప్రవహించి వరదలను ఏర్పరుస్తాయి.

**వరదల వలన కలిగే పరిణామాలు:**

- వరదలు ప్రజల ఆస్తి – పాస్తులు, ఇండ్లు, భూమి, పంటలకు హాని కల్గిస్తాయి.
- దూర సంపర్కం, విద్యుత్ సరఫరా, రవాణా సౌకర్యం మొదలైనవి అస్తవ్యస్తం అవుతాయి.

©KTBS NOT TO BE REPUBLISHED

- వరదల పరిణామాలు సారవంతమైన మట్టి పైభాగం కొట్టుకుపోతుంది. అనేక మొక్కలు– చెట్లు హానికిలోనైతాయి.
- వరదలతో విశాలంగా విస్తరించిన నీరు అనేక రోగాలు ప్రబలడానికి కారణమవుతుంది.

**వరదల నియంత్రణ చర్యలు:**

- వరదల నియంత్రణకు నదుల ఒడ్డున అడ్డకట్టలు నిర్మించాలి.
- నదులకు ఆనకట్టలు నిర్మించి జలాశయాలలో నీటిని నిల్వచేసి, ఇతర చోట్లకు నీటిని ప్రవహింపచేయాలి.
- వరదల ముందు సూచనలు ఇవ్వడానికి సమాచార కేంద్రాలు స్థాపించాలి.
- జలాశయ ప్రదేశాలలో అడవులు పెంచాలి. దీనివలన మట్టి కోతను నియంత్రించి, నదులు, జలాశయాలలో పూడికను తప్పించి వరదలను అరికట్టవచ్చు.

**3) కొండచరియలు విరిగిపడటం లేదా భూపాతం (Land Slide)**

పర్వతాలు లేదా కొండల పైభాగం నుండి, చూపైన ఏటవాలుగా కింది జారునటువంటి భూ రాశిని కుదింపు అంటారు. పర్వతాలనుండి కిందికి జారు వస్తువులలో రాళ్ళు, మట్టి మరియు భగ్నావశేషాలు ముఖ్యమైనవి. చాలా ఎక్కువ చూపైన పర్వత ప్రదేశాలలో భూకుదింపు జరిగితే అవి చాలా వినాశకాలవుతాయి. హిమాలయ ప్రదేశంలో భూపాతంతో హిమపాతాలు ఏర్పడి జనజీవనానికి హాని కల్గిస్తాయి.

**కొండచరియలు విరిగిపడటానికి కారణాలు:**

- పర్వతాలు, సముద్ర తీరాలలో వరుసగా ప్రవహించు నీరు, అలలు భూమిని కోసి ఏటవాలును నిర్మించి, భూపాతం ఏర్పడటానికి కారణమవుతాయి.
- నిటారుగానున్న పర్వత ప్రాంతాలలో రోడ్లు, రైలు మార్గాలు, కాలువలు మొదలగునవి. నిర్మించునపుడు ఏటవాలు మరింత కోణీయవాలుగా మారి భూపాతాలు ఏర్పడుతాయి.
- బంక మట్టి పొరలపైన వదులైన మట్టిపొర ఉన్నచో, ఏటవాలు నిరూరుగామారి భూపాతం ఏర్పడుతుంది.
- గనుల ప్రదేశంలో భూపాతాలు సాధారణ లోతులోగల ఖనిజ నిక్షేపం వరకు గనులను త్రవ్వడంవలన భూపాతాలు ఏర్పడుతాయి.
- అడవులను నరకడం వలన, కొట్టుకు పోయిన ఏటవాలు లోతుగా గుంత ఏర్పడుటవలన భూపాతాలు ఏర్పడుతాయి.

©KTBS NOT TO BE REPUBLISHED

**కొండచరియలు విరిగి పడటం వలన పరిణామాలు:**

- భూపాతం వలన అనేక చిన్న నదులు ప్రవహించడానికి అడ్డంకులు ఏర్పడుతాయి.
- రవాణా సంచారానికి అడ్డంకి ఏర్పడుతుంది.
- గుంతలు, అనేక వృక్షజాలాలు భూగతం అవుతాయి.
- భూపాతాలు అనేక ప్రాణహాని, ఆస్తి నష్టాలు ఏర్పరచుస్తాయి.

**4) సముద్ర తీరకోత (Coastal Erosion):**

సముద్రంలోని అలలు నిరంతరం తీరప్రదేశాలను కబలిస్తాయి. వీటివల్ల తీరప్రదేశం కోతకులోనవుతుంది. ఈ విధంగా అలలతో తీరవలయం కోతకు గురికావడాన్ని ''తీరప్రాంత కోత'' లేదా సాధారణంగా ''సముద్ర తీర కోత'' అని పిలుస్తారు.

భారతదేశంలో సముద్ర తీర కోత అలల తాకిడి ఎక్కువగాగల నైఋుతి మాన్సూన్ పవనాల అవధి మరియు తుఫానుల అవధిలో సంభవిస్తుంది. నైఋుతి మాన్సూన్ పవనాలు ప్రారంభంలోనే అరేబియా సముద్రంలో చాలా ఎక్కువ ఎత్తైన అలలు తీర ప్రదేశాన్ని తాకి, భూ ప్రదేశాన్ని కబళిస్తాయి. దీనివల్ల పశ్చిమ తీర రాష్ట్రాలైన కేరళ, కర్నాటక, గోవా రాష్ట్రాలలో సముద్రతీర కోత ఎక్కువ ఇవే కాకుండా తమిళనాడులోని కన్యాకుమారి, మహారాష్ట్ర, గుజరాత్లో సముద్ర తీర కోత కనబడుతుంది. అయితే తూర్పు తీరప్రాంతంలో సముద్ర తీరకోత ప్రమాణం చాలా తక్కువ.

**పరిణామాలు:**

- అలలు తీరాన్ని కోయడం వలన అపారమైన భూప్రదేశం సముద్రం పాలవుతుంది. ఇండ్లు, రోడ్లు మొదలైనవి మునిగి అపారనష్టం కల్గుతుంది.
- తోడటం నిషేధించాలి. తీర ప్రదేశంలో ఇసుక తీయడం నియంత్రించాలి.

**నిర్వహణ:**

- తీర ప్రదేశంలో ఇసుక తోడటం నిషేధించాలి.
- తీర ప్రాంతం పొడవునా అలలు ప్రబలంగా ఉన్నవైపు అడ్డు గోడలు నిర్మించాలి.
- తీరం ప్రాంతం పొడవునా మందపు బండలు రాశివేసి, అలల ప్రభావం నియంత్రించాలి.
- వీటన్నింటి కంటే తీరం పొడవునా 'మ్యాంగ్రూవ్' అడవుల పెంచడానికి కార్యక్రమాలు చేపట్టడం అత్యంత పరిణామ క్రమం అవుతుంది.

@KTBS NOT TO BE REPUBLISHED

**5) భూ కంపాలు (Earth Quakes):**

భూమిపైన సంభవించు ప్రకృతి విపత్తులలో భూకంపాలు ముఖ్యమైనవి. భూమిలోపలి అంతర్గక శక్తివలన అనిరీక్షితంగా భూమియొక్క పైపొర కంపించడాన్ని'భూకంపం' అని పిలుస్తారు. దీనివలన భూ ఉపరితలం కంపించడం, అదరడం ఏర్పడుతుంది.

**భూకంపాలకు కారణాలు:**

- భూమిలోపల (అంతర్గతంగా) శిలాఫలకాల చలనం.
- శిలాగోళం (లిథోస్పియర్) ఉపరితలాలోగల ద్రవరూప మ్యాగ్నా ఒకచోటనుండి మరొక చోటికి తరలిపోవడం వలన.
- నగరీకరణం వలన భూపొరలలో ఒత్తిడి పెరిగి, భూకంపాలు సంభవిస్తాయి.
- అరణ్యానాశనం, ఆనకట్టల నిర్మాణం, గనుల పరిశ్రమల వలన భూకంపాలు సంభవిస్తాయి.

**భారతదేశంలో వీటి విస్తరణ:** ఉత్తర హిమాలయ పర్వతాలు, తూర్పు అస్సాం, పశ్చిమంలో గుజరాత్ వలయాలలో చాలా భాగం భూకంపాలు సంభవిస్తాయి. దక్షిణ భారతదేశంలో కోయా, లాతూర్ మొదలైన వైపుల భూకంపాలు సంభవిస్తాయి.

NOT TO BE REPUBLISHED @KTBS

**భూకంప పరిణామాలు:**

- ప్రజల మరణాలు మరియు ఆస్తి-పాస్తుల హాని,
- రవాణా సంపర్కం కోత,
- రోగాలు ప్రబలడం,
- సముద్ర అలలు ఒడ్డులను కబళించడం,
- సునామి.
- నదుల దిక్కు మార్పిడి మొదలైనవి,

**భూకంపాలకు ముందు జాగ్రత్త చర్యలు:**

- భూకంపాలు అధికంగా సంభవనీయ ప్రాంతాలలో బహు అంతస్థుల కట్టడాలను నిషేధించడం.
- ఈ ప్రాంతాలలో కట్టడాలను తేలికపాటి వస్తువులతో నిర్మించడం.
- కట్టడాలు స్థితి స్థాపకత్వ గుణాన్ని కల్గునట్లు నిర్మించడం.
- భూకంపం సంభవించినప్పుడు ఎలా నడుచుకోవాలో అనేదానిని గురించి ప్రజలకు అవ గాహనమివ్వడం.

- భూకంపం సంభవించదగు ప్రదేశాలకు త్వరితగతిన వైద్య సేవలు లభించునట్లు వ్యవస్థ చేసుకోవడం.

**ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు చేపట్టగల పరిష్కార మార్గాలు :**

సిద్ధపరచిన ఆహారం, ఆహార సంపకం, శుద్ధ త్రాగునీటి సరఫరా, ఔషధాల పంపిణీ తాత్కాలికవసతి వ్యవస్థ, అవసరమైన ప్రాథమిక సౌకర్యాలను అత్యవసరంగా సమకూర్చు విధానాలు చేపట్టడం.

## అభ్యాసాలు

**I. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి.**

1) ప్రకృతి వైపరీత్యాలు అనగానేమి ?
2) తుఫానుల పరిణామాలేవి ?
3) వరదలు అనగానేమి ?
4) భూపాతం అనగానేమి ?
5) భూకంపం అనగానేమి ?
6) వరదలు ఏర్పడటానికి కారణాలు మరియు గురియగు ప్రదేశాలను వివరించండి.
7) సముద్ర తీరకోత అనగానేమి ? దాని నిర్వహణను తెల్పండి.
8) భూకంపం పరిణామాలు, ముందు జాగ్రత్త చర్యలు తెల్పండి.

**II. కార్యాచరణాలు:**

1) భారతదేశంలో సంభవించు భూకంపాలు, వరద పీడిత ప్రదేశాలను భూపటంలో గుర్తించండి.
2) తుఫానులకు పేరు పెట్టడం వలన ఏమేమి ప్రయోజనాలున్నాయో, తరగతిలో చర్చించండి.

**III. కార్య యోజనం:**

1) మీ ఉపాధ్యాయుల సహాయంతో భారతదేశంలో ఇదివరకు వరద పీడిత ప్రదేశాలుగా గుర్తించబడిన ప్రదేశాలను పట్టీ చేయండి.

@KTBS NOT TO BE REPUBLISHED

ఆర్థిక శాస్త్రం

## అధ్యాయం – 30

# గ్రామీణాభివృద్ధి

F4U6T1

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- గ్రామీణాభివృద్ధి అర్థం మరియు ప్రాముఖ్యత
- గ్రామీణాభివృద్ధి మరియు వికేంద్రీకరణం.
- గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ సంస్థలు
- గ్రామీణాభివృద్ధి మరియు మహిళలు.

©KTBS NOT TO BE REPUBLISHED

భారతదేశం గ్రామాల (పల్లెల) దేశం 2011 నాటి జనాభా లెక్కల ప్రకారం 68.84 శాతం మంది ప్రజలు గ్రామాలలో నివసిస్తున్నారు. వీరిలో మూడింట ఒక భాగం నిరుపేదరికంతో నివసిస్తున్నారు. జాతిపిత మహాత్మా గాంధీ చాలా గతంలోనే "భారతదేశ నిజమైన అభివృద్ధి అనగా అది గ్రామాల అభివృద్ధి'' అన్నారు.

స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వం అనుసరించిన అభివృద్ధి సూత్రాలు కేవలం నగర కేంద్రిత అభివృద్ధికి అవకాశమిచ్చాయి. అనగా నగరాలలో పరిశ్రమలు అభివృద్ధి చెంది, నగరాలు అభివృద్ధిచెందాయి. గ్రామీణ పరిశ్రమలు నశించి, గ్రామీణ ప్రజలు నగరాలకు వలసలు రావడం ప్రారంభించారు. ఉదారీకరణం మరియు ప్రపంచీకరణం ప్రక్రియల అమలువలన అత్యాధునిక సాంకేతిక జ్ఞానాన్ని తనదిగా అనిపించుకొని పరిశ్రమలు, సేవా రంగాలు చాలావేగంగా విస్తరిస్తున్నాయి. ఈ రంగంలోని చాలా అవకాశాలు నగర వాసుల పాలవుతున్నాయి. ఆధునిక జీవనశైలిలో నగరాలు ప్రకాశిస్తున్నాయి.

బహుతేకం వ్యవసాయాన్నే అవలంభించిన గ్రామీణ ప్రజలలో పేదరికం పెరిగింది. వీరిలో మూడింట ఒక భాగం ప్రజలు నిరుపేదరికంతో జీవిస్తున్నారు. ఆధునిక పెట్టుబడులకు లోనైగ్రామీణ కుటీర పరిశ్రమలు నశించిపోయాయి. చాలా ఎక్కువ మంది ప్రజలు ప్రాథమిక రంగంలో శ్రమిస్తున్ననూ జాతీయాదాయానికి ఈ రంగంలోని సేవలు చాలా తక్కువగా ఉండి, అది నిరంతరం తక్కువ అవుతున్నది. దీనివలన నగరాలు మరియు గ్రామీణ ప్రదేశాల మధ్య అంతరం రోజురోజుకు పెరుగుతోంది. ఈ అసమతూలనాన్ని నిర్మూలించి, దేశ సర్వతోముఖ అభివృద్ధి సాధించాలంటే మొదట గ్రామీణ ప్రదేశాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.

## 1. అర్థం మరియు ప్రాముఖ్యత (Meaning and Importance)

**గ్రామీణాభివృద్ధి అర్థం :** గ్రామీణాభివృద్ధి చాలా విస్తారమైన అర్థ వ్యాప్తిని పొందింది. అది గ్రామీణ ప్రదేశాలలో వ్యవసాయం మరియు వ్యవసాయ సంబంధ కార్యాచరణాల అభివృద్ధితోపాటు వసతి, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, రవాణా, సంపర్కం మొదలైన సామాజిక మరియు ఆర్థిక మూల సౌకర్యాల అభివృద్ధి, ఉద్యోగ నిర్మాణం, సామాజిక సంక్షేమం మొదలైన చాలారకాల కార్యాచరణాలతో కూడిన విస్తృత అభివృద్ధి కార్యక్రమం అయింది.

గ్రామీణాభివృద్ధి కూడా గ్రామీణ ప్రదేశాలలో నివసిస్తున్న రైతులు, వ్యవసాయ కూలీలు, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు మొదలైన వెనుకబడిన ప్రజలందరి జీవన ప్రమాణాన్ని ఉన్నతీకరించు మహత్తర ఆశయం కల్గింది. సంక్షిప్తంగా చెప్పాలంటే స్థానికంగా లభ్యంగల నైసర్గిక మరియు మానవ వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకొని గ్రామీణ ప్రజల సామాజిక–ఆర్థిక, విద్యా స్థితిగతులను ఉన్నతీకరించడాన్ని గ్రామీణాభివృద్ధి అని పిలువబడింది.

**గ్రామీణాభివృద్ధి ప్రాముఖ్యత –** భారతదేశ ఆర్థికాభివృద్ధిలో గ్రామీణాభివృద్ధి కూడా ఎక్కువగా ప్రాముఖ్యత పొందింది. గ్రామీణ ప్రదేశాలలో చాలా ఎక్కువ మంది నివసిస్తున్నారు. వారు పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత, అనారోగ్యం, కనీస సౌకర్యాల కొరత మొదలైన చాలా రకాల సవాళ్ళను ఎదుర్కొంటున్నారు. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఈ సవాళ్ళను సమర్థవంతంగా ఎదుర్కొని, గ్రామీణ భారతదేశాన్ని సంపన్న మరియు ధనిక దేశంగా చేయాల్సిన అవసరం ఉంది.

గ్రామీణ ప్రజలకు విద్య, తర్ఫీదు, ఆరోగ్యం, పరిశుభ్రత, మొదలగు సౌకర్యాలు సమకూర్చి, వారి జ్ఞానం, నైపుణ్యం, పనిచేసే సామర్థ్యం పెంచాల్సి ఉంది. గ్రామీణ ప్రదేశాలలో వ్యవసాయం తోపాటు పాడి పరిశ్రమ, మత్స్యపరిశ్రమ, రేష్మ పరిశ్రడు, కోళ్ళ పెంపకం మొదలగు వ్యవసాయ సంబంధించిన కార్యాచరణాలు అభివృద్ధి చేసి, వ్యవసాయాన్ని ఒక లాభదాయక, ఆకర్షణీయ ఉద్యోగంగా అభివృద్ధి చేయాల్సి ఉంది. దీనివలన గ్రామీణ ప్రజలు నగరాలకు వలస వెళ్ళడాన్ని తప్పించవచ్చు.

గ్రామీణ ప్రదేశాలలో కనీస సౌకర్యాల కొరత తీవ్రంగా కనబడుతోంది. విద్యుత్తు, నీటి పారుదల, రవాణా, సంపర్కం, మార్కెట్ మొదలైన అవసరమైన మూల సౌకర్యాలు గ్రామీణ ప్రజలకు సమకూర్చి, గ్రామీణ ఉత్పాదకతను పెంచాల్సి ఉంది. వ్యవసాయ ఉత్పత్తులను ముడి పదార్థ రూపంలోనే నగరాలకు సాగించి, అమ్మడానికి బదులు, వాటిని గ్రామాలలోనే సంస్కరించి సిద్ధ వస్తువులుగా మార్చి విలువవర్ధన చేసి అమ్మవచ్చు. దీనివలన గ్రామీణ ప్రజలకు ఉద్యోగావకాశాలు పెరగడంతోపాటు, వారి ఆదాయం కూడా పెరుగుతుంది. చిన్నమరియు కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేసి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపరచవచ్చు.

© KTBS NOT TO BE REPUBLISHED

వ్యవసాయ కూలీలు, షెడ్యూల్డుకులాలు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన మరియు పేదప్రజలకు నిరంతరం ఉద్యోగావకాశాలు దొరుకునట్లు చేయు వ్యవస్థను నిర్మించాల్సి ఉంది.

నగరాలలోని ప్రజలకు లభ్యంగల అన్ని సౌకర్యాలు అవకాశాలు గ్రామీణ ప్రజలకు కూడా దొరుకునట్లుండాలి. అభివృద్ధి ప్రక్రియలో గ్రామీణవాసులు కూడా పాల్గొనునట్లుండాలి. అభివృద్ధి ఫలాలు వీరికి కూడా సమానంగా లభించాలి. గ్రామీణాభివృద్ధి ద్వారా దీనిని సాధించాల్సి ఉంది.

### 2. అధికార వికేంద్రీకరణం (De-centralisation of Power)

ప్రతి గ్రామ పరిపాలనా అధికారం మరియు అభివృద్ధి బాధ్యతను గ్రామ ప్రజలకు అప్పగించడాన్ని అధికార వికేంద్రీకరణం అంటారు. వికేంద్రీకరణంతో స్వావలంబనం, స్వయం పూర్ణం మరియు సమృద్ధంగ్రామాలను అభివృద్ధి చేయవచ్చు. దీనినే మహాత్మాగాంధి గ్రామ స్వరాజ్యం అని పిలిచారు. వికేంద్రీకరణం అన్ని రకాల శోషణలను అరికడుతుంది. మానవస్వాతంత్ర్యం, ఘనతను సంరక్షిస్తుంది. సహానుభూతి, సహకారంలాంటి మానవీయ విలువలను పెంచుతుంది.



మూడు దశల పంచాయతి రాజ్ వ్యవస్థ

వికేంద్రీకరణ అమలుకొరకు పంచాయతి రాజ్ వ్యవస్థను అమల్లోకి తేవడమైంది. 1993లో అమల్లోకి వచ్చిన 73వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా భారతదేశం దేశమంతటా ఏకరూప పంచాయతి సంస్థలకు ఉనికిలోనికి తెచ్చింది. దీనివలన పంచాయతి సంస్థలకు రాజ్యాంగపరమైన స్థానం లభించింది. ఈ సవరణ చట్టం ప్రకారం మూడు దశలలో (Three tier system) పంచాయతీరాజ్ సంస్థలు ఉనికిలోనికి వచ్చాయి. అవి ఏవనగా గ్రామ పంచాయతి, తాలూకా పంచాయతి, జిల్లా పంచాయతి. పంచాయతి సంస్థలు ప్రజాప్రభుత్వ సూత్రాల కనుగుణంగా పనిచేస్తాయి.

### 3. గ్రామీణాభివృద్ధిలో పంచాయతి రాజ్ సంస్థల పాత్ర (Role of Panchayath Raj Institutions)

గ్రామీణాభివృద్ధిలో గ్రామాల ప్రజలు పాల్గొనునట్లు చేయడంలో పంచాయతి రాజ్ సంస్థల పాత్ర ఉన్నతమైనది. అవి గ్రామాలకు రోడ్లు, మురికి కాలువలు, త్రాగునీరు, వీధిదీపాలు, మరుగుదొడ్లు, పాఠశాలలు, ఆసుపత్రి కట్టడాలు, మార్కెట్ మొదలగు సముదాయాలకు ఉపయోగమయ్యే మూలసౌకర్యాలను అభివృద్ధి చేయడానికి అవకాశముంది. ప్రాథమిక,

@KTBS NOT TO BE REPUBLISHED

మరియు మాధ్యమిక విద్య, వయోజన విద్య, సాంకేతిక మరియు వృత్తి తర్ఫీదుకు ప్రోత్సాహం, ఆరోగ్యం, పరిశుభ్రతా సౌకర్యాల విస్తరణ ద్వారా మానవ వనరులను అభివృద్ధి చేయడంలో కూడా పంచాయతిరాజ్ సంస్థలు పనిచేయాల్సి ఉంది.

**మీకిది తెలిసుండనీ :**

*PURA*

*(PURA = Providing Urban Amenities in Rural Areas)*

*గ్రామీణ ప్రదేశాలకు నగరాల సౌకర్యాలను ఒదిగించడం (PURA) ఇది మాజి రాష్ట్రపతి డా. A.P.J. అబ్దుల్ కలాం. గ్రామీణాభివృద్ధి కొరకు రూపించిన ఒక అత్యుత్తమ మాదరి ప్రణాళిక PURA మాదరిగ్రామాల నాలుగు రకాల సంపర్కాలను కల్గియుంది. 1) భౌతిక సం పర్కంలో 15–25 గ్రామాల ఒక గుంపు పరస్పరం రోడ్ల సంపర్కం పొందుతుంది. ఈ గ్రామాలకు పొందుకొనునట్లు రింగురోడ్లు ఉంటాయి. దీనితో పాటు విద్యుత్తు సంపర్కం పొందుతాయి. 2) జ్ఞాన సంపర్కం అనగా రింగురోడ్ల ప్రతి 5–7 కి. మీ అంతరంలో ఒక పాఠశాల ఒక ఉన్నత విద్యాకేంద్రం, ఒక పాఠశాల, ఒక ఉన్నత విద్యాకేంద్రం, ఒక ఆసుపత్రి స్థాపించడం. 3) ఎలెక్ట్రానిక్ సంపర్కం అనగా, గ్రామాలకు ఆధునిక దూర సంపర్కం సమాచార సాంకేతిక జ్ఞాన సేవలను సమకూర్చడం. 4) ఆర్థిక సంపర్క గురి గ్రామాల గుంపులోపల ఉత్తమ మార్కెట్ స్థాపించడం. ఇందులో గ్రామీణ ప్రజల ఉత్పత్తులన్నింటిని అమ్మడానికి, రోజువారి వినియోగ వస్తువులను కొనడానికి అనుకూలంగా ఉండాలి.*

NOT TO BE REPUBLISHED
© KTBS

గ్రామీణ ఉత్పాదక కార్యాచరణాలైన వ్యవసాయం, పాడి పరిశ్రమ, కోళ్ళపెంపకం, మత్స్య పరిశ్రమ, సామాజిక అరణ్యాలు మొదలగు వాటిని అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలకు పనిచేయు అవకాశాలు పెంచాల్సి ఉంది చెరువు గట్ల నిర్మాణం, వాటిలో పూడిక తీయడం, చిన్న నీటి పారుదల ప్రణాళికల నిర్వహణ మొదలగు కార్యాల ద్వారా వ్యవసాయ నీటి పారుదలను విస్తరించాల్సి ఉంటుంది. గ్రామీణ మరియు కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేయవచ్చు. ఆహార సంస్కరణా అంశాల స్థాపనకు ప్రోత్సాహమివ్వవచ్చు. పంచాయతీల ద్వారా వీటి అభివృద్ధి కొరకు సమ్మేళనాలు, చర్చాగోష్టులు, శిక్షణా కార్యక్రమాలు ఏర్పరచవచ్చు.

''మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉద్యోగ ఖాతరి యోజన'', (MGNREGA) స్వర్ణజయంతి గ్రామ స్వ–రోజ్‌గార్‌యోజన (SGSY) మొదలగు ఉద్యోగ నిర్మాణం, పేదరిక నిర్మూలన యోజనలను పంచాయతి సంస్థల ద్వారా పరిణామక్రమంగా అమలు చేయాల్సి ఉంది.

దీనివలన గ్రామీణ పేదరికం, నిరుద్యోగాలు నిర్మూలించడానికి అవకాశముంది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, అంబేద్కర్ వాల్మీకి వసతి యోజన, ఆశ్రయ యోజన 'బసవ వసతి ప్రణాళిక' మొదలగు వసతి ప్రణాళికలను అమలు చేసి, వసతి హీనులందరికి ఇండ్లు నిర్మించి ఇవ్వవచ్చు. సువర్ణ గ్రామోదయ యోజన ద్వారా మూలభూత సౌకర్యాలను బలపరచవచ్చు. గ్రామాలలోని చౌక దుకాణ వ్యవస్థను బలపరచి, అర్హులైన పేదలకు అవసరమైన ఆహార ధాన్యాలు సమర్థవంతంగా లభించునట్లు చేయవచ్చు.

గ్రామాలలోని వయోవృద్ధులు, వితంతువులు దివ్యాంగులు, మానసిక అస్వస్థులు మొదలగువారిని గుర్తించి, వారికి ప్రభుత్వం నుండి దొరకాల్సిన సౌకర్యాలను లభింపచేయడం ద్వారా సమాజ సంక్షేమ సేవలను సమకూర్చాలి. మహిళా స్వయం సహాయ సంఘాలను నిర్వహించి, ఉత్పాదక కార్యాచరణాలను ప్రోత్సహించి, దేశాభివృద్ధిలో మహిళలు కూడా సక్రమంగా పాల్గొనునట్లు చేయవచ్చు.

గ్రామీణ జాత్రలు, పండుగలు, పర్వదినాల ద్వారా సామాజిక మరియు సాంస్కృతిక కార్యాచరణాలను ప్రోత్సహించవచ్చు. దీనివలన గ్రామీణ కళలు అభివృద్ధి చెంది, గ్రామీణ సంస్కృతి సమృద్ధి చెందుతుంది.

మొత్తానికి గ్రామీణ ప్రదేశాల సర్వతోముఖ అభివృద్ధిలో అక్కడి పేదరికం, నిరుద్యోగాలను నిర్మూలించడంలో గ్రామీణప్రజలకు స్వావలంబనం, సమృద్ధమైన బ్రతుకును నిర్మించుకోవడంలో ప్రజాప్రభుత్వం నిర్మించడంలో పంచాయతి రాజ్ సంస్థలు చాలా మహత్తర పాత్ర నిర్వహిస్తున్నాయి. గ్రామీణాభివృద్ధిలో పంచాయతీరాజ్ సంస్థలు పైన పేర్కొన్న కార్యాలన్ని చేబట్టబడి, అభివృద్ధి మార్గంలో జరుగుతుండటం చూడవచ్చు.

@KTBS NOT TO BE REPUBLISHED

## 4. అభివృద్ధిలో మహిళ (Women in Development)

మానవ జీవితంలో మహిళ అమ్మగా, భార్యగా, కోడలుగా, కూతురుగా నానారకాల కర్తవ్యాలు నిర్వహిస్తోంది. మానవ జీవితం రూపు చెందడమే మహిళనుండి, ఆమె ఇంటిలోపల పనిచేయడమేగాక, ఇంటి బయట రైతుగా, కార్మికురాలిగా, ఉద్యోగిగా, అధికారిగా, పారిశ్రామికవేత్తగా, నీతి (సూత్రాలు) రూపకరాలిగా, పురుషులతో సరిసమానంగా పని చేస్తోంది. అందువలన దేశాభివృద్ధిలో, అందులోను విశేషంగా గ్రామీణాభివృద్ధిలో, మహిళ పాత్ర నిర్ణాయకమైనది.

మహిళలు వ్యవసాయం, పశువుల పెంపకం, సంపద, పట్టు సేద్యం, తోటల పెంపకం, పుష్పసేద్యం, కోళ్ళ పెంపకం రంగాలలో ఎక్కువగా శ్రమిస్తున్నారు. వ్యవసాయ కార్మికులలో కూడా మహిళలే ఎక్కువగా ఉన్నారు. విద్యావంత మహిళలు ఆర్థిక వ్యవస్థలోని వివిధ



వ్యవసాయంలో మహిళ



పరిశ్రమలో మహిళ



పైలెట్‌గా మహిళ

మహిళలు రాజకీయ రంగంలో కూడా తమ సత్తాచూపుతున్నారు. గ్రామ పంచాయతి నుండి మొదలుకొని రాష్ట్రపతి వరకు ప్రభుత్వంలోని వివిధ దశలలో రాజకీయ నాయకురాళ్ళుగా కూడా ముందంజలో చాలా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పంచాయతీ రాజ్ సంస్థలలో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం వలన, సామాన్య గ్రామీణ మహిళ కూడా అధికారం చేపట్టి గ్రామాల అభివృద్ధిలో పనిచేయడానికి అవకాశముంది, ప్రస్తుతం కర్నాటకలోని పంచాయతి సంస్థలకు ఎన్నికైన సభ్యులలో అర్థం కంటే ఎక్కువ మంది మహిళా సభ్యులుండటం గొప్ప అంశమయింది.

గ్రామీణ ప్రదేశాల పల్లెలన్నింటిలో, **''మహిళా స్వయం సహాయక సంఘాల (స్త్రీ శక్తి సంఘాలు)''** ను అమల్లోకి తేవడమైంది. ఇవి గ్రామీణ పేద మహిళలను నిర్వహించడంలో, వారిని ఆర్థిక స్వావలంబులుగా చేయడంలో మహత్తర పాత్ర నిర్వహిస్తున్నాయి. ఈ సంఘాల సభ్యులైన మహిళలు వీటి ద్వారా సులభంగా అప్పులుపొంది ఉత్పాదక కార్యాచరణాలలో సక్రమంగా పనిచేస్తున్నారు. అత్యంత విజయవంతంగా పని చేస్తున్న ఈ సంఘాలు పొదుపు సేకరణ మరియు అప్పులు వసూళ్ళలో ఉత్తమ సాధన చేస్తున్నాయి. గ్రామాలలో త్రాగుడు, పేకాట మొదలగు దుశ్సంఘటనలు విస్తారంగా పెరుగుతున్నాయి. బాల్యవివాహాలు, వరకట్నం కులవ్యవస్థ మూఢనమ్మకాలు, మహిళలు మరియు పిల్లల శోషణ మొదలగు సామాజిక పిడుగులు ఇంకనూ సజీవంగానే ఉన్నాయి. ఎదుగుతున్న మహిళలు నిర్వహణా ప్రయత్నం ద్వారా ఇలాంటి దుశ్చర్యలను నిర్మూలించాల్సి ఉంది. దాని ద్వారా శుభ్రమైన మరియు ప్రగతిపర సమాజాన్ని నిర్మించడం లో సహాయపడవచ్చు.

**కార్యాచరణం :**
మీ ఊరిలోగల మహిళా స్వయం–సహాయక సంఘాన్ని సందర్శించి, దాని కార్యాలను తెలుసుకోండి.

NOT TO BE REPUBLISHED @KTBS

మహిళలు ఇంట్లోచేయు కూలి రహిత పనిని శ్రమగా గుర్తించడంలేదు. ఇంటిలోపలి, ఇంటి బయట పనిని గణనకు తీసుకుంటే మహిళలు పురుషుల కంటే ఎక్కువసేపు పని చేస్తున్నారు. అయిననూ వారి పనిలో ముక్కాలు భాగం కూలిరహిత శ్రమమైయుండి, దానిని జాతీయ ఆదాయంలో కూడా పరిగణించడం లేదు. మహిళా కార్మికులకు సమాన వేతనం మరియు ఉద్యోగస్థ మహిళలకు రక్షణ సమకూర్చవలసిన అవసరం ఉంది. మొత్తానికి దేశ ఆర్థికాభివృద్ధిలో స్త్రీ-పురుషులిద్దరూ సమానమైన బాధ్యత కల్గియున్నారు. వారిద్దరూ ప్రగతి రథంలో రెండు చక్రాలున్నట్లు.

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జాబులతో పూరించండి.**

1. భారతీయ నిజమైన అభివృద్ధి అనగా, అది గ్రామాల అభివృద్ధి అని చెప్పినవారు ________________.
2. రాజ్యాంగంలోని 73వ సవరణ చట్టం ప్రకారం భారతదేశంలో ________________ దశల పంచాయతీరాజ్ సంస్థలు ఉనికిలోనికి వచ్చాయి.
3. పంచాయతి సంస్థలు ________________ సూత్రాల కనుగుణంగా పనిచేస్తాయి.
4. గ్రామీణ పేద మహిళలను కార్యంనిర్వహించడానికి మరియు వారిని ఆర్థికంగా చేయడానికి ________________ లను ఉనికిలోనికి తేవడమైంది.

**II. కింది ప్రశ్నలకు ఒక్కొక్కవాక్యంలో జవాబులివ్వండి.**

5. గ్రామీణాభివృద్ధి యొక్క అర్థం తెల్పండి.
6. అధికార వికేంద్రీకరణం అనగానేమి?
7. మూడు దశల పంచాయతీరాజ్ సంస్థలను పేర్కొనండి.
8. ఏవైనా రెండు వసతి ప్రణాళికలు తెల్పండి.
9. మాహిళల ఏ పనిని శ్రమ అని పరిగణించబడదు?

NOT TO BE REPUBLISHED @KTBS

**III. కింది ప్రశ్నలకు ఐదారు వాక్యాలలో జవాబులివ్వండి.**

10. భారతదేశంలో గ్రామీణ ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది? ప్రాముఖ్యతన

11. గ్రామీణాభివృద్ధి ప్రాముఖ్యతను సంక్షిప్తంగా వివరించండి.

12. మహాత్మా గాంధీజీగారి గ్రామస్వరాజ్యం కల్పనను వికేంద్రీకరణ నేపథ్యంలో తెల్పండి.

13. గ్రామీణాభివృద్ధిలో పంచాయతి రాజ్ సంస్థల పాత్ర రాయండి.

**IV. కార్యాచరణాలు :**

1. మీకు సమీపంలోగల పంచాయతిని సందర్శించి, అది గ్రామీణ ప్రదేశ అభివృద్ధికొరకు నిర్వహిస్తున్న కార్యాలను పట్టీచేయండి.

2. మీకు సమీపంలోగల మహిళా స్వయం సహాయక సంఘాన్ని సందర్శించి, మహిళలను స్వావలంబులుగా చేయడంలో వాటి పాత్ర గురించి వివరాలు పొంది, తరగతిలో చర్చించండి.

@KTBS
NOT TO BE REPUBLISHED

## అధ్యాయం – 31

# సర్వజన ద్రవ్యం మరియు బడ్జెట్

## (Public Finance and Budget)

B1C3H1

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- సర్వజన ద్రవ్య (నిధి) అర్థం మరియు ప్రముఖ్యత.
- బడ్జెట్
- సర్వజన వ్యయాలు మరియు సర్వజన ఆదాయం.
- ఆర్థిక కొరత మరియు ద్రవ్యలోటు

మీ కుటుంబం ఏ ఏ మూలాలనుండి ఆదాయం పొందుతుంది? ఎంత ఆదాయం పొందుతున్నదో వివరాలున్నాయా? సాధారణంగా ఆదాయాన్ని ఒక సంవత్సర కాలానికి అందాజు చేయబడుతుంది. ప్రతి కుటుంబం వ్యవసాయం, పరిశ్రమలు లేదా సేవావలయంలోని ఉద్యోగాలలో పనిచేయడం ద్వారా ఆదాయం పొందుతుంది. ఆవిధంగా పొందు ఆదాయాన్ని అనుభవించడం మరియు అభివృద్ధి ఉద్దేశాల కొరకు ఖర్చు చేయబడుతుంది. వ్యక్తి లేదా కుటుంబం తన ఆదాయం, ఖర్చులను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా అభివృద్ధి సాధించడం ఒక కళ. ఆదాయం కంటే వ్యయాలు ఎక్కువైనప్పుడు అప్పులు చేయాల్సి వస్తుంది. ఆ విధంగా వ్యక్తి లేదా కుటుంబ ఆదాయం, వ్యయం మరియు అప్పుల నిర్వహణ గురించి తెలుసుకోవడాన్ని 'వ్యక్తిగత ద్రవ్యం' అంటారు. అదేవిధంగా ప్రభుత్వం తనదే అయిన ద్రవ్యాన్ని నిర్వహిస్తుంది. దీనినే సర్వజన ద్రవ్యం అంటారు. ఈ అధ్యాయంలో ప్రభుత్వం తన ద్రవ్యం ఎలా నిర్వహిస్తుందో తెలుసుకుందాం.

### 1. సర్వజన ద్రవ్యం అర్థం మరియు ప్రాముఖ్యత (Meaning and Importance of Public Finance) :

ప్రభుత్వ ఆదాయం ప్రభుత్వ వ్యయాలు మరియు అప్పుల నిర్వహణ గురించి అధ్యయనం చేయడమే సర్వజన ద్రవ్యం అని డాల్టన్ వ్యాఖ్యానించాడు. సర్వజన ద్రవ్యం ప్రభుత్వ ఆదాయం, వ్యయం మరియు అప్పుల నిర్వహణ యొక్క సమగ్ర చిత్రణనిస్తుంది.

సర్వజన ద్రవ్యం మరియు వ్యక్తిగత ద్రవ్యం మధ్య కొన్ని ప్రాథమిక భిన్నత్వాలున్నాయి. అవిఏవనగా

© KTBS NOT TO BE REPUBLISHED

| వ్యక్తిగత ద్రవ్యం | సర్వజన ద్రవ్యం |
|---|---|
| • వ్యక్తిగత లేదా ప్రైవేట్ ద్రవ్య నిర్వహణ ఒక వ్యక్తి లేదా కుటుంబ ఆదాయ వ్యయాలకు సంబంధించినది. | • సర్వజన ద్రవ్య నిర్వహణ ప్రభుత్వ ఆదాయ వ్యయాలకు సంబంధించినది. |
| • వ్యక్తిగత ద్రవ్య నిర్వహణలో వ్యక్తులు తమ ఆదాయాన్ని అందాజు చేసి, తరువాత దానికి అనుగుణంగా ఖర్చు చేస్తారు. | • సర్వజన ద్రవ్య నిర్వహణలో ప్రభుత్వం మొదట తన ఖర్చును అందాజుచేసి, దానికి తగినట్లుగా ఆదాయం పొందుతుంది. |
| • వ్యక్తిగత ద్రవ్య నిర్వహణ వ్యవహారాలను అయినంత గోప్యం గా ఉంచబడుతుంది. | • సర్వజన ద్రవ్య నిర్వహణను శాసన సభలలో చర్చించబడుతుంది. అంతే గాక మాధ్యమాలలో అందరికి తెలుసునట్లు ప్రచారం చేయబడుతుంది. |
| • వ్యక్తి లేదా కుటుంబం పొదుపు చేస్తే, అది వారి ప్రగతికి పూరకంగా ఉంటుంది. | • ప్రభుత్వం పొదుపు చేస్తే అది అభివృద్ధి చెందుతున్న దేశ ప్రగతిని కుంటుబరుస్తుంది. అందువలన ప్రభుత్వాలు తమ ఆదాయం కంటే ఎక్కువ డబ్బును, అభివృద్ధి పనుల కొరకు ఖర్చు చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. |

@KTBS NOT TO BE REPUBLISHED

**సర్వజన ద్రవ్య ప్రాముఖ్యత :** ఆర్థికాభివృద్ధి మరియు ఆర్థిక స్థిరత్వాన్ని సాధించు ఉద్దేశంతో ప్రభుత్వం తన ఆదాయం, ఖర్చులు మరియు అప్పులకు సంబంధించినట్లుగా కాల కాలానికి అనుసరించు నీతిని రాజద్రవ్య నీతి లేదా కోశీయ నీతి (Fiscal policy) అంటారు.

1) ప్రభుత్వం రాజద్రవ్యనీతి ద్వారా సర్వజన ద్రవ్యాన్ని నిర్వహిస్తుంది.
2) సర్వజన ద్రవ్యం దేశాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ' నిర్వహించబడుతుంది.
3) ప్రభుత్వం తన రాజద్రవ్య పద్ధతి (నీతి) ద్వారా దేశంలోని నైసర్గిక సంపద, శ్రమ, భౌతిక పెట్టుబడులు ఉత్పాదకుల మధ్య సమర్థవంతంగా పంపకం అగునట్లు మరియు ఉత్పాదన గరిష్ట స్థాయికి పెరుగునట్లు తంత్రాలను రూపిస్తుంది.
4) దేశంలో ఉత్పత్తి అయ్యే ఆదాయం ప్రజలందరిలో అయినంత సమానంగా పంచబడునట్లు చూసుకొని, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు శాంతి, సుఖంగా బ్రతుకునట్లు చేయడానికి ప్రయత్నిస్తుంది.
5) ప్రజల సంక్షేనం పెరిగి, దేశ ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది.

6) ప్రభుత్వం తన రాజద్రవ్యనీతి ద్వారా సర్వజన ఖర్చులు పెంచి వ్యవసాయం, చిన్న పరిశ్రమలు, ములభూత సౌకర్యాలు మొదలగు ప్రాధాన్యతా వలయాలలో పెట్టుబడి పెట్టడాన్ని పెంచునట్లు చేస్తుంది.

7) ప్రభుత్వంలోని రంగాలన్నే సమతూలనంగా అభివృద్ధి చెందునట్లు చర్యలు చేపట్టుతుంది.

8) భారతదేశంలాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో పేదరికం, నిరుద్యోగాలను నిర్మూలించడానికి, ఆర్థిక హెచ్చుతగ్గులను, దరల హెచ్చుతగ్గులను పరిణామక్రమంగా నియంత్రిస్తుంది.

9) ఆర్థిక స్థిరత్వం, సాధించడానికి ద్రవ్యాన్ని అస్త్రంగా ఉపయోగించబడుతుంది.

**బడ్జెట్ (ముందస్తు పత్రం):** ప్రభుత్వం ప్రతి సంవత్సరం తన ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రవేశపెట్టుతుంది. భారతదేశంలో ఆర్థిక (ద్రవ్య) సంవత్సరం ఏప్రిల్ 1న ప్రారంభమై దాని తరువాతి సంవత్సరం మార్చి 31న ముగుస్తుంది. ప్రభుత్వం బడ్జెట్ ద్వారాతన రాజ ద్రవ్యనీతి ఉద్దేశాలను సాధించడానికి ప్రయత్నిస్తుంది. అలాగయితే బడ్జెట్ అనగానేమి?

ప్రభుత్వ ఒక ఏడాది ఆదాయం – ఖర్చులను గురించి తయారు చేసిన అందాజు పట్టికను బడ్జెట్ లేదా ముందస్తు పత్రం అని పిలుస్తారు. ఇది ప్రభుత్వ ఆదాయం, ఖర్చులను తెలుపు ఒక నమోదు. కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలు తమ్మదే అయిన ప్రత్యేక బడ్జెట్ ప్రవేశ పెట్టుతాయి.

భారతదేశంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి ఆర్థిక వ్యవహారాలు ఆర్థిక శాఖ సహకారంతో తయారు చేస్తారు. సాధారణంగా కేంద్ర ఆర్థిక మంత్రి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, మార్చినెలలో బడ్జెట్ సమావేశంలో లోకసభలో కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టుతారు. లోకసభ మరియు రాజ్యసభ రెండింటిలోను బడ్జెట్ పత్రంపైన సుధీర్ఘ చర్చ జరిపి, మార్చి 31లోపల రెండు సభల ఆమోదాన్ని పొందాల్సి ఉంటుంది.

బడ్జెట్ పత్రంలో పొదుపు ఆదాయ–వ్యయం, లోటు బడ్జెట్ మరియు సమతూలనం బడ్జెట్ ఈ విధంగా మూడు విధాలున్నాయి. బడ్జెట్ పత్రంలో ప్రభుత్వ ఆదాయం ప్రభుత్వ ఖర్చు కంటే ఎక్కువగా ఉన్నచో, దానిని మిగులు (పొదుపు) బడ్జెట్ అంటారు. బడ్జెట్ పత్రంలో ప్రభుత్వ ఆదాయం కంటే ఖర్చు ఎక్కువగా ఉన్నచో దానిని లోటు బడ్జెట్ అంటారు. బడ్జెట్ పత్రంలో ప్రభుత్వ ఆదాయం మరియు ఖర్చు సమానంగానున్నచో, దానిని సమతోలన బడ్జెట్ అంటారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రభుత్వాలు లోటు బడ్జెట్‌ను (ఆదాయ–వ్యయాలను) ప్రవేశపెట్టడం ద్వారా తన ఖర్చును ఎక్కువ చేసి, ఆర్థికాభివృద్ధి సాధించడానికి ప్రయత్నిస్తున్నాయి.

**2. సర్వజన ఖర్చులు (వ్యయాలు) (Public Expenditures):** ప్రభుత్వం దేశ రక్షణ పరిపాలనా నిర్వహణ, ఆర్థికాభివృద్ధి, ప్రజల యోగ క్షేమ దృష్టితో వివిధ కార్యాచరణాల కొరకు డబ్బును ఖర్చు చేస్తుంది. దీనిని సర్వజన ఖర్చు అంటారు. అనగా ప్రభుత్వం తమ ప్రజల హితదృష్టితో చేయు ఖర్చే సర్వజన ఖర్చు. 20వ శతాబ్దంలో సంక్షేమ రాష్ట్రాల పుట్టుకతో ఆధునిక ప్రభుత్వాల కార్యక్షేత్రం మరియు పాత్ర విస్తరించబడింది. అందువలన సర్వజన ఖర్చు కూడా పెరిగింది.

©KTBS NOT TO BE REPUBLISHED

భారతదేశంలో కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు తమ్మవే అయిన ఖర్చులు కలిగియున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఖర్చు బాబ్తులను ముఖ్యంగా రెండు విధాలుగా విభజించబడింది. అవి–పన్నుల (కందాయ) ఖర్చు మరియు పెట్టుబడి ఖర్చు.

**1. రాబడి (ఆదాయ) వ్యయాలు :** కేంద్ర ప్రభుత్వం తన రెవెన్యూ ఆదాయంతో చేయు ఖర్చును రాబడి ఖర్చు అంటారు. ఈ ఖర్చులను వివిధ రకాల ఆర్థిక మరియు సామాజిక సేవలు దేశ రక్షణ, పరిపాలన, వడ్డీజమలు, రాష్ట్రాలకు అనుదానం మొదలగు ఉద్దేశాల కొరకు ఖర్చు చేయబడుతుంది. రాబడి ఖర్చులను ప్రణాళికా ఖర్చు మరియు ప్రణాళికేతర ఖర్చులు అని రెండు గుంపులుగా వర్గీకరించబడింది.

**A. ప్రణాళికా ఖర్చులు :** ప్రభుత్వం వివిధ ఆర్థిక, సామాజిక సేవలు, దేశ నిర్మాణ కార్యాలు మొదలైన అభివృద్ధి కార్యాలకు చేయు ఖర్చులను ప్రణాళికా ఖర్చు అంటారు. కేంద్ర ప్రభుత్వం అధీనంలో చేపట్టు అభివృద్ధి కార్యాచరణాల కొరకు చేయు ఖర్చు ఇది. ఇదేకాకుండా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రదేశాలలోని ప్రణాళికలను కార్యరూపం దాల్చడానికి, సహాయం చేస్తుంది.

కేంద్ర ప్రణాళికా ఖర్చు ఆధీనంలో కేంద్ర ప్రభుత్వం మూడు రకాల సేవల నిర్వహణ మరియు అభివృద్ధి కొరకు డబ్బును ఖర్చు చేస్తుంది. అవి :

1. **ఆర్థిక సేవలు :** వ్యవసాయం, వ్యవసాయ సంబంధ కార్యాచరణాలు, పరిశ్రమలు, రవాణా, సంపర్కం, ఇంధనం, విజ్ఞానం, సాంకేతిక జ్ఞానం, గ్రామీణాభివృద్ధి మొదలగునవి.
2. **సామాజిక సేవలు :** విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, కుటుంబ సంక్షేమం, త్రాగునీటి సరఫలా, గృహ నిర్మాణం, సామాజిక సంక్షేమం మొదలగునవి.
3. **సాధారణ సేవలు :** దేశంలో శాంతి–సువ్యవస్థ కాపాడటానికి చేయు ఖర్చులు




NOT TO BE REPUBLISHED @KTBS

**B. ప్రణాళికేతర వ్యయాలు :** అభివృద్ధి కార్యాలు వదిలి, పరిపాలనా నిర్వహణ, దేశ రక్షణ, వడ్డీ జమలు మొదలగు బాపతులకు చేయుఖర్చులను ప్రణాళికేతర ఖర్చులు అంటారు. పౌర పరిపాలనా ఖర్చులు, రక్షణా ఖర్చులు, వడ్డీ జమలు, రాష్ట్రాలకు ప్రణాళికేతర సహాయం, సహాయధనం మొదలగునవి ప్రముఖ ప్రణాళికేతర వ్యయాలు. మూలధన

**II. మూలధన వ్యయాలు :** వ్యవసాయం, పరిశ్రమలు, రవాణా, విద్యుత్తు, నీటి పారుదల ప్రణాళికలు మొదలగు క్షేత్రాల అభివృద్ధి కొరకు మరియు క్రొత్త ఆస్తుల నిర్మాణం కొరకు ప్రభుత్వం క్రొత్తగా పెట్టుబడి పెట్టడానికి ముందుకొస్తుంది. ఇలాంటి ఖర్చులను మూలధన వ్యయాలు అంటారు. ప్రభుత్వం ఈ ఖర్చును తన మూలధన ఆదాయం నుండి భరిస్తుంది.

మూలధనం ఖర్చులో కూడా ప్రణాళిక వ్యయం, ప్రణాళికేతర వ్యయాలు అను రెం డు విభాగాలుంటాయి. శాశ్వత అభివృద్ధి దృష్టితో వ్యవసాయం, పరిశ్రమలు, రవాణా, నీటి పారుదల ప్రణాళిక మొదలగు వాటి పైన చేయు ఖర్చులను పెట్టు బడుల ప్రణాళికా వ్యయం అని పిలువబడుతుంది. ప్రభుత్వం యొక్క ఈ అభివృద్ధి ప్రణాళికలవలన తృప్తిపడు ప్రజలకు శాశ్వత పరిష్కారాలు కల్పించడానికి చేయు వ్యయాన్ని 'ప్రణాళికేతర మూలధన వ్యయం' అని పిలుస్తారు.

ఈ విధంగా ప్రభుత్వం తన పరిపాలనా నిర్వహణ, దేశ ఆర్థికాభివృద్ధి, ప్రజల సంక్షేమ ఉద్దేశంతో డబ్బును ఖర్చు చేస్తుంది. ఈ ఖర్చులకు అనుగుణంగా తన ఆదాయాన్ని సేకరించడానికి ప్రయత్నిస్తున్నది.

***2013-14 లో కేంద్ర ప్రభుత్వ అందాజు వ్యయం శాతంవారు ప్రమాణం***

1. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ప్రణాళికేతర సహాయం – 4 %
2. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ప్రణాళికా సహాయం – 7%
3. రక్షణా వ్యయం 10 %
4. ప్రణాళికేతర వ్యయం – 11 %
5. సహాయం ధనం – 12%
6. రాష్ట్రాలకు పన్నుల భాగం – 17 %
7. వడ్డీ జమలు – 18 %
8. కేంద్ర ప్రణాళికా వ్యయం – 21 %




### 3. సర్వజన ఆదాయం (Public Revenue)

ప్రభుత్వం తన ఖర్చులు భరించడానికి వివిధ మూలాలనుండి డబ్బు సేకరిస్తుంది. దీనిని సర్వజన ఆదాయం అంటారు. ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కొరకు వివిధ రకాల సౌకర్యాలు

@KTBS NOT TO BE REPUBLISHED

ఒదిగించడానికి మరియు శీఘ్ర ఆర్థికాభివృద్ధిని సాధించడానికి ముందుకొచ్చాయి. దీనివలన ప్రభుత్వాల కార్యక్షేత్రం విస్తరించింది. అందువలన సర్వజన ఖర్చులు పెరుగుతూ, ఆదాయ మూలాలను పెంచుకోవాల్సి ఉంది. భారతదేశంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తమవే అయిన ఆదాయ మూలాలు కల్గియున్నాయి. ప్రస్తుతానికి కేంద్ర ప్రభుత్వ ఆదాయ మూలాల గురించి తెలుసుకుందాం.

కేంద్ర ప్రభుత్వం ఆదాయ మూలాలను చాలా ముఖ్యంగా రాబడి ఆదాయం, మూలధన ఆదాయం అని రెండు గుంపులుగా విభజించడమైంది.

**రాబడి ఆదాయం (Revenue Receipts):** ప్రభుత్వం వివిధ పన్నులు, పన్నులేతర మూలాల నుండి సేకరించు ఆదాయాన్ని రాబడి ఆదాయం అని పిలుస్తారు ఇది ప్రభుత్వం యొక్క వాస్తవ ఆదాయం. రాబడి ఆదాయాన్ని ముఖ్యంగా రెండు రకాలుగా వర్గీకరించడమైంది. అవి :- 1. పన్నుల ఆదాయం, 2. పన్నులేతర ఆదాయం.

**సర్వజన ఆదాయ మూలాలు (వనరులు)**




©KTBS NOT TO BE REPUBLISHED

**1) పన్నుల రాబడి (Tax Revenue) :** ప్రజలు ఏదైనా ప్రతి ఫలంలేకుండా ప్రభుత్వానికి ఇవ్వవలసిన నిర్బంధ భాగాన్ని పన్ను అంటారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై వివిధ రకాల పన్నులను విధించి, ఆదాయం సేకరిస్తుంది. పన్నులు ప్రభుత్వ చాలా ముఖ్య ఆదాయ మూలాలు.

ప్రభుత్వం పన్నులు విధించేటప్పుడు అధిక ఆదాయంగల వారిపైన ఎక్కువ పన్నులు, తక్కువ ఆదాయంగల వారిపైన తక్కువ పన్నులు విధిస్తుంది. పేదలకు ఆదాయ పన్నులో రిబేటు ఇస్తుంది. అదేవిధంగా ధనికులు ఉపయోగించు సరుకులు, సేవలపైన అధిక పన్నులు మరియు

సామాన్య ప్రజలు ఉపయోగించు సరుకులు – సేవలపైన తక్కువ పన్నులు విధిస్తుంది. ప్రభుత్వం పన్నులు / విధించడంలో అనుసరించు ఈ విధానాన్ని **ప్రగతిశీల పన్నుల విధానం** అంటారు.

కేంద్రప్రభుత్వం విధించు పన్నులలో ముఖ్యంగా రెండు రకాలున్నాయి. అవి:–

అ) ప్రత్యక్ష పన్నులు, ఆ) పరోక్ష పన్నులు

**అ) ప్రత్యక్ష పన్నులు (Direct Taxes) :** ప్రభుత్వం ఎవరిపైన పన్నులు విధిస్తుందో వారే ఆ పన్నుల భారాన్ని మోయునట్లున్నచో, అలాంటి పన్నులను ప్రత్యక్ష పన్నులు అంటారు. ఈ పన్నుల భారాన్ని ఇతరులకు మార్చడానికి కాదు సాధారణంగా వ్యక్తులు, సంస్థలు పొందు సంపాదన, సంపదపైన విధించు పన్నులు ప్రత్యక్ష పన్నులు అవుతాయి. సంపాదనా పన్నులు, కంపెనీపన్నులు, సంపద పన్నులు, స్టాంపు పన్నులు మొదలైనవి ప్రముఖ ప్రత్యక్ష పన్నులు.

**ఆ) పరోక్ష పన్నులు (Indirect Taxes):** ప్రభుత్వం విధించు పన్నుల భారాన్ని ఇతరుల పైకి మార్చడానికి వీలున్నచో, అలాంటి పన్నులను పరోక్ష పన్నులు అంటారు. సాధారణం గా పరోక్ష పన్నులను సరుకులు, సేవలపైన విధించబడుతుంది. ఉదా :– ప్రభుత్వం సరుకులు– సేవల ఉత్పాదనా సందర్భంలో ఉత్పాదకుని పైన పన్ను విధిస్తుంది. ఉత్పాదకుడు ఈ పన్ను భారాన్ని అమ్మకందారునిపైకి బదిలీచేస్తాడు. అమ్మకందారుడు చివరిగా పన్ను భారాన్ని వినియోగదారుని పైకి బదిలీచేస్తాడు. అనగా ప్రభుత్వం ఉత్పాదకుని పైన పన్ను విధించినచో, దాని భారం మోసేవాడు వినియోగదారుడు అవుతాడు. కేంద్రప్రభుత్వం విధించు పరోక్షపన్నులు, దిగుమతి–ఎగుమతి సుంకములు, సేవాపన్ను, విదేశీ పర్యాటకులపైన పన్ను మొదలగునవి.

NOT TO BE REPUBLISHED ©KTBS

ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం చాలా రకాల ప్రత్యక్ష, పరోక్ష పన్నులను విధించి, తన ఆదాయం సేకరిస్తుంది. పన్నుల ద్వారా ప్రభుత్వం ఎక్కువ ఆదాయం సేకరించడానికి ఇష్టపడుతుంది.

**2) పన్నులేతర రాబడి (Non-Tax Revenue) :** ప్రభుత్వం పన్నులు మినహాయించి ఇతర మూలాల నుండి కూడా రాబడి సేకరిస్తుంది. దీనిని పన్నులేతర రాబడి అంటారు. కేంద్ర ప్రభుత్వం సేకరించు ముఖ్య పన్నులేతర రాబడు లేవనగా :

1. భారతీయ రిజర్వ్ బ్యాంకు పొందు నిఖర లాభం.
2. భారతీయ రైల్వే పొందు నిఖర లాభం.
3. తపాలా మరియు దూరవాణి సేవల నుండి వచ్చు ఆదాయం.
4. సర్వజన పరిశ్రమలు పొందు ఆదాయం.
5. నాణెములు మరియు టంకశాలనుండి వచ్చు ఆదాయం. రుసుములు,
6. వివిధ రకాల రుసుములు, జరిమానాలు మొదలగునవి.

**మూలధన రశీదులు (మూలధన ఆదాయం) (Capital Receipts) :**

ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాల అభివృద్ధి మరియు క్రొత్త ఆస్తులు నిర్మాణం చేయు దృష్టితో క్రొత్తగా పెట్టుబడి పెట్టడానికి సేకరించు మూలధన రశీదులు' అంటారు. వ్యవసాయం, పరిశ్రమలు, నీటిపారుదల, విద్యుత్తు, ప్రాథమిక సౌకర్యాలు మొదలగు వాటి అభివృద్ధి కొరకు ఈ రాబడిని సేకరించబడుతుంది.

ప్రభుత్వం మూలధన రశీదులను చాలాముఖ్యంగా ఆంతరిక మరియు విదేశీ మూలాలనుండి అప్పులు తేవడం ద్వారా సేకరిస్తుంది. దేశంలోని ప్రజలు బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, పారిశ్రామిక సంస్థలు మొదలగువాటినుండి సేకరించు అప్పును అంతరిక అప్పు అంటారు. విదేశీ ప్రభుత్వాలు, విదేశీ ఆర్థిక సంస్థలు మరియు అంతర్జాతీయ ఆర్థిక సంస్థలనుండి పొందు అప్పును విదేశీ అప్పు అంటారు.

ప్రభుత్వం అప్పులే కాకుండా ఇతర మూలాల నుండి కూడా మూలధన రశీదులను (ఆదాయం) సేకరిస్తుంది. అది సర్వజన పరిశ్రమలలో పెట్టిన తన మూలధనాన్ని (పెట్టుబడులను) వాపసు తీసుకొంటుంది. దీనిని మూలధనం (పెట్టుబడి) వాపసు తీసుకోవడం అంటారు. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం నుండి పొందిన అప్పులు, ఆర్థిక సహాయాన్ని కాలకాలానికి వాపసు జమ చేస్తుంటాయి. ఈ విధంగా మూలధనం (పెట్టుబడి) వాపసు మరియు అప్పుల వాపసుజమతో సేకరించు డబ్బును అప్పులేతర పెట్టుబడి ఆదాయం (మూలధనం రాబడి) అంటారు.

ఈవిధంగా కేంద్ర ప్రభుత్వం వివిధ మూలాల నుండి ఆదాయం (రాబడి) సేకరిస్తుంది. ఆవిధంగా ప్రభుత్వం పరిపాలనా నిర్వహణ మరియు ఆర్థిక వ్యవస్థ వివిధ రంగాల అభివృద్ధికి అవసరంగల డబ్బు సమకూర్చడానికి ప్రయత్నిస్తున్నది.

©KTBS NOT TO BE REPUBLISHED

***2013-14లో కేంద్ర ప్రభుత్వ అందాజు ఆదాయం శాతం వారు ప్రమాణం.***

1. అప్పులేతర పెట్టుబడి ఆదాయం – 3%
2. సేవాపన్నులు – ఇతర పనులు – 9%
3. పన్నులేతర ఆదాయం – 9%
4. దిగుమతులు – ఎగుమతుల పన్నులు – 9%
5. కేంద్ర అబకారి పన్నులు – 10% ఆదాయ
6. ఆదాయ పన్నులు – 12%
7. కంపెని పన్నులు – 21%
8. అప్పులు ఇంకా ఇతర బాధ్యతలు – 27%



**4. ఆర్థిక లోటు (Deficit Financing) :**

ప్రభుత్వం మొదట తన వ్యయాలను అందాజు చేసి, దానికి తగినట్లుగా ఆదాయం పొందుతుంది. ఈవిధంగా చేయునప్పుడు సాధారణంగా తన ఆదాయం కంటే ఖర్చులు ఎక్కువ చేస్తుంది. ఇది దేశాభివృద్ధి దృష్టితో ఉత్తమమైనది. ప్రభుత్వం తన ఆదాయం, వ్యయాల మధ్య అంతరాన్ని భారతీయ రిజర్వ్ బ్యాంకులో తను పొందిన నగదు సేకరణను వాపస్సుపొందడం, ఆంతరిక మరియు విదేశీ మూలాలనుండి అప్పులు సేకరించడం, భారతీయ రిజర్వు బ్యాంకు నుండి అప్పులు పొందడం, మొదలుగు విధానాల ద్వారా నింపుకొంటుంది.

అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రభుత్వ ఆదాయం కంటే దాని వ్యయాలు చాలా పెరుగుతాయి. దీనివల్ల ఆర్థికలోటు సన్నివేశాలు ఉద్భవిస్తాయి. భారతీయ ప్రణాళికా కమిషన్ నిర్వచనం ప్రకారం ఆర్థిక లోటు అనగా ప్రభుత్వ ఆదాయ వ్యయాల పత్రం కార్యాచరణ ద్వారా ఆర్థిక వ్యవస్థ యొక్క నిఖరంగాకొను శక్తిని పెంచడం. సంక్షిప్తంగా చెప్పాలంటే ప్రభుత్వం తన ఆదాయం కంటే ఖర్చులు ఎక్కువ చేయడాన్ని ఆర్థికలోటు అంటారు. ఆర్థికలోటు పరిణామం గా దేశంలో అభివృద్ధి కార్యాచరణాలు పెరిగి, డబ్బు చలామణి ప్రమాణం పెరుగుతుంది దీనివల్ల ప్రజలు కొను శక్తి పెరుగుతుంది. లోటును ఋణం (–) చిహ్నంతో గుర్తించబడుతుంది.

ఆర్థిక లోటులో ద్రవ్యలోటు, లోటు బడ్జెట్, రాబడి లోటు, మరియు ప్రాథమిక లోటు అను నాలుగు విధాలను గుర్తించ బడుతుంది.

**ద్రవ్య లోటు (Fiscal Deficit) :** బడ్జెట్‌లో ప్రభుత్వ రాబడి ఆదాయం మరియు అప్పులేతర మూలధనం రాబడి కంటే ప్రభుత్వ మొత్తం వ్యయం ఎక్కువగా ఉంటే దానిని ద్రవ్యలోటు అంటారు. ఇందులో అప్పులేతర మూలధనం రాబడి (పెట్టుబడి ఆదాయం) అనగా, ప్రభుత్వం ఇచ్చిన అప్పుల వాపస్సుజమలు మరియు పెట్టుబడులు వాపసు తీసుకోవడం ద్వారా సేకరించు ఆదాయం అవుతుంది. ప్రభుత్వ మొత్తం వ్యయం దాని రాబడి వ్యయం మరియు పెట్టుబడి వ్యయంతో కూడియుంటుంది. ద్రవ్యలోటు ప్రభుత్వ జజానాపైన పడు వాస్తవ భారాన్ని తెలుపుతుంది. అనగా ప్రభుత్వం అంతరిక మరియు విదేశీ మూలాల నుండి ఎంత అప్పు సేకరిస్తుందో తెలుస్తుంది. అప్పుల సేకరణద్వారా ద్రవ్యలోటును నింపుకోవడానికి సాధ్యం కానప్పుడు, భారతీయ రిజర్వ్ బ్యాంకు నోట్లు ముద్రించి చలామణికి తేవడం ద్వారా ప్రభుత్వానికి అప్పులిస్తుంది. ద్రవ్యలోటును సూత్ర రూపంలో కింది విధంగా వ్యక్తపరచవచ్చు.

NOT TO BE REPUBLISHED @KTBS

ద్రవ్యలోటు = (రాబడి ఆదాయం + అప్పులేతర మూలధనం రాబడి/పెట్టుబడి ఆదాయం) – మొత్తం వ్యయం

**బడ్జెట్ యొక్క ఇతర లోట్లు**

- బడ్జెట్‌లోటు = మొత్త రాబడి – మొత్త వ్యయం.
- రాబడిలోటు = రాబడి ఆదాయం – రాబడి వ్యయం.
- ప్రాథమిక లోటు = ద్రవ్యలోటు – వడ్డీజములు.

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులలో పూరించండి :**

1. ప్రభుత్వం సర్వజన ద్రవ్యాన్ని ________________ ద్వారా నిర్వహిస్తుంది.
2. బడ్జెట్‌లో ప్రభుత్వ ఆదాయం దాని వ్యయం కంటే ఎక్కువగానున్నచో దానిని ________________ అని పిలుస్తారు.
3. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను లోక సభలో ప్రవేశ పెట్టువారు ________________.
4. ప్రభుత్వ ఆంతరిక మరియు విదేశీ అప్పుల ద్వారా సేకరించు ఆదాయాన్ని ____________ అంటారు.
5. జిఎస్‌టి పదం యొక్క విస్తృత రూపం ____________.

**II. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో జవాబులివ్వండి :**

6. సర్వజన ద్రవ్యం అర్థం తెల్పండి.
7. బడ్జెట్ అనగా నేమి?
8. లోటు బడ్జెట్ అర్థం రాయండి.
9. ప్రత్యక్ష పన్నులు అనగానేమి?
10. ద్రవ్యలోటును సూత్ర రూపంలో రాయండి.

NOT TO BE REPUBLISHED @KTBS

**III. కింది ప్రశ్నలకు ఐదారు వాక్యాలలో జవాబులివ్వండి.**

11. సర్వజన ద్రవ్యం మరియు వ్యక్తిగత ద్రవ్యం మధ్యగల భిన్నత్వాలను గుర్తించండి.

12. సర్వజన ద్రవ్య ప్రాముఖ్యతను సంక్షిప్తంగా వివరించండి.

13. కేంద్ర ప్రభుత్వ ప్రణాళికా వ్యయాలను పట్టీ చేయండి.

14. కేంద్ర ప్రభుత్వ పన్నులేతర ఆదాయ మూలాలు తెల్పండి.

15. ఆర్థిక లోటు అనగా నేమి? దాని నాలుగు విధాలు తెల్పండి.

**IV. కార్యాచరణాలు :**

1. మీకు సమీపంలోగల గ్రామ పంచాయతి లేదా తాలూకా పంచాయతిని సందర్శించి, అక్కడి బడ్జెట్ గురించి వివరాలు సేకరించండి.

2. కేంద్రం మరియు రాష్ట్రప్రభుత్వాల బడ్జెట్ ప్రవేశ పెట్టడాన్ని దూరదర్శన్ ద్వారా వీక్షించి, వాటి గురించి తరగతిలో చర్చించండి.

3. బడ్జెట్ ప్రవేశపెట్టిన మరునటి రోజు దినపత్రికలలో వచ్చు నివేదికలు సేకరించి, తరగతిలో ప్రదర్శించండి.

**కార్యయోజనం:**

1. మీ కుటుంబ పెద్దలతో చర్చించి, కుటుంబ ఆదాయ మూలాలు మరియు ఖర్చులకు సంబంధించి అందాజు బడ్జెట్ తయారు చేయండి.

© KTBS NOT TO BE REPUBLISHED

## వాణిజ్య అధ్యయనం

## అధ్యాయం – 32

# వ్యవస్థాపకత

A6J9G1

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు**

- వ్యవస్థాపకత అర్థం.
- వ్యవస్థాపకత పాత్ర మరియు ప్రాముఖ్యత.
- స్వయం ఉపాధి అవకాశాలు.
- స్వయం ఉపాధి పథకాలు.

ప్రస్తుత ఆర్థిక మార్కెట్ ముందంజలో వ్యవస్థాపకత ప్రముఖ పాత్ర వహిస్తున్నది అది ప్రముఖ ఆర్థిక కార్యాచరణాలైన భూమి, పని (శ్రమ) పెట్టుబడి మరియు పారిశ్రామిక రంగ మార్పులలో బలమైన అంశం అయింది.

**వ్యాపార వేత్త (వ్యవస్థాకుడు) అర్థం :**

వ్యాపారవేత్త అను పదం ఫ్రెంచ్ భాషలోని 'ఎంట్రప్రెండె' అనుపదం నుండి వచ్చింది. దాని అర్థం ఒక కార్యాచరణాన్ని చేపట్టువారు అని అర్థం. వ్యాపారవేత్త క్రొత్త కల్పనను వ్యాపారంలో రూఢీకి తెచ్చేవాడైవుండి, అతనిలో వ్యాపారం నిర్వహించడానికి పాలనా నిర్వహణా నైపుణ్యం మరియు గుంపును నిర్మాణంచేసెడి సామర్థ్యం మరియు ముందాలోచన లక్షణాలు ఉంటాయి (వ్యాపార వేత్తను వ్యవస్థాపకుడు అనికూడా అంటారు)

వ్యాపారవేత్త ఏదైనా ఒక ప్రతిఫలం ఇచ్చెడి వ్యాపారం స్థాపించు అవకాశానికి కరచాలనం చేస్తాడు. వ్యాపార విధానంలో దేనిని ఎలా మరియు ఎంత ఉత్తమం అనుదానిని గణనకు తీసుకుని ఒక వ్యాపారం ప్రారంభిస్తాడు. అలాగే ప్రతిస్పందన నిర్ణయిస్తాడు. వ్యాపారవేత్తలు క్రొత్త వస్తువుల గురించి ఊహించుకుని వాటి మార్కెట్, సాంకేతిక అంశాలు మరియు మార్పుల గురించి కల్పన చేసుకుంటారు. మొత్తానికి చెప్పాలంటే వ్యాపార వేత్త అవకాశాలను స్వప్రయోజనాల కొరకు ఉపయోగించుకుని వాటిని సదావకాశాల నుండి వరుసగా నిర్వహిస్తాడు. కంప్యూటర్లు, మొబైల్ ఫోన్‌లు, బట్టలు ఉతికే యంత్రాలు, డెబిట్ మరియు క్రెడిట్ కార్డులు, కొరియర్ సేవలు తక్షణం తయారు చేయగల ఆహార పదార్థాలు వ్యాపార వేత్తల కల్పనలలో రూఢీలోనికి వచ్చియుండుటకు ఉదాహరణలు.

**వ్యవస్థాపకత (Entrepreneurship) :** ఒక వ్యాపారవేత్త వ్యాపారం స్థాపించడానికి చేపట్టిన క్రియలను వ్యవస్థాపకత అంటారు. వ్యవస్థాపకత ఒక సృజనాత్మక కార్యాచరణం అది ఏమి

NOT TO BE REPUBLISHED ©KTBS

లేనిదానిని ఏదైనా ఒకటిగా సృష్టించెడి సామర్థ్యం. అది వేరేవారి నుండి కష్టసాధ్యమైన గందరగోళం, విరుద్ధమైనది మరియు అస్తవ్యస్థంతో కూడిన ఒక అవకాశాన్ని గుర్తించి దానిని కార్యరూపంలోనికి తేవడం. వ్యవస్థాపకత అవకాశాలను అన్వేషించి లేదా వెతికి నష్టాలను లెక్కించి దానినుండి లాభం పొందడానికి ఒక కార్యవిధానం అవుతుంది. అది కొన్ని అరుదైన సంస్థల కలయికలో ఉద్దేశం కల్గియున్న మరియు సముదాయించబడిన మార్పులకొరకు ఒక అన్వేషణను క్రమబద్ధమైన పరిసరంలో విశ్లేషించెడి కార్యం. అదొక తత్వజ్ఞానం ఒక మనిషిని, ప్రణాళిక మరియు ప్రవృత్తి చేసెడి కార్యమైయుండి, వ్యాపార సంస్థని, ప్రభుత్వం, విద్యారంగం, విజ్ఞానం మరియు సాంకేతికత పేదరిక నిర్మూలనం లేదా ఇంకా ఇతర పనులలోగాని కనబడుతుంది.

**వ్యవస్థాపకత లక్షణాలు**

- సృజనాత్మక
- ఆవిష్కరణ (క్రొత్త పద్ధతిని రూఢీలోనికి తేవడం)
- క్రియాత్మక
- నాయకత్వం
- గుంపు (జట్టు) నిర్మాణం
- సాధనా ప్రేరణ
- సమస్యల పరిష్కారం
- లక్ష్య ధోరణి (గురిచేయడం)
- నష్టాలు భరించడానికి సిద్ధం
- నిర్ణయాలు తీసుకోవడం
- నిబద్ధత

NOT TO BE REPUBLISHED @KTBS

**వ్యాపార వేత్త కార్యాలు (Functions of an Intrepreneur) :**

వ్యాపార వేత్త అవకాశాలను అవలోకనం చేసి ప్రణాళిక చేసి, వనరులను నిర్వహించి, ఉత్పాదన, మార్కెట్ మరియు ఇతర అధికారులతో సంపర్కం పెట్టుకోవాల్సి ఉంటుంది. చాలా ముఖ్యంగా మార్పులు చేసి నష్టాలైనప్పుడు ఎదుర్కోవలసి ఉంటుంది. వ్యాపార వేత్తల ముఖ్య కార్యాలేవనగా:

- వ్యాపార వేత్త వ్యాపార కార్యాచరణాలను అనేక ప్రణాళికల ద్వారా ప్రారంభిస్తాడు.
- వీరు వ్యాపారవేత్తలు ఉత్పత్తి కారకాలను నిర్వహిస్తారు.
- వీరు ఉత్తత్తిచేయు వస్తువులు, సాంకేతిక, మార్కెట్ మరియు ఉద్యోగాలు మొదలగువాటి గురించి నిర్ణయాలు చేపట్టుతాడు.
- వీరు అంశాలన్నింటిని సహేతుకంగా (సమంజసం) సమన్వయం చేస్తారు.
- వీరు క్రొత్త క్రొత్త విధానాలను రూఢీలోనికి తెస్తాడు.
- వీరు తమ వ్యాపార ఆర్థిక బడ్జెట్‌ను నిర్వహించుకుంటాడు.

- వీరు కష్టనష్టాల మరియు అనిశ్చితులను ఎదుర్కొంటారు.
- వీరు వ్యాపార మార్గాలు తెలిపి, వాటిని సరైన విధానంలో కార్యగతం చేయునట్లు మార్గదర్శనం చేస్తాడు.

## వ్యాపారవేత్తల పాత్ర మరియు ప్రాముఖ్యత

**వ్యాపారవేత్తల పాత్ర :** వ్యాపారవేత్తలు వ్యాపారంలో నిష్ణాతులైవుండి, వివిధరకాల అనుభవాలు గమనించి, వీటిని కార్య రూపంలోనికి తెచ్చి, ఆర్థిక ప్రగతి మరియు అభివృద్ధిని చేపట్టుతారు. భారతదేశ ఆర్థిక ప్రగతిలో వ్యాపార వేత్తల పాత్ర చాలా ముఖ్యమైనది. వీరు పారిశ్రామిక రంగాల పరివర్తన లే కాకుండా వ్యవసాయం మరియు సేవారంగాల అభివృద్ధిలో ప్రముఖ పాత్ర వహిస్తారు. వ్యాపార వేత్తలు ఆర్థికాభివృద్ధికి ఈ కింది విధంగా పాత్ర పోషిస్తారు.

1) వ్యాపార వేత్తలు ప్రజల నిరుపయుక్త పొదుపులను పెట్టుబడి రూపంలో నిర్మాణం చేస్తారు. వారు వనరులను సంస్థలు స్థాపించడానికి ఉపయోగిస్తారు.

2) పెద్ద ఎత్తున ఉపాధి కల్పించడం ద్వారా వ్యాపారవేత్తలు చేతివృత్తుల వారికి, సాంకేతిక నైపుణ్యం గలవారికి మరియు నిపుణులను అధిక మొత్తంలో ఉద్యోగాలు ఒదిగిస్తారు.

3) వ్యాపారవేత్తలు ఒక దేశ నికర దేశీయ ఉత్పత్తులు (GDP) మరియు ప్రజల తలసరి ఆదాయం పెంచుతారు.

4) వ్యాపార వేత్తలు పెట్టుబడి మరియు నైపుణ్యాలను ప్రయోజనకారిగా కలిపి క్రొత్తవస్తువులు మరియు సేవలను పైకి తీసుకొచ్చి మార్కెట్లను అభివృద్ధి చేస్తారు.

5) వ్యాపార వేత్తలు ఉత్తమ వస్తువులను తక్కువ ధరలో ప్రజలకు ఒదిగించి, వారి జీవన స్థాయిని ఉత్తమ పరచడానికి శ్రమిస్తారు.

6) వ్యాపార వేత్తలు పరిశ్రమలను అభివృద్ధి చేస్తారు. వారు ప్రాంతీయ తారతమ్యాలను గ్రామీణ ప్రదేశాలలో పరిశ్రమలు స్థాపించడం ద్వారా నిర్మూలిస్తారు.

7) వ్యాపారవేత్తలు ఆదాయం మరియు సంపద ఒక ప్రదేశంలో కేంద్రీకరణం చెందడాన్ని తగ్గించి సమాజ ఉన్నతికి సహాయపడుతారు.

8) వ్యాపారవేత్తలు దేశ ఎగుమతి వ్యాపారాలు పెంచుతారు.

9) వ్యాపారవేత్తలు క్రొత్త మార్పులను రూఢీలోనికి తెచ్చి సాంకేతికతను మార్చి అధిక లాభదాయకం కావడానికి శ్రమిస్తారు.

@KTBS NOT TO BE REPUBLISHED

## పారిశ్రామిక వేత్తల ప్రాముఖ్యత:

వ్యాపార వేత్తలు మార్కెట్ ఆర్థిక స్థితిలో కేంద్ర స్థానం పొందారు. ఈ వ్యాపార వేత్తలలో ఆర్థికత యంత్రంలో విద్యుత్ ప్రసరించడానికి సహాయపడు అగ్ని బిరడా (Spark plug) లాగా ఆర్థిక కార్యాచరణాలను చైతన్యమిచ్చెడి సాధకులయ్యారు.

ఒక దేశ ఆర్థిక విజయం ప్రపంచమంతటా వ్యాపించడానికి పరిశ్రమలను ఉత్తేజపరిచి, వాటికి సరైన బహుమానం ఇవ్వవలసిన అవసరం ఉంది. ఎందుకనగా వ్యాపార వేత్తలు వారి కార్యాచరణాలు దేశ విజయం, అభివృద్ధి మరియు సమయోచిత, విమర్శనాత్మక నిర్ణయాలుగా ఉంటాయి. ప్రపంచంలోని చాలా క్రియాత్మక లేదా చలనాత్మక సమాజాలు చాలా ఎక్కువ వ్యాపార వేత్తలతో కలసి ఉంటాయి. ఆర్థిక మరియు చట్ట నిర్మాణాలు వ్యాపార వేత్తలను ఇంకా గణనీయమైన కార్యాచరణాలు చేపట్టడానికి ఉత్తేజనపరుస్తుంది. వ్యాపార వేత్తలు ప్రజల ప్రయోజనం కాని పొదుపులనుండి పెట్టుబడులు పెంచుతారు. వీరు తమ్మదే అయిన మరియు అప్పులు పొందిన వనరుల ద్వారా పరిశ్రమలు స్థాపిస్తారు. ఈ విధమైన పరిశ్రమలు ఒక దేశంలోని విలువాధారిత సంపదను సృజిస్తాయి. ఆర్థిక మరియు పారిశ్రామికాభివృద్ధికి కావలసిన క్రొత్త వస్తువులు, సేవలను మార్కెట్లకు సహాయపడుతారు.

వ్యాపార వేత్తల సామర్థ్యం, ప్రచోదన ఉత్పాదనలు పెంచుతుంది. వ్యాపార వేత్తలు తమ వ్యాపార నష్టాలను భరిస్తారు. లాభాలను వెతుకుతారు, అవకాశాలు వెతుకుతారు, లాభాలు పొంది ఇంకా తృప్తిచెందని అవసరాలను పూరించడానికి శ్రమిస్తారు.

NOT TO BE REPUBLISHED @KTBS

## వ్యవస్థాపకకులుకు స్వయం ఉపాధి అవకాశాలు

స్వయం ఉపాధి లేదా స్వఉద్యోగులు దేశ వెన్నెముక లాంటివారు. ఒక రహదారి మూలలోగలటీ అంగడి నుండి మామ్ అండ్ పాప్ కిరాణా అంగడి, గుజరి వ్యాపారి, అంతర్జాల సైబర్ అంగళ్ళు మొదలగునవన్ని వ్యయం ఉపాది సంస్థలు. ఈ వ్యాపారాలకు ఉత్తేజనం కావాలి. దీనివలన ప్రపంచీకరణం ఆర్థిక వ్యవస్థతో పైపోటీ జరపడానికి సాధ్యపడుతుంది. భారత ప్రభుత్వ ప్రైవేట్ రంగంలోని వ్యాపారాలకు అధిక ప్రోత్సాహమిచ్చి, వాటికి కావలసిన సామాజిక ఆర్థిక వ్యవస్థ మరియు పరిసరంలోని క్రొత్త పద్ధతిని ఉత్తేజ పరుస్తున్నది. ఒక మానవుడు స్వయం ఉపాధిలో ఉద్యమశీలుడవడానికి అనేక సేవా సంస్థలను కేంద్ర ప్రభుత్వం సూక్ష్మ తరహా చిన్నతరహా మరియు మధ్యతరహా పరిశ్రమల సచివాలయం (MSME) ఈ మార్పులకు శ్రమిస్తున్నది. చాలామటుకు క్రొత్త వ్యాపార సంస్థలు తక్కువ పెట్టుబడినుండి లాభాల మార్గంలో కార్యక్రమాలు చేయడానికి సాధ్యమవుతుంది.

ఎవరైనా ఒక మానవుడు గాని స్వయం ఉపాధి వ్యాపార సంస్థను స్థాపించడానికి ఇష్టపడినచో, కింది ఏదైనా వ్యాపార సంస్థలను ఎన్నుకొని, స్థాపించడానికి అనుకూలాలున్నాయి. వాటిలో ముఖ్యమైనవి:

1. ప్రకటనా సేవా సంస్థలు
2. మార్కెట్ సేవా సంస్థలు
3. పారిశ్రామిక సలహా సంస్థలు
4. వస్తువులను బాడుగకు, కౌలుకు ఇచ్చు సంస్థలు
5. ఛాయాప్రతి తీయు కేంద్రాలు (Photo copying center)
6. పారిశ్రామిక పరిశోధన మరియు అభివృద్ధి ప్రయోగాలయాలు
7. పారిశ్రామిక వస్తువుల నాణ్యతా ప్రయోగాలయాలు
8. అంతర్జాలం మరియు సంవహన అంగళ్ళు
9. దూరదర్శన్ జాల బందపు సేవా రంగాలు
10. క్రెచ్ మరియు బ్యూటీపార్లర్లు.

**స్వయం ఉపాధి పథకాలు :** ఏదైనా సంస్థ స్థాపించడానికి డబ్బు అవసరం ముఖ్యమైనది. కావలసిన ప్రమాణంలో పెట్టుబడి లేనట్లయితే ఏదైనా సంస్థ స్థాపించడం మరియు అభివృద్ధి చేయడం సాధ్యపడదు. భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు సంస్థల స్థాపన,అభివృద్ధి మరియు వీటిని కాలానికి తగినట్లు మార్పు చేయడానికి అనేక ఆర్థిక సంస్థలను స్థాపించాయి. ఈ సంస్థలు చిన్న ప్రమాణ పరిశ్రమలకు కూడా అప్పుల రూపంలో డబ్బు సహాయం చేస్తుంది. ఈ సంస్థలలో ముఖ్యమైనవి :

1. భారతీయ పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (IDBI)
2. వ్యవసాయం మరియు గ్రామీణాభివృద్ధి జాతీయ బ్యాంకు (NABARD)
3. దిగుమతులు మరియు ఎగుమతుల బ్యాంకు (EXIM BANK)
4. భారతీయ చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు (SIDBI)
5. భారతీయ పారిశ్రామిక ఆర్థిక సంస్థ (1FC1)
6. భారతీయ పారిశ్రామలక అప్పులు మరియు పెట్టుబడుల సంస్థ

NOT TO BE REPUBLISHED @KTBS

7. భారతీయ పారిశ్రామిక పునర్నిర్మాణ బ్యాంకు (IRBI)

8. భారతీయ వాణిజ్య బ్యాంకులు మరియు ఇతర బ్యాంకులు

9. రాష్ట్ర ఆర్థిక సంస్థ (SFC's)

10. భారతీయ జీవిత భీమా సంస్థ (LIC)

11. యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా. (UTI)

**వ్యాపార వేత్తల ప్రచార (Promotional) సంస్థలు :**

కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలో వ్యాపారవేత్తలను ప్రోత్సహించడానికి, పెంచడానికి మరియు అభివృద్ధి చేయడానికి అనేక కార్యాలు చేపట్టాయి. ప్రభుత్వం వ్యాపారాలు స్థాపించడానికి ప్రచార సంస్థలు మరియు కార్యాకర్త సంస్థలు స్థాపించింది. ఈ సంస్థలు వ్యాపారాలు ప్రారంభించడానికి మరియు స్థాపించడానికి సహాయపడుతాయి. అందులో కూడా చిన్న, మధ్యతరలో పరిశ్రమలు స్థాపించడానికి వ్యాపార వేత్తలకు కావలసిన డబ్బు, తర్ఫీదు, మార్కెట్ మొదలగువాటికి సహాయపడుతాయి. వాటిలో ముఖ్యమైనవి :

1) జిల్లా పారిశ్రామిక కేంద్రాలు.

2) చిన్న పరిశ్రమల అభివృద్ధి సంస్థ.

3) జాతీయ చిన్న పరిశ్రమల సంస్థ

4) చిన్న తరహా వ్యాపార (పారిశ్రామిక) సంస్థ

5) చిన్న తరహా వ్యాపార (పారిశ్రామిక) సేవాసంస్థ

6) పారిశ్రామిక ప్రదేశాలు.

7) ఖాది మరియు గ్రామోద్యోగ కమిషన్.

8) సాంకేతిక సలహా సంస్థలు.

**1) జిల్లా పారిశ్రామిక కేంద్రాలు :**

గ్రామీణ ప్రదేశాలలో పరిశ్రమలు స్థాపించడానికి మరియు వాటి పరిపాలన, సమగ్రతను కేంద్రీకరించడానికి ఈ సంస్థలను ప్రభుత్వం 1978 లో స్థాపించింది. ఈ కేంద్రాలు ప్రభుత్వంలోని వివిధ శాఖలతో సంయోజకులుగా పని చేస్తాయి అలాగే సేవలను సమకూర్చు కేంద్రాలయ్యాయి. ఈ కేంద్రాలు ఏక గవాక్షరీతిలో పరస్పరం కార్యభార సేవలను క్రొత్తగా పరిశ్రమలు స్థాపించువారికి జిల్లా స్థాయిల్లో కింది సేవలను ఒదిగిస్తాయి.

NOT TO BE REPUBLISHED ©KTBS

1) వ్యాపారం (పరిశ్రమ) స్థాపించడానికి ముందుగా తయారు చేసుకోవాల్సిన ప్రాజెక్ట్ ప్రణాళికా నివేదిక.

2) క్రొత్తగా పారిశ్రామిక ప్రదేశాల స్థాపన.

3) విశేష విధాన ప్రణాళిక నివేదికలను అంగీకరించడం.

4) వ్యాపారాభివృద్ధి కార్యాక్రమాల వైపు శిక్షణ

5) ముడి పదార్థాల పంపకం.

6) స్వయం ఉపాధి పథకాల వ్యవస్థలో ఆర్థిక సహాయం

7) కేంద్ర ప్రభుత్వ జతలో మార్కెట్ సహాయం

8) వస్తు ప్రదర్శనలలో, వ్యాపార అంగళ్ళలో కొనేవారు మరియు అమ్మేవారిని సంధింపజేయు సందర్శనలలో మార్కెట్ వ్యవస్థ చేయడం.

9) చిన్న పరిశ్రమల నమోదు వ్యవస్థలో, బ్యాంకుల అప్పులలో మరియు ఉత్పత్తి చేసిన వస్తువుల మార్కెట్ సమస్యల వైపు దృష్టి సారించడం.

10) పరిశ్రమలను ఆధునీకరించడంలో సహాయపడటం.

11) వస్తువులను ఎగుమతి చేయడానికి సహాయపడ

12) మార్పులు లేదా మార్పుచేసిన వస్తువులకు ఉత్తజన మచ్చి జాతీయ స్థాయిలో అవార్డులు ఇవ్వడానికి ప్రయత్నించడం.

13) సంప్రదాయేతర ఇంధన వనరులు ఉపయోగించి వస్తువులు తయారు చేయడానికి ఉత్తేజపరచడం.

14) హస్తకళల వస్తువులు తయారుచేయడంలో మాదరి వస్తువులు తయారు చేయడానికి సహాయపడటం

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. వ్యాపార వేత్త అనుపదం ఫ్రెంచ్ భాషలోని __________ పదం నుండి వచ్చింది

2. వ్యాపార వేత్త సంస్థ స్థాపించడానికి చేపట్టు క్రియలను __________ అంటారు.

3. జిల్లా పారిశ్రామిక కేంద్రాలను __________ లో స్థాపించబడింది.

© KTBS NOT TO BE REPUBLISHED

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి.**

4. వ్యాపార వేత్త అనగానేను?

5. వ్యవస్థాపకత సాహస కార్యం అవుతుంది. ఎలా?

6. వ్యవస్థాపకత లక్షణా లేవి?

7. వ్యాపార వేత్తల ప్రాముఖ్యతను వివరించండి

8. వ్యాపారాభివృద్ధిలో జిల్లా పారిశ్రామిక కేంద్రాల పాత్రను వివరించండి.

**III. కార్యాచరణాలు.**

1. మీకు సమీపంలోగల వ్యాపార కేంద్రాన్ని సందర్శించి, వ్యాపార సంస్థలలోగల కార్మికుల వివరాలు పొందండి.

2. అంతర్జాలం సహాయంతో వివిధ వ్యాపార సంస్థల పట్టిక తయారు చేయండి.

3. భారతదేశంలోగల ప్రసిద్ధ వ్యాపార (పారిశ్రామిక) వేత్తల ఛాయాచిత్రాలు సేకరించండి.

**IV. కార్య యోజనం.**

1. మీకు సమీపంలోగల వ్యవస్థాపకున్ని వ్యాపార వేత్త/పారిశ్రామిక వేత్త సందర్శించి, సంస్థను నిర్మాణం చేసిన వివరాలు పొంది, నివేదిక తయారు చేయండి.

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం - 33

# వినియోగదారుని విద్య మరియు రక్షణ

X8D4G9

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- వినియోగదారుడు, వినియోగదారుల హక్కులు, శోషణ మరియు వినియోగదారుని అవగాహన.
- వినియోగదారుని సంరక్షణా చట్టంలోని ముఖ్యాంశాలు మరియు ప్రాముఖ్యత.
- వస్తువులు మరియు సేవలు పొందేటప్పుడు ముందుజాగ్రత్త చర్యలు.
- వినియోగదారుని విద్య యొక్క ప్రాముఖ్యతను తెలుసుకుని. వినియోగదారుల న్యాయాలయాలకు ఫిర్యాదు చేసెడి విధానం మరియు వాటి కార్య నిర్వహణ.

## వినియోగదారుడు మరియు సరఫరాదారుడు

సేవలు మరియు వస్తువులను ఉపయోగించేవారిని సామాజిక (స్వయం సేవా) సంస్థలు 'వినియోగదారుడు' అని పిలిచాయి. వినియోగదారుని నుండి డబ్బు పొంది వస్తువు లేదా సేవలను ఇచ్చే వాడు 'సరఫరాదారుడు'. వినియోగదారుని సంరక్షణా చట్టంలో ఉపయోగించే వారిని వినియోగదారుడు అని పిలువబడింది. వినియోగదారుడు ఇచ్చెడి డబ్బుకు ప్రతిఫలంగా నాణ్యతగల వస్తువు మరియు సేవలను ఒదిగించడం సరఫరాదారుడు మరియు వ్యాపారస్తుల కర్తవ్యం. దానిని పొందెడి హక్కు ప్రతి వినియోగదారునికి ఉంది. వ్యాపారులు లేదా సరఫరాదారులు వినియోగదారునికి చాలా విధాలుగా పీడిస్తారు (శోషణ చేస్తారు) దానిని తప్పించడానికి సామాజిక (సంఘ) సంస్థలు కొన్ని ఉద్యమాలు ప్రారంభించాయి. వినియోగదారుల సంరక్షణా ఉద్యమం మొదట అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ప్రారంభమైంది. భారతదేశంలో ప్రణాళికా సంఘం భారతీయ వినియోగదారుల సంఘం స్థాపనకు 1956లో ప్రాధాన్యతనిచ్చింది అనేక కారణాల వలన అది ఫలించలేదు మొట్టమొదటిసారి భారతదేశంలో 1956లో ముంబై పట్టణానికి చెందిన కొంతమంది మహిళలు 'అవేర్' (AWARE) (The Association of Women Against Rising Expenses) అను సంస్థను ప్రారంభించారు. ఆ ఉద్యమం దేశంలోని వివిధ భాగాలలో జాతీయ స్థాయి సేవా సంస్థలు ప్రారంభం కావడానికి కారణమయ్యాయి. వీటిలో ముఖ్యమైనవి 'జాతీయ వినియోగదారుల సంఘం' మరియు 'జాతీయ వినియోగాదారుల సంరక్షణ కౌన్సిల్' మొదలగునవి.

**వినియోగదారుల శోషణకు కారణాలు:** ఒకదశలో ఉత్పాదకులు సేవలు మరియు వస్తువులను వినియోగదారునికి నేరుగా చేరవేసేవారు. ఉదాహరణకు పాలు, పండ్లు, కూరగాయలు మొదలగునవి. ఇందులో మధ్యవర్తుల ప్రమేయం ఉండేది కాదు' వ్యవసాయ

NOT TO BE REPUBLISHED ©KTBS

వృత్తులు చాలా రకాలుగా అభివృద్ధి చెందికొద్దీ అమ్మకపు పద్ధతులు మారాయి. వినియోగదారుడు మరియు సరఫరాదారుని మధ్యగల అంతరం పెరిగి వారిద్దరి మధ్య ప్రత్యక్ష లావాదేవీ లేనట్లయింది. ఉత్పాదకుడు మరియు వినియోగదారుడు కలిసి నిర్ణయించాల్సిన దరను మధ్యవర్తులే నిర్ణయించడం ప్రారంభించారు. దానివలన వినియోగదారులకు కష్టాలు, నష్టాలు మరియు సమస్యలు ఏర్పడ్డాయి. సమాచార సాంకేతిక జ్ఞానం అభివృద్ధివలన ప్రస్తుతం ఇంట్లోనే కూర్చొని వస్తువులను కొనుక్కోవచ్చు. దానిని 'టెలిషాపింగ్' అంటారు.

**టెలిషాపింగ్**

వినియోగదారుడు వస్తువులను కొనడానికి వ్యాపార దుకాణాలకు వెళ్ళడానికి బదులు దూరదర్శన్ లేదా ఇతర మాధ్యమాలలో ప్రసారమయ్యే ప్రకటనలను గమనించి, అంతర్జాలం, ఎస్.యం.ఎస్. లేదా దూరవాణి ద్వారా అమ్మకందార్లను సంపర్కించి కావలసిన వస్తువులను ఎంచుకొని సరఫరా చేయడానికి డిమ్యాండ్లు సమర్పించవచ్చు, వస్తువులు చేతికి చేరిన తరువాత డబ్బు చెల్లించవచ్చు. ఈ విధమైన లావాదేవీలను 'టెలిషాపింగ్' అంటారు.

©KTBS NOT TO BE REPUBLISHED

## వినియోగదారుడు :

వినియోగదారుడు అనగా వస్తువుల కొనుగోలుదారుడు లేదా సేవలను ధరల రూపంలో డబ్బు లేదా వేతన ప్రతిఫలం ఇచ్చి పని చేయించుకునేవారు లేదా, పదార్థాలను ఉపయోగించు కొనేవారు అవుతారు. ఏదైనా అవసరాలను లాభం కొరకు చేసినచో దానిని వ్యాపారం అంటారు. వినియోగదారుడు తమ అవసరాలు నెరవేర్చుకోవడానికి వస్తువులు కొంటాడు. వినియోగదారుల అవసరాలను తీర్చడమే ఉత్పాదకుని కర్తవ్యం. మనలో స్వతంత్ర ఆర్థిక పద్ధతి రూఢీలో ఉంది. వినియోగదారున్ని 'మార్కెట్ రాజు' అనువది ఆకర్షణీయమైన ప్రకటన. అందువలన వినియోగదారుడు అత్యంత ప్రముఖ స్థానం పొందాడు. అయితే, అనేక సందర్భాలలో అమ్మకందారులు వినియోగదారులను నిర్లక్ష్యం చేస్తుంటారు. వారిని శోషణను గురిచేస్తుంటారు మరియు మోసగిస్తుంటారు.

## ప్రపంచ వినియోగదారుల దినోత్సవం :

ప్రపంచ వినియోగాదారుల ఉద్యమ చరిత్రలో మార్చి 15, 1962 ఒక ప్రముఖ దినం ఆ రోజు అప్పటి అమెరికా అధ్యక్షులైన జాన్. ఎఫ్.కెనడి అక్కడి పౌరులకు సంరక్షణా హక్కు, ఎంచుకునే హక్కు, సమాచార పొందెడి హక్కు మరియు వినేహక్కులను ఇచ్చారు. ఆ కారణంగా ప్రతి సంవత్సరం మార్చి 15 వ తేదీన ప్రపంచ వినియోగదారుల దినోత్సవం ఆచరించబడుతోంది.

**వినియోగదారుని భద్రత (రక్షణ) :**

వినియోగదారులను ఉత్పాదకులు మరియు వ్యాపారస్తుల శోషణ నుండి రక్షించడానికి చేపట్టిన కార్యాలను వినియోగదారుని భద్రత లేద రక్షణ అంటారు. శోషణనుండి విముక్తి కల్పించడానికి వినియోగదారుల రక్షణ అవసరం ఉంది. వినియోగదారుల అభిరుచులను రక్షించడానికి చాలా రకాల హక్కులు మరియు భరోసాలు ఇవ్వబడినవి. ఈ భరోసాలను వినియోగాదారులు హక్కులు అంటారు.

**వినియోగదారుల సంరక్షణ చట్టం :**

నిరంతర శోషణ వలన అలసిపోయిన కొంతమంది వినియోగదారుల నిస్సహాయతను గ్రహించి వినియోగదారుల పరమైన పోరాటం, ఉద్యమాలు ప్రారంభించారు . (కొన్నింటిని ఈ అధ్యాయం మొదటి ప్యారాగ్రాఫ్‌లో ఇవ్వబడినవి) ఆ విధమైన ఒత్తిళ్ళవలన ప్రభుత్వం మేల్కొని వినియోగదారుల పరమైన నూతన చట్టాలు తయారు చేసింది. గత ఐదు దశాబ్దాలలో సుమారు ముప్పైకి పైగా చట్టాలు అమలుచేయబడ్డాయి. ఉదాహరణకు – నిత్యావసర వస్తువుల చట్టం, బరువులు మరియు కొలతల చట్టం, కల్తీ ఆహారాలకు వ్యతిరేక చట్టం మొదలగునవి. భారత ప్రభుత్వం 1986లో అమల్లోకి తెచ్చిన వినియోగదారుల సంరక్షణ చట్టం ఈ దిశలో అత్యంత మహత్తరమైనది.

**చట్టం యొక్క ప్రధాన ఉద్దేశాలు**

- వినియోగదారుల సంరక్షణ చట్టం సురక్షత మరియు నాణ్యతకు మొదటి ప్రాధాన్యత నివ్వడం.
- ప్రమాదకర వస్తువుల తయారీ మరియు అమ్మకాలను తప్పించడం
- మార్కెట్లలో జరిగెడి దుష్ప్రవర్తనా పద్ధతులను అరికట్టడం.
- నాణ్యత, బరువు, కొలతలు మరియు ధరలు మొదలగువాటి మీద నిఘావహించడం.
- వినియోగదారులు తాము కొనుగోలు చేసెడి వస్తువు లేదా సేవల నుండి సమస్యలను లోనైనట్లయితే, వారికి సరైన పరిహారం ఇప్పించడం.
- వినియోగదారుని విద్య ద్వారా ప్రజలలో అవగాహన కల్పించడం.

NOT TO BE REPUBLISHED @KTBS

మొత్తానికి ఆరోగ్యకర పోటీతోపాటు యోగ్యమైన ధరకు ఉత్తమ నాణ్యతగల వస్తువు లేదా సేవ లభించునట్లు చేయడం ఈ చట్టం యొక్క ప్రధాన ఉద్దేశం.

వినియోగదారుల సంరక్షణ చట్టం భారతదేశంలోని అన్ని ప్రదేశాలకు అన్వయిస్తుంది. ఈ చట్టం ఇంతకు ముందు (పైన) ఇచ్చినట్లు వినియోగదారుల అభిరుచులను కాపాడుతుంది.

- వినియోగదారుల జీవనం మరియు ఆసక్తికి ప్రమాదకరం అనిపించెడి వస్తువులను విక్రయానికి వ్యతిరేకంగా రక్షించబడు హక్కు.
- సమాచారం పొందెడి హక్కు : వస్తువులు మరియు సేవల నాణ్యత, ప్రమాణం, శక్తిసామర్థ్యం, పరిశుభ్రత మరియు ధరలకు వ్యతిరేకంగా సమాచారం పొందెడి హక్కు.
- వస్తువులను ఎంపిక చేసుకునే హక్కు: పోటీ ధరలలో వైవిధ్యమయమైన వస్తువులను ఎంపిక చేసుకొనెడి లేదా ఎంచుకునే హక్కు.
- వస్తువుల గురించి ఆలకించే(వినే) హక్కు : వినియోగదారుల ఇష్టాలను విని తెలుసుకొని, వాటిని సరైన రీతిలో పరిగణించే హక్కు.
- శోషణకు వ్యతిరేక పరిహారం అడిగే హక్కు : వినియోగదారులకు వంచన లేదా మోసగించెడి ఆచరణలకు వ్యతిరేకంగా పరిహారం అడిగే హక్కు.
- వినియోగదారుని విద్యాహక్కు : వినియోగదారులకు వారి హక్కుల గురించి అవగాహనం పొందెడి హక్కు.
- వంచన లేదా మోసానికి (దోపిడి) వ్యతిరేక హక్కు.
- వినియోగ దారులకు ఉత్తమ ఆరోగ్యకర మరియు భౌతిక పరిసరాలను ఏర్పరచి, వారి జీవన విధానాలను ఉత్తమ పరచుకొను హక్కు.

వినియోగదారుల సంరక్షణ చట్టం–2019, ఈ చట్టం వినియోగదారుల హక్కుల కొరకు కేంద్ర వినియోగదారుల సంరక్షణ ప్రాధికారం (CCPA - Central Consumer protection Authority) స్థాపనకు ఆవకాశం కల్పించింది, ఈ చట్టం ప్రకారం వినియోగదారులు శోషణను అరికట్టడానికి జాతీయ స్థాయిలో జాతీయ వినియోగదారుల వ్యాజ్యాల పరిహార కమిషన్, రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర వినియోగదారులు వ్యాజాల పరిహార కమిషన్ మరియు జిల్లా స్థాయిలో వినియోగదారుల వ్యాజ్యాల పరిహార కమిషన్‌లు స్థాపించబడ్డాయి.

© KTBS NOT TO BE REPUBLISHED

(వినియోగదారుల సంరక్షణ చట్టం–1986 ప్రస్తుతం ఉనికిలోలేదు. ఈ చట్టానికి బదులుగా వినియోగదారుల సంరక్షణా చట్టం 2019 అమల్లోకి వచ్చింది.)

వినియోగదారుల సంరక్షణా చట్టం ప్రకారం వినియోగదారుల సంరక్షణకు ఈ కింది కమిషన్‌లను నియమించింది.

1. జిల్లా వినియోగదారుల వ్యాజ్యాల పరిహార కమిషన్.

2. రాష్ట్ర వినియోగదారుల వ్యాజ్యాల పరిహార కమిషన్.

3. జాతీయ వినియోగదారుల వ్యాజ్యాల పరిహార కమిషన్.

**ఈ వేదికలు లేదా కమిషన్‌ల విధులు :**

**(i) జిల్లా వినియోగదారుల వ్యాజ్యాల పరిహార కమిషన్ :** ప్రతి జిల్లాలో ఒక వేదిక ఉంటుంది. జిల్లా వేదిక యొక్క న్యాయ పీఠానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి నామినేట్ చేయబడిన జిల్లా న్యాయమూర్తి అర్హతగల వ్యక్తి అధ్యక్షులుగా ఉంటారు. ఈ కమిషన్ ఒకకోటి రూపాయల కంటే తక్కువగాగల వినియోగదారుల ఫిర్యాదులు స్వీకరిస్తుంది దీనిలో ఇద్దరు సభ్యులు ఉండి, వారిలో ఒకరు మహిళ ఉంటారు.

**(ii) రాష్ట్ర వినియోగదారుల వ్యాజ్యాల పరిహార కమిషన్. :** ఈ కమిషన్‌కు రాష్ట్ర ఉన్నత న్యాయాలయ నివృత్తి న్యాయమూర్తి గాని లేదా ప్రస్తుత న్యాయమూర్తిగాని అధ్యక్షులుగా ఉంటారు. ఇందులో సర్వజన రంగంలో సామర్థ్యం కలిగిన ఇద్దరు సభ్యులు ఉంటారు. వారిలో ఒకరు మహిళా సభ్యురాలు ఉంటుంది. ఆ కమిషన్ ఒకకోటి నుండి పదికోట్ల రూపాయల వరకు విలువగల వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరిస్తుంది.

**(iii) జాతీయ వినియోగదారుల వ్యాజ్యాల పరిహార కమిషన్ :** కమిషన్ కేంద్ర ప్రభుత్వంచే నియమించబడిన సర్వోన్నత న్యాయాలయం యొక్క ఒక న్యాయమూర్తి అధ్యక్షతతో కూడియుంటుంది. అందులో ఇంకా నలుగురు సభ్యులు ఉంటారు. వారు సర్వజన లావాదేవీ లేదా పాలనలో నిపుణులై ఉండాలి. వారిలో ఒకరు మహిళా సభ్యురాలు ఉంటారు. ఈ కమిషన్ ఒక కోటి రూపాయల కంటే అధిక విలువతో కూడిన ఫిర్యాదులను పరిష్కరిస్తుంది.

@KTBS NOT TO BE REPUBLISHED

## వినియోగదారుల న్యాయాలయంలో ఫిర్యాదు చేసే విధానం

- ఫిర్యాదు చేయడానికి ఎటువంటి నిర్దిష్ట నమూనా (Proforma) ఉండదు.
- ఈ వివరాలలో ఫిర్యాదుదారుని పేరు, చిరునామా మరియు దూరవాణి సంఖ్య సరిగ్గా నమోదు చేయాలి.
- ఏ వ్యాపారి లేదా సరఫరాదారునికి వ్యతిరేకంగా ఫిర్యాదు చేయాలో అనునది సంపూర్ణంగా నమోదు చేయాలి.
- ఏ వస్తువువలన నష్టమైంది లేదా మోసమైనది లేదా ఎంత విలువగల నష్టం జరిగిందో అనుదానిని సరిగ్గా నమోదు చేయాలి.
- నష్టానికి గురైన పరిహారం విలువ మరియు దానికి సంబంధించిన రశీదు లేదా బిల్లు జత చేయాలి.
- ఫిర్యాదుకు ఎటువంటి రుసుము లేదా నమోదు రుసుము ఉండదు.
- వినియోగదారుడే నేరుగా తన వాదనను వకీలు (లాయర్) సహాయం లేకుండా అధ్యక్షులు ముందు నివేదించవచ్చు.

©KTBS NOT TO BE REPUBLISHED

### అభ్యాసాలు

**I. కింది ఖాతాలను సరైన జవాబులతో పూరించింది.**

1. విని యోగదారునికి గల మరొక పేరు ________ .
2. డబ్బు పొంది వస్తువు లేదా సేవనిచ్చేవాడు ________ .
3. ప్రతి సంవత్సరం ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని ________ న ఆచరిస్తాం.
4. పరిహారం మొత్తం కోటి రూపాల కంటే తక్కువగల ఫిర్యాదును ________ కమిషన్‌కు సమర్పించాలి.

**II కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో జవాబులివ్వండి.**

5. వినియోగదారుడు అనగా ఎవరు?
6. వినియోగదారుల ఉద్యమం యొక్క మూల ఆశయం ఏది?
7. ప్రతి వినియోగదారునికిగల హక్కు ఏది?

8. భారతదేశంలో వినియోగదారుల సంరక్షణ చట్టం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?

9. జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షున్ని ఎవరు నియమిస్తారు?.

**III. కింది ప్రశ్నలకు రెండు లేదా మూడు వాక్యాలలో జవాబులివ్వండి.**

10. వినియోగదారులు అనుభవిస్తున్న కష్టాలేవి?

11. వినియోగదారుల శోషణకు కారణాలేవి?

12. వినియోగదారుల సంరక్షణా చట్టం యొక్క నాలుగు ఉద్దేశాలు తెల్పండి.

13. మూడు దశల వినియోగదారుల కమిషన్‌లను తెల్పండి.

14. వినియోగదారుల కమిషన్/న్యాయాలయంలో ఫిర్యాదు చేసెడి విధానాలను తెల్పండి.

**IV. ఇక్కడ ఇచ్చిన చిత్రం గమనించి, కింద ఇచ్చిన ప్రశ్నలకు జవాబులివ్వండి.**




@KTBS NOT TO BE REPUBLISHED

1. ప్యాకెట్ మీద నమోదు చేసిన ఉత్పాదనా సంస్థ పేరేమిటి?

2. నమోదుచేసిన గరిష్ట అమ్మకపు ధర ఎంత?

3. ఈ వస్తువును తయారుచేసిన తేది ఏది?

4 . దీనిని ఏ తేదీలోపల ఉపయోగించాలి?

**V. కార్యాచరణాలు :**

1. మీ జిల్లా కేంద్రంలోగల జిల్లా వినియోగదారుల కమిషన్‌ను మీ ఉపాధ్యాయులతో కలిసి సందర్శించి, అక్కడి కార్య విధానాలను గమనించి, వివరాలు సేకరించండి.

2 . వినియోగదారులలో చైతన్యం కలిగించెడి, నాలుగు నినాదాలు (ప్రకటనలు) తయారు చేయండి.

3. ప్రపంచ వినియోగదారుల దినోత్సవం అని జాథా చేపట్టి వినియోగదారుల చైతన్యం (అవగాహన) లో మిమ్మల్ని చేర్చుకోండి.

4. వివిధ రకాల రశీదులు (బిల్లులు) ను సేకరించండి.

**VI. కార్య యోజనం:**

1. ఒక వస్తువు కొనుగోలులో మీరు మోసపోయిన ఒక సందర్భాన్ని కల్పించుకొని, జిల్లా వినియోగదారులవేదికనుసమర్పించెడిఫిర్యాదుతయారుచేయండి.సరైనపత్రాలుమీరే సృష్టించుకోండి.

@KTBS
NOT TO BE REPUBLISHED